శ్రీనివాసరావు, చిన్న.

శ్రీ ఆంగ్లేయ చికిత్సా సారసంగ్రహము

Bobbili, 1894.

Record no: 3

Śrīnivāsarāvu, Cinna

Śrī Āṃglēya cikitsā sārasaṅgrahamu

Bobbili, 1894.

Record no: 3

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

శ్రీనివాసరావు, చిన్న.
శ్రీ ఆంగ్లేయ చికిత్సా సారసంగ్రహము : అనునీవైద్యగ్రంధము / చిన్న శ్రీనివాసరావు గారిచే తెనుగున రచియింపబడినది. - 2. కూర్పు. Bobbili : శ్రీరంగరాయవిలాస ముద్రాక్షరశాల, 1894.
(4), 201, 8, 2 p. ; 22 cm
Record no: 3

Śrīnivāsarāvu, Cinna.
Śrī Āṃglēya cikitsā sārasaṅgrahamu : anunīvaidyagrandhamu / Cinna Śrīnivāsarāvu gāricē Tenuguna raciyimpabaḍinadi. - 2. kūrpu. Bobbili : Śrīraṅgarāyavilāsa Mudrākṣaraśāla, 1894.
(4), 201, 8, 2 p. ; 22 cm
Record no: 3

---

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB   Date filming began:


3590


PAID

* శ్రీరస్తు శ్రీ. *

* శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః. *

ఉ॥ శ్రీరమణీమనోజ్ఞ విబుధసేవిత పావని శేషతల్పునిన్ నారదముఖ్య సన్ము
ని గణాదిసమస్తజనులకు భక్తవశ్యులన్। సారసలోచనున్ మదగజారివినా
సు సుధామయాబ్ధికావేరనివాసుడైన కరివేల్పు గనంబెరుమాళ్ళ గొల్చెదన్.



* అనుభవైద్యగ్రంథము *

ఉన్న శ్రీనివాసరావు గారిచే,

తెలుగున రచియింపబడి,

శ్రీశ్రీ బొబ్బిలి మహారాజావారి సెలవు ప్రకారము


శ్రీ రంగరాయ విలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడి ప్రకటింపబడియె.

రెండవ కూర్పు ౧౦౦౦ ప్రతులు...

కాపీరైటు,...

BOBBILI, sri rangaraya vilasa press, printed by
K. padmanabha patnayak. 1894



THIS BOOK

IS RESPECTFULLY DEDICATED

TO

HIS HIGHNESS, SREE RAJAH RAVU

VENKATA SWETACHALAPATHI

RANGAROW BAHADUR GARU,

MAHA RAJAH OF BOBBILI.

PREFACE TO THE SECOND EDITION.

The first edition of this book which was approved by the District Surgeon, Vizagapatam, as a useful work, was published under the orders of the President, District Board Vizagapatam.

There being no book of this kind in Telugu, H. H. the Rajah of Bobbili is kindly pleased to encourage the author to bring out this edition with several alterations in view to its meeting the wants of the Telugu people, who do not understand English and helping them in cases of emergency, when qualified medical men are not available.

A general index and prescriptions for the diseases mentioned in this book are added at the end of the book, and some diseases as Leprosy, Anaemea, Impotency & are now introduced.

There is, of course, hardly any original matter in this book. It is mostly a translation of what is contained in the standard works of Eminent Authors. The numbers of prescriptions referred to in the treatment of diseases, are given opposite the names of the diseases in the index. Most of the prescriptions are taken from Tanner, Robert and Lancet

The writer craves the indulgence of the public for any short comings in this work which is his first attempt.

Any suggestions or corrections will be thankfully received.

Bobbili 15th January 1904	Ch. Sreenivasarau Hospital assistant



ప్రకటన.

శ్రీ సర్వేశ్వర కరుణాకటాక్షంబున విశాఖపట్టణపు డి॥ ప్ర॥ వారు నెం ౩౦౭ రున ౨౬-౬-౮౫ సం॥న డి॥ స జె॥ స వారు యీ గ్రంధము బాగా నున్నదనియు నుపయోగకారియనియు తెలియచేసినట్టు వ్రాయిస్తూ గ్రంధమును సమాప్తి చేయవలసినదిగా ఆర్డరు చేయుంచిన పైయిని యుంచుల ప్రకారు యడిషను ప్రచురింపబడినది.

కొన్ని నవీనాంశములన్ను చేర్చి కొంతమార్పుజేసి, యీ రెండవ యడిషను శ్రీ॥ హి॥ హై॥ బొబ్బిలి మహారాజావారి సెలవుపైని తయారు శారుగా తెనుగు భాషలో, ఇంగ్లీషు శాస్త్రపడికట్టుచొ॥ రోగనిదానములు యిదివఱకు వ్రాసియుండుటలేక, ఆంగ్లేయభాష తెలియనివారలకు, దానియొక్క మార్గము బోధించుటకు అవుసర చికిత్సలవలన నివారణ చేయబడు రోగములు సులభముగా తెలియుటకున్ను, శాస్త్రజ్ఞానము లగు వైద్యులు లేనిచో యీ గ్రంథసహాయ్యంబున కొంతసాధనముచేసికొనగలరనియు, శ్రీమహారాజావారు అచ్చువేయుంచి ప్రకటనచేయుటకు నంగీకరించిరి.

ఈ యడిషనుకు తెనుగు, ఇంగ్లీషులుగల విషయసూచికయున్ను, రోగములలో వాడెడు యోగములున్ను, నంబరువారీగా ప్రత్యేకించి గ్రంథాంతంబున జేర్చబడెను.

పాండురోగమును, కుష్టు, నపుంసకత్వము మొదలగు రోగములు చేర్చబడెను. ఆంగ్లేయ వైద్యులలో గొప్ప డాక్టరులు వ్రాసిన గ్రంథములలోని సంశేషములు కొన్ని కూర్చి యీ గ్రంథము వ్రాయబడినది. ఇండెక్సులోనే రోగమునకు యెదురుగా ఆ రోగములో వాడేటందు నంబరు వ్రాయబడియున్నది. ఈ యోగములు లెన్సెట్టు అను పేరున్నంది టానెరు రాబర్టువారి గ్రంథములున్నంది వ్రాయబడినవి.

Ch. Sreenivasarow
Hosp. Assistant
Member of Bodhanandany Sabha, Bobbili, 1894.



శ్రీ సర్వేశ్వరాయనమః. *

శ్లో॥ సర్వలోకైకవంద్యుండు సర్వశక్తి। సర్వసంపన్నుడతి కృపాశాలి। సూలి యెల్లలోకంబులేలెడు నీశ్వరుండు। నిఖిలజనులకొసంగుత సుఖము లెపుడు॥

శాస్త్రసంబంధియైనట్టి చర్చవిడచి, యెల్లజనులకు దెలియనట్టి చట్టగ్రింద వ్రాయబడియున్న వారి శాస్త్రములయొక్క భాగములు దెల్గుభాషచే బల్కబడియె.

జే ఆర్, బారో.
జీ, డేవిస్సు.
} వీరిచే రచియింపబడిన సంక్షేపము.

డాక్టరు హూపరు వైద్యశాస్త్రము.
డాక్టరు టానెరు డిటో.
డి॥ రాబర్టుు. — డిటో.
డి॥ చెర్చిలు ప్రసవవైద్యశాస్త్రము.
డి॥ స్లేపేరు. — డిటో.

తూచుటకు మానము.

౨—ధాన్యపుగింజలు. ... ౧—గ్రేను.
౨౦—గ్రేనులు. ... ... ౧—డ్రాము.
౩—డ్రాములు. ... ... ౧—తులము.
౮—డ్రాములు. ... ... ౧—ఔన్సు.
౧౬—ఔన్సులు ... ... ౧—పౌను.

ఉష్ణములు. Fevers.

తమకాక విస్తారముగానుండు సకలరోగములు ఉష్ణములనబడును.

విధములు— ఇతరరుగ్మతవల్లనకలుగనిదిన్నీ కలిగినదియును, ఇందులో మొదటివిధముయొక్క హేతువుదృశ్యముకానిది.

రెండవది— దెబ్బవల్లనుగాని కురుపులు పరుపులు మొదలగువానివలన కలుగుచున్నది ఇందువల్లనే దీనిని (Symptomatic) అందురు.

జ్వరభేదములు
౧ అహికజ్వరములు.
౨ పాళిజ్వరములు.
౩ బడివేటుష్ణములు.
౪ సన్నిపాతజ్వరములు.
౫ దద్దురూష్టములు.

గుణములు— కొంచముగాగాని విశేషముగాగాని చలికలిగి శరీరము వెచ్చపడును నాడి త్వరగానుండును శరీరముకదల్చుటకు ఆసక్తికలిగియుండును విశేషముగా నిస్సత్తువ ఆకలిలేకపోవుట కడుపులోదేవుల్చుట యొకొకప్పుడు వాంతి- విశ్రాంతిలేకుండుట- నిద్రపట్టకుండుట నాలుకతెల్లగా బెరడుగట్టియుండుట గాఢమయినరంగుగలిగి కొంచముమూత్రము విరోచనమాంద్యము గలిగుండును.

హేతువులు— ఆధారహేతువు- ప్రజ్వలహేతువు.

ఆధారహేతువు— ... యినతత్వము కలిగిఉండుట చలిగాలి మొదల... టకె ... శరీరము కలిగియుండుట దుర్బలముగానుండుట మనస్సు... సంతోషము లేకుండుట.

ప్రజ్వలములు- గాయములు- దెబ్బలు- భోజనం క్రమంగాచేయకపోవుట వాయువునందు భేదముకలుగుట ఇవి సాధారణమయినప్రజ్వలములు హేతువులనుగురించి విస్తారముగా తెలియచేయుటకు శారీరం అందరికీ తెలిసియుండదు.

(చికిత్స- రెండుసంగతులు ఆలోచించవలయును.)

౧- చలవనుకలుగచేసే టటువంటిగాని- చెమటను పుట్టించేటటువంటిగాని వాంతులకుగాని ఓకరింపును కలుగచేసేటట్టుగాని విరోచనంకలుగజేసే సాధనంనుగాని చేసి దేహమందుండురక్తంయొక్క వేగమును తగ్గించవలెను.

౨ శరీరమునకుబలం, ఉష్ణనాశనం, సత్తువకలుగజేసెడు పత్యముతో తిరుగాజ్వరం కాకుండునట్లు కాపాడవలయును.

ఆహికజ్వరము- మన్యపుజ్వరను. (Ague)

సూత్ర- ఒకవిధమయిన చెడువాయువువలన కలిగినదై పాళీగావచ్చుచుండును.

గుణములు- ఇవిమూడువిధములుగా పాళీయొక్క మూడురూపములనుపట్టి చేయబడినవి.

రూపములుయేవనిన- చలిరూప- కాకరూపం- స్వేదరూపం.

చలిరూపం- నిస్సత్తువ- వెన్నువెంబడి చలిపుట్టుట- వణుకు- నోరరువి కడుపులోదిప్పుట- వాంతి, గుండెభారం- నిట్టూర్పులు- వడలువిరుచుకొనుట- ఆవలింతలు- వూపిరితొందరయు, నాడిత్వరగాను, స్వల్పంగాను- నాలుకతెల్లగాను, మూత్రంస్వచ్ఛముగాను, విరోచనబద్ధగలిగియుండును, ఈరూపం మూడునాల్గునిముషములు మొదలుకొని నాలుగుమూడుఘుంటలవరకుండును. తమకాక స్వాభావికమునకుతగ్గును అప్పుడప్పుడు కఫవాతములుచేయును.

కాకరూపము కొంచంకొంచం వేడికలిగి శరీరం క్రమంగా విశేషవేడినిపొందును- సౌఖ్యం లేకుండును, తలభారం నొప్పికలిగియుండును- ఊపిరినిండిగాను- నాడిబలంగాను, త్వరగానుండును- దాహోద్రేకం- మూత్రం వి

శేషరంగు కలిగియుండుటయు, అప్పుడప్పుడు పరాకు మాటలున్ను కలిగియుండు ను తను కాక ౧౦౫, ౧౦౬ వరకుండును.

స్వేదరూపము, మొట్టమొదట కొంతశరీరం పిడపశరీరముందంతట విశేష చెమటలుండును- వేడితగ్గును- నాడి స్వాభావికముగా నుండును- నాలుక శుభ్రముగానుండును- దాహముండదు ఆకలివేసును- విరోచనమగును- విస్తారం నీరుడగును- మనస్సుఖులాసాగానుండును- నిద్రసయితం కలుగును- ఈరూప మొకఘంటమొదలుకొని యారుఘంటలవరకుండును ఉపగుణము లు- గాఢనిద్ర- చయితన్యముతప్పిన నిద్రవాతనొప్పులు- దగ్గు వడలుచుట్టుకు పోవుట- విరోచనములు, కామెర్లు, వాంతియు కానొక రోగియందు కానబ డును.

ఆహికము, కొంత కాలంవరకూష్ణము లేకుండునట్లుండి తిరిగీ పయిని చెప్పిన లక్షణములతో రావడం- ఆహికమనబడును.

(ఇవి మూడువిధములు.)

౧ ఏకాహికమనగా ౨౪ ఘంటల కొకపరియాయంవచ్చునది.

౨ ద్వాహికము ఇది ౪౮ ఘంటల కొకపరియాయంవచ్చునది.

౩ త్ర్యాహికము-ఇది ౭౨ ఘంటల కొకపరియాయింవచ్చునది.

వీటిలో ద్వాహికం సాధారణంగాకలుగుచున్నది ఈ యూష్ణమునందు యేకాహికం ద్వాహికంగాను ద్వాహిక మేకాహికంగా నొకానొకప్పు డగును, ఇందు మొదటివిధంగా రూపభేదంనొందినప్పుడు మంచిగుణంగా నెంచబడును. రెండవదిమంచిదిగాదు.

ఈ యూష్ణంవల్లకలిగేఫలితములు- జ్వరబల్ల, పులదబ్బ (Liver) పెద్దది కావడం (కుడిపక్కలోబల్ల) ఈ రెంటిలో జ్వరబల్లసాధారణం సాధ్యాసాధ్యవివేకం- ఈ దేశమందునీచలిజ్వరం విశేష కాలమైతే నేతప్ప నుపద్రవము ను కలుగచేయునది కాదు. అయితే పురాణించుటవల్ల శరీరంనుంచి దీనితొలగించుట దుస్తరము.

నిర్ధారించుట- ఏకాహికజ్వరము హెక్టిక్, జ్వరంవలెనుండును, ఈ ది గువనదహారించబడిన సంగతులవల్లన దీనిని తెలుసుకొనవచ్చును హెక్టిక్

జ్వరంలోనుష్ణం సాయంత్రమందున్ను ఏకాహికమందు నుదయమందున్ను కలుగును హెక్టిక్ జ్వరంలో స్వేదరూపము చాలాసేపుండి రాత్రియందు చెమటను పుట్టించును- ఏకాహికమందంతసేపుండదు హెక్టిక్ జ్వరమందు ముఖము గాదరించుచుండును ఏకాహికమందుముఖము వాడిపోయి చమురు కమ్మివుండును హెక్టిక్ జ్వరం విడిచినతరువాతను నాడిత్వరితంగానే యుండును ఏకాహికమందు తిరిగీ నాడిస్వభావసిద్ధముగానుండును హెక్టిక్ జ్వరము కురుపుపుట్టుటవల్లగాని చీము దేహములోప్రవహించుటవల్లనుగాని కలుగచున్నది, ఏకాహికమితర వ్యాధిజన్యముకాదు హెక్టిక్లో ౧౦౧, ౧౦౨, కంటె కాక యెక్కువుండదు.

హేతువులు- సాధారణంగానుష్ణంకలిగే హేతువులవల్లను, ముఖ్యముగా విషవాయువు వల్లను.

ఈ వాయువు చెమ్మగలపల్లపు భూములనుండివచ్చేడియు నుద్భిజ్జపదార్థములను జంతుపదార్థములును కుళ్లుటవల్లను పుట్టెడివాయువైయున్నది. ఈవిషయవాయువు శరీరమునందుప్రవేశించిన తరువాత నుష్ణమును కలుగచేయుటకు రెండుదినము మొదలుకొని ముప్పదిరోజులుపట్టును.

చికిత్స- శాంతిఅని- ఉపశాంతిఅని రెండువిధములు- ఉపశాంతి యూష్ణమున్నపుడున్ను శాంతి యూష్ణమువిడచినపుడున్ను చేయవలసివుండును ఉపశాంతియందు మొదట చెయ్యవలసినది రూపములను త్వరగా అంతపుచ్చటమున్ను దుర్గుణములను పోగొట్టడమున్నై యున్నది శాంతి యందు మొదట యుష్ణమురాకుండా కాపాడవలెను- తరువాత శరీరమునకు బలముకలుగచేయవలెను.

ఉపశాంతి- చలిరూపమునందు కాకచేసే అవుషధములను పైకి లోపలికిన్ని త్వరగా శరీరమునందు కాకపుట్టుటకై యివ్వవలెను- వాంతికిచ్చుటవలన నీరూపము త్వరగాపోవుచున్నది- విశేష కాక చెయ్యకూడదు

యిపికాక్ ...... ౨౦ వడ్లగింజలెత్తు.

టార్టర్ యమిటిక్ . ౧ వడ్లగింజెత్తు.

వేడినీళ్లు .... ౧ గిద్దెడు.

కలిపి వెంటనేయిచ్చితె వాంతియయి పైగుణమునిచ్చును.

స్పిరిట్సుఅమోనియా. ... ౧౫ చుకలు.

టించర్ ఓపియమ్...... ౧౦ చుకలు.

కర్పూరపునీళ్లు. ... ... ౧ గిద్దెడు.

కలిపి యిచ్చినయిడల కాకపుట్టును. ... ...

కాకరూపము- ఈ రూపమందు చలవనుకలుగచేసేటటువంటిన్నీ చెమటను పుట్టించేటటువంటి నౌషధములనునివ్వవలెను, జేమ్సుపౌడరు ౬ వడ్లగింజలెత్తు రెండేసిఘంటలకొకపర్యాయం యివ్వవలెను అంటుమనీపౌడరు ౨ వడ్లగింజలెత్తు రెండేసిఘంటలకొకపర్యాయం యివ్వవలెను.

స్వేదరూపము- ఇందులోచలిగాలి తగలకుండా దేహమును గాపాడవలెను. — — — — — — — — — —

శాంతి- ఉష్ణంరాకముందు ౫, ౧౦, ౨౦, ౩౦, వడ్లగింజలెత్తు క్వైనన్ అనేయౌషధం మాత్రజేసిగాని, ౧౨ వంతులు నీళ్లలో వకవంతు గంధకపుధృతివేసి క్వైనన్ ౧ వడ్లగింజెత్తుకు వకొకటిచుక చొప్పునకలిపి నీళ్లతో ౨ ఘంటలకొకపరియాయం జ్వరం తిరిగీ తగలకముందే యివ్వవలెను, ఈ జ్వరమునందిది ముఖ్యమయినయౌషధము లైకర్, ఆర్సెని, కేలీసు, అనే పాషాణపుఅరఖు ౫ చుకలు మొదలు ౧౦ చుకలువరకు వృద్ధిచేసి యేకముగాగాని, నల్లమందరఖులో కలిపిగాని, ౪ ఘంటలకొకపరియాయ ముష్ణములేనపుడే యివ్వవలెను- ఈ ముఖ్యమయినచికిత్సకు పూర్వమే — —

పొటాష్- టాట్ రేటీస్. — — — — —

డికాక్టమ్- ఆలోజు- కంపౌండు- — — — —

ఈ రెండూకలిపి యివ్వవలెను- ఇందువల్ల విరోచనములు బాగాయగును. — — — — — — —

పార్శ్వవాతము- పార్శ్వనొప్పి- పదింట అయిదింట కలిగెడు వాంతియేమి విరోచనములేమి యీజ్వరమునకు చేయు ముఖ్యచికిత్సవలన కుదురును నల్లమందరఖున్నూ యీతరున్ను యిచ్చినయడల చలిరూపం త్వరగావిడు

చును. ఇవి డ్రాములమోతాదు చొప్పున నివ్వవచ్చును, ఈముందు కాకరూపమునందున్ను గుణమిచ్చును- ఉష్ణములేనివేళ నిశ్చేమందులు.

ఫెర్రైయొట్ క్వయినీసిపేట్రిటస్ ౫ వడ్లగింజలు.

సిరపై ఆరేన్జీయై .... ౧ డ్రాము.

దాల్చినీ అరఖు వేసినసీళ్లు. ... ... ౧ గిద్దెడు.

కలిపి ఘంటఘంటకు యియ్యవలెను. — —

ఎక్స్ట్రాక్టు కాలొసింతు... ... ౫ గ్రే

కేల్ మిల్ .... ౫ గ్రే

కలిపి రెండుమాత్రలుచేసి విరోచనమును కావడమునకై యప్పుడపుడివ్వవలెను.

రోగంరాకుండాచేసే సాధనములు ఉదయ సాయంత్రములయందుండుగాలి శరీరమునకు తగలనివ్వకూడదు భూమిమీదను పరుండకూడదు కొండప్రదేశములయందు- జౌబస్థలములయందుండు తోటలకుగాని నదులకుగాని యవతలబసచేయవలెను అట్టిజౌబస్థలములందు పాటుపడుటకు వెళ్లకముందు సత్తువైన వేడిపదార్థములుభుజించి- మరివెళ్లవలెను- క్వైనన్ రెండుమూడు వడ్లగింజలెత్తు రోజూపుచ్చుకొనుచుండవలెను వాసస్థలములు బహుశుభ్రముగా నుండవలెను, ఈ రుగ్మతవల్లకలిగెడు పాండువజ్వరబల్ల అతిసారము మొదలైనవి దీనియందుకలుగుచున్నవి వీటిసాధనములు వెనుకనుండి చెప్పబడును.

నెం॥ ౧, ౮, ౨౨, ౨౬, ౩౧, ౪౮, ౪౯, ౫౦, ౬౭, ౮౮, యిచ్చేది.

(పాళీజ్వరములు.)

(Remittent Fever)

సూత్రం- స్పర్శవల్లకలిగినదై యొకపుడు కొంచంగానున్ను మరియొకప్పుడు విస్తారంగాను జ్వరంకలిగి యెప్పుడువిడువక యుండునది.

ఇది రెండువిధములు- ౧ జ్వరము పైత్యజ్వరము.

గుణములు- ఆహికజ్వరమునందు మొదటగల గుణములే కలిగియుండును

గాని చలి విస్తారముగానుండదు-కుదుపు సాధారణగామునుండదు-తలనొప్పి- భారంవిస్తారముగానుండును- మొగం కాండ్రించుండును, అప్పుడప్పుడు పరాకుమాటలుండును- కడుపులోనున్న ప్రకర్లలందున శూలకలిగియుండును. కడుపులోతిప్పు పసరువాంతి- విరోచనబద్ధం- స్వల్పఅల్పాచమానం యివి మొదటకలిగెడుగుణములు- పురీషమునల్లగాను, ఆకుపచ్చగాను,విశేష వాసనగలిగుండును- విశేషంగా నుష్ణముండును - నాలుక బూడెదపూదినట్లుండును-* నాడి వకరీతిగానటించదు జ్వరంతగ్గగానే శరీరమందు చమట పట్టును, ఇప్పుడు చిన్నపాళీఅనబడును,రోగి స్వల్పయోష్ణమువల్ల బాధపడును, యిపుడు తలతిప్పు- సుస్తీకలిగుండును- యీలాగున రెండుఘంటల వరియంతముండి తిరుగా నుష్ణము హెచ్చును, యీలాగు చిన్నపాళీతరువాత పెద్దపాళీతిరుగా చిన్నపాళీవరుసగా యేడు ౧౪, ౨౧, ౨౮, రోజులువచ్చి అటుపయిని విస్తారం చమటపట్టి రోగము తొలుగును జబ్బుచేసే సంగతులయందు చిన్నపాళీకనుగొనుటకు అవకాశముచిక్కకుండును చర్మము పచ్చబడును,నాలుకపచ్చనై శ్లేష్మముచే కప్పబడియుండును,విరోచనందుర్గంధము కలిగుండును,బలముడుగును,నాడి చేతిక్రింద త్రాడులాగున స్టే యుండును, పళ్లయందునరములు లాక్కొనిపోవును, మైకముకప్పును అటుపైని హానికరమైన ఒడలు తెలియకుండా నిద్రలాగువుండే స్తితిలోకి తెచ్చును, దీనిపరిమితి ౫, ౬, రోజులుగాని ౫, వారములుగాని సాధారణముగా ౧౫, దినములైవున్నది- పైత్యోష్ణమునందు పైచెప్పిన గుణములుగాక కడుపులో బాధయున్ను పసరు వాంతి విశ్రాంతిలేకుండుట మైకముగాని పరాకుమాటలుగాని కలిగుండడము ముఖము కాండ్రించియుండును.

నిధానించుట- ఆహికజ్వరమునుంచి జ్వరం పూర్ణంగా విడచిపెట్టకపోవడంవల్లను బడివేటుజ్వరమునుంచి చిన్నపాళీ పెద్దపాళీ కలిగుండుటవల్లను, ఈ జ్వరమునుపోల్చనగును.

సాధ్యాసాధ్యావివేకము- చిన్నపాళీవిస్తారపు సేపుండినయెడలను పె[illegible]పాళీ విశేషతీక్ష్ణముగా లేకుండినను మంచిగాను సాధ్యముగాను యెం

* స్వాభావికముకంటే, ౨-౧౦ పలుకు కాక హెచ్చును.

చబడును, ఆహికజ్వరముకంటే నీజ్వరమిబ్బంది పెట్టును, ఈ జ్వరములో వట్టి జ్వరము పైత్యజ్వరమంత తొందరను కలుగచేయదు.

చికిత్స- ఆహికజ్వరమువలెనే చిన్నపాళి కలిగినప్పుడు క్వైనర్గాని, పాషాణ సంబంధమైన యౌషధములుగాని నివ్వవలెను. ఈ జ్వరము విశేష నీరసమును గలుగచేయునది గనుక—విరోచనసాధనము వగైరాలు జాగ్రత్తగా చేయవలెను. ఈరుజ్మత సంభవించిన స్థలమునుంచి యితర స్థలమునకు రోగిని పంపించుటేజ్వరమందు ముఖ్యము, జ్వరము తగ్గినపుడు క్వయినను Quinine ౧౦ లేక, ౧౫ గ్రేనులు రెండు ఘంటలకొక్క మారు యిచ్చేది. వార్బర్గును, అరఖు, Warburg's tincture. ఈ జ్వరమునందు మంచి గుణము యిచ్చును.

ఈ జ్వరమువల్ల విరోచనములు, గ్రహణి, జ్వరబల్లలు. పాండువు సంభవించును. (నెం ౧, ౨౨, ౩౧, ౨౫, ౨౬, ౪౮, ౫౦, ౬౭, ౮౮,) ఇచ్చేది.

—(*)—

(బడివేటు ఉష్ణము.)

(Febricuia)

ఎడతెగక విశేష ప్రజ్వలముగా కొంచము సేపులో పొయ్యేదైయున్నది. తరుచుగా ౨౪ ఘంటలు కాస్తున్నది.

గుణములు, శరీరము విశేష వేడి, నాడి వేగము, మొగము కాండ్రించియుండుట, నాలుకయందు తెల్లగానుండుట. విదాహము, ఆకలి, మందము, నిస్త్రాణ, తల, నడుము, అవయవములలోను స్థిరముగాని నొప్పులు సాధారణముగా గలిగియుండును. అప్పుడపుడీజ్వరము, చలితోవచ్చి చమటతో విడిచిపోవును.

హేతువులు, దాహము, చలిగాలి, శరీరమున, బట్టకప్పుకోకుండా పట్టించడము. క్రొత్తనగములు భోజనమందుగాని, దాహమందుగాని మితిమించుట, విస్తారముతాగుట, అంటువ్యాధియైన (సిప్లెసిఫీవర్) బలవంతులయందు ప్రవేసించినపుడుగాని, మశూచకము మొదలగు అంటువ్యాధులవల్ల బాధను పొందినవాడు తిరుగా ఆ రోగము అంటినపుడుగాని, యీ

జ్వరము కలుగుచున్నది. నిరూపించుట, యితరజ్వరములనుండి బాధ స్వల్పముగా నుండుటవల్లను, మశూచిక జ్వరమునుంచి నడుములో నొప్పివిశేషముగా యిందులో లేకుండుటను యీజ్వరము కనుగొనబడును. సాధ్యాసాధ్యవివేకము- ఇబ్బంది కలుగజేయునది కాదు చికిత్స- విస్తారతేడివల్లగాని, తాగుటవల్లగాని, వచ్చినజ్వరమునకు వాంతికి యివ్వవలెను, ఉష్ణము- యొక్క గుణములు సాధారణంగా-(F నెం ౮, ౨౨, ౩౧, ౪౮, ౪౬౮)

ఇచ్చుటవల్ల పోవును. యిందువల్ల విరోచనమగును, బలము చేయని ఆహారము యివ్వవలెను. విస్తారముగా, జ్వరము గలిగినపుడు (డోవర్సుపౌడరు) ౧౦ గింజలెత్తు రాత్రి పడుండునపుడిచ్చి యుదయమున పైని చెప్పిన విరోచనమయ్యే మందు యివ్వవలెను. రోగి వకరోజు పరుండవలెను. తేయాకునీళ్లు ఉద్భిజ్యపదార్థములతో సత్తువలేనివి- చలవ కలుగచేసే దాహావస్తువులు పథ్యంగా నివ్వవలయును. జ్వరమున్నంతవఱకు. F నెం ౮౮, ౮౪, ఝూమాఝూముకు యిచ్చేది.

సన్నిపాతజ్వరం Typhoid Fever.

దీనిని ౨౧ రోజు ఉష్ణమని అందురు. (గుణములు) బుగ్గలు యెఱ్ఱగాను, మొగమునందొక విధమైన ఆశగానుండే లక్షణముండును, తొదరగాను, స్వల్పంగాను, దుర్బలంగాను, నాడి యుండును, నాలుక నల్లగాగాని గోధుమవర్ణముగాగాని యుండి యెండిపోయియుండును. పళ్లయందు. పళ్ల కుదుళ్లయందు మలినము గలిగుండును. విరోచనం చెడువాసనగా నుండును, తరుచుగా తెలియకుండా విరోచనమగును, మూత్రంకొంచము చిక్కగా కొంచముగానగును. శరీరముయొక్క *చర్మమెండిపోయి

* కాక నాలుగైదు రోజులు వఱకు క్రమంగా హెచ్చును. సాయంత్రము, ౨డి ఉదయముకంటె యెక్కువగానుండును. ప్రతి పుదయము ౧డి తక్కువ యుండును. గనుక—ప్రతిరోజు ౧డి కాకయెక్కువగా నుండును. ౧౦౪ వఱకు యెక్కును, ౧౦౮ వఱకు కాక హెచ్చుట కలదు. జ్వరంతగ్గునప్పుడు ప్రతిరోజు వుదయం ౧ లేక, ౨ కాక తగ్గుచుండును.

నట్టు పొడిగానుండును. విశేష గాఢమైన జబ్బు చేసినపుడు, ప్రలాపము- చేతులు, కాళ్లు, పుణుకొక్కనుటపక్క బట్టలు తీసివేయుట విశ్రాంతిలేకుండుట, మైకము, తెలివిడప్పియుండుట, శరీరంమీద నల్లనిచుక్కలు, వెక్కిళ్లు, కడుపుపొంగు మూత్రం బంధించుట, గొంతులో గురుపు కలిగియుండుట- ఊపిరిన్నీ, రోగియొక్క దేహమున్ను, పీనుగవాసన వేసుటయు, కడుపుపైని నొప్పి, వాంతి, కడుపులో తిప్పు, విరోచనములు కలియుండును.

హేతువు- చెడిపోయిన జంతు పదార్థములను భుజించుటవల్ల- వేసవిలో విశేషంగా గలుగుచున్నది. చెడిపోయిన జంతు పదార్థములు కలసిన నీళ్లుయేమి, గాలియేమి, శరీరములో ప్రవేశించుటవల్లను గలుగును.

చికిత్స- నరములున్ను, రక్తముయొక్కగున్ను, సత్తువ గలుగునట్లు చేయవలెను. ఇందుకు వైనుసత్తువగల వస్తువు, (పథ్యము) వైనను- నల్లమందు, అమోనియా, మొదలైన వాటివల్ల కుదర్చనగును. శుద్ధక్ష్మతయందు విరోచనబద్ధం గలిగినపుడు అధోమార్గం గుండా పిచ్చకారితో నాముద మివ్వవలెను. అటుపైని గ్రేపౌడరు తరుచుగా నోరు, స్వల్పంగా పట్టేవఱకు యివ్వవలెను. నొక్కుపిడచలు గాని—గట్టి పదార్థములు గాని—తినకూడదు- కోడిగుడ్లు, పాలు, అరరూటు, అనేక తరహాలుగా నివ్వవచ్చును. ఇందులో వేసి పుచ్చుకునేవారవే పుచ్చుకొనవచ్చును. గుడ్లు కొంచముడకబెట్టి కాఫీతో గాని—తేనీళ్లతో గాని—కలిపి యివ్వవలెను. (బీఫ్‌టీ) యనే గోమాంసము నొక్కటి పుచ్చుకొనవచ్చును- పోట్రూవైను మొదటనుంచి కొంచము మొదలుకొని క్రమంగా మూడర్థపావుల వఱకు నివ్వవచ్చును. ఇందువల్ల బలము కలుగును, రుగ్మత బాగా ప్రవేసించుచున్నపుడు, విరోచనబద్ధమైనయెడల నరగిద్దెను ఆముదంలో ౧౦ చుక్కలు (నలమందరఖు) వేసి యిప్పించవలెను. కడుపులో తిప్పు, సోడావాటరులో మంచుముక్క హైడ్రోసైని, కేసిడ్, అనేయరఖు రెండుచుక్కలు, కలిపి యిచ్చినయెడల కుదురును. కడుపుపైని నొప్పి విస్తారంగా నుండిన, ఇఱడజర్ జల్లగలు, నాభికి కుడిప్రక్కను గాని—గుదస్థానము చుట్టున్ను గాని— కజిపించి రక్తము పిప్పించవలెను. నొప్పి పుట్టినయెడల వేడి.

నీళ్లలో గుడ్డ ముంచి పిడిచి దానితో కాచుట, అవపిండి, పోల్టీసు, వేయుట, టర్పెంటాయిలు, కడుపుకు వ్రాసి ఆపైని వేడినీళ్లు, కాచుటవల్లనున్ను పోవుచున్నది. విరోచనము కట్టుటకు యీ దిగువ నుదహరించిన మందు యివ్వవలెను. (F) నెం ౪౭ యిచ్చేది.

కంపౌండు సినమన్ పౌడర్. ... ... ౨౦ గ్రే.
నల్లమందరఖు. ... ... ౫ చుక్కలు.
చాకుమిక్చర్. ... ... ౧ గిద్దెడు.

ఇవి కలిపి రోజుకు మూడునాలుగు పర్యాయములు, నివ్వవలయును- ప్లంబై కం ఓపియోపిల్, ౩, ౫, గింజలెత్తు రోజుకు మూడు పర్యాయములు నివ్వచ్చును. రక్తము పడుట కలిగినపుడు కసగలిగిన వస్తువులు, నివ్వవచ్చును. నల్లమందు, మైలతుత్తం, కలిపి యివ్వవచ్చును. ౫ గ్రేనులు, గేలికేసిడ్, మూడు పర్యాయములు రోజుకు యిచ్చిన రక్తము కట్టును. టర్పెంటైను. ౧౦, ౨౦ చుక్కలు యిచ్చుటవల్ల రక్తము కట్టుటయే కాక కడుపు పొంగును. తీసును- వెక్కిళ్లు క్లోరిఫారమ్, వాసనజూచుటవల్ల పోవును. విశేష దుర్గుణములు లేనపుడు వ్యైనన్, అఱగింజయెత్తు- ౧౫ చుక్కలు నీళ్లతో జేర్చి గంధకపు ధృతిలో కలిపి గిద్దెడు సింకోనా కషాయంలో రోజుకు రెండుమూడు పర్యాయములు రోగము కుదిరేవఱకు నివ్వవచ్చును. రోగము కుదిరిన తరువాత, భోజనమునందు కొద్దికాలము బహుజాగ్రత్తగా నుండవలెను. అజీర్ణవస్తువులేమాత్రము తిగిలినను, రోగము తిరగబడుచున్నది. జ్వరము తగ్గేసాధనములు. (F) నెం ౧౮ యిచ్చేది. నెం ౨౫, ౨౬, ౩౧, ౪౮, ౬౭, ౭౯, ౯౬ లు యీ జ్వరముకు సాధనములుగా తెలియివలెయును.

దద్దురు ఉష్ణము. Eruptive Fevers.

జాతులు. ౧ మసూచికము, ౨ చిన్నమ్మవారు, ౩ వేపపువ్వు- ౪ అడ్డపుట్టి- ౫ జనుపు.

౧ మసూచకము- లేక—స్ఫోటకము. Smallpox,

దీని విషము శరీరములో ప్రవేశించిన తరువాత, ౧౦ దినములకు- ఉష్ణము తగులును. అందునడుము నొప్పి విశేషముగా నుండును. జ్వరమునకుండు గుణములన్నీ యుండును. జ్వరము తగిలిన, ౪౮ ఘంటలకు దద్దురు మొదట నుదుటను, మణికట్టు యందును, కానబడి శరీరమందంతట- క్రమముగా వ్యాపించును. రమారమీ, ౩౬ ఘంటలకు దద్దురు బాగా కలుగును. అపుడు జ్వరము తగ్గును. (తరహాలు-) ౧- స్పష్టము. ౨- మిళితము. ౩- శీతోత్పత్తి- ౪- బలహీనము. (స్ఫోటకమందు) గుణములు ముఖ్యముగా- ౧- స్పష్టమునందు చలివేసిన తరవాత- ౪౮ ఘంటలకు, దద్దురు కలుగును. ఇది మొదట యెఱ్ఱగాను, స్వల్పమైన చిన్న బొటిలలాగు లేచును. మూడవ దినమున ముత్యములగును, అనగా—కుండలగును. వీటిక్రింద ఘట్టిగాను మధ్యను, గుంటయునుండును, వీటియందు నిర్మలమైన రసము కలిగియుండును. ౫- దినమున ప్రతికుండచుట్టు యెఱ్ఱని మచ్చ కలుగును- ఈ మచ్చ వృద్ధిపొందగా- ౬- వ నాడు, కుండ మధ్యనుండు గుంట లేకుండా మొనకలిగి యుండును. ఇపుడు వాటియందు చీముండును. ౮వ నాడు కుండలు పగిలి మాడలు కట్టుటకు ఆరంభించును. ఈ ౮ది రోజులవఱకు- కొంచము గొప్ప జ్వరము కలిగియుండును గాని—ఇపుడు విడిచి పెట్టును- కుండలు విస్తారంగా వేసినట్లయిన తిరుగా వుష్ణమువచ్చి, ౪- ౫- దినములుండును. అటుపైని, ౧౦ దినముల వఱకు మాడలు కట్టుచుండును. దద్దురారంభించినది మొదలు, ౧౮వ నాటినుంచి మాడలు రాలుటకు ప్రారంభించును ప్రతికుండయందు- ౫- ౬ గదులును వాటిమధ్య త్రాడును కలిగియుండును. ఈ గదులలో రసముండును. త్రాడు కుండయొక్క పైభాగమును లోపలికి అణచి పట్టియుండును. ఇందువల్ల మధ్యను గుంట కానును. చీము పట్టినపుడీ త్రాడుపోచున్నది- అందువల్లనే మొన తేరును. ఈలాగు గదులు కలిగినందుకు దృష్టాంతము మాడ రాలగానే మత్సయందు గుంటలు చూచుచున్నాము.

౨- మిళితము- వీనియందు మొదటి దినము, ౨ దినముపైని చెప్పి

న గుణములే యుండును. గాని— జ్వరము తీవ్రముగా నుండును. ౩ వ దినమున నోటియందు గొంతుకయందు ముక్కు మొదలైన అపాయస్థలములందు కుండ దద్దురు కానబడును రుగ్మత విశేషతీవ్రమై దద్దురు విస్తారమైనయడల పరాకు మాటలు, మైకము, సంధిగుణములు పుట్టించును.

౩- భీతోత్పత్తి- ఇది భయంకరమైనది. ఈ పైని చెప్పిన గుణములు గాక— విశేషతొందర గుణములు కలిగియుండును. శరీరం యావత్తు నల్లగా కానబడును. ఇందువల్లనిది- (బ్లాక్ ఫాక్) కుండలు మాడినవని అందురు. ఈ జాతి, ౫- ౬ వ దినమున రోగిని చంపును. తిరిగీ వచ్చే జ్వరము కుండలు చీము పట్టినపుడు, ఉష్ణము తిరుగా తగులును. తరుచుగా గాఢముగా కాచును, కుండలు వొకటికొకటి కలిసిపోయి అసహ్యకరమైన కురుపులు కలుగచేయును. ఒక [illegible] పేటయందు కుళ్లుపుట్టి రోగినిచంపును- ఊపిరి, తిత్తులు, గుండె [illegible], నెదడు వీటియందు వరపు కలుగచేయును. అమ్మవారు విడిచిన సంబంధములువల్ల జీవించుటకు రోగికి- అయిష్టమగును.

౪- బలహీన- ఇది వడ్డిటీకాలు పడ్డతరవాత గాని— ఇంగ్లీషు టీకాలు పడ్డతరవాత గాని— వచ్చేరుగ్మత యిది సూక్ష్మముగా నున్నది. ఇందువల్ల మనుష్యునికి యిబ్బంది కలుగదు.

చికిత్స- జ్వరమునకు సాధారణముగా ఉష్ణములో చేయు చికిత్సలే దీనికిని చేయవలెను. అయితే గాఢచికిత్స గూడదు.

కార్బోనేటు పొటాష్... ... ... ౨౦ గింజలు-
నిమ్మపండ్ల రసము. ... ... ॥ అర అవునుసు.

ఈ రెండూ రెండుగిద్దెలు నీళ్లలో ప్రత్యేకముగా కలిపి యొక దానితోనొకటి కలిపి కొంచము పొంగినప్పుడిచ్చేది, కుండలు పోస్తున్నపుడు నిద్రకలుగుటకున్నూ కుండలయందుండు బాధ పోవుటకున్ను నల్లమందిప్పవలెను. పత్యము సత్తువను కలుగచేసేటట్టున్ను, కాకవస్తువు కానివిన్ని యివ్వవలెను॥ బలహీనమైనపుడు వంటికి సత్తునిచ్చే ఔషధములు నివ్వవలెను. పోర్టువైను, అమోనియా, బారకు మొదలైనవి యివ్వవచ్చును. రుగ్మత

మళ్లునపుడును, తిరుగా జ్వరము కలిగినపుడు సత్తువవచ్చునట్లు సాధనం చేయవలెను. స్వల్పముగా విరోచనసాధనం చేయవలెను. కేల్ మైల్, గాని— బారకుగుండ గాని— కుండలుపైని జల్లవలెను. విశేష సుస్తికి బ్రాంది, నల్లమందు, క్వైనైన్, ఆరతికర్పూరం, పోర్టువైను యిచ్చి పోగొట్టవచ్చును. నెం ౩౨, ౪౫ అగత్యమగుచో నిచ్చేది.

చిన్నమ్మవారు, లేక ఆట్లమ్మ. Chicken Pox.

గుణములు- స్వల్పమైన ఉష్ణము, ౨౪ ఘంటలు కాచును, అటుపైని షీడిన పటాసీ గింజలంతలేసి కుండలు లేచును, అవి బహు నిర్మలములుగానుండును. వేడినీళ్ల చినుకులు దేహమందు పడుటవల్ల కలిగిన పొక్కులువలెనుండును. ప్రతికుండచుట్టు యెఱ్ఱనిమచ్చ కలిగివుండును. వీటిని యింగ్లీషులో (ఎరివొలా) అందురు- కుండలన్నీ యొక్క పర్యాయము గలుగవు మొదట కానబడు కుండలు యెండిపోయి ముడుచుకొని మూడు నాలుగు రోజులలో పక్కు కట్టును- యీ [illegible]లటుపైని మూడురోజులలో రాలును కాబట్టి యీరుగ్మత వారమురోజులకంటె నెక్కువ మితిగలదికాదు- తిరుగా నుష్ణమిందులో తగలదు ఈ [illegible]మునకు (శెకెండరీఫీవర్) అని పేరు ఈ రుగ్మతకు చికిత్సలేకుండనే కుదురుచున్నది- విరోచన బద్ధమైతే సాధారణముగానయ్యేలాగు కంపౌండు రూబర్బుపౌడరు ౧ డ్రాము నీళ్లలోకలిపియివ్వవచ్చును. — — — — —

హేతువు- ఇది అంటురుగ్మతేగాని మశూచకము పుట్టించే హేతువ ఈరుగ్మతనుపుట్టించదు- యిది చిన్నపిల్లలయందును దుర్బలశరీరముకలిగి నల్లగానుండేవారియందును కలుగుచున్నది- పెద్దవాళ్లయందు సాధారణముగాకలుగును దీనియొక్క రసములో టీకాలువేస్తే యీరుగ్మతయొక్క లక్షణములు కానబడవు అనగా కార్యకారి కాదు టీకాలువేయుటవల్ల యీరుగ్మతరాకుండా కాపాడలేదు నెం ౪౫ వాడేది.

——(0)——

(వేపపువ్వు.)

(Measles,)

గుణములు- ముందుగా శైత్యము చేసినను గుణములుకలుగును చలి నిస్త్రాణ, శిరోభారము, తలనొప్పి, ముక్కడము, దగ్గుగొంతుకు బొలుగు రాయడము ఊపిరితీయుటకుయిబ్బంది, తుమ్ములు,ముఖముదురద,కండ్లమంట, కనపొట్టలుబ్బు, కండ్లనుంచి ముక్కునుంచి నీళ్లుకారడము, వాంతి, కడుపులోతిప్పు, విదాహము, నాలుకయందు మలినము కలిగియుండి జ్వరములో సాధారణముగానుండే గుణములుండును తనుకాక ౭౨ ఘంటలైనతరవాత దగ్గివంటియందు స్వల్పబొటిమలు పుట్టును- యిది మొదటముఖముమీద ముందుగా దోమకాటులాగు కానబడును యివి మొదట ప్రత్యేకముగానుండే గుండ్రని మత్పులుగానుంధు నుక్రమంగా నివికూధుకొని గుంపు గుంపుగానగును ముఖమొనందు మెడయందుతప్ప ఈబొటిమలు దేహమునకలసేయుండును- సాధారణముగా నీదద్దురు కలిగిన మరునాడు జ్వరము పోతున్నది మూడవ దినమునుంచీ బొటిమలు తగ్గుటకు ఆరంభించును ౫.వ నాటికి బొత్తిగాపోవును- అప్పుడు చర్మంమీద వుల్లిపొరలాగు పొట్టులాగు రాలిపోవును-ఇప్పుడీస్థితిలో ఒకానొకపుడు విరోచనములు పట్టుకొనును దద్దురు కనపడగానేయుష్ణము శైత్యగుణలమున్నీ పోవుచున్నవి గాని సాధారణముగా అనేకమందికి హెచ్చయి దద్దురుపొట్టులాగు రాలుసమయమున పోవుచున్నది- ఈరుగ్మత సాధారణముగా ౯ రోజులు మొదలు ౧౨రోజుల వరకునుండును- కొందరు వేగమే తెరిపిగానుందురు.

నిధానించుట- అడ్డపుటియందు దద్దురు అర్ధచంద్రాకృతిగాను మిక్కిలి యెరుపుగానుంధును- వేపపువ్వులో మొదట జలుబుగుణంలన్నీ కలిగియుండును అడ్డపుట్టిలో నుష్ణంవచ్చిన నాల్గవదినమున దద్దురు పుట్టును- గొంతుకు పచ్చిపుండుచేసియుంధును- రోజియోలా అనే రుగ్మతయందు రొంపప్రధమమునగలుగదు. ఈలక్షణములవల్ల నీ వేపపువ్వు నీ రెండురుగ్మతలనుంచీ భేదింపవచ్చును.

— — —

సాధ్యాసాధ్య వివేకము- సాధారణముగా యిబ్బందికలుగచేసేది

కాదు, బలమైన దేహులయందు హానిని కలుగజేయుట యరుదు, దుర్బలులైన పిల్లలయందీరుగ్మతయొక్క శైత్యగుణములు, ప్రబలములాయనా, యిబ్బంది కలుగజేయును. దుర్గుణము లేవసిన విశేష ఆతురత, గొంతుకు యలుగురాయుట, వాంతి, వెక్కిళ్లు, విరోచనములు, పరాకు మాటలు, కాళ్లు, చేతులు, చలవలు, విస్తారము చమట- నరములు చుట్టుకొని పోవుట.

హేతువులు——మశూచకమునకువలెనే యిదిన్నీ అంటుజాతి వ్యాధియైయున్నది. దీని విషము శరీరములో ప్రవేశించిన పిమ్మట- ౮ మొదలు ౧౮ రోజులు వరకు రుగ్మత కానబడదు. ఒకపర్యాయము రుగ్మత గలిగిన తరవాత తిరిగి యారుగ్మత తరుచుగా గలుగదు. ఒకానొకపుడు రెండేసి, అంటుజాతులయొక్క విషములు దేహములో ప్రవేశించి యొకటి పోయిన తరవాత నొకటిగాని——యొకటి యుండగా మరియొకటిగాని—— వచ్చును. మశూచకము వేపపువ్వు యీలాగు వచ్చును, నెంరలా-వాడుక చేయవచ్చును.

అడ్డపుట్టి. Scarlet Fever,

సూత్రము——విశేష మెరుపుగానుండే దద్దురుతో కూడిన జ్వరము.

ఇదిమూడు విధములు. ౧ సాధారము. ౨ మధ్యమము. ౩ తీవ్రము. ఇందులో మొదటిది యిబ్బంది చేయునది కాదు—— మూడవది తరుచుగా మృతికలుగజేయును.

——*) మధ్యమము. (*——

పైన చెప్పిన అంటువ్యాధులవలెనే జ్వరము తగిలిన రెండవరోజున మంకినపువ్వు ధాతువు కలిగిన దద్దురు కనబడును. గొంతుకలో నుసిగలిగి కొండనాలుక నివతలవతలనుండు స్థలమెఱ్ఱబడి గుటక వేయుటకు దుస్తరముగాను నొప్పిగాను నాలుక యెఱ్ఱగాను చెవులయందును చెక్కిళ్లవెనకను నొప్పిగానుండును. ఉష్ణము బహుతీవ్రముగా కాయును, తనుకాక- ౧౦౫ డి, వరకు హెచ్చును. శైత్యనాడికలిగి యుండును. అనగా నాడి, త్వరగానుండును. విశ్రాంతి తలనొప్పి బలహీనము ముఖము వెల్లికళకలిగి

౫, ౬వ దినమునుంచి దద్దురు తగ్గును, దద్దురనగా దోమ కాటువంటి చిన్న బొబ్బలు కలిగి వుండును. ౮వ దినము నుంచి దద్దురుండగావత్తు, ఊళ్లిసారలాగు రాలిపోవును. ఈలాగు, ౨. ౩. వారములు గాలును, ఇప్పటిలో సాధారణముగా జ్వరము కలుగుచున్నది. ఇదియే (శెకెండరీఫీవర్) అని వాడుకొందురు. ఈసమయమందే రోగియొక్క ముక్కులో నుండి చెవి నుండి రక్తము పడుటారంభించును. కళ్లు కలుగును, మెడమీద భాగము, కుళ్ళుట కారంభించును. అందువల్లనన్న చావును, కలుగచేసేటట్లు రక్తము పోవును. శరీరములోని పుఱుగులు (లివర్) గాని యూపిరి తిత్తులు గాని—బాధనొందును. విరేచనములు గ్రహణి కలుగవచ్చును. ముఖ్యముగా, ఈ రోగమువల్ల కలుగునది, ఒడలు వాపు, ఈ రుక్మతయందు సాధారణముగా గలుగదు. అందువల్ల పుట్టుగుదబ్బ యూపిరితిత్తులు స్వాభావికముకంటే విస్తారము పనిచేయవలసి యుండును.

—*) సాధారణము. (*—

ఈ తరహాయందు గొంతుకు బాధకలిగి యుండదు, పైనిచెప్పిన గుణములనేకము లుండును గాని—విశేషము వడిగా నుండవు.

—*) తీవ్రము. (*—

ఈ తరహాయందు రుక్మత ప్రారంభము వద్దనుంచీ మెడ దగ్గిరకుళ్లుట విస్తార రక్తము కారుట ముక్కు వెంబడి, చెవులు వెంబడి, ముక్కి వెంబడి, మైతము- రక్తము కారును. ఇందులో గలుగు జ్వరము సన్నిపాతజ్వరము వలె నుండును. విశేష [illegible] గలిగియుండును. ఇందులో చికిత్స కార్యము లేదు.

సాధ్యాసాధ్య [illegible]—సాధారణము యిబ్బంది లేదు. సాధ్యము రెండవతరహా బల్హీన [illegible]లలో కలిగితే జబ్బు కలుగును. సాధ్యము, [illegible]

[illegible] హేతువు—[illegible] వల్ల [illegible] ర [illegible] దద్దురు [illegible] రుక్మతై [illegible] యిరోప్పా [illegible] లోను అనేక స్థలములయందు [illegible] రుక్మత కలుగ

దు. ఈ దేశమందు యిప్పుడు కానబడుచున్నది. ఈ రుక్మతవల్ల బాధను, పొందినవారు తిరుగా బాధపడుట యరుదు. ఈ రుక్మత వచ్చిన వారికి తేరుగా వచ్చినపుడు సాధారణముగా దద్దురు కనబడదు గనుక—ఇదొక తరహా గలదు.

పరిమితి—రుక్మత ప్రారంభము మొదలు దద్దురు కలిగే వరకు ౨౪- ౪౮, ౭౨ ఘంటలగును. దద్దురు కలిగినది మొదలు యాదద్దురు పోయే వరకు ౬, ౮ దినములగును. దద్దురు పోయినది మొదలు రోగమయ్యే వఱకు ౩ వారములు రమారమి యగును. రోగము పరిమితి ౮, మొదలు ౩౦ రోజులై వున్నది.

చికిత్స—విశేష కాకకాకుండా శుభ్రముగానుండే స్థలములలో రోగిని నుంచవలెను. జంతుసంబంధమైన భోజనము కాకుండా సులభముగ జీర్ణమయ్యేవి పథ్యముగా నివ్వవచ్చును. నిమ్మవంటి రసము మంచి నీళ్లలో కలిపి యివ్వవచ్చును. సోడా, యాసిడ్, ఇవ్వవచ్చును. దద్దురు పోయేటప్పుడు సాధారణమైన విరోచనముల మందివ్వవలెను. చికిత్సచేయుటకు నారంభించినపుడు ప్రథమతః.

ఇపికాకు............ ౨౦ గింజలు.
వైను ఆంటుమనీ......... ॥ అర ఔన్సు.
పెప్పరుమెంటు వాటర్ ౧౨ డ్రాములు.

ఈ మూడు కలిపియిస్తే వాంతియగును. అటుపైని అనగా మరునాడు

మెగ్నిష్యాసల్ఫస్ .... ౧ ఔన్సు.
సునాముఖి కషాయము...... ౨ ఔన్సులు-

ఇవి కలిపి యివ్వవలెను. లేనియెడల తెల్లాముదము బాగా నివ్వవలెను. సత్తువైన రోగికివ్వడముగామున్నయెడల మొదట ౨౦ ఘంటలలో టార్టరు యమిటిక్ బహుస్వల్పముగా కడుపులో తిప్పుపుట్టేలాగు యిచ్చేది-తను కాక విస్తారముగా నుండినపుడు ౧౦ నిమిషములు మించకుండా వేడినీళ్లు స్నానము చేయించి కాక చేయికుండా చలవను కలుగ చేయవలెను. గొంతుకు బాధ విస్తారముగా వుండినా, జలగలు ౬, ౧౨ గెజేవ [illegible]

మూలలందు అంటించవలెను. ఆ పైని నీళ్లతో వుడికించిన పోల్టీసు వెచ్చని
ది విస్తారముగా గొంతుకకువేసి కట్టవలెను. సాధారణముగా నొప్పి యు
న్నపుడు ఆవపిండి పోల్టీసు గొంతుకమీద కట్టవలెను. ఓపోడల్డాగు తైలము
గొంతుకకు మర్దనా చేయించవలెను. కాస్టిక్ ౫ గింజలెత్తు ॥ అరడ్రా
ము నీళ్లలో కలిపి రోజుకు ౨ పర్యాయములు గొంతుకలో నెట్టగానున్న-
భాగమునకు రాయవలెను. కంపౌండు యిన్ఫ్యూషన్ ఆఫ్ రోజులో మరి
కొంచము యాసిడ్ కలిపి గొంతుకకు తగిలేలాగున గండూషను చేసేది,
గొంతుకయందు చెడువాసన విశేషముగానున్నపుడు పెరమేంగినేటు పో
టాష్ నీళ్లలోకలిపి పుక్కిలించవలెను. ౨ డ్రాములు క్లోరేటు, పోటాష్
నీళ్లు ౧ ఔన్సులో కలిపి ॥ అర డ్రాము హైడ్రోక్లోరికేసిడ్ చేర్చి ౬ ఔ
న్సుల నీళ్లలో కలిపి యిది పుక్కిలించి మింగవలెను. ఈస్థితిలో నాలుగా
రవున్సుల వైను రోజుకు నివ్వవలెను. ఇందుకు క్ల్యారెట్ ప్రశస్తము. సత్తువగ
ల పదార్థములు పథ్యము వైనుయివ్వవలెను. దద్దురుపోయి పొరరాలిన
పిమ్మట, ౧౫ దినములవరకు రోగి కాకమీద నుండవలెను. నివసించు గృహ
ము చల్లగానుండకూడదు. రోగికి విశేషముగా సౌఖ్యము కలుగజేయవలె
ను. పకుండియుండవలెను. ఈ రుగ్మతయందు సన్నిపాతగుణములు కలు
గునపుడు బహుహాని కలుగజేయుచున్నది. అప్పట్లో (నైట్రికేసిడ్, క్ల్యా
రెట్) అయినా యివ్వవలెను, కాకపుట్టించేదైనా, నివ్వవలెను. అనగా-
బ్రాండి. ఈ రుగ్మతవల్ల జలోదరము వల్ల వాపు కలుగుచున్నది. అందుల
చికిత్స వెనుకనుంచి తెలియజేయుదగును.

ఒడలు వాపు. General Dropsy.

సూత్రము—దేహమందుండు నీరొక విధమైన చర్మములోపలకును
దేహములో మరికొన్ని పొరలలోను జేరుటవల్ల నా రుగ్మత కలుగుచున్న
ది. ఈ రుగ్మతయొక్క భేదములు తలలో నీరు జేరినపుడు హైడ్రోకెఫేలస్
చాతిలోపలనుండు పెరి తిత్తులను కప్పుకొనియుండే పొరలో చేరినపుడు, హై
డ్రోథొరేక్సు యనన్ని గుండెకాయను కప్పేపొరలో జేరినపుడు హైడ్రో
పెరకార్డియా పేగులు పైని యుండే పొరలో చేరినపుడు - జలోదర

మునిన్ని, యసైటిస్, వృషణములలో నీరు జేరినపుడు నీటిబుడ్డ, హైడ్రోసీల్
ఒడలు వాపు దేహమందంతట కలిసినపుడు ఒడలువాపు, అనసర్కా— ఊపిరి
తిత్తులందు కలిగినపుడు యడీమా పల్మోనము యనిన్ని వాడుకొందురు. వీటి
నిగురించి ప్రత్యే ప్రత్యేకము తెలియజేయుదుగును.

హేతువు—దేహమందు నీరును పుట్టించేటటువంటివిన్ని ఆనీరుపీల్చి
వేసేటటువంటి రెండు విధములైన నాళ్లు గలవు. ఈ నాళ్లలో నీరు పుట్టించు
చే విస్తారముగా పనిచేసే రెండవ విధము, యెప్పటిస్థితిగా పనిచేయకుండు
వల్లగాని కలుగుచున్నది. ఈ రెంటియందుండు సముత్వము చెడుటవలన,
నీరుగ్మత కలుగుచున్నది పీల్చే నాడులూరకుండి నీరు కలుగజేసేది పని
చేయుటవల్ల కలుగుచున్నది.

—౦) ఈ రుగ్మత రెండు విధములు. (౦—

౧ అశుభ్ర రక్తము, ప్రవహించుటలో, ఆ ప్రవాహమునకు అడ్డు క
లుగుటవల్లగాని సింపాదిగా ప్రవహించుటవల్లగాని— కలుగుచున్నది.

౨ వది—దీనియందు గుండెయున్ను, నిర్మలమైన రక్తము, ప్రవ
హించే నరములున్ను, విశేషముగా పనిచేయుచున్నవి.

మొదటి విధము—గుండెకాయ యొక్క కుడిభాగపు వాపు అని,
తెలియబడిన నరములను. త్రాళ్లతో కట్టుటవల్లగాని—కాయలు రక్తన
రములమీద, నణచుటవల్లగాని—నురుసుదబ్బ, ప్లీహ- వీటియందు రక్తము,
ధారాళముగా ప్రవహించక పోవడమువల్లనున్ను, కలుగుచున్నది. గర్భిణి
గానున్నపుడిట్టి హేతువులవలనే వాపు కలుగుచున్నది. అనగా పిండమున్న
సంచి రక్తనరముల మీద నొక్కుటవల్ల నా రక్తప్రవాహమున కడ్డంచే
సినదై రక్తములోనుండు, ఒక విధమైన నీరు రక్తనాళ్లగుండా పైకి చ
మర్చబడి దేహమునందు వ్యాపించి యీ రుగ్మత కలుగజేయుచున్నది.

రెండవ విధము—గుండెకాయ యొక్క యడమభాగమువైపు క
లుగుచున్నది. ఇందులో గుండెకాయ యెర్రరక్తపు నరములు, ఆర్టరీస్ పరు
చుటవల్ల కలుగుచున్నది. ఉదాహరణము—పేగులుపై పొరలేక బెసరా
యను పెరిటొనియుంయందు ఒకుప్రవల్లనున్ను, చేరు దిగుటవల్లనున్ను, జలో

ఉదరము నీటిబుడ్డ గలుగుచున్నది. గుండెకాయ పెరుగుటవల్లను కూడా. ఈ రుగ్మత పుట్టుచున్నది.

గుణములు—సాధారణముగా సాయంత్రమందు శీలమండలందు పాదములందును, వాపుతో వచ్చుచున్నది. ఈ వాపు ఉదయమందునపుడు పోవుచున్నది. అయితే క్రమముగా నిలిచిపోయి పైకి వ్యాపించి తొడలమొదలగు పైభాగములకు యెక్కుచున్నది. గాఢమైన జబ్బు చేసినపుడు చేతులు, వక్షస్థలము, మెడ, ముఖము, వీటియందు వాపులు గలుగును. శరీరములోపల సహితము యిట్టిస్థితిలో నీరుగలుగుచున్నది. వాపు కలిగిన చోటను నొక్కితే గుంటపడును. రీనల్ డ్రాప్సీలో తప్ప అనగా - గురజాలలో జబ్బుచేసి, అందువల్ల పుట్టు ఒడలు, వాపులో తప్ప అల్పాచమానము, కొంచముగాను, విశేషరంగుగానుండును. చర్మము చల్లగాను, యండిపోయినట్టు విస్తారము వాపున్నపుడు బిగిగాను, తళుకుగానుండును, క్రమముగా అనేకచోట్ల బద్దలై నీరు పైకి స్రవించును. ఒకానొకపుడు పొక్కులుగాని కుళ్లడముగాని—పుట్టును, గుండె కొట్టుకోవడము కడుపు పొంగడము, యెగవూపిరి, మైకము, కలిగియుండును.

సాధ్యాసాధ్యవివేకము—దేహములో కాలేయముల్లో భాగములవల్లను పుట్టినపుడును పురాణమైనపుడును విస్తారజబ్బు చేసినపుడును, తప్ప సాధ్యము.

చికిత్స, ౧ హేతువును తీసివేయవలెను. ౨ వంటియందు నీరును. తగ్గించవలెను. ౩ దుర్గుణములను నీరును పోగొట్టి కుదర్చవలెను.

౨. ఇందుకు చమటను పుట్టించేటటువంటివిన్ని అల్పాచమానము, అధికముగా చేసేటటువంటివిన్ని, విరోచనమయ్యేటటువంటివిన్ని, ఔషధము యివ్వవలెను. మనిషియొక్క దృఢమునుపట్టి విరోచనములకు యివ్వవలెను. సురాకారము, ౧౦ గింజలెత్తు రోజుకు మూడు పర్యాయములు- నీళ్లలో కలిపి యివ్వవలెను. కంపౌండు జాలఫ్, ౨౦ లేక, ౪౦ గ్రేనులు- యిచ్చి విరోచనము చేయించవలెను. లేనియెడల గింజలో నాల్గవవంతు మొదలు, ౧ గింజెత్తు, యలిటేరియమ్, యిచ్చినయెడల విరోచనమగును- మందు మోతాదు రోగియొక్క స్థితినిపట్టి ఆలోచించవలెను.

పిల్ హైడ్రార్జిరై............ ౫ గింజలు.

పల్విస్ సిల్లా .... ౧ గిం

డిజిటేలిస్ పొడరు. .... ॥ అరగింజ.

ఇవి కలిపి మాత్రచేసి రోజుకు మూడు పర్యాయములు యివ్వవలెను. విశేషబలము చెడిపోయిన రోగులకు.

టించ్చరు డిజిటేలిస్...... ౧౫ చుక్కలు.

టించ్చర్ ఫెర్రై .... ౨౦ చుక్కలు.

ఇవి గిద్దెడు నీళ్లలో కలిపి యివ్వవలెను. టించ్చర్ డిజిటేలిస్ సబ్బు తైలములో కలిపి పైకి మర్దించి రోజుకు రెండు పర్యాయములు చేయించవలెను.

పిల్ సిల్లాకో........ ౧౦ గింజలు.

క్యాలమేల్......... వకటి నాలుగోవంతు గింజ.

జూనిపెరాయిల్...... ౧ చుక్క.

ఇవి కలిపి మాత్రలుచేసి రోజు మూడు దఫాల నివ్వవలెను. ఈమాత్రలు నురుగు దబ్బ జాడ్యము... వాపులో నివ్వవలెను.

క్రీమిటార్టర్...... ౧॥ ఒకటిన్నర ఔన్సు.

సల్ఫేటు ఆఫ్ పొటాష్. ॥ అర ఔన్సు.

స్కిల్ పొడరు ..... ౨ డ్రాములు.

టార్టార్ యెమిటిక్... ౧ గింజ.

ఇవి కలిపి నూరి మిలిగంటెలో నాల్గవవంతు తీసి రోజుకు ౪- ౫ పర్యాయములు నీళ్లలో కలిపి యివ్వవలయును.

ఎక్స్ట్రాక్టు కాలోసింతు... ౪౫ గ్రేనులు.

గ్యాంబోజి... ... ... ౩ గ్రేనులు.

ఎలిటీరియమ్...... ౧॥ ఒకటిన్నర గ్రేను.

ఎక్స్ట్రాక్టు అయ్యాసామి ౧౨ గ్రేనులు.

ఇవి కలిపి బాగా నూరి ౧౨ మాత్రలుచేసి యుదయ,సాయంత్రములందు, ఒకొక్కటి చొప్పున యి... సురాకారము రోజుకు మూడుపర్యాయ

ములు యివ్వవలెను. ఈ మాత్రలలో బ్లూపిల్ మాత్ర వకటింటికి ॥ అరగింజయెత్తు చేర్చవచ్చును. టర్పంటైను క్యాంతారిడిస్ స్పిరిట్సు జూనిపర్, ఈ రుగ్మతలందివ్వవచ్చును. మెగ్నిష్యాసల్ఫస్, ౧ డ్రాము సురాకారము ౧౦ గేన్లు నీళ్లు, ౧ ఔన్సు కలిపి రోజుకు ౩ - ౪ పర్యాయములు యివ్వవలెను.

సురాకారము... ... ... ౧౫ గింజలు.

పోటాసి బైకార్బోనేటిస్... ౩౦ గింజలు-

స్పిరిటస్ జూనిపర్రై... ... ... ॥ అరడ్రాము.

ఇర్ఫ్యూషన్ బకూ .... ౧ ఔనుసు.

ఇవి కలిపి రోజుకు మూడుపర్యాయములు యిచ్చేది.

ఇందుకు పథ్యము, నీరుగల పదార్థములు యివ్వకూడదు. మాంసము, పాలు, రొట్టె, ఇవ్వవచ్చును- జిన్ సారాయి, యీ రుగ్మతలో పుచ్చుకోనడమువల్ల చాలా మేలు గలుగును. పథ్యమైన కాయకూరలన్ని తినవచ్చును. రుగ్మత కుదిరిన తరువాత పోర్టువైను మొదలగు రక్తమును- వృద్ధి పొందించే అవుషధములు యివ్వవచ్చును. F నెం ౯- ౧౪- ౧౭- ౨౦- వాడుక చేయవచ్చును.

జలోదరము. Ascitis,

సూత్రము—బెసరాలో నీరు చేరుటకు జలోదరమని పేరు.

గుణములు—అల్పాచమానము కొంచమగును. విదాహము కాళ్లు కొంచము పొంగు, ముఖము కళాహీనమై యుండును. కొంచము వాపువుంటే ముఖమున నుండవచ్చును. కడుపు పెరిగి వుండును. కడుపుమీద, రెండు చేతులు వేసి వకచేతి వేళ్లతో వకపక్కనొక్కి రెండో చేతి వేళ్లతో మొదటిచేతి వేళ్లకు నెదురుగుండా కొట్టినయడల నీరు చేతికి తగిలినట్లులగును. కడుపు ఘట్టిగా నుండును, విస్తారము నీరు జేరితే యెగవూపిరి కడుపుమీద నరములు జేరడము కండ్లయందు నీరు గ్రమ్మట గలిగియుండును, విరోచన బద్ధము- కలిగియుండును కాళ్లువాపును గలుగును. కొందరిలో కంఫు పచ్చబడును. ఈ

గుణముయకృద్రోగసంబంధము కొంచము దగ్గువుండును కొందరిలో మూత్రమువండితే తోడుకొనును- చిన్నపిల్లలోయులోదరము యకృతు పెరుగుటచే కలుగుచున్నది.

హేతువు- ఒడలు వాపుగలిగే హేతువులే యీరుగ్మతయందు గలుగుచున్నవి. బిడ్డనుకన్న తరువాత బెసలోపట్టు చెడుటవల్ల గలుగును. ప్లీహ మొదలైనవాటిరుగ్మతలవల్ల గలుగును.

నిరూపించుట- ఇతరరుగ్మతలనుంచి ప్రత్యేకించుటకు నీరుగ్మతలో రోగి యెటుపరుంటే అటువైపును నుదరము విస్తారముగానుండును. యీరుగ్మత పుట్టినపుడు ముందుగా పొత్రికడుపుపక్షనుంచి వాపుపుట్టును. కడుపుతోనున్నమనిషి కడుపులోపిల్ల కదలుచుండును యిదిగాక కడుపులోపిండము యొక్క గుండె కొట్టుకోవడము వినబడును.

సాధ్యాసాధ్యవివేకము- ఒడలుయావత్తు వాపుకలిగినపుడు జలోదరముండడముగాని దేహమందీ ప్లీహ మొదలగువాటివల్ల కలిగినపుడుగాని జలోదరమసాధ్యము రోగికి జ్వరముతగులుచున్నపుడును విస్తారముగా యెండిపోయినపుడు నిబ్బంది పెట్టును సత్తువుగలిగినట్టియు, వృద్ధులుకానట్టి వార్లయందు సంభవించి దుర్గుణములులేనియడల కుదురును.

చికిత్స- దేహములోని నురుగుదబ్బ ప్లీహ మొదలగునవి చెడిపోయి యీ రుగ్మతను కలుగచేసినపుడు నివారణ కావడము బహుఅసాధ్యము అయితే ఉపశాంతి విరోచనసాధనమువల్లను, మూత్రసాధనమువల్లను, కలుగుచుండును దేనియందైనా వరపువల్ల నీరుగ్మతకలిగినపుడు రససంబంధమైన మందులివ్వనగును పొక్కపలస్త్రి వేయవచ్చును కడుపునందునొప్పి యుండునపుడు జలగలుపట్టించి ఆవపిండిపోట్టీసు వేసి నీటికాపడము పెట్టేది అటుపైని నోరుపట్టునట్లు రసమివ్వవలెను జలోదరము నురుగుదబ్బ ప్లీహాగుండె మొదలగువాటివల్ల కలిగినపుడు ఆస్థానములందు గుణమిచ్చే ఔషధములివ్వవలెను ఒడలు వాపులో చెప్పినవుషధములే యిందులోనివ్వవలెను.

—————:(o):—————

సురాకారము ...... ౧౦ గింజలు.

టించెరుసిల్లా ...... ౧౦ మి

రోజుకు మూడుపర్యాయములు నీళ్లలో వలవ యిచ్చి యుదరము పైని ఫ్లానలుగుడ్డ బిగించికట్టవలెను. గుడ్డకట్టక ముందు-

అయొడైడ్ ...... ౧౦ గింజలు.

కొబ్బరినూనె. ... ౧ గిద్దెడు.

కలిపి కడుపుమీద రాయవలెను- లేనియెడల టింక్చర్ డిజిటేలిస్ అయినా టింక్చర్ అయొడైడ్ అయినా సబ్బు తైలములో కలిపి కడుపుమీద మర్దనా చేసి ఫ్లానలుగుడ్డ కట్టవలెను- ఉదయసాయంత్రము ఒడలువాపులో చెప్పిన నం ౧౨ రు మాత్రలివ్వవలెను- ఔషధముచేత కు లొంగనపుడు ఆసుపత్రికి రోగిని తీసుకువెళ్లి కడుపు బొక్క పొడిపించి నీరు తీసివేసేది. నెం ౧౭. ౬౦ వాడేది. — — — — — — —

(జలావృతశ్వాసకోశము.)

హైడ్రోథోరేక్సు. (Hydrothorax.)

సూత్రము- ఊపిరితిత్తులను కప్పే పొరలో నీరుచేరి యుండును.

గుణములు- ఎగవూపిరి- ఊపిరిధ్వనులు చాతీమీద చెవిపెట్టి జూచితే యీనీరు చేరియున్న భాగమున వినపడవు. గుండెలో భారమున్న పట్టుకలిగియుండును- గుండె కొట్టుకోవడము యెక్కువగానుండును. పొడిదగ్గు కలిగియుండును. బాధలేనిప్రక్క ను పరుండుటకు రోగికి చాలా యిబ్బందిగానుండును. సాధారణముగా పరుండలేడు వక్షస్థలములో యిరుప్రక్కలందీనిని కలిగినపుడు పరుండుట అశక్యము- నీరుచేరిన ప్రక్క పైకి నుబ్బెత్తుగా కానబడును. ఈవుబ్బెత్తులోపల యుండే నీటి యొక్క పరిమితి కొద్దియుండును. ఊపిరి బాగా తీసినపుడున్నట్టే ప్రక్కయెముకలు పైకివుండును.

చికిత్స- ఈగుస్వస్థతయందు ఆసుపత్రికి తీసుకువెళ్లి విశేషజబ్బుగా నుండినయెడల రంధ్రంపొడిచి నీళ్లు తీసివేయవలెను- నీళ్లు తీయించివేసినతరువాత గుడ్డబిగించి చాతిచుట్టూ కట్టవలెను. వాపులో చెప్పిన చికిత్స యీఅస్వస్థతయందు చేయవచ్చును. ముఖ్యముగా డిజిటేలిస్ యివ్వవలెను డ్రై కప్పింగు (Drycupping) వేసేది అనగా నిది గాజు ముంతకాక

(ఖుడినూవల్లిసం.)

ఊపిరితిత్తులయందు నీరు చేరడము దీనియందూపిరితీసుట యిబ్బందిగా

నుండును. ఇందువలన నితరవాపులు కలుగును, వక్షస్థలములోని యితరవాపులవలె నిది సాధారణముగా కనుకొనుటకు శక్యము కాదు.

జలావృత హృదయము.

హైడ్రాప్స్ పెరికార్డియై. (Hydropericardium.)

గుండెకాయను కప్పియుండే పొరమధ్యను నీరు చేరుట- ఈఅస్వస్థత నాడి కొన్నిదెబ్బలుకొట్టి యూరకుండి తిరుగా కొట్టుచుండుటవలను గుండె కొట్టుకొనుటవల్లను గుండెలో పట్టువల్లను, కనుకొనవచ్చును. ముఖము ఆశగానుండును ముఖమునందువాపుకలిగియుండును సాధారణముగా క్రింది కనిపొట్టయందు యీవాపు గలిగియుండును. — —

చికిత్స- ఈపైని చెప్పిన రెండురోగములు ఒడలువాపులోనిచ్చేమందులవల్ల కుదురును- విరోచనములు, మూత్రము కావడమునకు హరించుటకు సాధనములు చేయవలెను- హరించడము రసమువల్లను, పొటాస్ ఐడైడ్ వల్లను కలుగుచున్నది. నెం ౯౨ యిచ్చేది.

స్కర్వీ. (Scurvy)

సూత్రము- రక్తములో జబ్బువల్ల కలుగుచున్నది.

గుణములు- ఈఅస్వస్థత క్రమముగా నిస్సత్తువ రావచ్చును మొగము పాలిపోయిగాని పచ్చగాగాని యుండును. పళ్లయొక్క చిగుళ్లుబ్బి కొంచము రాపిడి తగలగానే రక్తముకారును. ఆచిగుళ్లు మెత్తగానున్న కండలివుండును. ఊపిరి దుర్గంధముగా నుండును. చర్మము యెండిపోయినట్టునన్ను, తళుకుగాను, బిరుసుగాను, కమిలినరంగుగల మచ్చలు రక్తమువల్ల కలుగుచున్నవి. కాళ్లు, ఒడలువాపున్న శరీరములోనుండు దుమ్ములయందు నొప్పులున్న చాతీలో బిగించియుండునట్లుండుట యూపిరితీయుటలో బాధగానుండడము అల్పాచమానము పిస్తారరంగుగాను, కొంచముగానైన విశేషవాసనకలిగియుండును కురుపెక్కడైననున్నయెడల దానిఅంచు కమిలినట్టుండును. కురుపుమీద కుళ్లిచెట్టుండును అక్కడకురుపునుంచి కుళ్లునీరు కారుచుండును. రుస్వస్థత పూర్ణముగా ప్రవేశించినపుడు ముడుకులువంగకుండా లొంకుపోవడము కలిగియుండును. రోగకదులటకు అసాధ్యమై యుండును శీలమండలువాపున్న పోట్లుకలిగియుండును. కుడ లెండిపోయి యుండును

నాశికనుండి, నోటనుండి, వుత్సబుడ్డ వెంబడిని రక్తముకారును. విరోచనము లౌను విరోచనములు దుర్గంధముగానున్ను రక్తమిశ్రముగా నుండును.

నిధానించుట- ఈరుగ్మత నొకపర్యాయం జూదినతరువాత పొరపాటున చెందుటకు అవకాశము చెందియుండదు.

హేతువలు- సత్తువగలపదార్థములు భుజియించకపోవుటచేత నుద్భిజ్జపదార్థములు తినకుండుటవల్ల నుప్పుపెట్టిన మాంసమువగైరాలు చాలాకాలము భుజించుటవల్లను అశుభ్రమువల్ల నీరుగ్మతకలుగుచున్నది. ఇంకా అశుభ్రవాయువు విశేష మలచబహెందేలాగున పాటుపడడమువల్లనుకూడా కలుగుచున్నది. సముద్రముమీద దూరపుప్రయాణం చేయునపుడును నాటునకూడా యీహేతువులు తటస్థించినపుడు సాధారణముగా నీరుగ్మత కలుగుచున్నది.

సాధ్యాసాధ్యవివేకము- నవీనములైనరుగ్మతలు జబ్బుచేయవు పురాణించుటవలన హానికలుగును.

చికిత్స- మంచితిండ, ఉద్భిజ్యపదార్థములతోను కొంచము పులుసుగలిగిన పండ్లతోనివ్వవలెను- నిమ్మదబ్బ- నారింజవగైరా పండ్లివ్వవలెను- సముద్రంమీదను రోజుకుగిన్నెడు నిమ్మపండురసంయివ్వవలెను- చారివ్వవచ్చును బార్కి- స్ట్రైనర్ రసము మినరల్, యాసిడ్, గోరువెచ్చనినీళ్లు స్నానము చేయించవలెను. కాళ్లు, వినగరు, సిరకా, కలిపిననీళ్లతో కడిగించవలెను. బంగాళాదుంపలపొడి, నిమ్మపళ్లరసం, పంచదారనీళ్లుకలిపి దాహముగానివ్వడము బహుగొప్ప సాధనమైయున్నది సాధారణముగా నాసుపత్రియందు వాడుకచేయబడును. సిట్రిక్, టార్టారిక్ మాలిక్, యాసిడ్లు, కలపళ్లు వేళ్లు మొదలైనవి యివ్వవచ్చును బంగాళాదుంపలందు విశేషముగా సిట్రిక్ యాసిడ్, పొటాష్‌తో కలిసివుండును- ఈరుగ్మతకు ముఖ్యము నిమ్మపంటిరసం F వెం ౬౮- ౬౫- ౭౧ ౮౬- ౮౭ వాడుకచేసెను.

ప్లూరసీ. Pluerisy

ఊపిరితిత్తులను కప్పిపొరయందు కలిగేవరుపు (యింప్లమేషన్) అయియున్నది.

భేదములు- ఒకవైపునుండేటిది రెండువైపులనుండేటిది కొంతమట్టుకునుండేటివిదిన్నీ యివి నూతనములైగాని, దీర్ఘములైగాని, యుండును.

గుణములు- దీనిలో మొదటగుణము వక్షస్థలముయొక్క చను మొనలుండే భాగములో తీక్ష్ణముగా పొడిచేనొప్పియున్నది. ఈనొప్పి నొక్కుట వల్లనుగాని, దగ్గుటవల్లనుగాని, యూపిరి బాగాతీయుటవల్లనుగాని, నొప్పియున్నప్రక్కను పరుండుటవల్లనుగాని, యెక్కువగును- ఎగయూపిరి పొడిదగ్గుయుండును- యీదగ్గువల్ల రోగిబాధపడును ముఖమునందు వెర్రికళయుండును ఉష్ణము, వేగముగాను స్వల్పముగాను శ్వాసకోశములోని కురుపు చితుకుటవల్లనున్ను గురదాలజబ్బువల్లనున్ను కూడాకలుగును అణచడముకు శక్యముకాని నాడికలిగియుండును నాలుక దిట్టముగ మలినముగలిగుండును. విదాహామువిశ్రమము లేకుండుట స్వల్పముగా గాఢమైనరంగుగల అల్పాచమానముగును.

హేతువులు- ఆధార హేతువు వాతదేహమందును నడికాలపు మనుష్యులందును గలుగుచున్నది.

హేతువు- రొంప- చలవ- చలిఘాలి పైనుండుకాక తక్ష్ణము తగ్గుటవలనగాని, హెచ్చుటవల్లనగాని, గలుగుచున్నది. గాయములు, దెబ్బలు, పక్క ఎముకలు విరగడము, యుష్ణము యీరుగ్మతను కలుగచేయుచున్నది.

చికిత్సనొప్పియున్నప్రక్కకు కాపడము పెట్టవలెను- ఆవపిండిపోల్టీసుగాని, అవిశపిండిపోల్టీసుగాని వేయువలెను.

నల్లమందు......... ౧ గ్రే
క్యాల్ మెల్ ...... అర గ్రే
టార్టర్ ఎమిటిక్ ... కటియెనిమిదవవంతు గ్రే

కలిపి మాత్రలుచేసి పూటకొకటిచొప్పున రోజుకు 3 పర్యాయములివ్వవలెను. జేమ్సుపౌడరు స్వల్పమోతాదులుగా తరుచుగా నివ్వవలెను

టార్టర్ ఎమిటిక్ వకటినాలుగవవంతు ఔ
మానుపలస్త్రీ ౧ అ

రెండూకలిపి నొప్పియున్నప్రక్కమీద రాయవలెను పొక్కుపలాస్త్రీ కూడా వేయవచ్చును విరోచనము, నీరుడు నెక్కువకావడముకు సాధనములు చేయవలెను- నొప్పియున్నప్రక్కను జలగలుకూడా పట్టించడము

సాధనమైయున్నది- నెం ౩౭ ౩౮ ఇచ్చేది.

కాస్టిక్ ఫ్యూరసీ.

పైని చెప్పినరుగ్మత చాలాకాలమునుండి ఉపశ్శాంకలోనికి తెచ్చుచున్నదిదీనియందు హెక్టిక్ జ్వరమున్ను నాడి తొందరగా కొట్టుకోవడమును రోగిజబ్బులేని వైపున పరుండుట అసాధ్యమున్ను కలిగియుండును జబ్బుప్రక్కయెత్తుగానుండును.

చికిత్స-

క్యాల్ మేల్. ౩ గ్రే

పిల్ సాపోనిస్ కో. ౧ా గ్రే

౧౨ మాత్రలు చేసి ౩-౪ పర్యాయములు రోజువొక్కంటికిచ్చి నోరుపట్టగానే మానివెయ్యడం ఐడైడు ఆఫ్ పొటాశియం పూటకు ౫ గింజలెత్తు చొప్పున నీళ్లలోకలిపి యివ్వవలెను మనిషి విశేషనీరసించినపుడీచికిత్స వుపయోగింపుచున్నది అయిడీన్ పలాస్త్రీ పైనిరాయించవలెను రోగియొక్కబలమునను, సత్తువను, కలుగచేసేయౌషధములవలన భద్రపరచవలెను మనిషి విశేషం తూలిపోయినపుడు వైనుసత్తువగలతిండి యివ్వవలెను.

న్యూమోనియా. P nuemonia.

భేదములు- ఒకయూపిరితిత్తియందుగాని, రెంటియందుగాని, యీరుగ్మతప్రవేసించును ఊపిరితిత్తి పైభాగంగాని లోభాగంగాని, బాధపొందును- ఎడమువైపుకంటె కుడిభాగమందుండే తిత్తితరుచుగా బాధనుపొందును.

గుణములు- విస్తారముచలికలిగి జబ్బుచేసిన యూపిరితిత్తి ముందుభాగమందుగాని, యావైపుభుజములోగాని, నొప్పికలిగియుండును ఊపిరితీసుట కిర్రుబందిగానుండును జిగురుకలిగి క్రమముగా యినపతుప్పురంగుగల కెళ్లగలిగిన దగ్గుకలిగియుండును ఈరుగ్మతలోనిదిముఖ్యమైన గుణముగానున్నది. జ్వరము, చపలనాడి, పొడిగాను కాకగాను దేహము- వేడియూపిరి- పెదివెలు నల్లగానుండుట తలనొప్పిగలిగుండును ఈకడపటిరెండుగుణములు శిరస్సునుండి తిరుగా వచ్చురక్తప్రవాహమునకు అడ్డుగల్గుటవల్ల గలుగుచున్నది. చాతీమీద చెవిపెట్టి వినుటవల్ల ఒకవిధమైన ధ్వనికలుగును ఈధ్వని

చెవివద్ద కొన్నితలవెంట్రుకలు రెండువేళ్లతో నలుపుటవల్ల కలిగెడు ధ్వనివలెనుండును రుగ్మత పురాణించుటవల్ల నూపిరితిత్తి గట్టిపడి యాధ్వని మానిపోచున్నది. చిన్నపిల్లలయందు ముక్కుశిరములు వూపిరి తీయునపుడె గురుచుండును కాక ౧౦౪ వరకెక్కును నిముషమునకు ౪౦ మారులూపిరితీయును- వారము, పదిరోజులలో తరుచుగా జబ్బుచేయనిస్థితిలో నిమ్మళించును.

నిధానించుట- ఈరుగ్మతయందు దగ్గుయొక్క కెళ్లవలను యితరదగ్గులనుండి భేదింపశక్యమగును.

హేతులు- ఆధారహేతువు విశేషధ్వనితో చాలాసేపు మాట్లాడుట విశేషసారాతాగుట.

ప్రజ్వలహేతువులు- చలవపైనుండు వాయువయందు మార్పుగలిగినపుడు నీరుగ్మతగలుగుచున్నది. వేపపువ్వువలనున్ను కక్కాయిదగ్గు పీటివల్లకూడా నీరుగ్మతగలుగుచున్నది.

సాధ్యాసాధ్యవివేకము- రోగియొక్క వైస్సు దేహపటిమి రోగముసంభవించుటకు పూర్వము రోగియొక్క ప్రవర్తనయివి యిందుకు ముఖ్యకారణముగానున్నది. బాల్యులు- పెద్దవాళ్లకంటె నీబాధనుతరుచుగ నొందుచుందురు విశేషముగ కెళ్లపడిపోవడమున్ను విశ్రాంతికలగడము నీరుగ్మతలో మంచిగుణములుగనున్నవి- తలనొప్పి, పరాకువూటలు, నాలుకపొంగు, పెదెవెలునల్లపడుట, కాళ్లుచేతులునల్లపడుట, చలి హెక్టిక జ్వరము చికిత్సకులోపడిన వెగయూపిరి నాలుకయందు మవినముగలిగి యుండడము దుర్గుణములైయున్నవి.

చికిత్సవిరోచనములకు సాధనముచేయవలెను యిపికాకు ౫ గింజలు- టార్టర్ ఎమిటిక ౧ గింజలోరావవంతెత్తు నల్లమందు ప్రత్యేకముగా నీరుగ్మతలో నివ్వకూడదు- చాతీపైని పొక్కుపలాస్త్రీగాని, టార్టర్ ఎమిటికు పలాస్త్రీగాని, రసపలాస్త్రీగాని, మర్దనాచేయవలెన.

క్యాల్ మెల్ ...... ౨ గ్రే

టార్టర్ ఎమిటిక... అర గ్రే

మాత్రలుచేసి రోజుకు ౨-౩ పర్యాయములివ్వవలెను హెకటిక్ జ్వర

ము మొదలైన దుర్గుణములుగలిగినపుడు అమోనియాబ్రొంది మొదలగున వి యివ్వవలెను క్లోరిన్ మినరల్ -ఆసిడ్ కలిపి యివ్వవలెను ఇందుకుపత్యము కాకచెయ్యనవి సత్తువైన పదార్థములివ్వవలెను రోగియుండేగది చల్లగా గాని వెచ్చగా గాని యుండకూడదు రోగికి సుఖమైనంతమట్టుకు తలక్రింద మెత్తపెట్టవలెను రోగము దీర్ఘకాలము నిలిచినతరువాత రసముగాని ఐయొడైడ్, ఆఫ్ పొటాష్- బారుకకషాయముతో కలిపిగాని ఇవ్వవలెను నెం ౨౫-౨౬ ౭౮ ౭౫-౮౮-౮౯-౯౦-౯౧ ఇవ్వవలెను.

హిమాప్టిసిస్- రక్తకాస Hamoptysis.

గుణములు- గుండెలోభారము- పట్టు- కాకకలిగియుండును. వూపిరివిడుచుటకిబ్బంది దగ్గు ఎగయూపిరి జ్వరముకలిగియుండును. నోటివెంట రక్తముపడినపుడు ముందుగా గొంతుకులో నుశిపుట్టును. నోరుప్పగానుండును దగ్గుతోబడ్డ రక్తము విస్తారముగాను ఒకటేమారుగాను పడినపుడు మలినమైనరంగుగలిగి నురగగానుండును. సాధారణముగా యెఱ్ఱనిరంగుండును చపలమైనట్టిన్ని అణచితే నూరకుండే నాడికలిగియుండును. కొంత మందియందు దగ్గుయేమిగొంతుకులోను నుసిలేనిదే నోట రక్తముచేరినిండును. పైకిపోయినరక్తముయొక్క పరిమితినిపట్టి దేహమందు గుణములుండును విశేషరక్తముపోతేనేతప్ప మృతికలుగదు.

నిధానించుట- రక్తముక్రక్కకోవడము- హెమిటెమిసిస్ నుంచి యున్నినరక్తము నురగకలిగియుండుటవల్లను రక్త మెఱ్ఱరంగుకలిగుండుటవల్లను భేదింపనగును. కడుపులోనుంచి వాంతిచేసుకున్న రక్తము నల్లగానున్ను కొంతముద్దకట్టినదిగానున్ను జీర్ణకోశమునందుండు పదార్థములతో కలసియుండును గాని నురగగానుండదు.

హేతువులు- ఆధారహేతువులు- తెగబలియుట- నాజూకైనదేహము రక్తమునందొకవిధమైన జబ్బుగలుగుట- వూపిరితిత్తులయందు కాయలుపుట్టుట గుండెకాయయందు రోగముగలుగుట.

ప్రజ్వలమేతువు- విశేషము కసరత్తుగాని పాటుపడుటగాని దెబ్బలువగైరా విశేషధ్వనిగా చాలాసేపు మాట్లాడుట కాకనుంచి చలవకు తత్తణము మారిపోవుట చల్లనిఘాలి వైను, సారాయి, హద్దులేక తాగుట స్త్రీ

లయందు ముట్లు కావడము ఆటంకమైనయెడల రక్తమూపిరితిత్తులలోనుంచి నోటివెంబడపడును.

సాధ్యాసాధ్యవివేకము- ఇతరరుగ్మతవల్లను కలుగునపుడీరుగ్మత విశేష ఇబ్బంది కలుగచేయునదికాదు. మూలవ్యాధిగాని ముట్లుగానిపోయి యీరుగ్మత కలిగినపుడు హానికలుగచేయును క్షయలోగాని క్షయకుముందుగాను యీరుగ్మత కలిగినపుడు విస్తారకాలము రోగిజీవించినను హానికలుగును గుండెకాయ జబ్బువల్ల గలిగినపుడు త్వరగా హానికలుగ చేయుచున్నది.

చికిత్స- మంచుగెడ్డ నోటియందుంచవలెను, మంచుకలిపిననీళ్లువగైరా దాహమిచ్చుటవల్లను బహుకార్యకారి. గంధకపుధృతి నీళ్లలోకలిపినది ౩౦ చుక్కలు గిద్దెడునీళ్లలోకలిపి రోజుకు ౪-౫ పర్యాయములివ్వవలెను. నల్లరఖు ౧౦ చుక్కలు మోదాత్తుకు చేర్పుట కూడా మేలు కలుగచేను. పటికగుండ చేసి ౫ గింజలెత్తు పూటకివ్వవలెను. గేలికేసిడ్ అదే ప్ర రోజుకు ౩-౪ పర్యాయము లివ్వవలెను. నల్లమందు ౧ గింజెత్తు గాలికేసిడ్ ౫ గింజలెత్తు గంధకపుధృతినీళ్లలోకలిపినది ౫ చుక్కలు యిన్ఫ్యూషన్ రోజీయాసిడై ౧ నర ఔన్సుకలిపిరోజుకు మూడుపర్యాయములివ్వవలెను. పిల్యూలా ప్లంబైకం మోపియో ౩ గింజలు మొదలు ౫ గింజలెత్తువరకు రోజుకు మూడుదఫాల నివ్వవలెను.

టింక్చరు విరాట్రివిరడిన్ ...... ౧౫ చుక్కలు.
అక్వీఅనీసై ... ... ౧ ఔన్సు

కలిపి రోజుకు మూడుదఫాలనివ్వవలెను. మేటికోగుండ నల్లమందుతోగాని ఎట్టదిగాని అయిదుగింజలెత్తు మాత్రచేసి ౩ పూటలందివ్వవలెను. యీసాధనములన్నీ యీరుగ్మతయందు ముఖ్యముగా చెప్పనవిన్నీ గుణమిచ్చేవియైయున్నవి నెం ౩౨- ౮౨- ౮౬ యివ్వవలెను.

క్షయ. Phthisis.

గుణములు- ఇదిముఖ్యమైన రెండు విధములు చాతిబిగించినట్టు మొదటనుండును. దేహములో కాకగానుండును. స్వల్పమైన నుసిగల దగ్గుకలుగును. నిస్త్రాణ- అశక్తి- పాటుపడునపుడగుపడుచుండును, ఉన్నతస్థలము

న కెమ్మునపుడు మెరిసి ధారాళముగను పసి యిబ్బందిగానుండును. నాడి చే
పలముగాను మెత్తగాను, శరీరము వేడిగానుండును, ఈ వేడి సాయంత్రమున ము
ఖ్యముగానుండును. ఈ గుణములు సాధారణముగా రక్తము నోటినిపడేవర
కు రోగివల్ల నలక్ష్యపెట్టబడును. ఈ రక్తముష్మతను క్షయిలో మొదటిస్థితి
ని తెలియజేయుచున్నది. రెండవ స్థితియందు దగ్గిన కెళ్ల కుళ్లునట్లుండును.
దగ్గ స్థితిలో విస్తరించి రాత్రియందు విశేషయిబ్బంది కలుగజేయుచుండును
వక్షస్థలముయొక్క పైభాగమున్ను దిగువభాగము నొప్పి కలిగియుండు
ను. ఊపిరి తొందరగాను, ప్రక్కను పరుండునపుడిబ్బందిగాను, తుదకు
కుళ్లిన కెళ్ల దుర్వాసనయున్ను, హెక్టిక్ జ్వరమున్ను కలుగుచున్న
రాత్రియందు చాలాసేపు విశేష చెమటపట్టుచుండును. అందువలన రో
బలము చెడిపోవుచుండును. పగటియందు దేహము వేడిగాను, ప
ను, ముఖవర్చస్సు క్షీణించి తుదకు విరోచనములు పట్టుకొని రోగిని
లకొట్టి మరణమును కలగ చేయును లేనియెడల రాత్రి చెమటవల్ల
దగ్గు, జ్వరము తగిలినపుడు ౧౦-౨ వరకు కాకయేమిను. కెళ్ల, విస్తారము
గా కుళ్లినపుడున్ను మృతిబొందును. యిప్పుడు రోగిత్వరగా బాగుపడవలె
ననే యిచ్ఛకలిగియుండును. ఈ రుగ్మత ప్లూరసీతోగాని, యితర దగ్గులతో
గాని, ఒడలువాపు రోగాని, అప్పుడప్పుడు చేరియుండును.

నిధానించుట- కెళ్లవలన హెక్టిక్ జ్వరమువల్ల నీరుగ్మతను కనుగొన
వచ్చును. లైకరుపొటాసీ- యీ కెళ్లమీదను పోసినయెడల కఫమైనయెడల
నీరైపోచున్నది. చీమైతే- గట్టిపడుచున్నది మొట్టమొదట కెళ్ల నురగలా
గుండును. తరువాత ముద్దవలెనుండి నీటిలోవేస్తే అడుగుకు మునుగును.
మొత్తముమీద ఈ రుగ్మత రెండు సం॥ రములకు అంత్యమగుచున్నది. రో
గముబలముగానుంటే రెండు సం॥ రములలోగానే అంత్యమగును. విశేష
బలమైతే మాసములలోగానే ఆఖరు చేయును. దీర్ఘమునైనపుడు మధ్యమధ్య
రక్తకాసవలన బాధపడుచు చాలాకాలముండును. — — —

హేతువులు- ఆధార హేతువు తల్లిదండ్రులవల్ల కలుగుచున్నది. పశు
వులనుం పురుషులందు దగ్గుగల ప్రదేశములందునికి. — — — —

పరిజ్వలనములు- న్యూమోనియా రొంప, ఉబ్బస, రాజరోగము, సు
ఖరోగములు, మసూచకము, వేపవుప్పు, ఈరోగములు గలుగచేయుచు
న్నవి. కొన్ని పరాగము లీరుగ్మతను పుట్టించును. సూదులు చేయువాం
డ్లు, రాతిపనివాండ్లు, ముత్యపు బొత్తాయులు చేయువాండ్లందిరుగ్మతకలు
గుచున్నది. — — — — — —

సాధ్యాసాధ్యవివేకము- నవీనమైనయెడల నీరుగ్మత కుదురుచున్నది. ప
దిరినయెడల ఔషధములన్ని కార్యము లేదు. — — — — —

చికిత్స- స్వేదము పుట్టించెడి ఔషధమునివ్వవచ్చును. కెళ్లను పోగొ
ట్టు ఔషధములివ్వవలెను. హైడ్రోసైనికాసిడ్- 3 చుక్కలు నీళ్లలోకలిపి
రోజుకు మూడుపర్యాయములివ్వవలెను. సత్తువను కలుగచేసే మం
దివ్వవలెను. మినరల్ ఆసిడ్, బాకుకు, క్వైనన్, ఇనుపసంబంధమైన
మందులు- జింకు, సిన్కోనల్, ఇపికాకు, అమోనియా మొదలైన ఔ
షధములివ్వవలెను. కషాయములు- నల్లమందుతో చేసిన మందులివ్వవలెను.
కాడలివ్వరాయిలు (చాపతాసె) ఈరుగ్మతయందు ముఖ్యముగా కార్య
కారిగా వున్నది. చమురుగల భోజనములు, సత్తువైన తిండి, పోర్టువైను,
బ్రాంది మొదలగునవి యివ్వవచ్చును. ఆవుపాలీరుగ్మతను కుదుర్చును.
అనేకులు కేవలము పాలు పుచ్చుకొనుటవల్లనే బాగుపడుదు
రు. అయొడైడాపు పొటాష్ గాని, అయొడైడాపు అయిరన్ గాని,
రుగ్మత హరించే కొరకివ్వవలెను. మొదటది 5 గింజలెత్తు బార్లీ కషా
యములో కలిపిచ్చేది. అయొడైడాపు అయిరన్ 1 గింజెత్తు యెక్స్ట్రాక్ట్ జెన్
షన్ 5 గింజలెత్తులోకలిపి మాత్రలుచేసి యుదయ సాయంత్రములందీయ
వలెను. చలిగాలిగాని, చలిగాని, తగలకుండ ఫ్లేనలుగుడ్డ చాతీచుట్టున్ను క
ట్టవలెను. చాతీయందు నొప్పి గలచోట జలగలుపట్టించవలెను. నేపాళపు తై
లముగాని, టార్టర్ ఎమిటిక్ ఆయింటుమెంటుగాని, పైనిరాయించవలెను
ఐడిన్, పైని రాయించవలెను. సముద్రపుగాలి యిండుకు మంచిదైవున్నది.
పైనిచెప్పిన యీచికిత్సలు నూతనమందు చేయవలెను రుగ్మత బలముగా
వున్నపుడు వాంతికివ్వవలెను- సల్ఫేటుజింకు 20 గింజలెత్తు ఉదయము

లేవగానె ప్రతిరోజుగాని, రోజువిడచిరోజుగాని, నీళ్లలోకలిపి రోగి యొక్క బలమునుపట్టి యిచ్చి కొంచము వేడినీళ్లివ్వవలెను. పొడిదగ్గు కలిగివున్నపుడు వాంతికిచ్చుటవల్ల హానికలుగును. రాత్రియందు విశేషచమట, దగ్గు, *జ్వరము, గుండెదడ, విరోచనములు, రక్తకాస, ఇవి మిక్కిలి యిబ్బందిని కలుగచేయును. గుండెదడ- టింక్చర్ డిజిటేలిస్ 10 లేక 20 చుక్కలు నీళ్లతో నిచ్చుటవల్ల కుదురును. దగ్గు- కసగలవస్తువలు బుగ్గనుంచుటవల్లను. నల్లమందు స్వల్ప మోతాదులుగా నిచ్చుటవల్లను కంపౌండు సిరప్ పిలు 5 గింజలెత్తు- యక్ట్రాక్టుకోనియంయిచ్చుటవల్లకుదురును. యక్ట్రాక్టుఅఫ్ స్ట్రామోనియం 1-6 గింజెత్తు స్ట్రామోనియంచుట్టలు కాల్చుటవల్ల దగ్గుకురుచు యక్ట్రాక్టులిక్కరసుతోకలిపి బిళ్ల చేసి బుగ్గనుంచుకుంటె దగ్గుకుదురును. ముఖ్యమైన యౌషధము- జ్వరము. డిజిటేలిస్సు కలిపిక్వయినను పెద్దమోదులవల్లను గోరువెచ్చని నీళ్లలో గుడ్డముంచి పిండేసి ఒడలంతట తు వల్లను అయిడోపారం చాతీకిపూయుటచేతను పోవును. దాహములివ్వలను రాత్రియందు చమటలు గంధకపుద్రుతి నీటిలోకలిపినది ౨౦ చుక్కలు నీళ్లలోకలిపి రోజుకు 3 పర్యాయములివ్వవలెను. ఈమందులో ౧-౪ వంతు గింజమార్ఫియా,కలుపుట శ్రేష్ఠము. ఇందుముఖ్యము జింకుఆక్సైడు ౨ గ్రేన్సులు రాత్రియిచ్చుట దీనితో బెలడోనాగాని మార్ఫియాగాని కలపవచ్చును- క్వయినను గేలికేసిడ్డు యివ్వవచ్చును పికోట్రాక్సీను (pi crotxine .) 1/60 గ్రే మాత్రలుగాయిస్తేకట్టును మస్కరీను- పిలోకార్పీను- అగరికసు- చమటను, కట్టించును, వాంతి- హైడ్రోసైనికేసిడు, బిస్మిత్తు యిచ్చుటవల్ల కుదురుచునది.

కార్బొనేటు బిస్మిత్తు.	౧౦ గింజలు.
హైడ్రోసైనికేసిడు.	౫ చుక్కలు.
తుమ్మజిగురు.	౧ డ్రాము.
సిరపైఆకేష్టినై	౧ డ్రాము.
నీళ్లు	౬ డ్రాములు.

*దగ్గుకు F నెం౪౬యిచ్చేది. *బలహీనమునకు F నెం౭౩-౧౭౫-ఇచ్చేది

కలిపి రోజుకు మూడుపర్యాయములివ్వవలెను. బలహారము కానివస్తువులు పథ్యము. మాంసాదులు పెట్టకూడదు. విరోచనములు కలిగియున్నయెడల F నెం॥౧౭౯- ౧౩౦ ఇచ్చేది. అజీర్ణమునకును కార్బొనేటు సోడియిచ్చేది. F నెం ౧౨౩- ౧౨౨- ౬-౧౨ యిచ్చేది. ఘట్టి పదార్థము లేమి, నొక్కు పిడచలేమి తినకూడదు. జావవలెనుండు పదార్థములు భుజించవచ్చును. రక్తకాస కలిగున్నయెడలను, రక్తకాసలో చెప్పిన యౌషధము లివ్వవలెను. రుగ్మతయొక్క కడపటి దశయందు వైను, అమోనియా, బహుకార్యకారిగా తలంచి యివ్వవలెను. మాల్టు, చాపనూనె హైపాఫాస్ఫేటులైను, కొబ్బెరనూనె, మేకపాలు, గాడిదపాలు, పాలమీగడ, వీటిచే కొందకి కుదురును డాక్టరుకోచిగారి ట్యూలకిలీను. (Tubercuine) పిచ్చికా బహు వేగము కుదురును. పిల్లలలో నెం ౪౫ యివ్వవలెను.

రొంప. Cold.

నాసికయందు ఒకవిధమైన వొరుపు గానున్నది.

గుణములు- ముక్కులో బిండపెట్టినట్లుండును, తల బరువుగా నుండు మొదట ముక్కు నాసికలు పొడిగానుండి తరువాత రొంప కారును వరుపు హెచ్చినకొద్దీ కండ్లనీరు కమ్ముచుండును గొంతుకు ఎలుగురాని పొడి గానుండినట్లుండును. ఊపిరితీయుట కిబ్బందిగానుండును శరీరమంతట నొప్పి బహునీరసముగానుండును ఈగుణము లొకరోజుగాని, రెండు దినములుగాని, యుండిపోవును.

ఇందుకు చికిత్స- తరుచుగా జేయడము సంభవించదు. అప్పుడపుడు ఒక్కమారు దేశమంతట జనులను బాధించును- అప్పుడు విశేషతీవ్రముగా గుణములు కానబడును. అప్పటిలో దీనిని, ఇన్ఫ్లూయంజా అనివాడుకొందురు. ఇప్పటిలో నీదిగువ చెప్పబడు మందులవల్ల కుదుర్చబడును. సాధారణమైన శైత్యములో F నెం॥ ౮- ౪౮ చే పోవును.

పొటాసీక్లోరసు.	౫- గింజలు.
బ్రాంది.	౧- ఔన్సు.
నీళ్లు.	౧- ఔన్సు.

కలిపి పుచ్చుకొనుటవల్ల కుదురుచున్నది. లేనియెడల విరోచనములకు పుచ్చుకోవలెను. — — — — —

వాంతికి, ఇపికాకు. — ౨౦ గింజలు.

టార్టర్ ఎమిటిక్. — ౧ గింజ.

వేడినీళ్లలో కలిపి పుచ్చుకోవలెను. అటుపైని అర్థపావు వేడినీళ్లు వాంతి ఐనప్పుడు పుచ్చుకొంటూ వుంటే సులువుగా వమనమగును. వేడినీళ్ల లో పాదములుంచుకొని పావుఘుంట వేళ వఱకు కూర్చోవలెను. ఇందువల్ల రొంప పోచున్నది డోవర్సుపౌడరు ౧౦ గింజలెత్తు పరుండబోవునపుడు పుచ్చుకోవలెను. బారుకు మొదలైనవి యివ్వవచ్చును. — —

స్పిరిట్సు తరునైటరు. — — ౨౦ చుక్కలు.

టింక్చరు క్యాంఫరు. — — ౧౫ చుక్కలు.

ఇపికాకు. — — — — ౧ గింజ.

స్పిరిట్సుక్లోరిఫారం సాధారణమైన రొంపయందిచ్చుటవల్ల కుదురును. రాత్రి పరుండు వేళను కడుపునిండా చల్లని నీళ్లు తాగవలెను యిందువల్లనే కొందరికి కుదురుచున్నది. ఇన్‌ఫ్లూయింజాలో (Influenza,)

టింక్చర్ ఓపియమ్. — — ౧౧ చుక్కలు. —

స్పిరిట్సీతరు. — — — ౪౦ చుక్కలు. —

కర్పూరపునీళ్లు. — — — ౧ ఔన్సు. — —

కలిపి యివ్వవలెను. — — — — — — — — —

ఇపికాకువైను. — — — ౧౦ చుక్కలు.

సిరపుపాపవరిసు — — — ౧ డ్రాము.

స్పిరిట్సు అమోనియా. — — ॥ అర డ్రాము.

కర్పూరపు నీళ్లు.— — — — ॥ అర ఔన్సు.

ఇవి కలిపి యిచ్చుటవల్ల పోవుచున్నది. F. నెం ౫, ౪౮, ౮౪, వాడేది.

సైనాన్కిటాన్సిలేరిస్. గొంతునొప్పి.

గుణములు- రొంపతో సాధారణముగా వచ్చుచున్నది. కొండనాలుక యిరుప్రక్కలందున్ను వెనక భాగమందు నొరుపుగలిగి యుండును.

నోటికి వెనక ప్రక్కను యెఱ్రగాను, చెవుల యందు నొప్పి, గొంతుకు-యలుగురాశి యుండి జ్వరము కలిగి యుండును. కొండనాలుక పెరిగి-నోటి యొక్క వెనక భాగమునకు తగులుచుండును. అందువల్లన చిన్నదగ్గు కలిగియుండును. రోగి వెనకకు పరుండునపుడు దగ్గు విస్తారముగా వచ్చుచున్నది. ఈ రుగ్మత క్రమముగా నిమ్మళించవచ్చును- లేనియెడల కొండనాలుక సమీపమునకు కురుపులగును. — — —

సాధ్యాసాధ్యవివేకము చాలాకాలము అశ్రద్ధ చేయుటవల్లను తెలివితక్కువ చికిత్స చేయుటవల్ల నిబ్బంది కలుగును.— — — —

చికిత్స కంఠమునకు జలగలు గాని, కాకను పుట్టించే తైలములు గాని మర్దనా చేయవలెను. స్పాంజిలు గుడ్డ మెడకు చుట్టవలెను. ఇన్‌ఫ్లమేషన్ కెప్సికం, టింక్చర్ మిర్, పుక్కిలించవలెను. పుక్కిలించడమనగా, గొంతుకలో ఔషధములుంచుకొని గలగలలాడించి యుమ్మి వేయవలెను. విరోచనసాధనము చేయవలెను. గొంతుకులో కురుపుపుట్టిన యెడల పగలగొట్టుటకు వాంతికి యివ్వవలెను. కొండనాలుక పెరిగినపుడు క్యాస్టిక్ అంటించవలెను. లేనియెడల క్యాస్టిక్ నీళ్లలో కలిపి పుల్లకు, దూదిచుట్టి అందులోముంచి కొండనాలుకకు పట్టించవలెను. పొక్కవలా (స్త్రీ) కంఠముకు వేయడమునను వుపయోగించును. కంఠమునకు అయిడను ప్రాయవలెను — క్లోరేటు పొటాషు, టింక్చర్ మర్ 9 నీళ్లు యివి కలిపి గండూషణ చేయించవలెను. పటిక- కాచు- నీళ్లు- ఈమూడున్ను కలిపి గొంతుకు పుండుగానున్న సమయమున గండూషణ చేయవలెను. — —

పొటాసిక్లోరేటిస్. ... ... ౫ గింజలు.

ఇపకాకువైను. ... ... ౨౦ చుక్కలు.

హైడ్రోక్లోరికేసిడు. ... ... ౧౫ చుక్కలు.

నీళ్లు. ... ... ౧ ఔన్సు.

కలిపి రోజుకు 3 పర్యాయములిచ్చుటవల్ల శైత్యముండు వల్లపడుచుండే యీ యాపత్తు బాధలు పోవును. నెం ౭౩- ౭౪॥ ౭౫- ౬౧- ౧౦౪ యిచ్చేది. — — — — — — —

బ్రోంకైటిస్. Bronchitis

ఊపిరి తీయు నాళములందు ఒకవిధమైన యొరుపును బ్రోంకైటిస్ యనిపేరు. ఇది మూడు విధములు. — — —

౧. అక్యూటు బ్రోంకైటిస్. ... ...
౨. క్రానిక్. ... ...
౩. సీనైల్ కటార్. ... ...

౧—అక్యూటుబ్రోంకైటిస్. ... ...

గుణములు- గుండెలలోనొప్పి బరువు- పట్టుకలిగి యుండును. ఛాతీలో బోరవెనుక పచ్చిగా నుండును. తెల్లనైన పలచని కెల్ల గలిగి దగ్గుగలిగి రోగముముదిరిన తరువాత కెంఫముద్ద కుల్లియుండును జ్వరమున్ను దగ్గుటవల్లగాని పనిచేయుటవల్లగాని యెక్కువయ్యే యెగయూపిరిన్ని గలిగి విశేష రొంపయందుండు గుణములు కలిగియుండును. — —

౧౧ క్రానిక్ బ్రోంకైటిస్.

గుణములు, యీరుగ్మత అక్యూటుబ్రోంకైటిస్ వల్లగలుగుచున్నది. అప్పుడప్పుడు ప్రత్యేకముగా గలుగుచున్నది. రొంపయందుండు గుణములతో ప్రవేశించి అక్యూటుబ్రోంకైటిస్ యందుండు గుణములు గలిగి యుండును, గాని గుణములంత తీవ్రముగానుండవు కెంఫ యొకప్పుడు విస్తారముగాను ఒకప్పుడు స్వల్పముగాను పడును. ఈ రుగ్మత అనేకతరహాలుగా శరీరమున పట్టి కలుగుచున్నది. — — —

౧౧౧- సీనైల్ కటార్.

గుణములు ఎగయూపిరి యీ సధ్వనిగల దగ్గుతో కెంఫ పడడము, మాంద్యము, నిస్సత్తువ, కాంభు, చేతులు, చలవలు కమ్మియుండుట కొన్ని కేసులయందు, కెంఫ విస్తారముగా గలిగి దానిని యుమ్మివేయుట కవకాశము గలుగుగక యూపిరితీయలేక, మృతిబొందుదురు. ఈ రుగ్మతయందు గొంతుక యూపిరి నాళము యావత్తున్నుగానుండి యూపిరి నాళము యొక్క చివరలు కఫముచేత నిండి వుండును. — — —

చికిత్స— సీమ అవశపిండి పోల్టీసు, ఛాతీకి వేసేది. తీవ్రమైన గుణములుతగ్గిన తరువాత ఛాతీపైని పొక్కేమందు వేసేది. — —

ఛాతీకి జలగలు గాని, కపింగుగ్లాసు గాని, పట్టించవలెను.

టార్టరు యెమిటిక్కు ⅛ గ్రేను వైకరు అమోనియా యాసిటేటుతో-చేర్చి యిచ్చినేని నవీనపు బ్రోంకైటిసీ కుదురును. ఇపికాకు ౫ గింజలెత్తు రోజుకు ౩ పర్యాయము లివ్వవలెను. నల్లమందు, క్యాలమెల్, కలిపి రోజుకు ౨ పర్యాయములు యివ్వవలెను. టార్టర్ యెమిటిక్, అయింటుమెంటుగాని బ్లిష్టరుగాని, గుండెలు మీద వేయవలెను. రుగ్మతయొక్క—అంత్యదశయందు వైనుఅమోనియా, మొదలైనవి యివ్వవలెను. నల్లమందు ప్రత్యేకముగా జాగ్రతగా నివ్వవచ్చును. ౨౦ చుక్కలు. ఇనపయరఖు (టించర్ ఫెర్రైనీ) టర్పెంటైన్ యొక్క ఆవిరి పీర్చడమువల్లను మేలుగలుగజేయును. విశేష వేడిగాలిలో రోగిని లుపకూడదు. ఈ రుగ్మత చిన్నపిల్లలయందు కలిగియున్నపుడు వాంతికిచ్చుటవల్లను కపముపడిపోయి మేలుచేసును. క్రానిక్కు బ్రోంకైటిస్ లో నిదే ప్రకారముగా సాధనము చేయవలెను. జలగలు పట్టించ నక్కరలేదు. కంపౌండుసీక్వాల్ పిల్ బహు శ్రేష్టమైన మందుగా నిందులో నుపయోగించుచున్నది- దీనిని డోవర్సు పౌడరుతోగాని కోనియమ్ తోగాని కలిపివ్వవచ్చును. ప్రత్యేకముగా ౫ గింజలెత్తున రోజుకు ౨- ౩ పర్యాయము లివ్వవచ్చును. ఊపిరితీయుట కిబ్బందికలిగినపుడు ఉదయమందు వాంతికిచ్చుటవల్లను నివారణయగును. వారమునకు ౨ డు, పర్యాయములు, వొకానొకపుడు వాంతికి సాధనము చేయనగును. శరీరము చలిఘాలి తగలకుండా కాకగానుంచవలెను. ఛాతీమీదంతట ఎంప్లాస్ట్రింపైసిస్ [illegible]వలెను. తున్మజిగురు. బాలింతబోలు- సాంబ్రాణిటాలు అమోనియా[illegible], గాల్బేనమ్- కోపేబాటర్పెంటైను యీరుగ్మతలో నిచ్చేమందులై[illegible]. ముసలికాలమునందు విశేష నిస్సత్తువ కలిగినపుడు.

[illegible] కార్బోనేసిస్.... ... ౫ గింజలు,
[illegible]ఫారమ్- ... ... ½ అరడ్రాము.
[illegible] ... ... ½ అరడ్రామ్సు.

కలిపి రోజుకు ౨-౩ దఫాల నివ్వవలెను. — —

సిల్లాసిరపు ॥ అరడ్రాము మిక్చురా అమోనియాకమ్ ఔన్సు కలిపి ౨-౩ దఫాల రోజుకు యివ్వవలెను. బలమును గలగజేసే తిండిన్ని వైనివ్వవలెను. ఒడలు వాపు కలిగినపుడు మూత్రమధికమయ్యే యౌషధము లివ్వవలెను. చాలా కేసులయందు చలిఘాలితగులుటవల్లను, వుపశాంతి కలుగను గాని, వేస్త దేహమునకు తగలడముతోడనే పూర్వపు గుణములు తిరుగా విశేషబలముగా వచ్చును. ఉదయమునందు రోగి దిలోనుంచి పైకి వచ్చినపుడు చేతిరుమాలు మడతపెట్టి ముక్కురంధ్రములకు అడ్డుగానుంచి దానిగుండా యూపిరి తీయవలెను, స్ట్రామోనియమ్, చుట్టలు కాల్చుటవల్లనున్ను క్లోరొఫైక్, ఫ్లాటుకు ౧౦ చుక్కలు పుచ్చుకొనుటవల్లను యీతరిఫైక్, ఫ్లాటుకు ॥ అరడ్రాము పుచ్చుకొనుటవల్లను కూపకు చేసిన నైట్రిక్ యాసిడ్, బ్లాటింగు పేపరు కాల్చుటవల్లను, ఇపికాకు, ౫ గింజలెత్తు తుమ్మజిగురు గుండ ౧౦ గింజలు క్లోరేటుపొటాష్, ౫ గింజలెత్తు కలిపి రోజుకు ౩ పర్యాయములు యిచ్చుటవల్లను. రుగ్మత కుదురును, దగ్గు విశేషముగానున్నపుడు. — — — — —

టింక్చరు క్యాంఫరుకో, ౨౦ చుక్కలు- — —
వైను ఇపికాకు, ... ౫ చుక్కలు. — —
లేక ఇపికాకు గుండ- ౧ గింజెత్తు. — —
టింక్చరు అయ్యాసాఫి. ౧౦ చుక్కలు. — —
టింక్చరుసిల్లా. ... ౫ చుక్కలు. — — —
సల్ఫ్యూరిక్ యీథర్. ॥ అరడ్రాము. — —
కర్పూరపు నీళ్లు ...... ౧ అవున్సు. — — —

కలిపి రోజుకు ౩ పర్యాయములు యివ్వవలెను. ౧౦ గింజలెత్తు యిపికాకు, పంచదార పాకముపట్టి, రెండు మిశ్రమముచేసి జీడెలపాకము తెచ్చి, జీడెలలాగున ౨౦ చేసి రోగికి వొకొక్కటి జీడె బుగ్గన వుంచుకుని ద్రవమును మింగుచుండవలెను. శైత్యమును కలుగచేసేవిన్ని అజీర్ణము కలుగచేసే వస్తువులను పథ్యము చెప్పకూడదు. Fornr నెం ర్లు. ౬౧,- ౭౫, ౮౮, ౯౦, ౯౧, ౯౨, ౯౩, ఇచ్చేది.— — — —

కోరింట దగ్గు, కక్కాయి దగ్గు-Whoopingcough.

గుణములు- రొంప కుండేగుణములతో ప్రవేశించును. జ్వరమున్ను స్వల్పముగాగాని, బొత్తిగా లేకుండుటగాని, కలిగియుండును. నిద్రపోవుటకు విశేష ఆతురుత కలిగియుండును. ౧౫ దినములైనపిమ్మట దగ్గువచ్చినపుడు యెడతెగకుండా చాలాసేపు వుండును. దగ్గు వున్నపుడు యూపిరి చెలింపక పిల్లకాయ మృతిబొందుచున్నట్లు కానబడును. రుగ్మత సాధారణముగా చిన్నపిల్లలందు కనబడును. దగ్గువచ్చినపుడు యూపిరి విడుచుటలో ఘట్టిగాను, స్వల్పముగానుండే ఊర్ధ్వశ్వాసము పలుమారు యెడతెగకుండనట్లుగా విడిచి దగ్గిదగ్గి పిల్లకాయ యూపిరి లేకుండునట్లు గనబడును. ఆపైని దీర్ఘమైనట్టి వూపిరిని లోపలికి చాతీనిండుగా తీసుకొనును. ఇందువల్ల ఆఘుడియను వచ్చినట్టి దగ్గు శాంతించును. నిశ్వాసములో ఒక విచిత్రమైన ధ్వని గలుగును. ఈధ్వనికి, హూప్, అని పేరు. ఇదే యీరుగ్మతయందు ముఖ్యమైన గుణము. దగ్గు యిటుపైని కొంచముసేపుండి కెళ్లపడుటవల్లగాని, వాంతివల్లగాని, ముక్కువెంబడి రక్తము పడుటవల్లనుగాని, అంత్యమై రుగ్మత యెంత తీవ్రముగాను, తరుచుగాను వడిగాను, యిం పైగుణములు తిరుగా కానబడుచున్నవి. విస్తారముగా బలముగాను, రుగ్మతయందు రోగికి విశ్రాంతి గలుగక మూర్ఛగలిగి క్రిందపడిపోవును, ఈ దగ్గు సాధారణముగా, ౪ మాసములుగాని ఒకానొకప్పుడు సంవత్సరము వఱకుగా నుండును. — — — —

హేతువులు—అంటువ్యాధై యున్నది. పిల్లలయందు ముఖ్యముగా కలుగుచున్నది. పెద్దవాండ్లయందు సయితము క్వచితుగా కలుగును. వసంత ఋతువు శరదృతువు వీటియందిరుగ్మత హెచ్చును.— —

ఉద్రేక కారణములు—ఒకవిధమైన విషవాయు వూపిరికోశముల యందు ప్రవేశించుటచే గలుగుచున్నది. — — —

నిధానించుట—బ్రాంకైటిస్ న్యూమోనియా రొంప వీటియందు ఘర్షణము కలిగియుండును (కోరింటదగ్గులో) ఘర్షణము సాధారణ

ముగా నుండను. రోగి ఆకలిగా నుండును. దీనియందు హూఫ్, ముఖ్య గుణము, దగ్గు వచ్చినపుడ్డాడుచున్న పిల్లలు పెద్దవాండ్లవద్దకు వచ్చి, శరీర మును పట్టుకొని దగ్గిదగ్గి దగ్గు విడిచినపైనితిరుగా నెప్పటివలె నాడుకొందురు.

సాధ్యాసాధ్యవివేకము—చిన్నలవైస్సుకంటే వాళ్ల దేహతత్వము ను పట్టి విశేషహాని గలుగుచున్నది. 3 మాసముల వైద్యుగల పక్షమైన, దేహము కలిగినటువంటి పిల్లకాయయందు ఈ రుగ్మత చేసి ప్రబలించిన హా నికలుగను, పిల్లవాండ్లను ౪ సంవత్సరములు వయస్సున్నను రాజరోగదే హములైన మొదల (Scrophulous - constitutions.) స్వల్పముగా నీరుగ్మత ప్రవేసించినను మృతిబొందుదురు. — — —

చికిత్స—ఉపశాంతి కలుగచేయడమే సాధనముగానున్నది. మశూ చకజాడ్యమువలె నిదియును, ఒకవిధమైన విషవాయువువల్ల గలుచున్నది. —గనుక దాని నిర్ణయకాలమువరకు, అది నిలిచియుండును. మొదట వాంతి కివ్వవలెను. డైల్యూటునైట్రికు యాసిడు ౧౫ పదిహేను చుక్కలు ప్రతి ౪ నాలుగు ఘంటలకు యిచ్చుటవల్ల గుణము కలుగచేయును — అంటుమనీ, 1/12 గింజయెత్తు గాని యొక 1/6 గింజెత్తుగాని, రోగియొ కక్క పాలియమునుపట్టి గేరిపొడరుతో కలిపిగాని, ప్రత్యేకముగాగాని, కడు పులో తీవ్ర పుట్టేవఱకు రోగికి, 3- ౪ పర్యాయములు యివ్వవలెను. అ ప్పుడపుడు సాధారణముగా విరోచనమయ్యేలాగు సాధనము చెయ్యవలె ను. జంతుసంబంధమైన ఆహారముకాకుండా జీర్ణమయ్యేవస్తువులు పథ్య ము చెప్పవలెను. రోగికి చలిగాలి తగలకుండా నుంచవలెను. విశ్రాంతిక లుగునపుడును- దగ్గుయందు విశేషముగా నిబ్బంది కలుగునపుడును, టా ర్టార్ ఎమిటిక్, నల్లమందుతో కలిపి యివ్వవలెను. (F నెంబర్ ౧,౧౧౦• యిచ్చేది.— — — — — —

యాంటుమోనియల్, వైను, ¼ ఔన్సు. — —

లాడనమ్. ... ... ౧ డ్రాము. — —

మొత్తమున ౧ వకటిన్నర ఔన్సుఅయ్యేలాగు ఆవిరినీళ్లు కలిపి యొక సీసాలో నుంచుకొని ౧౦ సంవత్సరముల వయస్సుగల చిన్నవాండ్లకు ౬౦

చుక్కలు చొప్పున రోజుకు ౨- 3 దఫాల నివ్వవలెను. కఫము తెగకుండా నున్నపుడు వారముకు ౨- 3 దఫాల వాంతికి ఘివ్వవలెను. చాతీమీదను, ఆవపిండి పోల్టీసు వేయవలెను- అయిడిన్ పేంటు, చెయ్యవచ్చును —

స్పిరిటుక్లోరిఫారము. ¼ అరడ్రాము. — —

ఇపికాకు. ... ... ౫ గ్రేనులు. — —

తేనే. ... ... ౧ డ్రాము. — —

నీళ్లు- ... ... ౧ ఔన్సు. — — —

ఇవి కలిపి యొక సీసాలోనుంచుకొని సంవత్సరము వయస్సుగల వానికిని రోజుకు 3 దఫాలను, ౧౨ మోతాదులు చేయవలెను. కస్తూరి- వెల్లుల్లి- ఇంగువ- కర్పూరము- బారకు- ఈ రుగ్మతలో నివ్వవచ్చును. బ్రో మైడ్ ఆఫ్ పొటాసియమ్, ఇవ్వవచ్చును. — — —

వైనమ్ ఇపికాకు. ... ౫ చుక్కలు. —

టింక్చర్ ఓపియం. ... ౧ చుక్క. —

సోడాబైకార్బోనాస్.... ౨ గింజలు. — —

నీళ్లు కొంచము కలిపి ౬ ఘంటలకొక పర్యాయము యివ్వవలెను.

ఇపికాకు. ... ౧ గింజ-	}	కలిపి ౧౨ పొట్లములు కట్టి
క్లోరేటుపొటాష్. ౫ గింజలు.	}	౧ సంవత్సరము వయస్సు
యట్రాపికోనియం. 3 గింజలు.	}	గలవానికి రోజుకు 3- ౪-
సనిమెంట్ పొడరు. ౧౦ గింజలు	}	పర్యాయములుయివ్వవలెను.

ఇపికాకు. ... ... ¼ గింజ.— — —

డోవర్సు పొడరు- ... ... ౧ గింజ- — —

తుమ్మజిగురు గుండ.... ౫ గింజలు. — —

౧ సంవత్సరం పిల్లలకు కలిపి రోజుకు 3 పర్యాయములు యివ్వవలయును.

(అస్తమా) అనగా ఉబ్బస. Asthma.

గుణములు—ఈ రుగ్మత సాధారణముగా అజీర్ణమును పట్టి క లుగుచున్నది. తరుచుగా రాత్రియందు కలుగుచున్నది. చాతీయందు వి

ధమైన పట్టుపట్టినట్లుండి యూపిరి విశేషము యిబ్బందితో తీయబడును. రోగి తన యూపిరి క్రమముగా నుంచుటకు వాయువును కోసుచుండును. ఈ శ్రీనుగల, యెగడూపిరి యందొక విధమైన గురగుర ధ్వని కలుగుచుండును. (Wheezingsound) రోగి పరుండుట నవకాశమై యిబ్బందిగానుండేస్వల్ప దగ్గు కలిగియుండును- మాటలాడుటకు యిబ్బందిగా వుండును. ఈగుణము నొకరాత్రి యావత్తుండి క్రమముగా తగ్గును, లేనియెడల కఫము విస్తారముపడి అటుపైని త్వరగా శాంతించును. ఈలాగునదఫదఫాలను, ౩-౪,౫ రోజులు పరియంతము కనపడుచుండి, అటుపైని చాలాకాలముగాని కొంతకాలముగాని, కానబడకుండును. ఒకపర్యాయము రుగ్మత కలిగినతరువాత యేమాత్రము ఆధారము గలిగినను, సులుగా కానబడుచుండును. బాధకనబడినపుడు రోగి యూపిరి క్రమముగా తీయుటకు, విడుచుటకు, యిబ్బంది కలిగి తన శయ్యపైనుండిలేచి యింట్లో, యిటూఅటూ తిరుగుచు, వొంగొనిగాని, కూర్చున్నపుడు, తనచేతులు మోకాళ్లపైనుంచుకుని శరీరము ముందుకు వంచుకొని భుజములపైని నెత్తుకొని యుండును. రొమ్ము నొప్పి ప్రథమములో కొందరికి గలిగియుండును. రక్తముకప్పడు స్వల్పముగాగాని, అధికముగాగాని, కలుగును ఈ రుగ్మతయందుండు వూపిరి యొక్క ధ్వనియున్ను, ఆకారమున్ను, ముఖ్యముగా పట్టియిచ్చును.

హేతువులు—ఆధారహేతువు, వంశపారంపర్యాయం వచ్చునదిగానున్ను, కంచుపనుపుగానుండే శరీరములయందున్ను కలుగును. —

ఉద్రేకహేతువు—సమ్మర్ధము, పొగ కలిగినట్టియు, కాకగలయిండ్లు కొందరికి యీరుగ్మతను కలుగజేయుచున్నవి- కొందరియందు చలిగాలివల్లను, మరికొందరికి వేడిగాలివల్లను, కలుగును. గంధకము, ఇపికాకు, పొగాకు, వీటియొక్క ధూళివల్ల కొందరికి కలుగుచున్నది- విశేష కసరత్తు- విస్తారముగా మాట్లాడుట యెడతెగని ఆలోచనయు చలికి, చెమ్మకు, బహిరంగమైయుండుట మామూలుగా శరీరమును విడిచిపెట్టే ప్రతివస్తువులలో నేదైనను, ఆటంకపరచుటవల కలుగుచున్నది. అజీర్ణరుగ్మత ముఖ్యముగా నీరుగ్మతను కనపర్చుచుండును ఊపిరి నాళము యొక్క మాంసపు పోచులు నాటంకటావి ముడుచుకొనుటవల్ల నీ రుగ్మత కలుగునట్లూహించుదురు. — — — — — —

చికిత్స—ఉపశాంతి, శాంతి, రెండువిధములు, ఉపశాంతి వెంటనే జేయవలెను. ఇందుకు, టించ్చర్ లోబిలియా, ఈతరియా. ౧ డ్రాముగాని, ఇపికాకు ౨౦ గింజలుగాని, టార్టర్ ఎమిటిక్, ౩ గింజలుగాని, * నీళ్లలో కలిపి యిచ్చుటవల్ల వాంతి అయిన చాలా మేలిచ్చును. కాళ్లు చేతులు, కాపించుటగాని, శరీరమంతా కాకను యుంచవలెను విశేషకాలము బాధ యుండినయెడల కోనియం లోపలికి పీల్చేవిధమున పీల్చించవలెను. అజీర్ణమువల్ల కలిగినయెడల, అందుకు సాధనము జేయవలెను. దుత్తూరసాకు చుట్టలు కాల్చుటవల్ల వెంటనే యుపశమించును. చాతీమీద ఆవపిండి పోల్టీసుగాని, కపింగుగాని, వేయవలెను- నల్లమందు యీతరు క్లోరీఫారం బెలడోనా, ఇంగువ, వెలీరియన్, వీటివల్ల కొందరికి కుదురును. టింక్చర్ ఓపియం, ౨౦- ౩౦. చుక్కలు- ఈతరుసల్ఫ్యూరిక్, ౩౦-౬౦ చుక్కలు నీళ్లలో వెంటనే యిచ్చుటవల్ల, అప్పటిబాధ కట్టును. రోగికి బాధ కలుగునని తోచినపుడు ముందుగానే వాంతికి పుచ్చుకొనుటవల్లగాని, దుత్తూరసాకు చుట్టలు కాల్చుటవల్లను కొందరిలో పొగచుట్ట కాల్చుటవల్లను అడ్డువేయుచున్నది. అజీర్ణమును పుట్టించేవస్తువులు పథ్యమివ్వకూడదు సూక్ష్మముగా జీర్ణమైనట్టియు సత్తువగలుగజేయునట్టి పథ్యము చెప్పవలెను. విరోచనములనుగురించి ఘట్టిశ్రద్ధచేయవలెను కడుపుపొంగు యెప్పుడు విస్తారముగానుంటుందో అప్పుడు పటిక, శొంఠి పొడిమాత్రలుచేసిగాని, పొళ్లములుగాగాని, రోజుకు ౩ పర్యాయములు యిచ్చుటవల్ల పోవుచున్నది. బాధయుపశాంతి అయినపిమ్మట బాధను పుట్టించే హేతువయేదైనా కనుగొనినయెడల వానిని ముఖ్యముగా విడువవలెను. జీర్ణశక్తిని కనుగొనుచుండవలెను. విరోచనబద్ధములు కాకుండనుంచవలెను. అయితే అతి సుకిలీ విరోచనములకు యివ్వకూడదు. — —

యోగము (F) నెం ౧౮, ౩౮, ౫౧ లు. యిచ్చేది.

* ౧౫ గ్రేనుల కోఫీను వుపయోగించును.

టార్టరు ఎమిటిక్, అయింటుమెంటు గుండెలపైని రాయించవలెను. సారాపస్నైగాల్లు యివ్వకూడదు. బాధలేని దినములలో తిరుగా బాధ కాకుండా లోహసమ్మంధమైనట్టిన్ని జింకుసంబంధమైన మందు లివ్వవలెను. పొటాసైఐడక్, కొన్నిటియందు కాపాడుచున్నది. పాషాణ ద్రావకము ౧ బొట్టు ౨ పర్యాయములు నీళ్లలో, ౨ దేసి చక్కెరలు కలిపియిచ్చి కష్టగుణము యెప్పుడు కానబడునో అప్పుడు మానివేయవలెను. జబ్బు చేసినప్పుడు, క్లోరడీన్, ఈతడీన్, నైటరు పేపరు కాల్చడము, పెరక్లోరిడీనుయిచ్చేది. — — — —

గుండెకాయలయందు కలుగురుగ్మతలు. Hart Discase.

ఇవి మూడు విధములు, ౧ గుండెను కప్పుకొనివుండే పొరయందు వాపు కలుగునప్పుడు, పెరికార్డైటిస్- అనబడును. ౨ గుండెకాయయందు, రుగ్మత ప్రవేసించునప్పుడు కార్డైటిస్ అనబడును. ౩ గుండెకాయ కొవ్వుట, దగ్గుట- అట్రఫి అనిన్ని, గుండెకాయి పెరిగినప్పుడు హైపట్రఫి అనిన్ని, ౪ గుండెకాయ విడునప్పుడు, డైలిటేషన్ యనిన్ని, ౬ నీలిరుగ్మతగానున్నప్పుడు, సైనోసిస్ యనిన్ని వాడుకొందురు. — —

౧ పెరికార్డైటిస్. Pericarditis.

ఈ రుగ్మత సాధారణముగా మేహ వాతమునుంచి గలుగుచున్నది.

గుణములు చలివచ్చిన పిమ్మట నెదమచను మొనక్రిందను ఛాతీకి మధ్యప్రదేశమువైపు విస్తారముగాగాని, కొంచముగాగాని, నొప్పికలిగియుండును. ఇది యెడమ చంకవైపు, యెడమచేతివైపు వొకానొకప్పుడెడమ చేతియొక్క వేళ్లవరకు నొప్పి కలిగియుండును. ఈ నొప్పి బహు శ్రమను కలుగజేయుచు పొడుస్తు వుండును. గుండెకొట్టుకొన్నట్లుండును. చాతీయెముక లమధ్యను నొక్కుటవలన పక్కను, పడుకోవడమువల్లను నొప్పియున్నప్పుడెడమప్రక్కనైతేనప్పుడు కనబడుచుండును. గుండెయుదురు చపలముగా నుండును. ఈ గుణములతోను ఉష్ణము హెచ్చుగాను- నింపుగాను, గట్టిగాను,

క్రమముగానుండే నాడి కలిగియుండును అరుదుగా స్వల్పమైనటువంటి క్రమముగా నడవనటువంటిన్ని విశేషమరితము కలిగినటువంటిన్ని నాడి కలిగియుండును. ఎగయూపిరి గాని యూపిరి తీయనప్పుడు నిట్టూర్పులు లేక వెక్కిళ్లు కలిగియుండును చాతీలో బరువు విశేషముగాను విశ్రాంతిలేకుండుట విశేషముగా శుభ్రవాయువగోరుచుండుట శరీరము చమటలుపట్టిగాని పొడిగాను వేడిగాను కానియుండుట ముఖము వాడియుండి, ఒకానొకప్పుడు నరములు లాక్కొనిపోవడముగాని, పరాకుమాటలుగాని కలిగియుండును రోగి నిద్రపోయినయడల భీతికలిగిన కలలువచ్చి మేలుకొనుచుండును రుగ్మత హెచ్చికలుగచేయునప్పు డూపిరి విశేషమిబ్బందిగా విడుచుచు ముఖము కమిలినట్లుండి గుంటపుకండ్లుగలిగి శరీరము ముచ్చెమటలు పట్టియుండును వాంతికలుగును.— — — — — — — — — —

నిధానించుట — ఈరుగ్మతను ఫ్లూరసీ,న్యూమోనియాలనుంచి ప్రత్యేకించుట అసాధ్యమైనను వాటియందుండు ముఖ్యగుణములనుపట్టి ప్రత్యేకింపనగును. ఈరుగ్మతయందు గుండెకాయకున్ను పొరకున్ను మధ్యను సీరమ్ అనే నీరు చేరడముగాని మఱియొకవిధమైనటువంటి ద్రవముపుట్టి రెంటికి నంటుకొలపడముగాని- ఒరుపు విశేషమౌటవల్లను చాపునుగాని కలుగచేయును తరుచుగా గుండెకాయ దానిపొరతో కలిసిపోవుట జరుగును. — —

సాధ్యాసాధ్యవివేకము- వట్టినీరు పుట్టురుగ్మతలుమాత్రము కుదురును అనగా నిశ్శేషముగా కుదురును.— — — — — — —

హేతువులు — ఆధారహేతువు — వంశపారంపర్యాయముగా వచ్చునట్టిదిన్ని మేహశరీరము వాతశరీరములందున్న పురుషులలో ౧౦ సం॥లు మొదలుకొని ౩౦ సం॥లవఱకు కానబడుచున్నది. — —

ఉద్రేక కారణములు — చలవ మేహవాతము శరీరమునందు వ్యాపించుటవలన గుండెకాయకుచుట్టు ప్రక్కలనుండూపిరితిత్తులయొక్కగాని వాటినికప్పే పొరయందుగాని ఒరుపు కలుగుటవల్లనున్ను గురదాలయందు రుగ్మతకలుగుటవల్లనున్ను చీము వ్యాపివల్లనున్ను కలుగును. — — —

చికిత్స — చాతీయందున్ననొప్పి పైనికపంగు సుగాని జలగనుగాని ప

ట్టించవలెను లోపలికి టార్టర్ ఎమిటిక్ నల్లమందుకలిపిగాని, నల్లమందు క్యాల్ మెల్ కలిపిగాని యథాయోగ్యముగా కపర్యాయి మివ్వవలెను, డిజిటేలిస్ ఈ రుగ్మతలలో ముఖ్యముగా నివ్వవలెను, దీనివల్లగుండెపడలణుగును, దానియందుండు నీరుహరించును ఛాతీపైని రసవలాస్త్రీ మర్దనా చేయవలెను మేహవాతమువలన నీరుగ్మతకలిగినపుడు కాళ్ళకమివ్వవలెను డిజిటేలిస్ ౧ మొదలు ౩ గింజలెత్తువరకు రోజుకు ౩ పర్యాయములివ్వవలెను, టింక్చర్ డిజిటేలిస్ ౧౦ మొదలు ౨౦ చుక్కలవరకు ఆగుణము నే కలుగచేయడమునకివ్వవచ్చును, యల్కేనిట్ కాళ్ళపై ౧ గింజెత్తు రోజుకు ౩ పర్యాయములివ్వవలెను. అప్పుడప్పుడు ఒరోచనసాధనములు చేయుచుండవలెను. కాకచేయనట్టి వస్తువులివ్వకూడదు విస్తారపుపాటు పడకూడదు సత్తువును కలుగచేసే వస్తువులనివ్వవలెను. జేమ్సుపౌడరి రుగ్మతలలో ౧౦ గింజలెత్తు రోజుకు ౩ పర్యాయములివ్వవచ్చును, నొప్పి విస్తారముగానున్నపుడు క్లోరల్ హైడ్రస్ ౧౦, గ్రే॥ నీళ్లలోకలిపి యివ్వవలెను. ఈరుగ్మత పురాణించునపుడు గుండెదడ-ఎగయూపిరి పొడిదగ్గు- యెడమువైపుపరుండుట కశక్యత స్వల్పమైననొప్పి ఛాతీనొక్కినట్టుండడము, విశేషనిస్సత్తువ గలిగియుండును, ఈస్థితిలో హైడ్రో పెరికార్డియమ్ కలుగును. ఈలాగు పురాణించినపుడు, ఛాతీయందు నొప్పిగలస్థలమునందు పొక్కపలాస్త్రీ వేయవలెను, వాతమువల్లకలిగినపుడు అందుకుతగినౌషధము లివ్వవలెను, విశేషబలహీనముగా నున్నపుడు ఇనపఆరఖు పొటాసీ ఐడైడ్ పెర్క్లోరైడ్ ఐడమ్ క్వినైన్ ఇవ్వవలెను.

టింక్చర్ ఆఫ్ ఐరన్	౧౦ చుక్కలు	కలిపి రోజుకు ౩ పర్యాయములివ్వవలెను
క్వైనైన్	౧ గింజ	
నీళ్లు	౧ ఔన్సు	

ఐడైడాఫ్ అయిరన్ ౧ గింజ లికరీస్ ౫ గింజలుకలిపిమాత్రచేసి రోజుకు ౨ పర్యాయము లివ్వవలెను సిరఫ్ ఆఫ్ లాక్టేటు ఆఫ్ అయిరన్ ఇచ్చుటవల్ల దేహమునకు మిక్కిలి దృఢముకలుగును. నెం ౧౭౩ యిచ్చేది.

యండోకార్డైటిస్ Endocarditis.

గుండెకాయయొక్క లోపలిపొరైన యండోకార్డియమ్ అనేదానియందుపోటు కలుగ యుండును. — — —

గుణములు—విశ్రాంతిలేకుండుట గుండెయందు భారము మూర్ఛకలిగి ప్లూరసితోగాని, పెరికార్డైటిస్‌తోగాని, ఈరుగ్మతకలసి సంభవించినపుడుతప్ప నొప్పికలిగియుండదు రుగ్మత పూర్ణవయస్సులో నుండునపుడు జ్వరము తీవ్రముగానుండును శరీరము విశేషకాకగాను ఆరిపోయినట్టుండును, విదాహము- త్వరగాను వక్రతగాను గుండెకాయ కొట్టుచుండును చిన్నదైనట్టున్ను బలహీనమైనట్టున్ను తరుచుగా కొన్నిదెబ్బలుకొట్టి యూరకుండి తిరుగా కొట్టినదిగా నుండును. చల్లనిచెమటలు పోసినటువంటివిన్ని ముడతలు పడ్డటువంటివిన్ని ముఖవర్ఛస్సు విశేష తొందర, యెగయూపిరి, మూర్ఛపొందుట, పెదవెలు, బుగ్గలు నీలిరంగుగా నుండును. చేతులు, కాళ్లు కొంచము పొంగుగలిగి యుండును కొంచముగా నరములు లాగుచుండును.— — — — —

హేతువులు—పెరికార్డైటిస్ యొక్క హేతువులే. ... ...

సాధ్యాసాధ్యవివేకము- ఈ రుగ్మత సాధారణముగా హానికలుగజేయదు, చాలాకాలము శరీరమునందు స్థావరముగానుండును. ఈ రుగ్మతవల్ల గుండెకాయ పెరుగుట కలుగును. ... ...

చికిత్స—పెరికార్డయిటిస్ వలెనే రుగ్మతను కుదర్చవలెను. ...

కార్డయిటిస్. Cardits.

గుండెయందుపోటు కలుగుట, ఈరుగ్మతపైని చెప్పినరెండు రుగ్మతలకు సంబంధించే గాని, ప్రత్యేకముగా రానేరదు. ఈ రుగ్మత రోగి చచ్చిన తరువాత శవమును కోసి పరీక్షించుటవల్ల తెలియనగును గాని, బాధగలిగియుండునపుడు పట్టుపడుట కష్టము. .. ..

గుణములు—గుండెదడ, త్వరగాను, పూర్ణముగానుండు నాడియు, గుండెకాయయుండు భాగమునందు బరువున్ను అప్పుడప్పుడు పొడిచే నొప్పియును. ఈ నొప్పి భుజము మొదలు ముంజేతివరకు గలిగివుండును కొంతమట్టుకు ఎగయూపిరి కలిగియుండును. ఈ బాధలు కలిగినపుడు దేహమందుండు మాంసపు కండలయందెక్కడైన వాతనొప్పులు కలవేమో చూడవలెను. ... ...

చికిత్స—పెరికార్డయిడిస్ వలెనే బాగుచేయవలెను. ... ...

గర్భమునందుండు రుగ్మతలు.

పెరిటోన్నైటిస్. Peritonitis.

గర్భకోశములోపల ప్రక్కను కప్పియుండి గర్భమునందుండు పేగులు మొదలగువాటిని చుట్టియుండే పొర లేక వపయందు గలుగునట్టి ఒకవిధమైన (ఇన్ఫ్లమేషన్) Inflamation. యొరుపైయున్నది. ఈ రుగ్మత గర్భమందంతట చెదిరిగాని- కొంతమట్టుకుగాని- నవీనముగాగాని- పురాణముగాగాని- యుండును.

గుణములు—నవీన పెరిటోన్నైటిసు సాధారణముగా చలితోను, చపలమైన నాడితోను, అనగా త్వరగా కొట్టుకొనేది- ఉష్ణము నాభియందు యెల్లప్పుడు వుండే విశేషనొప్పి యీ నొప్పి నడుములో పొడుచుచుండును. యీ గుణములతో వచ్చి నాడి తాడులాగున ఘట్టిగానుండి నొక్కబడక మినిటుకు ౧౫౦ దెబ్బలు కొట్టుచుండును, ఊపిరి తొందరగా తీయుచుండును, విదాహము నాలుక మలినముకలిగి కడుపువాచి యుండి బహు నొప్పికలిగి యుండును పక్కబట్టలు కడుపుమీద పడుటవల్లగాని- యేమాత్రమైన నొక్కినయడల విశేషముగా రోగికి బాధకలుగును, రోగి తన పక్కమీద వెల్లకితల పరుండి మోకాలు పైకిముడుచుకొనియుండును. వాంతియు విరోచన బద్ధము కలిగియుండును. తలనొప్పి నిద్రలేమి కలుగును. రుగ్మత విశేష బలముగానున్నపుడు పరాకుమాటలు, కాళ్లు చేతులు, చలవలు మలమును వాంతి చేసుకొనుటయు, కలిగి తుదకు మాంద్యము కలిగి మృతిబొందును. ప్రసూతైన స్త్రీలలో యీవ్యాధి కలిగినపుడు ప్రభావము పరాకు విస్తారముగానుండును. పురాణ పెరిటోన్నైటిసు. ఇందుపైని చెప్పిన గుణములుగాక బలహీనముగాను, ముఖము బహు ఆసిగాను, విశ్రాంతి లేకుండుట, ఘట్టిగా విరోచన యిబ్బంది కలిగియుండును. ఒక విధములో విరోచనములు- పచ్చకామిలన జలోదరము కాళ్లవాపు జ్వరము కలిగియుండును. ... ...

నిధానించుట— సాధారణమైన కడుపునొప్పి, కడుపునొక్కుటవల్ల శాంతిగానుండి దఫాదఫాలను కానబడును. ఈ రుగ్మతయందెల్లపుడు నొప్పికలిగి నొక్కితే నెక్కువగును. మేహరాళ్లువల్ల కలిగిననొప్పియందునా

డినిరోగముగానుండును నొక్కితే విస్తరించక జ్వరము కలిగియుండును

సాధ్యాసాధ్య వివేకము ఒరుపెంత విస్తారముగానుంటే అంతనట్టును కఠినము చేయుచున్నది. నొప్పి కొంతభాగమునకు కలిగియుండి నుందులను లోబడినపుడు, సాధ్యమున్ను విరోచన సాధనము చేసినపుడు సైతము విరోచన బద్ధము గలిగియున్న యడల దుర్గుణము నొప్పియధాస్తుగా పోవడము వెక్కిళ్లు రావడము మృత్యువు దగ్గిరైనట్లు తెలియచేయుచున్నది.

హేతువులు—ఆధార హేతువు దుర్బలము.... ... ...

ప్రజ్వలము—చలవప్రదేశములు సీతము విరోచనబద్ధము- గాయములు- దెబ్బలు శస్త్రచికిత్సలవల్లను, పిల్లను కనుట యీ రుగ్మత పురటాలుయందు కానబడినపుడు అంటురుగ్మతవలె యితరులను అంటును- ...

చికిత్స— ౧౦- ౨౦- ౩౦ జలగలు కడుపుకు పట్టించేది. టర్పెంటైనను కడుపుమెని రాసి వేడినీళ్లు కాపడము పెట్టవలెను. అవపిండి, అవిశపిండి, పోల్టీసులు వేయవలెను. క్యాలుమెలు నల్లమందు కలిపి మాత్రలు చేసి తరుచుగా రోజుకు ౩- ౪- ౫- పర్యాయములు యివ్వవలెను. విరోచనబద్ధమైనపుడు తెల్లాముదమివ్వవలెను. పొటాపలాస్ట్రీ గర్భముమీద వేయవలెను. టార్టరు ఎమిటిక్ 1/6 గింజెత్తు రోజుకు ౪ పర్యాయములు చొప్పున కడుపులో విప్పుకలిగే పరియంతము యివ్వవచ్చును. విశేషనొప్పి కలిగినప్పుడు క్లోరల్ హైడ్రేటు, ౧౫ డ్రాము మోతాదు చేసి వేడి నీళ్లలో కలిపి యివ్వవలెను. క్లోరిడీను కూడా వుపయోగించును పాలు సగ్గుబియ్యము అరరూటుపిండి మొదలగునవి యివ్వవచ్చును. గంజి అన్నము పెట్టవలెను వెక్కిళ్లు పోవుటకు యీతరుసల్ఫ్యూరిక్ కడుపులోకి ½ అర డ్రాము మోతాదుచేసి యిచ్చుటవల్లగాని క్లోరిఫారమ్ వాసన జూచుటవల్లగాని శాంతించును. జలగలు కడుపుమీద పట్టించుటకూడ వుపయోగించును. యోగము నెం॥ ౫, ౧౪, యిచ్చేది. — — —

క్వాయినను నల్లమందు, కలిపియిచ్చేది.- నాభి ఆగళు ఊజపేలిసు- కొన్ని తరహాలలో వాడుక చేయనగును. ద్రవపదార్థము చల్లనివి కొంచెము కొంచెముగా అప్పుడప్పుడిచ్చేది- మాంస కషాయము- నీరసములో,

బొగ్గింది యిచ్చేది, వాంతి విస్తారముగా వుంటే ఆసనము ద్వార ఆహారము పిచ్చికారీ చేసేది. ... ...

Infantile Aphthoe or thrush.

ఇన్ఫేంటయిలు ఆఫ్థీ (థ్రష్).

గుణములు—వాంతి కడుపులోనొప్పి శిశువుయొక్క కాలు పైకి లాగుటవల్లను గాని, కడుపు నొక్కుటవల్ల గాని, శిశువుయొక్క మీకడుపువల్లను గాని, ఆనొప్పి తెలియబడును. విరోచనము ఆకుపచ్చరంగుగానుండి, అందు రక్తము- చీము మిళితమైయుండి హారముగాని నీళ్లుగానిలోపలికి పుచ్చుకున్నపుడు వెంటనే విరోచనమగును. పిల్ల విశేషముగా ఎండియుండును. చర్మము మెత్తగాను, నాలుక యఱ్ఱగాను, నోరు- పెదవులు- ఒరిసినట్టు కురుపై అందు పొక్కులవలెపుట్టి యూడిపోవుచుండును. ఆకలి మందమై యుండును. మాంద్యము కలిగియుండును. రుగ్మత బలము చేసినపుడు జ్వరము తీవ్రముగానుండును నరములు లాగుచుండును. కాళ్లు- చేతులు వంకరలు పోవుచుండును. (Convulsions.) మాటలాడకుండా తెలివితప్పి పరుండును. తలయందు నీరుచేరి తల పెరుగును. ఈ మూడుగుణములలో నేదైన కలిగినపుడు మృతికలుగును.... ... ...

హేతువులు—భోజనమునందు క్రమము లేకపోవుట-... ...

ఇది యొకటి మొదలు ౧౦ మాసముల లోపుగానుండు పిల్లలయందు కనబడుచున్నవి. ... ...

చికిత్స—ఆముదము స్వల్పముగా నిచ్చి విరోచనమయ్యేలాగు చేయవలెను. ... ...

సూంఠ్ప ... 3 గింజలు.	కలిపి రెండు పొట్లములుచేసి ఉదయముసాయంత్రమివ్వవలెను.— — —
మెగ్నీషియా. ౬ గింజలు.	

గ్రేపౌడరు ౨ గింజలెత్తు రోజుకు, ౨ పర్యాయములు యివ్వవలెను. యిపికాకు కూడా యివ్వవలెను నల్లమందు నీళ్లతో కడుపు కాపవలెను. రాత్రియందు నిద్రపట్టుటకు వేడినీళ్లు స్నానము చేయించవలెను. బలము చేయని ఆహారము, పాలు నివ్వవలెను. ఈ రుగ్మత పంప్పువచ్చేటప్పుడు ౪ లేక ౫

సంవత్సరముల వయస్సుగల వాళ్లకు సహితము గలుగుచున్నది. అప్పటిలో చికిత్స చేయడమందు క్యాలుమెలు, యిపికాకు, కంపౌండు చాకుపౌడరు, నల్లమందుతో గాని, ప్రత్యేకముగా గాని, యివ్వవలెను. పటిక నీళ్లు పుక్కిళించుటవల్లనున్ను వెలిగారము తేనెలో కలిపి నోటికి పూయుటవల్లను. కసగలవస్తువులు నోటికి పూయుటవల్లను బాగుపడును. నెయ్యిరరు యిచ్చేది. ... ... —

ఎంటరైటిసుమ్యూకోజా. Enteritis.

నాభి శైత్యము.

పేగులయందొరుపు కలిగియుండును. పెద్దవాళ్లలో గలుగుచున్నది. అడ్డపుట్టివల్లగాని, క్షయవల్లనుగాని, ప్రత్యేకముగా గాని, సంభవించును.

లక్షణములు—గర్భము పుండువలె వుండును. నొక్కినప్పుడు విస్తారనుగును. నాడి తొందరగాను నొక్కితే నొక్కబడేదిగాను నుండును. విదాహము, సుస్తీ, నిద్రలేమియు ముఖమునందాశ కలిగియుండును. నాలుక యెఱ్ఱగాను. సన్నగా వుండును. పెదవులయందును నోటిలోను పొక్కులు గలిగియుండును- వాంతి కలిగియుండను. ఆకలి లేక యుండును. దోకు కడుపుపొంగు- అజీర్ణ విరోచనములు, విరోచనమందు విస్తారముగా నాంబము అప్పుడప్పుడు రక్తముగలిగియుండును. స్వల్పముగ నైవిస్తారముగాని, భోజనము చేయగానే విరోచనము కావడము ముఖ్యముగా నీరోగులయందు గలిగియుండును. తీవ్రముగా వ్యాధి వున్నపుడు జ్వరముండును. చిన్న పిల్లలయందు విస్తారము ఉష్ణముండును. కడుపుపొంగు విస్తారము, నోటియందు పోటుపూత వుండును. శరీరము పీకు- ముఖపు నైకము వాతమొకపుడు కలిగి మృతి కలుగజేయును కొన్నివిషములవల్ల నివ్యాధి సంభవించినపుడు బాధలు విస్తారముగానుండి వాతము చేసి, కాళ్ల, చేతులు చల్లబడును. — — — — —

సాధ్యాసాధ్య వివేకము—త్వరగా కుదరదు- ఆహారము నందు యేమాత్రము జబ్బు కలిగినను, పైనచెప్పిన గుణములు కలుగుచుండును.

హేతువులు—ఆధారహేతువులు॥ దుర్బలము. — —

ప్రజ్వలహేతువు—విస్తారముగా పాటుపడుట మనస్సునందుకోరికలు కలిగియుండుట, పైనియుండే కాకయందు నార్పులు కలుగుటవల్ల, యీ సర్వ్మాత్మ్యయిలోనొక లక్షణముగా యున్నది. — — —

చికిత్స—కడుపుకు కాపడము పెట్టవలెను సులభముగా విరోచనము చేయించవలెను. తెల్లాముదము మివ్వవచ్చును. మేనాహాడా సులభంగా విరోచనము చేయును. గ్రేపౌడరు 3 గింజలెత్తు రోజుకు రెండుపర్యాయములు యిచ్చుటవల్లను గాని, క్యాలుమెలు, యిపికాకుతో గాని, డోవర్సు పౌడరుతో గాని, యిచ్చుటవల్ల కుదురును గంజితో నల్లమందు అరఖు కలిపి యధోమార్గముగా లోపలికి కొట్టవలెను. పథ్యములో బహుజాగ్రతగానుండవలెను. పథ్యపు వస్తువులు, ఉద్భిజపదార్థములలో బహుసులభముగా జీర్ణమయ్యేది యివ్వవలెను. కొంచము పాలు యివ్వవచ్చును. చాలాకాలము జీర్ణమైన పిమ్మట రోగిని మరియొకచోటికి కంపించవలెను. విరోచనములు అవుచున్నయెడలను, యోగం నెం॥ ౬౩, ౧౩౦ యిచ్చేది— — — — —

పిల్ ప్లంబైకం ఓపియో 3 లేక ౪ గింజలు యెత్తు రోజుకు 3 పర్యాయములు యివ్వవచ్చును. విరోచనమందు రక్తము పడునపుడు గేలీక్యాసిడు 3 గింజలు ప్లంబై ఆసిటాసు ౧ గింజ గులకంద మాత్రయ్యేటట్టు కలిపి రోజుకు ౨ 3 పర్యాయములు యివ్వవలెను. దీర్ఘజాడ్యములో టించెరు ఫెర్రై అను ఉక్కు అరఖు ౨౦- 3౦ చుక్కలు మోతాదుగా నీళ్లతో నిచ్చేది. — — —

మైలతుత్తం... — ¼ గింజ. — — —

పిల్ సేపోకంపౌండు. ౨ గింజలు. — — —

కలిపి మాత్రచేసి రోజుకు 3 పర్యాయములు యివ్వవలెను. ఈవ్యాధిలో నొప్పి, డోకు, వాంతి, కడుపు పొంగు పోయేలాగు సాధనము చేయవలెను. యిందుకు నెం॥ ౬౩ యిచ్చేది.— — — —

రక్తవిరోచనములు (Dysentery.)

నులికడుపు.

భేదములు—ప్రత్యేకముగా కలుగునవి మరివక వ్యాధితో కలిగియుండునవి.— — — — —

మొదటివిధము గుణములు- కడుపులో విశేషనొప్పిన్నీ పలుమారు దేహబాధకు వెళ్లుటకిచ్ఛయున్ను కలిగియుండును విరోచనములు నీళ్లవలెనున్ను చీము రక్తము మిశ్రమునుమై సాధారణముగా మలముగలిగి యుండకయుండును ఈవ్యాధియందు పడుమ్యూకస్ అనుదానికి చీము జిగటలని తెలుగులు వాడుకొందురు విరోచనము వాసనొకవిధముగా నుండును ఒకానొకపుడు పెంకెలుకలుపడును ఈలాగు విరోచనము పిష్టముకట్టినపుడు రోగి విశేషముగా తినుసన్న వాంతికూడాకలిగి యుండవచ్చును. ఏమాత్రమాహారము గర్భములోకి వెళ్లినను కడుపునొప్పిన్ని- ఆసనముపీకున్ను కలిగియుండును మూత్రముకూడా బాగా కాకుండును విశేషజ్వరము కలిగియుండును నాడి వేగముగాయుండును శరీరము పొడిగానుండును. నాలుకయందు దట్టమైనట్టిన్ని తెలుపు- పచ్చతనముగల మలినము కలిగియుండును ఒకానొకపుడు యెఱ్ఱగాను సన్నగానుండును విశేషబలహీనము- కాళ్లు చేతులుపీకుట వెక్కిళ్లుకలిగియుండును. ప్రథమం కొంచెముగొప్ప జ్వరముండును.

హేతువులు— చెడువాయువు- చెమట- అధార్తుగా కట్టిపోవుట బట్టలేక చలిగాలిలో తిరుగుట, కసుకాయలను హద్దులేక తినుట, శరీరము విస్తారము శాకచేసి యున్నపుడు విశేషబలుపు పదార్థములను పుచ్చుకోవడము. — — — — —

నిదానించుట— దీనియందు ముఖ్యమైన గుణములు కడుపునొప్పి, పలుమారు దేహబాధకు వెళ్లవలెననియుండుట విరోచనమందు చీము, రక్తము, కలిగియుండుట.— — — —

చికిత్స— అనేకవిధములుగా నున్నది. — — —

అజీర్ణవస్తువులు మానడము కసవస్తువులు ఔషధములుగా నివ్వవలయును క్లోరడీనువలన చాలాగుణముగును. — — —

కొందఱు రక్తముతీయుటచేతను విరోచనసాధనము చేయుటచేత

మన్నా మాటికొందరు క్షారసంబంధమైనట్టి నల్లమందుతో చేయబడినట్టి యు, నౌషధప్రయోగములవలన చికిత్స చేయుచుందురు సాధనమందు ముఖ్యముగా జేయవలసినది. — — — — — — — —

౧ కాకను తగ్గించుట.

౨ ఒరుపు శమింప జేయుట.

ఇందువల్ల పేగులయొక్క మాంసపుపొర నలుచుకొన్నట కట్టును జలగలుపట్టించుట నీటిచె కాపడము వేడినీళ్లస్నానము, నల్లమందరఖు తెల్లాముదము కలిపిచ్చుట. కేస్ మెలుగాని, బ్లూపిల్ అనే రసలేహముగాని, యిపికాకువన్న పిల్లాప్రిస్క్రిప్షను కలిపి యిచ్చుటజేయకుడదు. — —

పేగులయందు మాలిన్యము లేకుండునట్లు విస్తారముగా వేడినీళ్లు పిచ్చకారీతో సరిసుఖముగా నివ్వవలెను. ఒరుపును పోగొట్టుటకు నల్లమందు సంబంధమైన సపోజిటరీను నేయుండలు అసనముగుండా ప్రయోగించేది. యిపికాకు శుష్కపాలయినునది పెద్దమోతాదు లిచ్చుటచే విశేష కార్య కారిగా నున్నది. — — —

ఇది యీ దినువ చెప్పినట్లివ్వవలెను. మొదట నలువది చుక్కలు నల్లమందరఖు పిడుగుంటలో ౨౦ లేక ౩౦ గ్రేనుల యిపికాకిచ్చేది. అటుపైని చెమట బాగాపట్టి కడుపునొప్పి, తిప్పు, ఉపశమించేవరకు ౨-౩ ఘంటలకొకపర్యాయ మిచ్చుచుండునది ఆ సునము వేడినీళ్లు పిచ్చకారీయివ్వడము- కడుపును నల్లమందు కొంచము వేసి కాచినట్టి కషాయములతో కాచడము విశేషోపకరము కలుగజేయడము. ఇవి వేడినీళ్ల స్నానముకంటె సులభములు నీరసంజేయనివిగానున్నవి. పురాణించినపుడితర రుగ్మతలో మేహనము గాకుండునపుడు వెండి కాస్టికుగాని, మైలుతుత్తము గాని, నల్లమందుతో నివ్వనగును చెప్పినట్టియు సత్తువను కలుగజేసెడు కషాయములతో కానిజ ద్రవ్యములు జీర్ణకోశమునందును పేగులయందు [illegible]పును పుట్టించుటకు జీర్ణశక్తి నభివృద్ధిచేయుటకు నివ్వనగును. —

పథ్యము— సూక్ష్మముగా జీర్ణమగునట్టియు, సత్తువను [illegible] చేయునట్టియు, నొరుపుకలుగ చేయని పదార్థములిచ్చునది. రక్తవిరోచనము లకు సాధారణముగా నీరుగున్ను దహరించిన చికిత్సలు చెయనగును.

డోవర్సుపౌడరు. ౫ గ్రేనులు.

యిపికాకు. .. .... ౫ గ్రేనులు.

కలిపి రోజుకు ౨-౩ పర్యాయములిచ్చేది. బిస్మిత్ సబ్ నైట్రేట్స్ ౫ గ్రేనులు రోజుకు ౩ పర్యాయములిచ్చేది. విశేష రక్తముపుచుండునపుడు.

గేలికేసిడ్. ౫ గ్రేనులు.

నల్లమందురఖు ... ౫ చుక్కలు.

రోజాపువ్వులకషాయము. ౧ నరఔన్సు.

కలిపి రోజుకు ౩ పర్యాయములిచ్చేది. — — — — —

మైలతుత్తం. ... ... ౧ గ్రేను.

నల్లమందు. ... — ... ౨ గ్రే

కలిపి ౮ మాత్రలు చేసి మూడుపర్యాయములు రోజుకిచ్చేది. F యోగం నెం ౨-౩-౧౯-౨౫ క్కి యిచ్చేది. — — — —

నల్లమందు ప్రత్యేకముగానివ్వనగును నల్లమందు పిల్లలకు విశేషానుభవశాలలుగాని వారివ్వకూడదు. ఈ రుగ్మతను Ipicac యిపికాకు ముఖ్యము- తరుచుగా ౧-౨ మోతాదులతో కట్టును. యిందుకు ముఖ్యమైన రక్తవిరోచనములుకట్టి పట్టివిరోచనములైతె యోగం నెం 47 యిచ్చేది.

—◇○◇○◇—

యకృత్ యొక్క రుగ్మతవలనకలుగు మురిగడుపు.

(Hepatic Dysentery.)

ఈ రుగ్మత ఇంగిలీషువారియందేగాని ఈ దేశస్థులయందు తరుచుగాకలుగదు సారాయి, విస్తారముగా త్రాగువారలయందు పుట్టుచున్నది. గుణములు- పైని చెప్పినట్టి తరుణమైన రక్తవిరోచనములయందుండు గుణము లేగాక యకృత్ (Liver) యొక్క రుగ్మతగుణములు గలిగియుండును. కుడి పక్కను విస్తారపునొప్పికలిగియుండి ఊపిరి తీయుటచే విస్తారమగును. పైత్యసంబంధమైన వాంతులు కలిగియుండును. పేగులు విశేషముగాయుండి పచ్చకామెర్లకలిగియుండును విరోచనము, చీము, రక్తముతో నాలుగైదంగుళాల కొవ్వువలెనుండు ముద్దలుకనపడును రక్తవిరోచనములు యకృద్వ్యాధికి పూర్వము కలుగును. రోజుకు [illegible] పర్యాయములు

గును కొన్నిచోట్ల నీవ్యాధి యకృద్వ్యాధికి తరువాతకలుగును. ఇట్లుకలుగు నపుడు కలేజాయందు కుళ్ళు కలిగియుండునని నిశ్చయించవలెను.

చికిత్స— యకృద్రోగు చికిత్సయును- నులిగడుపుకు పైనిచెప్పినట్టి సాధనములు తెలిసికొనిన సూక్ష్మముగాను, క్రమముగాను చేయవచ్చును.

యిన్ఫ్లమేషన్.

ఇందు ముఖ్యముగా వాపు, శరీరపుకాకకంటే నెక్కువకాక, నొప్పి, ఎరుపుకలిగియుండును. దీనికి ఒరువని, మేహమని, యీ గ్రంథంబున వాడంబడెను. — — — — — — — —

హిపటైటిస్.

కాలేజమును కప్పిపొరయందుగాని, కాలేజమునందుగాని, యిన్ఫ్లమేషన్ కలుగునపుడు హిపటైటిస్సనబడును. ఇది తరుణమని, పురాణమని, రెండువిధములు. — — — — — — — — —

తరుణయకృత్క్షేహము. Acute Hepatitis.

గుణములు— తీవ్రమైనయుష్ణము, విదాహము, మూత్రము కొంచము, ఒకానొకప్పుడు సన్నిపాతజ్వరలక్షణములు కలిగి కుడిపక్క నింపుగానుండి అందునొప్పికలిగియుండి ఆ నొప్పికుడిభుజముల్లోపొడుచుచుండును. యీనొప్పి సర్వదా శ్రయించి యుండి యణచిన నూపిరితీసినను దగ్గినను, విస్తారమగును. కొంచముగాగాని, విస్తారముగాగాని, యూపిరితీయుటకిబ్బందికలిగి పొడిదగ్గున్ను యెడమపక్కను పరుండుటకు నిబ్బందికలిగియుండును. సాధారణముగా విరోచనబద్ధము ఒకానొకచో విరోచనములుగాని నులిగడుపుగాని, కలిగియుండును. పచ్చరామన్నయు, నాడిత్వరితముగాను, ఘట్టిగాను, శరిరము కాకగాను, ఐ [redacted] ండును. జీర్ణకోశమునందుండు ఒకుపుచే నోకరింపున్ను వాంతియున్ను కలిగియుండును. కొందరియందు మనస్సువిచారస్థితిని పొందియుండును విరోచనము బురదరంగుగాని, యాకుపచ్చరంగుగానియుండి కడపు కుడివైపు బిగించియుండును.

హేతువులు— యిన్ఫ్లమేషన్ కలిగేయున్నకారణములున్ను దెబ్బలు, రక్తవిరోచనములు, న్యూమోనియాయను రోగము. — — —

సాధ్యాసాధ్యవివేకము— 3 ౪ ౭ రోజులందు విరోచనములుగ

లుగుట శరీరమంతట చెమటపట్టుట మూలవ్యాధినుంచి రక్తముప్రవహించుట, ఉష్ణముతగ్గుట, మందిగుణములు విస్తారపునొప్పి, విశేషోష్ణము, వక్కచోటనేనొప్పి, సర్వదా వెక్కిళ్లు, కాళ్లు చేతులుచలవ, విరోచనబద్ధము, కంపము, హెక్టిక్ జ్వరము, ఇవి దుర్గుణములు, యివికలిగినేని యసాధ్యము.

నిదానించుట— న్యూమోనియాయందుండు పైగుణములు లేమిచేతను భుజమునందు నొప్పి చేతనున్ను నొక్కుటచేత నొప్పివిస్తారమగుటచేతనున్ను కళ్లు పచ్చగానుండుటచేతను మూత్రపురీషములు రంగుచేతను విస్తారదగ్గున్ను కెళ్లలేకుండుటనుబట్టి రూపించనగును. నొప్పియొక్క స్థానమునుబట్టియు మూత్రపురీషములనుబట్టియు గేస్ట్రియిటస్ అనురోగమునుంచి ప్రత్యేకించనగును. — — — — — — — — —

చికిత్స— నీరసింపచేయుటకంటె బలము నభివృద్ధిపొందించవలెను నొప్పియున్నభాగమునకు జలగలుపట్టించి వేడినీళ్లు కాపడము పెట్టి నల్లమందు, రసభస్మము, లోపలికివ్వవలెను. స్వల్పముగా విరోచనములగుటకు సాధనములు చేయవలెను. రసభస్మముగాని, రసలేహముగాని, నల్లమందు, సురమూతో జేసినమందులతోనుకలిపి యిన్ఫ్లమేషన్ పోవుటకు నివ్వవచ్చును. ఇందువల్లను కాలఖండము దానిపని నవిక్రమము గాచేసును. నెం 48-120 యోగం యిచ్చేది.— — — — —

Chronic H epatitis.

పురాణయకృత్క్షేహము. పైత్యబల్ల.

ఇది తరుణమువలనను పైత్యగుండెయందు గ్రంథులువగైరా పుట్టియుండుటవలనను విస్తారముగా తాగుటవలనను కలుగును. — —

చికిత్స— శంఖద్రావకముగాని, శంఖద్రావకము మహాద్రావకముగాని లోపుకిచ్చి శంఖద్రావకపునీళ్లును, పైభాగము స్పంజితో నద్దుచుండవలెను. — — — — — — — — —

ఇన్ఫ్లమేషన్ విస్తారముగా నుండునపుడు రసమివ్వకూడదు యిన్ఫ్లమేషన్ తగ్గగానే పొక్కువలాస్త్రి కాకచేసే లేపులు వేయవలెను ఉష్ణమున్నపుడు రసమిచ్చినేని యొక్క వచును విరోపియానులు కొత్తగానీదే

శమునకువచ్చినవారికి రక్తముతీయుట యనుపయోగకరము మూడు నాల్గు గ్రేనులు రసలేహము రోజు రాత్రియందునిచ్చి నుదయమందు మ్యాగ్నీషియా గాని, యెప్సంసాల్టు టెరాక్సికంగాని, యిచ్చేది- అయితే రోగి నీరసించకుండ చూచుచుండవలెను. నెం॥ 117-120 యిచ్చేది.

మెగ్నీషియాసల్ఫేటిస్. ౨ డ్రా
మెగ్నీషియాకార్బోనేటిస్. ౨౦ గ్రే
పెప్పరుమెంటునీరు. ... ... ౧ ఔ

కలిపి ప్రతియుదయము నిచ్చేది.

మెగ్నీషియాసల్ఫేటస్. ... ... ౨ డ్రా
టెరాక్సికంకషాయం ... ... ౧నర ఔ

కలిపి యుదయమందు కొన్నివారములిచ్చేది. అయిడిన్ పలాస్త్రిగాని రసము ఐదనుకలసిన పలాస్త్రిగాని ప్రతిరాత్రియందు నొప్పియున్నస్థానముమీద రాయించవలెను. — — — — — — —

తరుణపు క్షత మూడువిధములుగా సంభవమగును.

౧ నివారణ ఇది తరుచుగా కలుగదు.

౨ పురాణయింప్లమేషన్. — — — — — —

౩ కురుపు (Hepatic Absces) Alscess of Liver.

ఈలాగు కురుపుకలిగినపుడు చీముపడితే నాడినింపుగాను వేగముగానుండును చలి, కుమపు, జలదరించుట, సలుపు, పక్కలోబరువుగానుండుట, చీము బాగాకలిగిన తరువాత హెక్టిక్ జ్వరమున్ను రాత్రియందు చమటయుకలిగి యుండును. — — — — — — —

చికిత్స— ఔషధసాధ్యము గాను అయితే దానంతటది నివారణలోకి వచ్చునటుల సాధనము చేయవచ్చును. నీరసింపచేసే సాధనము కూడవలెను. మంచిఆహారముచే బలముపోకుండ చేయవలెను. ఇందుకు ఖనిజద్రవ్యములు చేర్చైన సమపుసు కలుగచేయు నాసపుచ్చేది రసమదివరలో ప్రయోగించుచున్నయడల నిలుపుచేయవలెను. — — — — — —

కాలఖండమందు మాదు.

Hepatie Abscess (Abscess of Liur.)

ఈ కురుపులు వాటంతటవి బద్ధలైపోయే మార్గములు.

౧ కురుపుకు కడుపుపక్కకు కలిసిపోయి సొలవేయును. యిలాగు పైకిబద్ధలైనపుడు రోగికి నేయిబ్బందియు లేకుండును. కురుపు పెద్దదైతే మూర్ఛగాఢమై చనిపోవును. — — — — — — —

౨ కొన్నితరహాల యింప్లమేషనులో యీలాగు కలిసిపోవుటకలుగదు అప్పుడు వపాపొరలోకి కురుపుబద్ధలై యావవయంము పెరిటనైటిస్ యను రుగ్మతను కలుగచేయును. — — — — — — —

౩ ఒకానొకప్పుడు కురుపు జీర్ణకోశముతోగాని, కోలన్ అనే, పేగులలో నొక భాగముతోగాని, పైత్య నాళముతోగాని యంటుకొని పగిలి-విరోచనముతో చీముపడుచుండును. ఈలాగు కలుగునపుడు బాగుపడినవారు కలరు. ... ...

౪ కురుపున్ను వక్షమున్ను గర్భమును, ప్రత్యేకించెడు మాంసముకున్ను (Diaphragm) ఊపిరి తిత్తులకున్ను మధ్యనంటు సంబంధము కలిగినపుడు చీము శ్వాసనాళముగుండా పైకుమ్మివేయబడును. ఇటులకలుగనేని హాని కలుగచేయుచున్నది, ...

చికిత్స— పైనికాపడము, పోల్టీసులు కట్టుట- లోపుకు యోగం నెం 106-114-128 యిచ్చేది యింమవకయంత్రముతో చీముతీసివేయుట శస్త్ర చికిత్స ముఖ్యములు. ... ...

జాండిస్ అనగా పచ్చకామిలున్.

Jaundice.

గుణములు— ముఖ్యమైన గుణములు, శరీరము, నేత్రము, మూత్రము, పచ్చగా వుండును, విరోచనము తెల్లగాగాని, నల్లగాగాని, యుండును, బలహీనత, విచారము కలిగియుండును. జీర్ణస్థానముకూడా నిండువలన బాధనొందును. కడుపుపొంగు ఆకలి లేమి, పులి త్రేపులు, కలిగియుం

డును పుచ్చుకొన్నట్టి స్వల్ప ఆహారమైనను బాగా జీర్ణము కాకుండ విరోచనమగును. విరోచనబద్ధముగాని, విరోచనములుగాని, కలిగియుండును - శరీరములో నీరోగము కలుగజేయు కారణమును తొలగించిన పిదప చాలాకాలము శరీరమునందు పచ్చదనముండిననూ సాధారణముగా నౌషధ సాధనము లేకుండ నివారణగును... ... ...

చురుకు లేమి, నోటియందు చేదు, కడుపులో తేపులుచుట, చెమటయు, ఉమ్మిన్ని పచ్చగానుండుట, చూపు పచ్చగానుండుట, నాడి నింపాడిగాను, కుడిప్రక్కలోనొప్పి విస్తారముగానుండునపుడు చెపలముగాను, ఘుట్టిగానుండును, రక్తము నోటివెంట విరోచనముద్వారా నొకప్పుడు పడును. హేతువులు—ఇవి రెండు విధములు.

ఇందు మొదటి విధము పైత్యపు రాళ్లవల్లనుగాని, పేగు నింపుగానుండుటచేతగాని, దగ్గిరనుండు నితరావయవములు పెద్దలగుట వలనగాని, కలుగును. ... ...

రెండవ విధము—పిత్తనాళమందు నలుపుగాని, యుంప్ల మేహనుగాని, పుట్టుటచేతను- పైత్యము చిక్కబడుట వల్లనను కలుగును. ...

పైత్యపురాలు— (Gall stones.) ఇవి చిక్కబడిన పైత్యము వలన చేయబడి పండుటాకు వర్ణము కలిగి సర్వసా- అణవబడుటచే అనేకప్రక్కలు కలదై తరుచుగా స్థూలశరీరముగానుండువారియందు కలుగుచున్నదై పిత్తకోశమునందు పుట్టుచున్నది- సాధారణముగానుండు పిత్తరాయి ౨౪ గేస్సుల మొత్తు కలిగియుండును. ... ...

రెండు తులములు భారము కలరాలు నూకలవు. చిన్నరాలుగానుండెనేని కొంతకాలమై పిమ్మట విశేషనొప్పిని కలుగచేయక పొట్టదిగువనుండు పేగులోకి పైత్యనాళముగుండా జారిపోవును. ఈ రాయి పెద్దదిగానుండెనేని విశేషశ్రమయు నొప్పియున్ని కలుగజేయును. ఈ నొప్పి యుండియుండి వచ్చుచుండును. అప్పుడు రోగి సొమ్మసిలిపోవును. కొన్నిచోట్ల వైను అమోనియా బ్రాంది, నల్లమందు వగైరాలివ్వవలసివచ్చును. ఈలాగు వచ్చిన నొప్పి ౬ తేక ౮ ఘంటలు బాధపెట్టి- పేగులోనికి రాయిపడిపో వేగమే నొప్పి శాంతించును. విశేషపెద్దరాలు పుట్టినపుడు పైత్యకోశమునకున్ను

పేగులలోనొక భాగమునకుగాని కడుపుప్రక్కలకుగాని మధ్య నొరుపుకలుగచేసి అందువలనకురుపై ఆ కురుపు వెంబడిని పడును- మీది పేగునందు కఫము నిండుటచేగాని పేగులయందు పుట్టునట్టియొక విధమైన పదార్థముచే నింపబడిగాని ఈ కామెరలను కలుగచేయును- ఈ విధము చిన్నపిల్లలకు కలుగును. ఈరోగము విరోచనములకు సాధనము చేయుటచే కుదురును. దీనికే పయిత్యపు బల్లియని తెనుగున పేరు.

సమీపముండు భాగములు పెరిగి పైత్యనాళమునణచుటచే పైత్యప్రవాహమున కడ్డయందువలన నీవ్యాధికలుగునపుడు అసాధ్యము విశేషముగాసారాయితాగువారలయందు పైత్యము చిక్కనై పైత్యనాళమున ప్రవహించనేరక యీ యామయమున్ను పుట్టించుచున్నది.

నిదానించుట— దేహముపచ్చగానుండుట, విరోచనమునందు పైత్యము లేకుండుట, కన్నులువగైరాలు పచ్చగానుండుటచే సులభముగాపోల్చతగును సాధ్యాసాధ్యము- పురాణహెపటయిటిస్‌తోగాని ఒడలువాపుతో గుండెకాయయందు రోగముతోగాని చేరియున్నయెడల నసాధ్యముగా నెంచవలెను చికిత్స- హేతువునుపట్టి చికిత్స చేయనగును.

పిత్తరాళ్లచేకలుగునపుడు నొప్పినుపశమనజేయుటకు నల్లమందు సంబంధమైనమందులు, నీటికాపడము, వేడినీళ్లస్నానము, బాగా విరోచనములకు సాధనముచేయవలసి యుండుచున్నది. కొందరికి వాంతి చేయించుటచే సౌఖ్యముకలుగును మంచిభోజనము, తగినట్టు పనిచేయుట, ఖులాసాను కలుగచేసెడు వారియొక్కగోష్ఠి అప్పుడపుడు ఝాడించి విరోచనములగునటుల సాధనమున్ను బలమును కలుగజేసి జీర్ణముచేసెడి నౌషధములివ్వవలెను పైత్యము చెడుటచే కలుగు కామలయందు, ఉప్పును, సబ్బు, టెరాక్సికం, శంఖద్రావకము, శంఖమహాద్రావకము, రసమువగైరా లివ్వనగును. F నెం. ౧౧౪- ౮౮- ౨౨- ౫౮ యిచ్చేది. —

నవాసారము—	౨౦ గ్రే.	—	—
ఎక్స్ట్రాక్టు టెరాక్సిసై.	౩౦ గ్రే॥	—	—
కరూం[illegible]పుసీసు.	౧ డ్రాం—	—	—

కలిపి రోజుకు 3 పర్యాయములు లివ్వనగును. ఇది కాలేజమును చక్కపరుచును. — — — — —

వాంతి చేయించిన పిదప ౧౦ గ్రేనుల రసభస్మమిచ్చి అటుపిమ్మట ౪ ఘంటలకు ౧ ఔన్సు తెల్లాముదము యిచ్చేది. రోగము బలిష్టముగా నుండునపుడు వాంతికిచ్చి అటుపైని. F నెం ౫౮ యిచ్చేది.

విరోచనబద్ధము గాకుండ నెం౪౪ నిచ్చుచుండవలెను.— —

Hepatalgia. పైత్యశూలల కుడి ప్రక్కను కలిగెడి నరసంబంధమైన నొప్పి సాధారణముగా పచ్చకామిలలతో చేరి యుండుచున్నది. పైత్యకోశము మిక్కిలి నిండుగా పైత్యము చేరియుండుట చేతగాని కాలఖండము పనిజేయకుండుట వలనగాని రోగము కలుగుచున్నది. ఇది యింఫ్లమేషనుతో కలుగనదిగాదు. దీనివలన తత్వము బాధపొందనేరదు- తరుచుగా, క్రముగా బహిష్టగాని (స్త్రీ)ల యిందున్ను, సోమారుల యందు నీరుజకలుగును.— — — — —

సాధ్యాసాధ్యము- ఎంతమాత్రము హానికలుగజేయదు. చికిచ్ఛక్రమము గా పనిచేయుట, కాకచేయునట్టి లేపులుపైని వేయవలెను. నొప్పిపోగొట్టుటకు నిద్రను కలుగజేయుటకున్ను- మైకమును కలుగజేయు నౌషధములివ్వవలెను- నల్లమందు కాయల కషాయముతో కాపేది, స్థలమును మార్చవలెను, F నెం|| ౭, ౪౪, ౪౮, ౭౮, ౯౮- ఇచ్చేది. షైనిసీటితో కాపేది.

టార్పిడ్ లివ్వర్ అనగా Torpid Liver.

పిత్తరోగము కాలఖండస్థంభిని. పైత్యరోగము— — —

గుణములు—విరోచన బద్ధము, తెల్లనైగాని, బురద రంగుగాని విరోచనము, విశేషనీరసము, అన్నహితవు లేకుండుట, విశేషదాహము, తలనొప్పి, తలతిప్పు, చికాకు, శరీరమందక్కడక్కడ శెగగడ్డలు పుట్టుటకలిగియుండును. శరీమందు థురదుండును. — — —

చికిత్స—లేతనము చేయుని రసమందులు, స్వల్పముగాను, నెమ్మదిగాను విరోచనములు, జేయుమందులున్ను, మంది సత్తువైనతిండి- పనిపాటుచేయించుట తగుగుట మందివాయున తగిలేటట్టు జేయుట సాధనము

లుగానున్న వి- పొడాఫిల మీన్యాధియందు బాగా నుపయోగించును, రాత్రిపరుండునపుడు రసలేహము చేదిపుచ్చకాయ లేహము కలిపిచేసినమాత్రలు F నెం|| ౧౨౦ వేసుకుని యుదయము స్వల్పముగా చెమ, వుప్పు, సునాముఖి కషాయముతో నివ్వవలెను కంపొండరూబర్బున్ను క్రమమైన సాధనము — — — — —

ప్లీహరోగములు. Spleen Diseases.

ఈ యవయవము రోగము చెత పీడింపబడునపుడు శరీరమందుండు వూగిణముల వెంబడి రక్తము కారును. మొగముపాలియుండును- పెదవులు కమలియుండును. ఈ రోగములు తరుచుగా మన్యపుజ్వరము పైత్యజ్వరములో జేరియుండును.— — — — — —

ప్లీహానుతరుణ యింఫ్లమేషన్.— — — — —

ప్లీహమేహము అక్యూటు స్ప్లినైటిస్. Acute Spleenitis.

ఇది తరుచుగా కలుగురోగముకాదు. ప్లీహానుకప్పవున యందింఫ్లమేషను కలుగుచున్నది. పెరిటినైటిస్ అనురోగము నుంచి భేదించుటకే ష్టము దీనియందు గుణములు, చికిత్స— పెరిటోనైటిస్ అను వ్యాధియందువలెనుండును. నెం ౧౯ ఇచ్చేది.— — — — —

కంజెషన్ ఆఫ్‌స్ప్లీన్. Congestion of Spleen.

ఆహ్నికజ్వరము వలనగాని, సీతపైత్యజ్వరము వలనగాని, తరుచుగా రక్తపూరితముచె నుబ్బబడి యందు పురాణయింఫ్లమేషను యీరోగము ననుసరించి యుండును. ఈ దేశమందిదితరుచు. — — —

గుణములు—ఎడమడొక్కలోనొప్పి,ఎడమప్రక్కపరుండుటకనవకాశము చాలామందిలో నొక్కితే నొప్పితప్ప దానంతటది నొప్పిపెట్టదు నాడియుందనుందత, విరోచనబద్ధము, ఒకానొకరియందు పైత్యశూలలతో కలసియుండును. ఈ స్థితిలో ప్లీహయుండునపుడు చిగికిత్సను సరాక రెండవ సారి పటుకూరీలాగు నుబ్బి సర్వదా ప్లీహ పెరిగి యుండును దీనికే జ్వర బల్లని వాడుకొనిమెదరు. — — — —

చికిత్స— సుగంధద్రవ్యమేళనమగు విరోచనసాధనము చాలారోజులి వ్వవలెను. బలమును వృద్ధిపొందింప చేయునట్టి మందులు, ఇందు ఇనుముతో జేయబడుమందులు ముఖ్యము నొక్కి తే డొక్కలోనొప్పి యున్నపుడు జలగలనుపట్టించుటచే నుపశమింప చేయవచ్చును రససంబంధ మెంతమాత్రము కూడదు. రసమిచ్చుటచే మనిషిని నీరసింప చేసి తొందరకలుగ చేయును నోరు పట్టుటకిచ్చు నెడల దంతములయొక్క చిగుళ్లు పెదవులున్నోరున్న కుళ్లును. మెప్పరుట్ సెంన్ను దొరవారి యౌషధమిందువిశేషకార్యకారిగా నున్నది. ఈమందు చేయుక్రమము. — — — — —

జాలపు.	౧ డ్రా
రేవలచిన్ని.	౧ డ్రా
కలంబా.	౧ డ్రా
శొంఠి.	౧ డ్రా
బైటార్ట్రేటుపొటాష్.	౧ డ్రా
అన్నభేది.	౧౦ గ్రే
పెప్పరుమెంటునీరు.	౯ సెర ఔ
సునాముఖిఅరకు.	౪ డ్రా

కలిపి మోతాదుకు ౧ ఔన్సుచొ॥ ఉదయసాయంకాలముల నివ్వవలెను అగత్యమునుపట్టి హెచ్చుతగ్గులు ఆలోచించేది. — —

(Hypertrophy of spleen.) హైపర్ట్రఫీఅఫ్‌స్ప్లీన్ అనగా జ్వరబల్లి ప్లీహోదరం పైనిచెప్పిన కంజెషన్ను, అలక్షుపెట్టుచె కలుగును తరుచుగా పెద్దదిగా, పెరుగుచున్నది. నాభిస్థానము దిగువవరకీబల్లయొక్క నొకని యందు వ్యాపించును బలహీనతతో సంబంధించి యుండుచున్నది. కావున దుష్టుకురుపులు కాళ్లమీదపుట్టును పలుమారు విరోచనమగుచుండును. శరీరము శుష్కించకపోయినను నీరసము విస్తారముగానుండును. పెదవులు రక్తలేమిచె పాలియుండును రక్తశ్రావము నోటివెంబడి, ముక్కువెంబడి, జీర్ణకోశమునుండి కలుగుచుండును. — — —

ఎడమప్రక్క కొంచమునొప్పి, యూపిరిబాగాతీయుటకిబ్బంది పొడిదగ్గు కుడివైపు పరుండుటకిష్టము పొందుపడదు కలిగియుండును.

ద్వంద సంబంధము— పైత్యగుండెరోగము, రక్తశ్రావము రక్తవిరోచనములు, స్కర్వీఅనురోగము, పాండువ, ఈ వ్యాధితో సంబంధించియుండును. — — — — —

హేతువులు— చలిజ్వరముచె చాలాకాలము బాధనొందుట, కాల ఖండామయముచె రక్తప్రవాహము నష్టుకొనుట, సన్నిపాతజ్వరము.

నిరూపణ— ఎడమప్రక్క బల్లయుండుటచెతను కోలగానుండి కడుపుట కవకాశమయ్యెండు, అదివరలో రోగినున్నపుజ్వరముచె బాధనొందియుండుట, సులభముగా నీరోగమును కనుకొననగును.

చికిత్స— పొటాసీఐడైడ్ గాని, పొటాసీబ్రోమైడుగాని, 3 గ్రేనులు మోతాదుచొప్పున బలముకలుగజేయు మందులతో రోజుకు మూడుపర్యాయములివ్వవలెను. పైని ఐడను వాడుక జేయువచ్చును. బిన్నయొడైడు పలాస్త్రి పైని లేపుజేయించవచ్చును. రక్తగుణమును మార్చెడి, సులభముగా, స్వల్పముగా విరోచనములను జేయుమందులును. వాడుక జేయనగును. పూర్వము జ్వరముకలిగియుండెనేని, బార్క్ గాని, క్వైన్ గాని యివ్వవలెను. F నెం ౪౦ - ౪౨ యిచ్చేది.

(పేంక్రియాటిక్ రోగములు.) (క్లోమాజీర్ణము.)

గుణములు— ఈ అవయవము రోగముచే బాధనొందునపుడు భుజించునట్టి వస్తువులయందుండు చమురుపదార్థములు కొవ్వుపదార్థములు జీర్ణములుకానేరక విరోచనముతో పోవుచుండును. బొరకుదిగువను నాభిమీదుగాను నొప్పి కలిగియుండును. ఓకరింపు, వాంతి, శరీరమెండిపోవుట, వీటికి తోడుగా విరోచనబద్ధము, లేక విరోచనములు, విస్తారవుమ్మి, పచ్చకామిరల కలిగియుండును.

నిధానించుట— ఈ యవయవమంత బాధపడుచున్నపుడు, విరోచనమందు కొవ్వుకలిగి యుండును. — — — — — — —

చికిత్స— రోగమందు పుట్టునట్టి గుణములకు సాధనముజేయుచుండవలెను. కొవ్వువస్తువులు, చమురున్న హారము నుంచి విసర్జించవలెను పేంక్రియాటిన్ గాని మాల్టుపేంక్రియాటిన్ గాని యిచ్చేది. — —

—*) హీమటెమిసిస్ అనగా రక్తము కక్కుట. (*—

గుణములు— గర్భములో నాభికి మీదుగా బరువుగా భారాకలిగి యుండును. ముఖవర్చస్సు వాడియుండును. కళ్లుపచ్చగానుండును. కడుపునొప్పి, విరోచనబద్ధము, నల్లనిరక్తము వాంతిజేయుట, దానితో సొమ్మసిలిపోవుటగాని, నీరసముగా నుండుటగాని కలుగును. ఒకానొకనియందు తలనొప్పి, సూక్ష్మనాడి, దగ్గు, ఊపిరి తిరుగకపోవుట కలిగియుండును. వాంతిజేసిన రక్తము జీర్ణకోశమునందు పదార్థముతో మేళనమై యుండును ఈ రోగము సన్నిపాతములు కలిగెడి రోగమువల్లనుగాని, జీర్ణకోశము లేక పేగులయొక్క లోపలిపొర యింఫ్లమేషను కలిగియుండుటచె గాని స్త్రీలయందు ముట్లు కాకుండునపుడుగాని కాలఖండ ప్లీహ వ్యాధుల వల్లనుగాని కలుగుచున్నది. — — — — — —

నిధానించుట— పడ్డరక్తము విస్తారముగుటచె నదినల్లగానుండుటచె వారముతోను, జీర్ణమును జేసెడు, గేస్ట్రిక్ జ్యూసు అనునుటతో గలసి యుండుటచే రక్తము శ్వాసకోశమునుండి పడుటలేదని తెలియును. సాధ్యాసాధ్యములు సన్నిపాతగుణములను పుట్టించు రోగములతో కలుగునపుడ సాధ్యము బల్లలువగైరా యితరావయవరోగము వలన గలుగునపుడు, తొందర నప్పసరసమును, కలుగజేసినను హానిని కలుగజేయదు. — — —

హేతువులు— అక్రమఋతుప్రవర్తనము. జీర్ణకోశమున రక్తనాడి బద్దలగుట కురుపు గలుగుట, స్త్రీలయందు తరుచు, దెబ్బలువగైరా పయినితగులుట భోజనమునందు క్రమము లేకపోవుట. — — — — — —

చికిత్స— జలగలను గర్భముమీద పట్టించుట, స్వల్పవిరోచన సాధనములు, రక్తగుణములు మార్చెరసమందులు, సులభముగా జీర్ణమగునట్టి పథ్య పదార్థములు పథ్యము చల్లనయిన పుల్లనయిన దాహము, సత్తువను కలుగజేయు మందులు, క్వయినను, ఖనిజధృతులు నిచ్చెది. ముట్లుతప్పుటచె కలుగునపుడు ముట్లగునట్లు మందు చికిత్స జేయవలెను. పటికయిండు ముఖ్యముగా నుపయోగించును. మంచుగెడ్డ మింగించుటవల్లను గాని కడుపుమీద కట్టుటచెగాని గుణమిచ్చును. F నెం ౮౧- ౮౨ యిచ్చెది. రక్తం కట్టిన పిమ్మట రసలేహము 3 గేనులు రాత్రియిచ్చి, యుదయము

జిడుపుష్పాచె విరోచనములు రెండుమూడు చేయించవలెను. మూలవ్యాధియందు రక్తము స్రవించుట, ముట్లుతగ్గుట, గలుగునపుడు జలగలు అపానయోనులకు పట్టించవలెను. — — — — — —

Piles. మూలవ్యాధి.

రక్తము కలిగియుండు చిన్నపిలకలు పేగుయొక్క అధోభాగమందు కలుగునపుడు మూలవ్యాధి యనబడును. ఇందుకొన్ని రక్తము స్రవించుం గొన్ని రక్తము స్రవించకుండును. ఇది రెండు విధములు, లోపలపిలకలు, పైపిలకలని. — — — — — — — — — —

గుణములు— అపానముదగ్గిర వేడిమిన్ని నొప్పి కలిగియుండును. నడుమున నొప్పి కలిగియుండును తలనొప్పి, తలతిరుగుట, కడుపుపొంగు, కాక, విశేషరంగు గలిగి స్వల్పముగా మూత్రము తరుచుగా మూత్రము పురిషోత్సర్జనము చేయుట కిచ్ఛగలిగియుండుట ఒకొక్కవేళ నీ పిలకలు కురుపులై విశేషనొప్పిని కలుగచేయును, నడునకుండ నుండి రక్తము స్రవించుచున్నెడల రోగికిచాలా విచారమనస్సు కలిగి యుండును. ఈలాగు రక్తముపోవుటచె దేహదార్ఢ్యమంతకంత కృశించును. — —

నిధానించుట— తనిఖీ జేయుటచె నితరవ్యాధులనుండి గ్రహించవచ్చును. ఇది హానికలుగజేయునదికాదు.— — — —

హేతువులు— సోమరితనముగా సర్వదాయేమైనా తినుచుండుటచె విరోచనబద్ధము, రక్తనుచే, విశేషముగా పూర్తినించి దేహానుండుటచెత, పాటిగా దేహమునుండి పయికి విడువబడు సన్నస్థానముల లో నేమైనా కట్టబడుటచెత ముసాంబరము కలిపినట్టి విరోచన సాధనములు తరుచుగా నిచ్చుటచేతగాని ఆపానయువు నంటియుండు పేగునందలి శుభ్ర రక్తనాడులమిదను కాయలు వగైరాలుగాని, గర్భాశయము పిండముతో నున్నపుడు నొక్కుటచెతగాని, ఈరోగము కలుగుచున్నది.— — —

చికిత్స— గంధకపు లేహము, సునాముఖి లేహము, ద్రాక్షరసముఖ్యపు గంధకభస్మము, మొదలగునవి యివ్వవలెను. పిలకలు సంధిస్సముగా రెండుపూటలలను కడిగి మహాఫలపుకాయను [illegible] కలిపి లేపు

చెయ్యవలెను, చాలా దినములనుంచి బాధపెడుచున్న యెడలను వాటినికోసి వేయుట గొప్ప సాధనములలో పిలక కరిగి సాధనము చెయుట సులభముగాదు పిలకలకు తాడు బిగించుట మోట సాధనము గనుకట్టీ వాడుక మానవలెను హెలిబోరు పలాస్త్రీ పయిని వాడుక చెయుటచె కొందటికి నివారణ కనుచున్నది. F నెం॥ ౨౨-౩౦ ఇచ్చెది. — —

—*)డిస్పెప్సియా అనగా అజీర్ణశూల.(*—

Dyspepsia.

గుణములు—ఆకలి లేకుండుట, తెములుట, కడుపుపొంగు, కడుపులో నాభికి మీదభాగమందు నొప్పి, నింపుగానుండుట, భోజనము జేయుటచే తగ్గుటయు, హెచ్చుటయును కూడా కలదై కడుపులోమంట, విరోచన బద్ధం, విరోచనములు, చాతీలోను, తలయందునొప్పి, అశుభ్రముగా నుండు నాలుక, నోటియందరుచి నిస్సత్తువ బలహీనత, శరీరము శుష్కించుట, కలిగి వుండును. తెమల్చినపుడు వాయువుగాని నీళ్ళుగాని అన్నముగాని, గొంతుకలోనికి వచ్చును, తేనుపొచ్చిన వాయువు వాసన లేకుండాగాని కుళ్ళు చెపలకంపుగాని, కుళ్ళినగ్రుడ్డు వాసనగాని కలిగియుండును. నోటిలోకి తెమల్చిననీరు చప్పగాగాని, పుల్లగాగాని, చెదుగాగాని, వుండును పులుపు అన్నము పులియుటచేతను- చెదు పయిత్యముచేత కలుగును.

హేతువులు—బలహీనత, పనిజేయకుండ భోజనము జేసి యొకచోట కూర్చుండుట, విచారము, భయము, పలుమారు భుజించుట విస్తారముగా తినుట భుజించువదార్థము జీర్ణము కవకాశముగాకపోవుట, బాగా నమలకుండ మింగుట, వేడిగానుండు ద్రవపదార్థములు- విస్తారముగా తాగుట, నిషాను, కలుగజేసే సారాయిలు, తర్చుగాపుచ్చుకొనుట, నల్లమందు తినుట, పొగాకు తాగుట, విరోచనములకు తరుచుగా సాధనములు జేసుకొనుట రోగమునుపుట్టించును.

నిధానించుట — జీర్ణకోశమునొక్కితె. నొప్పి లేకుండుట చేతనున్ను భోజనము జేయుచునె నొప్పి సాధారణముగా హెచ్చుగాకపోవుట చేతనున్ను గేస్ట్రి యుటస్ యనురోగమునుంచి దీనిని గనుగొనవచ్చును.

సాధ్యాసాధ్యము—తరుణములైనప్పుడున్ను చిన్నవాండ్రయందున్ను, కౌమారదశయందున్న, వార్ధయందిది సాధ్యము కాలము గడచిన వారియందున్ను, రోగము చాలాకాలము దేహమునందు నివసించినప్పుడు వారి నసాధ్యము. — — — — —

చికిత్స— ఆహారమును క్రమపర్చుట, జీర్ణకోశమునకు బలమునుకలుగచేయుట తత్క్షణం బాధించుచుండు గుణములను పరిమింపజేయుటయున్ను, ముఖ్యసాధనములు* — — — —

ఇందు ప్రథమచికిత్స— ఏవస్తువులుభుజించుటచే రోగము జనించుటగాని, జన్మించుటగాని, కలుగునో యావస్తువులను విసర్జించుచుండుటయే గాక- సులభముగ జీర్ణమగునట్టి బలమిచ్చెడినాహారమిచ్చెది- క్వొయినాను, క్వాయినను, మొదలగునా విధముగా నివ్వవలెను. లేవలనెన్న, మొదలగు సులభవిరోచన కారకములున్ను ఖనిజద్రవ్యములను నివ్వవచ్చును బ్రిటిషువారు వుపయోగించే అల్కలీజ, అను వాటివలనను, విరోచనములు కలుగచేయు వస్తువుల చేతను విరోచనబద్ధము సూక్ష్మవిరోచన సాధనముల చేతను బుధదకలుగకల విరోచనములు రసముచే గాని, పైత్యముండెయందు గుణముచేసెడు నౌషధముల చే గాని చికిత్స చేయనగును. F నెం॥ ౧౧౩ యిచ్చెది.

అమోనియా సెస్క్వి కార్బొనేటిస్	౨౮ గ్రే	—	—
శుభ్రపరచిన గోరోజనము. — —	౩౦ గ్రే	—	—

తుమ్మజిగురుతో కలిపి ౧౨ మాత్రలు చేసి రోజుకు ౨ లేక ౩ మాత్రలు యిచ్చుటచే వాంతి, విరోచనబద్ధము నీరోగమందు కలుగునపుడు నివారణకు చున్నది. — — — ... —.

---

*నొప్పికి F నెం ౨౩-౨౭ యిచ్చి పైనికాపడము ఆవపిండిపోట్టీసు వేసేది యిల్లప్పుడూ నొప్పివుండే పొక్కపాలాస్త్రీ వేసి జలగలు నాపాలాస్త్రి వేకచ్చెది కడుపుపొంగునకు F నెం॥ ౩౧-౩౨-౩౩ పుల్లతేనుపులుగుండెమంటి F నెం॥ ౨౭-౩౭-౩౮ చే కుదురును. నోటి వెంట నీరు F నెం ౩౧-౩౭ వల్లగాని కంపొందు కనునో మూర్ణమునుచే గాని కుదురును.

పరిణామశూల (Gastrodynia)

గుణములు— జీర్ణకోశమునందు ప్రబలమైననొప్పి, యుండియుండి వచ్చుచుండును. తరుచుగా గర్భమందాహారము లేనపుడు గలుగును ఒకానొకపుడు వాంతికలుగుచుండును విరోచనములు, అజీర్ణముచేసెడు భోజనము చేయుటచే గాని, ఘట్టిగా నొక్కుటచే గాని, నొప్పి శమించును. నాడి తరుచుగా భేదించును నాలుక పలువిధములుగానుండును — — —

నిధానించుట— అణచుటచే నొప్పి శాంతించుటచే జీర్ణకోశములోని యొడుపు నుంచి ప్రత్యేకించనగును. — — — — —

హేతువు— అజీర్ణశూలను పుట్టించు కారణములే కలిగి ఈరోగము తరుచుగా అజీర్ణశూలలో నంతర్భూతముగా నుండును. — — —

చికిత్స— శరీరబలము నభివృద్ధి చేయు మందులుచే సాధనము జరిగించవలెను హైడ్రోస్సైనికేసిడ్ బిస్మిత్తు క్రియాసోటు, వేండి కాష్టికుఫస్ఫేటు ఆప్ జింకు, మోర్ఫియా, పీనివలన నివారణమగుచున్నది. పథ్యము లఘువుగా జీర్ణమయ్యేడు బలమిచ్చేడునదిగా నుండవలెను. F నెం॥ ౫౭

విశేషబలముగా రోగము లేనపుడు కంపోండు రూబక్సు మాత్ర స్వల్ప మోతాదుచొ॥ భోజనానంతరమున మధ్యాహ్నమిచ్చుచుండవలెను. జెన్షను, కలంబా, సింఖోనా, కేస్కారిలా, ఇవి దేహస్థితి తెలుసుకొని దానికనుగుణ్యమైన విధమున నౌషధమేళనము చేయవలెను. — — —

F నెం॥ ౩౧ చే వాంతి కట్టును తరుణములో వాంతికిచ్చి ముసాంబర మిశ్రమమగు విరోచనసాధనములు చేయుటచే రోగము నివారణమగును.

(Diarrhea) విరోచనములు.

తరుచుగా పచ్చగా గాని నీళ్లవలె గాని విరోచనములగునపుడు విరోచనజాఢ్యమని పేరు. — — — — —

గుణములు— తరుచుగా విరోచనములగుట, విరోచనముకుముందు గర్భమందు బరువు పీకును. ఒకానొకపుడు చీము పడుట కలిగియుండును అప్పటిలో విశేషనీరసముగానుండును. కడుపుపొంగును, కడుపునొప్పి,

నొక్కుటచే విస్తరించును. నాలుక తెల్లగా గాని, గోధుమరంగుగా గాని, యుండును. నాడి దుర్బలముగానుండును. చాలా కాలము వరకు విరోచనములు విడువనియెడల దేహము కృశించును. ... —

నిధానించుట— ఉష్ణము, విరోచనమునందు రక్తము లేకుండుటచే రక్తవిరోచనములనుంచి పోల్చనగును. — —

సాధ్యాసాధ్యము— వృద్ధులకును పురాణించిన పక్షమట యున్న హానిని తరుచుగా కలుగచేయును. — —

హేతువులు— అజీర్ణపదార్థములను గాని, పండని పండ్లను గాని, పండ్లను విస్తారముగా గాని, కుళ్లుచున్న లేక కుళ్లిన మాంసమును గాని భుజించుట, చలిఘాలి, చెమట, యణిగిపోవుట, పేగులు యందు పురుగులుండుట, విస్తారముగా విరోచనమును సాధనము చేయుట, కారణములుగా నున్నవి.

చికిత్స— తరుణమందు గ్రిగరిసుపౌడరుగాని, తెల్లాముదముగాని చ్చి భోజనమునందు విరోచనములను కలుగజేయు వస్తువులను విసర్జించవలెను విరోచనములు చాలా కాలము నిలచినపుడు డోవర్సుపౌడరు, గ్రేపౌడరు, స్వల్ప మోతాదులుగా నివ్వవలెను. నల్లమందు సహితముగా గాని లేకుండా గాని కంపోండు చాకు పపుడరు విశేష కార్యకారియగును. చీము మిశ్రమముగా విరోచనములగునపుడు పైని చెప్పిన మందులతో యిపికాకు కలిపి యిచ్చునది. పురాణించిన సల్ఫేటు ఆఫ్ జింకుగాని, నైట్రిక్ ఆమ్లము గాని వెండికాష్టికుగాని నల్లమందుతో కలిపి యిచ్చుటచే గుణమిచ్చును. విరోచనమందు పులుపువాసనయుంటే F నెం ౪౭ రు యిచ్చేది- ఈ మందు చిన్నపిల్లలకును యివ్వవచ్చును- చీము కలసియుంటె F నెం [illegible] రు యిచ్చేది గర్భిణీ [illegible] నెం ౪౭ రు యిచ్చేది- ప్రసూతి ఐనవా[illegible] F నెం [illegible] యిచ్చే[illegible] విరోచనము తెల్లగానుంటె F నెం॥ ౧౯ రు యిచ్చే[illegible] కిం[illegible] నొప్పి కలిగియుండునపుడు జలగ[illegible]పట్టించి కాపడమివ్వ[illegible] య[illegible]దలను రోగ[illegible] కలుగు విరోచనములం[illegible] నీమ[illegible] చేసినట్టి [illegible]తో చేసినట్టి యౌషధములున్ను [illegible]జ్యతులున్ను, [illegible] న్ను, మొదలుగునవి వాడుక చేయనగును ఈ రోగము [illegible]

న సాధనములు చాలా కార్యకారిగానున్నవి— — —

నల్లమందు — — — ౧ గ్రే

ప్లం బైఅసిటాస్. — — ౪ గ్రే

కలిపి ౨ మాత్రలు చేసి రోజుకు ౨ - ౩ పర్యాయము లిచ్చుట శే
షమగును- — — —

నీటిమిశ్రమమగు గంధకద్రవ్యము. ౧౨ మి

నల్లమందరసము. — — — ౪ మి — —

మంచినీళ్లు. — — — — ౧ డ్రా — —

కలిపి రోజుకు మూడుపర్యాయము లిచ్చేది. క్లోరడీనుగాని, పెరక్లోరిడీను గాని, విశేష కార్యకారి గాయున్నవి. ప్రత్యేకము నల్లమందిచ్చుట చేకొందరికి కట్టుచున్నవి. కటువస్తువులలో విరేచనము కట్టునవి యివ్వవచ్చును- F నెం॥ ౨·౧౬-౩౮-౪౭ యిచ్చేది. — — —

విషూచి. Cholere

ఇది రెండువిధములు వ్యాపించునది— వ్యాపించనిది.

ఇందు రెండవవిధము— అప్పుడప్పుడు కలుగుచున్నది. ఇది యౌషధసాధ్యము. మొదటివిధము విశేషముగా వ్యాపించి యౌషధమునకు బాగాలొంగుబాటులేక మృతి కలుగజేయుచున్నది.

గుణములు— బియ్యపుకడుగు నీటివిరేచనము, వాంతి, కలిగియుండును, నాభిమందు చుట్టుకొనిపోవునట్లు కాళ్లు చేతులు నులుముకొనుట, చలవలుకొట్టుట, కలిగియుండి క్రమముగా వాతగతిలోకిదించును. శరీరకాక ౯౨ వరకు దిగిపోవును- ఈ వాతగతి పూర్ణముగాగాని, కొంచముగాగాని, యుండును. ఇందు కండ్లులోతుకుబోవును ముఖముకూడ పీక్కొనిపోయి నీలిరంగు కలిగియుండును. విశ్రాంతిలేకుండును. గర్భములో వేడిగానున్నట్లుండును. విశేషదాహము, చన్నీళ్లయందు పుల్లటదాహమందాశ కలిగుండును. హీనస్వరము, దేహమంతటచెమటు, నాడి దుర్బలముగానుండి త్వరలో కానరాకపోవును. నాలుక తెల్లగాను, దళముగాను, చల్లగా

నుండి మూత్రములేకుండును. ఇందు శరీరమునుంచి విడవబడుఘాల్కి విరేచనమువలె విషూచిని తెలిపెడు వాసనకలదైయుండును. కొందరియందు వాతము విరేచనములతోడనే కలుగుచున్నది. అటుల సంభవించువేడల త్వరగా హానిజేయును. — — — —

అంతములు— ౧ తర్వాత పూర్ణముగానివ్వళించుటగాని, సన్నిపాతజ్వరముకలిగి నిలిచినపిమ్మట నివర్తించుటగాని, ౨, గాఢమైనవాతగతిని జెందుటచేతనున్న దేహములోనుండు అవయవములు రోగముచేపీడింపబడి వాతగతిపైనివచ్చునుష్ణము బలముగావచ్చుటచేత నంతపుచ్చును—

జీర్ణకోశమున్నూ నెదడున్నూ నీజ్వరమందు విశేషపీడింపబడును.

హేతువులు— ఆధారహేతువులు— బలహీనత, విస్తారముగా త్రాగుట, పల్లమైనట్టియువకస్థలములందు నివాసము విస్తారము త్వరగా తొలకరించినతరువాత కాలము. — — —

ఉద్రేకకారణములు— దేహమునందు వ్యాపించెడి నొకవిధమైనవాయువుగానున్నది. ఈ వ్యాపకరోగము తగులునపుడు భుజించుపదార్థములలోన జాగ్రతకలిగియుండుట నొకకారణముగానున్నది. ఈ రోగపువిత్తనము పరమాణువంత ఒకతేరహాజంతువుగా డాక్టరు, కోచిగారు కనుక్కొనిరి— — — — —

విషూచియందుండు- విరేచనములందు వాంతియందున్న నీవిషముంటుచెనంత త్వరలో వ్యాపించుచుండును. — — —

నిధానించుట— ఆవ్యాపక విషూచియందు గుణములు నెమ్మదిగాను, నింపాదిగాను, వాతగతికలిగి నేని స్వల్పముగాను త్వరగా చికిత్సకువచ్చువారలకు నౌషధసాధనమునకు లోబడుటయు కలిగియుండును. — —

సాధ్యాసాధ్యము — కాళ్ళునులుచుకొనుట- తగ్గిపోవుట- నాడిన్ని శరీరపుకాక తిరుగా స్వాభావికము కలుగుట, విరేచనమందు పైత్యమిశ్రమము కలిగియుండుట, (అనగా పచ్చనిరంగు) మూత్రమగుటయు,నివి మంచి గుణములు. — — — —

గాఢమైనవాతగుణము— అధోర్ధ్వగా విరేచనస్సు వాంతికట్టుట

యు వెక్కిళ్ళు కడుపు ఆధ్మానించుట. నీరుడి బంధించుట అసాధ్యగుణములు- కాలము సళ్ళినవారు బాగుబడుటక్వచిత్తు.

చికిత్స— ఇందుముఖ్యముగా బలమును భద్రపరచవలెను. కాకను పుట్టించుట, జవసత్వము కలుగజేయుట, ఈవిషమునకు సాధనములు, బ్రాందిక్లోరిఫారం పదిచుక్కలు మోతాదుచొ॥ క్లోరేటుపొటాస్, మొదలగునవియివ్వనగును. ఔషధమువలన గుణముకలుగనపుడు శుభ్రమైనచన్నీళ్లవలన చాలామందికికుదిరెను వాతగతిపోయినతరువాత సంబంధగుణములనుపట్టి చికిత్సచేయవలెను. కడపటవచ్చుజ్వరము నివారణను విశేషముగా చలవసాధనములుచేయకూడదు జలగలుపట్టించుటచేత గాజుసోలకాక వేయుటచేత పొక్కుపలాస్తిరిలు వేయుటచేత లోకాక నివారణచేయవచ్చును. ఈరెండవజ్వరమునందున్ను రోగమునివారణమైనకొంతకాలమువరకున్ను సులభముగా జీర్ణమగునట్టి, బలమునిచ్చునట్టి, కాకచేయునట్టి, పథ్యమునిచ్చుచుండవలెను. — — — —

ఈ రోగమందు కలుగు విరోచనము, వాంతి, వెంటనే దూరమున పాతిపెట్టించవలెను. అట్లాగనవకాశమగునెడల సున్నము విరోచనములు వాంతియుండు పాత్రలో వేయించవలెను. — — —

బట్టలు మలినమైనపుడు వాటిని సాధ్యమైనంతమట్టుకు తగలపెట్టుటమంచిది. ఈవిశూచియందీదిగువ నుదహరించిన సాధనములుజేయుదురు- డాక్టర్ స్టీవర్ట దొరవారివలన ప్రచురముజేయబడినమందు.— —

ఉప్పు. — — — ౨౦ గ్రే
క్లోరేటుఆప్ పొటాషీ. ౭ గ్రే
కార్బొనేటుసోడా. ౩౦ గ్రే — — —
నీళ్లు. — — ౧ నరఔ — — — —

కలిపి అరఘం[illegible] ఘుంటకొకసారి నోటితోబడినిచ్చు[illegible] సాధ్యమగునప్పుడు ఆఫో[illegible]చుండా పిచ్చికారీజేయవలెను. క్లో[illegible] మోతాదుచొప్పున [illegible] మంచి గుణమిచ్చును హైడ్రొసైనికు ఆసిడు [illegible] ౩౦, చుక్కలు మోతాదు పనీరుకలిపి ప్రతిఘంటకిచ్చుటచే నివారణగును

సాల్వేషము. — — — ॥ అర గ్రేను. —
ఆరతికర్పూరము. — — ౧ గ్రే — — —
నల్లమందు. — — — ॥ అర గ్రే — —
ప్లంబైఆసిటస్. — — ౨ గ్రే — — —

కలిపి మాత్రజేసి ఘుంటఘుంటకిచ్చుటచే మంచిగుణమిచ్చును. ఈమాత్రకు ౧నర గ్రే మిరపకాయలగుండ జేర్చుట కార్యకారిగానేయుంటున్నది. — — — —

(డాక్టర్, చూపరుఫీల్డు దొరవారివలన నివ్వబడుమందు.)

సముద్రపుఉప్పు. — ౩౦ గ్రే
కార్బొనేటుసోడా.- ౨౦ గ్రే
పొటాసీబైకార్బొనిస్. ౧౦ — — —
పొటాసీక్లోరేటిస్. ౧౦ — — — — —
సోడాఫాస్ఫేటస్.— ౧౫ — — — — —
లైకరుసోడిక్లోరేటస్. ౨౦ మి ... ...
మంచినీళ్లు. ... .. ౨ ఔ. ... ...

కలిపి ప్రతిఅరఘంటకు యెనిమిదిమోతాదులిచ్చేది.

ఈ కూడిక రక్తమునందుండుప్పుల కూడికకు సమముగానున్నది. ఆరతికర్పూరము బహు శ్రేష్టమైనమందుగా నెంచబడెను. డాక్టరు, పార్కరుదొరవారివలన కనుకొనబడిన గంధకపుపొగ బహు శ్రేష్టముగా నున్నది. కాజిపుటాయిలు, దాల్చినీఅరఖు, పెప్పరుమెంటు, జేతిగేటుకంపనీవారి పేరక్లోరిడీనుపయోగించును నల్లమందు ప్రథమమందు విరోచనములను కట్టించుటకుమంచిగాని యటుపైని యిచ్చిన స్పృహ తప్పించి పిలచితే తెలివిరాని గాఢనిద్రలోకి తీసుకొనిపోవును. ... ...
యిచ్చేది. ... ...

విరోచనబద్ధము (Constipation.)

గుణములు— తలనొప్పి గర్భమందు నిండుగాను నొప్పిగానుండును- తేపులుచుట, వాంతి, కలిగియుండును. కోలన్ అనేపేగు నిండుగా నుం

డుటచే పైపేగును మాంసకండ క్రిందకు దిగుటకవకాశముగాక వూపిరి స్వాభావముగా రాకుండును. చాలాకాలము వీరోచనబద్ధము కలుగున పుడు వాంతి, మలము యొక్క వాసనయును ధూపము కలిగియుండును రోగము పేగుయొక్క క్రిందిభాగములో పైభాగమునకు దిగునపుడు నివారణ జేయనియెడల మృతిని కలుగజేయును. ఇంకను తినుటకలిగి యుండుటచె మూలవ్యాధి కలుగుచున్నది. ... ...

చికిత్స— హేతువుపుట్టి సాధనములు జేయవలెను పైతగుండె పనిజేయక కలుగు నేని రసౌషధములు గాఢముగా విరోచనసాధనములు పేగులునులుచుకొనుటచె కలుగు నేని నల్లమందు మోతాదొకటిచ్చి అటుపిమ్మట నాముదమిచ్చేది భోజనమందు బహుళసులభముగా జీర్ణముగు పదార్థములు పుచ్చుకొనుచుండు నేని వంస్లువగైరా వస్తువు లివ్వవలెను. మసాంబరలేహము, రసలేహము గుమస్తికీవారము పదిరోజులు రాత్రిపూట పుచ్చుకొను నెడల విరోచనబద్ధము కుదురును, గుదస్థానమునంటియుండు పెద్దపేగువలన విరోచనబద్ధంకలిగి కడుపు పొంగియున్నపుడు స్తనుక, పంపు యొక్క పెద్దగొట్టము అపానద్వారముగుండాపంపి పిచ్చికారీజేయవలెను. విరోచనబద్ధము సర్వదావున్నవారలు E నెం ౧౧౩ వాడుకజేసేది- గర్భిణీస్త్రీలకు F నెం ౨౨ యిచ్చేది- పిల్లలకు నెం ౧౧౨ యిచ్చేది- మూలవ్యాధివున్నవారలకు నెం ౨౨ న్నూ జ్వరాదిని నెం ౨౨ న్నూ అజీర్ణముతో విరోచనబద్ధమున్నపుడు నెం ౮ న్నూ యిచ్చేది. ... ...

ఆమశూల కడుపునొప్పి. Colic.

గుణములు— గర్భమునందు విస్తారపునొప్పికలిగి నులుచుకొనిపోవుచున్నట్లుండి యుండివచ్చుచుండును- నవీనముగాని నొప్పికలిగి నేని కడుపునొక్కి పట్టుటచె శాంతించును- ... ...

విరోచనబద్ధము, ఓకరింపు, వాంతి, కడుపుపొంగు, కలిగియుండును. ఇట్లువున్నపుడు త్వరగా నౌషధముచె నివారణగును.

సాధనము జేయకపోయినందున నొప్పి, విస్తారమై యొక్కచోట నేవుండి యింప్లమేషన్ కలిగి నొక్కితే నొప్పికలిగి నాడి, బలముగానుండి విశేషజ్వరము కలిగియుండును- ఇప్పటిలో యింప్లమేషన్ పోగొట్ట నెడల యంటరైటిసీయను రోగము కలిగి క్రమముగా మృతి కలుగజేయును.

పైత్యశూల.

పైనిచెప్పినగుణములుగాక- పైత్యమిశ్రమమును వాంతి, తలనొప్పియన్న మందసూయత, నోటియందు చేదు- జ్వరము కలిగియుండును.

సీసపుకిలుములవల్ల కలుగు కడుపునొప్పి. Lead Colie.

ఈ నొప్పి సీసపు పాత్రలు భోజనములందు వాడుకచెయువారలందు సీససంబంధమైన రంగులు వాడుకజేయువారి యందును కలుగుచున్నది. ఇందు రెండు చేతులు లేక యొక్కజేయి నీరసించుట లేకపడిపోవుటగాని కలిగి నాభియందొర్వ నొప్పికలిగియుండును. ఇగుళ్ళయందు నీలిరంగుగల గురుతుకలిగి యుండును. ఈరంగే యిందు ముఖ్యమైన గుణముగానున్నది. ... ...

హేతువులు—ఆమవాతశూల, చలిఘాలి, శరీరమునకు పట్టుటవల్లనున్ను, భోజనమందు క్రమము తప్పుటవల్లనున్ను, విరోచనము క్రమముగానుండకపోయినపుడు అందుకు సాధనము జేయక నూరకుండుటవల్లనున్ను, పులిచినట్టివైను- మొదలగు నవి త్రాగుట వల్లనున్ను, కలుగుచున్నది....

—*(..)*—

పైత్యానొప్పి.

ఇది పైత్యాధికముచె కలుగును, సీస విషము వలన కలుగు శూల సీసమందుండు విషముచె గలుగును... ... ...

నిధానించుట—ఎంటరైటిస్ నుంచి నులుచుకొనే నొప్పి వల్లనున్ను ఆ నొప్పి నొక్కుటచె శాంతించుటవల్లనున్ను, జ్వరము లేకుండుటవల్లనున్ను, ప్రత్యేకించనగును. ... ...

సాధ్యాసాధ్యము—ఆవు వాతశూల సులభసాధనముగా నున్నది. పైత్యశూల నలుకవజేసి మఱికొన్ని వ్యాధులను గలుగజేయును... ...

సీస విషశూల.

విశేష శ్రమపడుచున్నదైనను వ్యాధి కలుగజేయదు... ... ...

చికిత్స—ఆశూల స్వల్పముగా నాక చేయునట్టి కడుపునందుండు ధూళిని పైకికొట్టి [illegible] ఉలుచే సాధనముం జేయవలెను. వక గ్లాసు బార్లి [illegible] శొంఠి, పొడిచేసినందున మిశ్రమము జేసి పుచ్చుకొనుటచే చాలా [illegible] నివారణ కలుగును. బాగా విరోచనములు [illegible] ఉన్నది. క్లోరిడేను, పేరాకిల్లిరు, స్పిరిట్ సీ క్లోరిఫారమ్, [illegible] ను... ... ...

F నెం॥ [illegible] ఉపుపైన కొవడము [illegible]ది. .. ...

పైత్యశూల [illegible] సంబంధమైన [illegible], విరోచనసాధనములవల్లను కుదురును. [illegible] మొదలగునవి [illegible] యుండునపుడు F నెం॥ ౩౨ ప్రయోగించవలెను. నివారణగుచున్నపుడు దేహమునకు బలము కలుగజేయు సాధనము, [illegible] రసమంపులు, సూక్ష్మమైన విరోచనసాధనములు, జేయుచుండవలెను ... ...

[illegible]—నల్లగనుండు మోతాదిచ్చి నేపాళపత్తు, [illegible]ము, జా[illegible], [illegible] వీటివలన బాగా విరోచనము [illegible] జేసియప్పంపొ[illegible] మిశ్రమము జేసి యిచ్చుటచే విరోచనమగుటయే గాక—విషమును విరుచుచున్నది. Melena అనగా. [illegible]రోగము. ...

స్వరూపనిరూపణము నల్లనైయున్న మట్టియొక్క రూపభేదమును బొందినట్టి రక్తము పేగులగుండా క్రిందబడునపుడు మెలీనా అనబడును.

హేతువులు—కాలఖండము, గుండె, ఊపిరితిత్తులుయందు రోగము గలుగుటచే నీవ్యాధి గలుగుచున్నది. సన్నిపాతజ్వరము, నులిపురుగు, రక్తనాడి పేగులయందు బద్దలగుట యిందుకు కారణములు. ...

నిదానించుట—విశేషముగా నల్లని రక్తము పడుట చేతనున్ను నొప్పి మంట, లేకుండుట చేతనున్ను మూలవ్యాధి గాదని తెలియనగును. ...

చికిత్స—ఎందువల్లనది [illegible] యారోగమునకు సాధనము జేయుటచే గుదురును. ఇతరమార్గము వెంబడి రక్తస్రావము కలుగునపుడు జేయు చికిత్సయే జేయవలెను F నెం॥ ౩౨- ౭౧- ౭౨ యిచ్చేది. ...

(క్రిమి రోగము) పేగులయందుండు పురుగులు.

ఇవి మూడు నాలుగు విధములుగానున్నవి. ... ...

౧ ఏలికలు—Romd Worm.

౨ నులిపురుగులు—Thread Worm.

3 టేపుపురుగు—TaPe Worm.

ఇది రెండు విధములు. వెడల్పు టేపు పురుగు, టేపుపురుగని-యీ మూడు విధములే తరుచుగా గలుగుచున్నవి- గుణములు—[illegible] యందు కొంచెము [illegible] నొక్క తరహా గుణములే గలిగియుండును. విరోచనబద్ధము గాని, కలిగియుండును. విశేషముగా [illegible]ను, కడుపు పీకు ముక్కున వానము దగదగానుండుటచే గోకుకొనుచుండుట, ప్రాపిరి మర్చావనగా [illegible], నిద్రలో పళ్ళు కొరుకుట, విస్తారముగా పురుగులు పెరిగినపుడు జ్వరము. తలనొప్పి శరీరము నలు[illegible] పోవుట, చాలాకాలమ[illegible] [illegible], ఆకలిపోవుట లేక [illegible]టుట, ఇవి గలిగి యుండును [illegible], వెంట్రికలు, [illegible] [illegible] ... ...

సాధ్యాసాధ్యము—[illegible] చికిత్సచేసిన [illegible] కలుగజేయవు. చిన్నపిల్లలయం[illegible] పురుగులవలన [illegible]ట, అవయవములు లాక్కొనిపో[illegible] కలిగి మృతి [illegible],

హేతువులు—ఆధార[illegible]- చిన్నతనము, [illegible], జీర్ణకోశము మొదలగువాటి [illegible] — — —

ఉద్రేక హేతువులు—పురుగులయొక్క గుడ్లుభుజించు పదార్థములవల్లను గాని, నీటివల్లను గాని శరీరములో ప్రవేశించుటవల్లను కలుగును.

చికిత్స—పురుగులను పైకికొట్టి వేసి జీర్ణా[illegible] బల[illegible] వృద్ధిజేయవలయును. పురుగులు పోవుటకు, సెంటొనైను, [illegible] దయము విరోచనసాధనము జేయుటచే, నులిపురుగులు, ఏలికలు, [illegible]

పోవును. సీ-మోనీగుండ జాలపుతో నిచ్చుటచేతనున్న పురుగులు చచ్చుచున్నవి. ఇట్లాపురుగులు పోయి పిమ్మట ఉక్కు-సంబంధమైన యౌషధములు, బారకు, క్వైనను, క్వాసియా, మొదలగు సత్తువను కలుగచేసెడు మందులివ్వవలెను. భోజనముకూడా క్రమపరచవలెను. పురుగులను పోగొట్టుమందులు రెండువిధములు. ఇందు దాలిమ్మచెక్క, టర్పెంటాయిలు, కమ్యునెంటునైనను, మేలుపెరున్న, వుప్పు మొదలగునవి పురుగులను చంపివేయును. దూలకుండుకాయలనూగు మొదలగునవి పురుగులను చంపివేయుక వెలపలకు తోసివేసును.

—*గ్రంధురోగము.*—

టేబీసు మెసెంటెరికా అనగా యెండు సంకటము ఈ రోగముపిల్లవాండ్రయందున్నూ పడుచువాండ్రయందున్నూ ముఖ్యముగా నాజూకు దేహులందున్ను, గలుగుచున్నది. ఇందు మెసంటరీగ్లాండులన్ను, పేగులయందుండు చిన్నబొటిమలు పెద్దవగుటయు, మరివక రూపభేదమునొందుటకలుగును... ... ...

గుణములు- అజీర్ణరోగమందున్నటులుండును ముక్కి యెండియుండును, ఆకలిలేకుండును, కడుపుయందు పొంగుగలిగియుండును శరీరము వేడిగాను, పొడిగాను, బిరబిర లాడుచుండును- నాలుక తెల్లగాను బెండుగట్టియుండును మూత్రము స్వల్పముగాను, విస్తారపు రంగుగా నుండును. విరోచనబద్ధముగాని, విరోచనములుగాని, కలిగియుండును. విరోచనమున, చీము, నీలిరంగు స్వాభావికమునందు వాసన లేకుండును. అంతర్గత జ్వరముకలిగి క్రమముగా హెక్టిక్ జ్వరములోకి తీసుకొనివచ్చును.— —

నిధానించుట— మెసంటెరిగ్లాండులు పెద్దవిగానున్నట్లు గర్భముపయిని నొక్కుటచే గ్రహించనగును. గ్రమముగామ నిష్ప్రకృసించుటరోగమున కానవాలు. — — — —

సాధ్యాసాధ్యము— కుదురుట తరుచుగా దుస్తరము. — —

హేతువులు— ఆధార హేతువు- రాజరోగ తత్వము బాల్యము, శరీరమున దృఢము లేమి, మంచి భోజన పదార్ధములను భుజించనపుడును కలుగును- — — — —

ఉద్రేక కారణములు— పేగులయందు పురుగులు, పండ్లువచ్చు

చుండుట, కక్కాయి దగ్గు. కొందరీ రోగము నొకవిధమైన యాంత్రగత జ్వరముగానెంచి మెసండరీగ్లాండులవల్ల పెద్దలైనవనిన్ని, మరికొందరు మెసంటరీగ్లాండులే పెద్దలై అటుపైని జ్వరము కలుగునని యూహించుచుందురు.— — — — —

చికిత్స— సులభముగా జీర్ణమగునట్టి సత్తువను కలుగజేయు భోజనము, అజీర్ణము, కాకచేసెడు వస్తువులు భుజించకూడదు. —

తీక్షణము, చేయని రసమందులు, సత్తువను కలుగుజేయు మందులలో సినుము, తుత్తునాగము, క్వైనను మొదలగు వాటివలన చేయబడు మందులివ్వవలెను. కాడీలివ్వరాయిలను చేపనమురున్న, ఐడియయను, నౌషధమివ్వవలెను. విరోచనబద్ధమునకు సూక్ష్మముగా భేదికి సాధనము జరిగించవలెను, కడుపుమీదను కాకచేసే లేపులు నిమ్మళముగా మర్ధనా చేయించి, ఫ్లానలుగుడ్డ చలిగాలి తగలకుండనటుల కడుపుకు చుట్టవలెను. అయెడైను అయిరను, చేపనూనెతో నిచ్చి, కడుపునకు [illegible] మర్ధనా చేయించవలెను. ఈ రోగము చిన్నపిల్లలకు [illegible] గాడదెపాలున్ను, ఉద్భిజ్య పదార్ధములతో చేయబడిన [illegible] వస్తువులను నివ్వవలెను. హైడ్రార్జీరంకంక్రీటా, డోవర్సు పౌడరు [illegible], కంపౌండు చాకు పవుడరుతోగాని కలిపి ప్రయోగించుట చే విశేష ప్రయోజనకారిగానున్నది. — — — — —

పొటాసీ అయిడీను, - 3 గ్రే॥— — —

ఫెర్రై అమోనియాసిట్రేటసీ- ౨౦ గ్రే॥— —

నల్లమందు కాయల పానకము. ౨ డ్రా॥— —

క్వాసియా కషాయము. - 3 ఔ॥— —

కలిపి ॥ అర అవున్సు రోజుకు మూడు పర్యాయములివ్వవలెను. ఈ మందు పిల్లలకు ప్రయోగించవలెను. F నె॥ ౯౨ యిచ్చేది

గురదాల రోగమనగా.

(శిలా మేహశూల) నీఫ్రాల్జియా Neopralgia.

ఈ రోగము గురదాలయందు రాయిపుట్టుటచే కలుగుచున్నది.

గనుక యీరోగమును కనుగొన్నపుడు రాయియున్నదని గ్రహించవలెను.— — — — —

గుణములు—అధాత్తుగా, భరించలేని నొప్పి, నడుములోకనబడి, పొత్తికడుపు దిగువకు పోడుచుచుండును. — — —

ఇట్టుడు కడుపులో తిప్పు, వాంతికలిగుండును. తొడలయందు తిమ్మెర వృషణములు రెండుగాని వకటిగాని పైకి లాగుకొనిపోయి విస్తారము నొప్పికలిగియుండును. మూత్రము కొంచముగాను విస్తారము రంగుగలదిగానుండును, రక్తముకూడా మిశ్రముముగానుండును. ఈగుణములు నిముషములు మొదలుకొని ఘంటలవఱకు కలిగియుండి వొకప్పుడు పర్యాయము అధాత్తుగా నిమ్మళించును. దేహమునకు చమటకలిగియుండును. నాడిసూక్ష్మముగాను వేగముగానుండును, కొంతకాలమువఱకు నీ నొప్పి శాంతించనెడల గురదాలయందు, యింఫ్లమేషన్ కలుగుచున్నది.

నిధానించుట—ఆ శూలమునంది నడుమునొప్పినుంది తొడలయందుం డు తిమ్మెరలవల్లను వృషణములు ముడుచుకుపోవుటవల్లను గ్రహించవలెను.

సాధ్యాసాధ్యము—తరుచు అసాధ్యము చికిత్స- ప్రస్తుతోపశాంతి చేయవచ్చును. గాఢముగా విరోచన సాధనములు నొప్పితీయుటకు నల్లమందుతో చేయబడునవి మందులు నొప్పి అధికముగానున్న జ్వరమున్నపుడున డుముమీద జలగలను పట్టించుటగాని, కపింగను గాజు సొలకాక వేయుటచే నివారణ గుచున్నది. నెం రంగు ... ఇచ్చేది. — —

మూత్రగుండె ... మేహము.

నెఫ్రయిటిస్ అనగా గుర ... యందు యింఫ్లమేషను కలుగుట, Nephritis.

ఇది తరుణము—పురాణమని రెండువిధములు, — —

గుణములు—నడుములోనొక వైపుగాని, రెండువైపులగాని, నొప్పికలిగి గజ్జలవఱకు వ్యాపించి యుండును. అణచుటవల్లను, దగ్గుటవల్లను, తుమ్ముటవల్లను, ఉ...క్కించుటను శరీరము కదల్చుటవల్లను నొప్పియెక్కువగును. రోగి వెల్లకిల కాళ్ళపైకి పెట్టుకొని పరుండును, వృషణములు-

ముడుచుకొని తొడలయొక్క ముందుభాగము తిమ్మెర కలిగి యుండును. జ్వరము పూర్ణమైనట్టి త్వరగతి గలిగినట్టినాడి, నాలుకయందు విశేష మలినము, వాంతి, విరోచనబద్ధము గలిగియుండును — —

మూత్రము బహుస్వల్పముగాగాని, బొత్తిగా లేకపోవుటగాని, కలిగియుండు. విశేషనొప్పితోనున్న, తినుకుతోనున్న, మూత్రముచేయబడును. మొదటరక్తమిశ్రమై వెచ్చగానుండి అటుతరువాతను మురికిగలిగి అప్పుడప్పుడు పాలిన రంగు కలిగియుండును. ఇందు ఆల్బ్యూమేన్, అనుసత్తువైన వస్తువకలిగి యుండును. ఇది కాచుటచే చిక్కబడును. —

భూత అర్ద్దమువలన నీరుడి తనిఖీచేసిన పత్తుమునకు రక్తముచేతగాని, చీముచేతగాని, చుట్టబడియుండు గొట్టములుకలిగి యుండును.

నిధానించుట— నడుము నొప్పినుంచి భూతయర్ద్దము మొదలగు వాటివల్లను కనబడు రూపమునుంచిన్ని తొడలందు తిమ్మెరవల్ల గజ్జలు వఱకునుండు నొప్పివల్లనున్ను, నొక్కుటమొదలైన వాటివల్లను, నొప్పి యెక్కువగుటవల్లనున్ను, రోగమున ప్రత్యేకించనగును. — —

కురుపైనపుడు గురదాలయందు బద్ధలై మూత్రమువచ్చు మార్గము వెంబడి చీమువచ్చును. నడుములోకి గజ్జలలోకి మొనతేరినపుడు ఆభాగములు బహునొప్పిగాను పిసపిసలాడుచుండును. చీముపట్టినపుడు హెక్టిక్ జ్వరము కలుగుచున్నది.— — — —

సాధ్యాసాధ్యము— నవీనరోగమందు సాధ్యము జ్వరము తగ్గుట, ... స్వాభావికము గావలసినంత పుట్టుట, శరీరనుందంతట, చమ్మ గలిగి చమటపట్టి యుండుట, బాగుపడుటను సూచనజేసే గుణములు.—

హేతువులు—పైదెబ్బలు, విశేషముగా దేహము చాలాకాలము కష్టపడుట, విస్తారముగా గుర్రపుసవారు జేయుట, మేహవాతరోగము, మూత్రముబద్ధ మూత్రము వదిలే నాళముయొక్క యింఫ్లమేషను పైకి వ్యాపించుటవల్లనున్ను ఈ రోగము కలుగుచున్నది. ఈ రోగము నివారణలో గాని, కురుపు పుట్టించుటలోగాని కుళ్ళుపోవుటలోగాని, యంత్యమగును.

చికిత్స—ఇది రెండు విధములు మొదట యింఫ్లమేషనును తగ్గించుట, తరువాత నొప్పిని శాంతింపజేయుట, జలగలను, కపింగుగ్లాసును నడు

ము మీదను పట్టించి యింప్లమేమను విస్తారముగా నుండి, రోగి విశేషబలముగానున్నపుడు రక్తము చేతినుంచి తీయవలెను ఆముదము విరోచనము చేయుట కివ్వవలెను జిగురుకలిగినట్టి ద్రవపదార్థములనగా అవిశవిత్తులకషాయము, బార్లీనీళ్ళు గంజి మొదలగునవి దాహమునకిచ్చేది. శరీరమున చమట పుట్టుటకున్ను జ్వరమును తగ్గించుటకు నట్టిగుణమిచ్చెడి ఔషధములనివ్వవలెను, నొప్పి శాంతించుటకు నల్లమందుగాని నల్లమందుతో చేయబడు మందులుగాని యివ్వవలెను. వేడినీళ్ళస్నానము, నడుముకు వేడినీళ్ళకాపడము, నెమ్మదిగా పరుండబెట్టుట, ముఖ్యమైన సాధనములు తొందర చేయు గుణములు, తగ్గినపిదప నీరుడియందు పులుపు గుణము కలిగియుండెనేని శరీరమునకు బలము కలుగజేయు పులుసును, విరిచెడు ఆల్కాలీసునను ఔషధము నివ్వనగును. ఆల్కాలీ గుణము నీరుడియందుండెనేని ఖనిజ ద్రవ్యములచే సాధనము చేయనగును పురాణమునందు నడుముకు తాకుడు గున్నప్పుడు, కపింగను గాజు సోలగాక నల్లమందు, మందులు మొల వరకు వేడినీళ్ళలో కూర్చుండబెట్టుట, పెరారాకషాయము, బుక్కుకషాయము కోపేబా, టర్పెంటాయిలు స్వల్పమోతాదులివ్వవలెను. పొక్కు పట్టు(?) గాని, పొక్కుటీగ సంబంధమైన మరి యేవిధమైన మందుగా నింముకుపయోగించునేని విపత్తుకు కారణమగును. F నెం॥ ఇచ్చేది.

Ischuria. ఇస్కూరియా అనగా అల్పాచమానము లేకుండుట.

గుణములు—ఈ రోగము నిస్పృహతోను స్వల్పావస్థతోను నడుములోపల నొప్పితోవచ్చుచున్నది. ఒడలువాపు విశేషముగను కలిగియుండుట, సొమ్మసిలిపోవుచుండుట, విశ్రాంతిలేమి, ఓకరింపు, వాంతి. ఎక్కిళ్ళు, మూత్రము పోయుటకు అస్తమానము బుద్ధికలిగుండుట, ఈగుణములకు పైని, ప్రలాపము, కోమా అను తెలివిరాని గాఢనిద్రగలిగి యటుపైని మృతికలుగును. బాగా నిరూపించబడినట్టి నీరోగమునందు పిరిస్ని శరీరమున్ను రొత్తు వాసన కలిగి యుండును. నీరుడి రుచి నాలుక యందు కలిగి యుండును... ... ...

నిధానము— పొత్తికడుపు పరీక్షించుట వల్లనున్ను, మూత్రము

తీయు గొట్టము వేయుటచేతనున్ను నడుములో విస్తారము నొప్పికలిగి-యుండుటచేతనున్ను, జ్వరముగలిగి యుండుటచేతనున్ను మూత్రబద్ధము నుంచి పోల్చనగును. సాధ్యాసాధ్యము, బొత్తిగా నీరుడు పుట్టనియడల అసాధ్యము, నీరుడుయందుండు యూరియా అనువిషము, శరీరము నెక్కుటవలన మూడు నాల్గు దినములలో మాంద్యము కలిగి రోగిమృతినొందును. యేమాత్రమైన రెండుమూడు రోజులలో నీరుడుమైన యడల నిమ్మళించునని తలంచవచ్చును. — — —

హేతువులు—ఆధారహేతువు, వృద్ధాప్యము, మేహవాతతత్వము విస్తారముగా సారాయి పానము జేయుట. ఉద్రేకములు- మూత్రపిండాలయందు, రాయిపుట్టుట విశేషచలవ, మితితప్పి త్రాగుట. — —

చికిత్స— యూరియాను పైకి పోగొట్టుటకు ఒక గ్రేను, ఎలిటీరియమ్- గాని రెండుచుక్కలు నేపాళపు చమురుగాని వెంటనేయిచ్చి విరోచనములు విస్తారముగా చేయించవలయును. మూత్రగుండె పనిచేయునట్లు - 1/90 గ్రేను స్ట్రిక్నియా చర్మము వెంబడి పిచ్చకారీ జేయవలెను, తీక్ష్ణమైన తరుణనీఫ్రైటిస్ వున్నయడల ౧౦ లేక ౨౦ ఔన్సుల రక్తము చేతినుంచితీసి వేడినీళ్ళకాపడము మలుగలకిచ్చి గాజు సోలకాకవేయవలెను. లేనియడల జలగలను పట్టించవలెను. ఇతరసాధనములు కూడా నుపయోగించనపుడు కెంతారిడిస్, టర్పెంటాయిల్ నిచ్చేది. తలయందు దుర్గుణములు కలుగునపుడు మెడమీదను, పొక్కు మందులు వేయవలెను. తల వేడిమిగా నుండునేని మంచుసంచి తలకు, కట్టవలెను. — — — — —

టించరు కంతారిటిస్. ... ౧౫ మి.
పెట్లుప్పు ద్రావకము. ... ౩౦ లేక ౬౦ మి.
శొంఠి పాకము. ... ... ౬౦ మి.
కర్పూరపునీరు. ... ౧౦ డ్రా.

ఇవి కలిపి బహుజాగ్రత్తగా వాడుక జేయవలెను. — —

Diaetes Mellitus, (డైబీటస్) అనగా మధుమేహము.

ఇది రెండు విధములు డైబీటస్, మెలిటస్ యని, యిన్సిపిటస్ యని, ఇందు మొదటదే మధుమేహము రెండవది యతిమూత్రము.

గుణములు — నీరుడు విస్తారముగా నగును. శరీరము పొడార్చుకొని బిరబిర లాడుచుండును. హారమునకు ఆశగా నుండు. జీర్ణకోశము పీకు న్ను విదాహముండును. నాడిమల్బలముగుండి. నాలుక బిగితగ్గి పొలి,దోషము కలిగియుండును. విరోచనబద్ధము, విశేషనీరసము, నుషిరంచుట,బడలిక, నిస్పృహ, విశేష విచారము, మనస్సు చీదరి కలిగి యుండును.— నీరుడి శోధిక చేయుటచే నీ రోగమును గ్రహించనగును. నీరుడి విస్తారమై పాలిసరంగు గలిగి తూకవ ౧౦౧౫ మొదలు — ౧౦౨౦ — వఱకు కలిగియుండి పంచదార లేకుండినపుడొట్టి బహుమూత్రముగా నెంచేది- ఈ తూకవ ౧౦౩౫ మొదలుకొని ౧౦౪౫ కలిగుండి తీయని వాసన కలిగియుండినను పంచదార నీరుడియందుండును. ఇందుకు నే దిగువను చెప్పినప్రకారము పరీక్షచేయువలెను. మూత్రము పోసినచోట స చీమలు చేరును.* కొంచము మూత్రమునకు మైలతుత్తపునీళ్ళు కొంచము పంగు వచ్చేవఱకు కలిపి యాతరువాత లయికరుపొటాసీ కలిపి పంచదారుండునేని పసుపు మిశ్రిమము యఱ్ఱని మడ్డి యడుగుకు జేరును. ఈ లాగు కనుకొను విధమున టామరుసు టెస్టుయని పేరు. — —

మూత్రము తెల్లగా పాలవలెనగునపుడు కొంచము సేపాకచోటనుంచి నేని కొంతఘట్టిముద్దగట్టి కొంత నీరుగా నుండును. ఈలాగు మూత్రమున్నపుడు ఖైల్యూరియ Chyluria యని పేరు. —(తక్రి మేహము)—

సాధ్యాసాధ్యము — చాలాకాలము నిలిచినట్టి యతిమూత్రము సాధారణముగా కుదరదు. ఇది శరీరబలమును ముఖ్యముగా పోగొట్టి మూత్రగుండెను వేరురూపము నొందింపుచున్నది. క్షయ, ఒడలు వాపు,

---

* చాలాకాలమైన తరువాత మూత్రము తగ్గును జ్వరము తగులును- తుదుగాని తామరకమలం వ్రణములు మొదలగునవి కలుగును ఈ రోగములో రోజుకు. ౮ మొదలు ౩౦ పయింట్లు నీరుడి అవును. ౧౫ మొదలు ౨౫ అవున్సుల పంచదార మూత్రముగుండా రోజుకు పోవును.

ఇందుపైని కలుగుచున్నవి. విస్తారముగా నొండిపోవుట, విశేషబలము చెడుట, తరుచుగా విస్తారము నీరుడిపోవుట ఆనీరుడి ౧౦౪౫ మొదలు ౧౦౫౫ తూగుట. — — — — —

అసాధ్యగుణములు — ఆహారము చాలక చావుకలుగుచున్నది. రోగి బలములోనున్నపుడు తినేహారముకంటే నొకు-వ కపేక్షకలిగియుండును. అతిమూత్రమున్ను ఖైలస్ యూరిన్ను హానికలుగ జేయునవి కావు. ఈ దేశమందు రెండవది తరుచు. — — — —

హేతువులు — అజీర్ణరోగమును పుట్టించు సాధారణ హేతువులు కొందరియందు అతిమూత్రమును పుట్టించును. తలిదండ్రులనుండి మూత్రమందు తీపెకలిగె గుణము వచ్చుచున్నదని చెప్పబడుచున్నది. గుర్రాలు భేదమునొందినప్పుడు విస్తారముగా త్రాగునేని మూత్రమధికము పుట్టించుచున్నది. పాలిగంజి విస్తారముగా మంచిబలమైన తిండితిని పాటుపడక, సోమారిగానుండుట చే కలుగును. ఇది శరీరమున బలము లేనివారికేలుగు రోగముగాదు. ఈమధుమేహమున రోజుకు ముప్పదిలేక ౪౦ డప్పెంట్లు నీరుడి వఱకు పోవును. — — — —

చికిత్స— సాధ్యమైనంత మట్టుకు పిష్టపదార్థము మానిపించవలెను. జంతుపదార్థము లిందుకు పథ్యము, తవిటిరొట్టె యిచ్చుట మంచిది. పాలు, మాంసము, బాతులు, మొదలగునవి యివ్వవచ్చును కాపీకంటే తేయాకు నీరు స్వల్పజబ్బు చేయుచున్నది. నల్లమందు ముఖ్యమైన మందు డోవర్సుపౌడరు నివ్వవచ్చును. నల్లమందుమంచి మోతాదిచ్చేది. గోరువెచ్చని యుప్పునీటను స్నానము చేయించవలెను. జాంబోలీను.— (Jamboline) లోపుకు మందినుండు ౫ నుం॥ ౪౫- ౬౦ యిచ్చేది. —

పొటాస్ బైకార్బోనేస్. ౨ డ్రా॥ — —

సిరిట్రిఅమోనియా. ॥ అర డ్రామ్.— — —

ఫెర్రైఅమోనియా సైట్రస్. ౧ డ్రా॥— —

కలంబాషాకయము. ... ౬ ఔన్సులు కలిపి—

ఒక ఔన్సున్నర నిమ్మపండి రసముతో కలిపి రోజుకు మూడుపర్యాయములివ్వవలెను. ఇది ౨- ౩ వారములిచ్చి మానివేయుచుండేవి చేపచమురందు మంచిగుణమిచ్చును. — — — —

క్రియాసోటు. ... ... ౧౦ మి ... ...
యష్టిమధుకముగుండ. ... ౧ డ్రా ... —

తుమ్మజిగురుకొంచము వేసి ౨౦ మాత్రలుచేసి ౨మాత్రలు రోజుకు మూడుపర్యాయములు వేసుకొనేది. ఈమందును డాక్టర్ వాటర్ధోరవారు శ్లాఘించుచున్నది. ఈరోగముచే బాధనొందువారికి తరుచుగా రాచపుళ్ళు- కళ్ళయందు పువ్వులు కలుగును —

శుదమేహము ఆల్బ్యూమినేరియా. (Albuminuria)

గుణములు—తరుణములో స్వల్పముగాగాని యధికముగాగాని జ్వరముండును శరీరముపొడిగానుండును మూత్రము స్వల్పముగానున్న భారము తక్కువగానున్న. ఆల్బ్యూమనర్ అను సత్తువయిన పదార్థము కలిగియుండును మలువులలోనొప్పి, కడుపులోతిప్పు, వాంతి, దుర్బలనాడి, దేహముచు వాపుకలిగియుండును పురాణించినపుడు జ్వరముండదు రోగగుణములు క్రమముగావచ్చును. ఉబ్బున్న, శరీరములో నితరావయవములకు రోగము నున్న కొంతకాలమైనపిమ్మట వచ్చును. రక్తముతగ్గుటచే దేహముపాలియుండును.— — — — —

లక్షణము— ఆల్బ్యూమెన్ ఉన్నదీ లేనిదీ మూత్రము మరగబెట్టి శంఖద్రావకము కలుపుటచే తెలియవచ్చును అది యుండినేని గడ్డకట్టుచున్నది. భూతద్దమువల్ల కొవ్వున్న చమురుగల గొట్టములను నీరుడియందు గాననగును.— — — —

సాధ్యాసాధ్యము — తరుణములో నుబ్బుసంకటముతో గలసియుండని యెడలనున్న మూత్రము జరువధికముగుట వల్లనున్న సాధ్యములోకి వచ్చునని యాలోచింపవలెను రోగము చాలాకాలముండి ఒడలువాపు మూత్రము విస్తారముగానుండి బరువు తక్కువగు నేని హానికలుగును.— —

హేతువులు— ఆధార హేతువు— మేహకారకతత్వము ఉద్రేకములు- సీతము, విశేషోష్ణము, దెబ్బలు, అడ్డపుట్టియుండీపథనుగు ఒడలు పొంగుగలుగుచున్నది.— — — —

చికిత్స — విస్తారపునొప్పికలిగియుండినేని మలుగులపై జలగలను

పట్టించవలెను గాజుసోల కాక వేయవలెను విరోచనములను చమటను పుట్టించెడి నౌషధములు వేడినీళ్ళస్నానము శరీరముకు బలమునిచ్చే మందులలో ముఖ్యమైనది ఇనుముచే చేయబడుమందులు మంచిసత్తువును కలుగచేయు ఆహారమివ్వవలెను. కొవ్వుసంబంధమైనట్టి చమురుసంబంధమైన వస్తువులు భుజించకూడదు. రోగమందుండు ఒడలువాపు ఇదివరలో చెప్పిన చికిత్సలవల్లనే బాగుచేయనగును. మూత్రము నధికముచేయు మందు లీరోగమందివ్వకూడదు. ౯ నెం॥ రాట యిచ్చేది— — —

పొటాసీ ఐయొడైడ్, పటికె, టానిక్, గాలికేసిల్లు గాని యిచ్చేది— — —

నరములజాడ్యములు.

నెదడు వెన్ను మూలుగుయొక్క రోగములందు వాటిస్వాభావికమైన పనిచేయుట లేకుండునట్టిగుణములుండును. ఈగుణములు నరములజాడ్యములలో నన్నిటియందుండు ఈ రెండవయవములవల్లకలుగు గుణములు— స్పర్శజ్ఞానము శరీరమును తన యిచ్ఛవచ్చునటుల కదల్పుట, మనస్సుతలపు స్పర్శజ్ఞానము లేకుండుట శరీరమును కదిల్చేశక్తిపోవుట, ప్రలాపము గాని మనోవికారముగాని కలిగియుండును. ఈగుణములీజాతి రోగమందు ముఖ్యముగా కలుగును .— — — —

ఆపోప్లక్సీ (A poplexy.)
శిరస్సుకు రక్తమెక్కుట.

ఇవి మూడువిధములు- ౧ కందుట, ౨ నీరు, ౩ రక్తముచేరుట, ఇందు మొదటిదానియందు శుభ్రరక్తముండు నాడులుపగలకుండా విస్తారముగా నింపబడియుండును.— — — — —

రెండవదానియందు రక్తములోనుండు పులినీరు పైకిచిమ్మబడును మూడవదానియందు రక్తనాడులు బద్దలై రక్తము శిరస్సులోనికి చేరును.

గుణములు— ఈరోగము ధాత్తుగాకలుగును లేనియెడల విస్తారముగా తలనొప్పి, కడుపులోగాభరా, మూర్ఛ, చెవులయందు ఝూంకారము, చూపు కనిపించకపోవడము, పక్షవాతము, ఈగుణములు ముందుకలుగును. అటుపైని మాంద్యము పుట్టును ఊపిరితీయుట, కష్టముగాను

ండును. అందు గురుకుండును ముఖము మాడియుండు కబళీకరణము సాధ్యముగానుండు కండ్లువిప్పియుండి గుడ్లుపైకుండి చలనము లేకుండును కనుపాపలు ముడుచుకొనిపోవును విరేచనబద్ధముగాని తెలియకుండా విరోచనములుగాని యవును మూత్రముబంధించి యందువల్లచుక్కలస్రవమానము పడుచుండును. నాభిప్రదేశమునకు దిగువగు మాంసఖండలుగాని శరీరములో టిన్నగా సగము మాంసఖండలుగాని కఠినముగానుండును స్వాభావికముకన్న నాడిమందముగానుండును ఒకానొకనియందు శరీరము చలవలు, సూక్ష్మమైననాడి, ఉచ్ఛ్వాసనిశ్వాసములు కలిగియుండును ఈ రోగము మూడువిధములుగా నంతమగుచున్నది— — —

౧— బాగానిమ్మళించడము— — — —

౨—చలనమున కస్వాధీనముగానున్న లేక విసికిగాని వాసన తెలియుట గాని మనస్సు స్థిమితము లేకుండగాగాని చేసినిమ్మళించును.

౩—స్మృతి. — — — —

నెదటిలోనుండు నదులయందు రక్తముగాని పులిసీరుగాని ఈ రెండుగాని నెదటియందున పులిసీరుగా నీరోగమందుండును. — —

నిధానించుట—తాగినవాడు స్మృతిలేకుండునపుడు వాసననుపట్టి కనుగొనవచ్చును ఒకానొకప్పుడు తాగుబోతు సందిరోగము కలిగినేని గుణములయొక్క పరిమితికాలము తెలియచేయును తాగునపుడు క్రమముగా త్వరగానిమ్మళించును ఈ రోగము విస్తారపుకాలముండును అంతకంత కెక్కువగును— — — —

సాధ్యాసాధ్యము—నోటివెంబడి, ముక్కువెంబడి, ముడ్డివెంబడి, రక్తముపడునపుడున్నూ విరేచనములుగాని విస్తారముగా చమటగాని కలుగునపుడు మంచిగుణములుగా నెంచేది. చపలనాడి, కొంచముసిరితముట, కాళ్ళుచేతులు చలవలు, దుర్గుణములు— — —

హేతువులు — ఆధార హేతువులు— కుదాచైనట్టి వలమైన మెడగల శరీరమునరక్తము విస్తారముండుట, తల్లిదండ్రులిట్టిరోగమునకు వశులైయుండుట, గుండెయందుండ, దిళములందు రోగముకలిగుండుట, మేహావాతము రక్తనాడులయందు రాలుకలుగుట, ౪౫ మొదలు ౬౫ సం

వత్సరముల వయస్సు— — — —

ఉద్రేకకారణములు— విస్తారముగాపనిచేయుట, విరేచనము చేయునపుడు తినుట, దగ్గు, ఊదుట, వంగుండి అధాత్తుగా లేచుట, విస్తారపుకోపము, సంతోషము చలవకు, కాకకు, శరీరము బయలైయుండుట, చాలాకాలమునుంచి స్రవించుశోణితములు కట్టిపోవుట. — —

చికిత్స— ఈ రోగమునకు వశులుయిన వారలలోనెన్ము రాకుండ కాపాడుకొను విధము తలకువిస్తారము రక్తమెక్కకుండా చేయవలెను. ఇందుకు విశేషముగా పనిచేయకూడదు. అల్పాహారము భుజించవలెను. కాకస్థలమందునకి, సారాలుతాగుట మానవలెను. అప్పుడప్పుడు విరోచనములకు చేదుప్పు పుచ్చుకొనుచుండవలెను. రోగమువచ్చునపుడు తలయెత్తియుంచవలెను- చల్లటిగాలి, తగలనివ్వవలె సుఖముగా దరించియుండి నాడి నింపుగానుండి, యాపిరిబిగునపుడు చేతియందుండ శుభరక్తనాడికి గంటుపెట్టి తగినంతరక్తము తీయవలెను. మొగము కమిలియుండి, నాడి నీరసముగానుండెనేని యీసాధనము జేయకూడదు-గుండెకొట్టును తక్కువజేయుమందులివ్వవలెను. అనగా అప్పుడప్పుడు జలగలు పట్టించుట కపింగుచేయుట, విశేషముగా విరోచనములకిచ్చుట, విరోచనము జేసే పిచ్చకారీ యిచ్చుట, తల క్షవరము జేయించి చలవవస్తువు లెక్కించుట, మెడను, కాళ్ళను, పొక్కుపలస్త్రీ వేయుట. — —

సాధనములు— వాంతికిచ్చుటచె కొందరికి గుణమిచ్చుచున్నది- మూలవ్యాధినుంచి రక్తముకట్టునపుడున్ను, ముట్లుడుగునపుడీరోగముకలుగునేని జలగలను పాదమునకున్ను, యోనికిన్ని పట్టించవలెను. చిన్న కీళ్ళనొప్పులు పోవుటచె కలుగునేని యౌషధమిచ్చి యానొప్పులు పుట్టించెది. రోగమునిమ్మళించుచున్న అల్పాహారము తగుమాత్రపు పనిజేయుట, చెప్పవలసియుండును. విశేషము రక్తముతీసినయెడల నిమ్మళించుటాలస్యమగును ముసలివాళ్ళందు హాని కలుగజేయును. చిన్నవారలయందు తగునట్టురక్తము తీయునెడల మంచి గుణమిచ్చును. ఈ రుగ్మత పార్శ్వవాతములోకి తీసుకొనివచ్చును. — — — —

సన్ స్ట్రోకు అనగా యెండదెబ్బ- (Sun Stroke)

క్రొత్తగా యీ దేశమునకు వచ్చెడు నాంగ్లేయులయందు విశేషముగా సారాయిని వాడుకజేయువారికి యండదెబ్బ బాధించును. —

గుణములు — సిరస్సుకు రక్తమెక్కి నపుడుండు గుణములుండును. విస్తారముగాగాని, క్వచిత్తుగాగాని, స్పర్శజ్ఞానము లేకుండుట, మాటలేకపోవుట, శరీరమునందు కాక, వేగ గతిగాక నుండు నాడి, వో కానొకపుడు కాళ్ళుచేతులు చుట్టుకొనిపోలుట కలిగియుండును. —

చికిత్స—తలగొరిగి చన్నీళ్ళు తలమీద పోయవలెను. —

క్యాల్ మేలును, నేపాళపు నూనెయున్ను, విరేచనము జేయుటకిచ్చేది. తలకుగాని, మెడకుగాని, పొక్కుమందు వేయవలెను. కొంచము నెమ్మది కలిగినతరువాతను విరోచనముల కుప్పుసంబంధమైన మందులు, స్వేదమును పుట్టించెడి మందులు, సత్తువను కలుగజేసే మందులు, కనిజదృతులు మొదలగునవి యిచ్చేది. — — —

సాధ్యాసాధ్యము—యీ రోగము సాధారణముగా హానిజేయునది కాదు. ఈ రుగ్మతకూడా పక్షవాతములోకి తీసుకొనివచ్చును. —

పెరాలిసిస్ అనగా వాతము- (Paralysis)

ఇది మూడు విధములు ౧ పక్షవాతము అనగా శరీరములో సగము శిరస్సునుంచి పాదములవఱకు పడిపోవుట. ఇది సాధారణము. — (Hemiplegea). — — —

౨ కాళ్ళు పడిపోవుట, (Paraplegea). — —

3 ఏదైనా నొక అవయవము పడిపోవుట. యేకాంగవాతము.

౪ సర్వాంగవాతము. — — — —

గుణములు—అపోప్లక్సీతోను అధాత్తుగా నీవాతము కలుగును. అపోప్లక్సీ ముందుగాని, తరువాతనుగాని, కలుగును. — —

ఈ రోగమును పొందియున్న యవయవములు కొంకియెత్తితే వాటంతటవి పడిపోవుటయేగాక, వాటియందు స్పరిశజ్ఞానము లేకుండును, ముఖము, రోగము, లేని వైపుకు లాక్కొనిపోవును. మాటలేకుండుటగాని, స్పష్టము లేకుండుటగాని, తప్పతప్పమాటలు కలిగియుండుటగాని, యుండును. నాలుకపైకి చాచునేని రోగమున్న వైపుకు వంగును. ఏప్రక్క రోగము పట్టునో యాప్రక్కకన్ను మూయుటకు వల్లనైయుండదు. నాడీ వేగము, శ్వాస నింపాదిగాను, విరోచనబద్ధము, కలిగియుండును. త్వరగా నివారణ గాకపోయినయడల నవయవములు శుష్కించి యెండిపోయి యుపయోగమునకు పనికిరావు. మనస్సుకూడా చెడిపోవును.

హేతువులు—ఆధారహేతువులు- అపోప్లక్సీవలెనే ఉద్రేకములు అపోప్లక్సీ వెన్నుపూసకు దెబ్బతగులుట సిరస్సున రక్తముచేరుట, పుణికియొక్క దమ్ము దెబ్బలవల్ల నణగిపోవుట, నెదడు మెత్తబడుట, గుండెయందుండు దళములలో రోగము కలుగుట. — — —

సాధ్యాసాధ్యము—బాల్యులయందు కలిగిన రోగము కొన్నిరోజులే భుక్తమై కొంతభాగమే పీడింపబడునేని సాధ్యము- చాలాకాలమైన తరువాతనున్ను, వృద్ధులయందు కలుగునపుడున్ను, దేహమంత రోగముచే పీడింపబడునపుడు నసాధ్యము. — — —

చికిత్స—రోగముయొక్క యుద్రేకహేతువును సాధ్యమైతే తీసివేసి ఉద్రేకములను నివారణచేసి నరములకు సత్తువ కలుగజేయవలెను. పుణికి దెబ్బలవల్లను కలుగునపుడు పుణిక దమ్ము దొలిచి తీసివేయవలెను. మూత్రము బంధించునెడల గొట్టముచే తీసివేవలెను విరోచనబద్ధమునకు అపానముగుండా ప్రయోగించుమందువల్లను విరోచనము చేయించవలెను. పొక్కుపలాస్తులు వేయుట, కాక తైలములు మర్దనజేయుట, ఎలెక్ట్రిసిటీ, చల్లనైన యున్నునీటిస్నానములు చేయుట, కొన్నిటియందు చురకవేయుట, లోపలకు టర్పెంటాయిలు. పొక్కుటీగవల్లను చేయబడుమందులు, ముషిణిగింజల వలన జేయబడు మందులు, స్ట్రిక్నియా యిచ్చేది. ముషిణి సంబంధమైన యౌషధలిచ్చునపుడు బహుజాగ్రత్తగానుండి యది పుట్టించు గుణములను చూచుచుండవలెను. 1/16 గ్రేను మోతాదుచేసి స్ట్రిక్నియా యిచ్చి క్రమముగా ⅛ లేక 1/6 గ్రేనుల వఱకు మోతాదు చేసి రోజుకు మూడుపర్యాయములిచ్చి మధ్యమధ్యహాని వేయుచుం

డవలెను. ఇట్లాగు జేయుటచే నౌషధముచే దుర్గుణములు కలుగనేరవు. ఈ మందు మోతాదెక్కువయిచ్చునేని ప్రాణహానిచేయును. మాంసఖండములు లాగుకొనిపోతున్నవని రోగి చెప్పునపుడు ఈమందు గుణముయిచ్చుచున్నదని గ్రహించి ప్రయోగమునిలిపేది. దీనిని తలయందుండు రక్తనాడులు పొంగియున్నపుడివ్వకూడదు. తరుచుగా విస్తారముగా విరోచనములకిచ్చుటచే లాభము కలుగును. జాలపున్న సేక్రమోనీ యీరెండు కేలిమేలు కలిపిగాని, నేపాళపుచమురు వల్లనుగాని, కాకమీద విరోచనముచేసేపిచ్చకారీగాని చేసి విరోచనములు చేయించవలెను. కొందరు మెడకు పొక్కులవలాస్త్రిని వాడుకచేయుదురు. రోగాదిని రసము స్వల్ప మోతాదులుగా పొటాసి ఐకినుతో కలిపి యివ్వవలెను. వెన్నుమూలువల్ల గలుగు సగము వాతమందు, సవ్వీరముగాని, ప్లంబుమ్పిల్లు గాని కొన్ని వారములవఱకిచ్చేది.

టించెను కెంతారిడిజ్ అను అఱఖు అఱడాము మోతాదుచేసి వాడుకచేసేటట్లు డాక్టరు సిమూరువారు చెప్పుచుండిరి. కేలుమేలు ప్రత్యేకము నోరుపట్టువఱకు నల్లనుంచు మేళనచేసి యిచ్చి యటుపైని బలముకలుగు సాధనములు జేయుటచే చాలామందికి నిమ్మళించుచున్నది. రసమువల్ల కాళ్ళుచేతులు వణుకునపుడు పొటాసియిడీను, సముద్రఘాలి, మంచి భోజనము, వేడినీళ్ళస్నానము, రోగమును పోగొట్టుచున్నది. (సవ్వీరము) పాషాణసంబంధమని తలంచుదురుగాని, అదిరససంబంధమని గ్రహించవలెను. నెం॥ ౩౯ ఇచ్చుటచే సాధారణముగా కుదురును.— —

(Paralysis Agitans) అనగా వణకు రోగము కంపవాతము.

గుణములు—ప్రథమమందొక యవయవమందు సత్తువతగలకపోవుట వణుకుపుట్టి క్రమముగా దేహమంతట వ్యాపించును. రోగినడుచునెడలతొ చుకొనిపోవును, నిలువబడలేడు, వణుకు విస్తరించినకొలదీ నిదురభంగమగును. ఊపిరి బహుతరుచుగా నొచ్చును. మాంద్యము పరాకుమాటలు తరువాత పుట్టును. — — — —

సాధ్యాసాధ్యము—తరుచుగా అసాధ్యము. ఈడు ముదరనివారియందు కలిగి చాలాకాలము కానియడల బహుజాగ్రత్తగా సాధనము చేయునెడల నిమ్మళించునని యూహించునది. — —

హేతువులు—ఆధార హేతువు—వృద్ధాప్యము

ఉద్రేకములు—విస్తారముగా పానముజేయుట, శరీరబలము తగ్గేపనులు జేయుట, వెన్నుమూలుగుయెందు రోగము కలుగుట, —

చికిత్స — బలముకలుగ జేయునట్టియు, శాక జేయునట్టియు, మైకము కలుగ జేయునట్టియు, మందులు మేళనజేసి యివ్వవలెను. పిన్నవైస్సు గలవారలందు పొక్కు పలాస్త్రులు మొదలగునవి వేయనగును. ఇనుమునుండి చేయబడు మందులిందు మిక్కిలి యుపయోగించబడును. నెం॥ ౪౭ ౦ ౧౧౮ ఇచ్చేది. — — —

నపుంసకత్వము. (luepotency.)

ఇవి ౩ విధములు. — —

౧ పుట్టుచేటుకలది.— — —

౨ సాధ్యకలిగినది. — — —

౩ కొంతమట్టుకు, లేపనముకలిగి సంభోగముచేయుటకు పనికిరానిది.

ఇందు మొదటిది. అనివార్యము. ౨ ౩ తరహాలు సాధనము చేయతగినవి. — — — —

గుణములు—పురుషునకు స్త్రీతో నుండవలెననుకోరిక విస్తారముగానుండు అందుకుపయోగించకపోవుటచే చాలా విచారము కలిగియుండు యెంతత్వరగా తనకు బలముకలుగునని యోచించుచుండును. మూడవ తరహాయందు కొందరిలో లేపనము స్వల్పముగాకలిగి వెంటనేతగ్గును మఱికొందరిలో స్త్రీని ముట్టినవెంటనే వీర్యపతనమవును. — —

హేతువులు—మధ్యవచ్చునది- విస్తారము సంగమమువల్లనున్ను సుఖజాడ్యములవల్లనున్ను మత్తువస్తువలు చాలారోజులు అభ్యసించుటచేతనున్ను చేతితో వీర్యస్ఖలనము జేసుకొనుట అభ్యసించినవారలలోను, చిరకాలము యితరరుగ్మతలచే బాధనొందుట. కర్పూరము, గంధకము తిన్న

టుచే కొంతకాలమీదు రవస్థ సంభవించుట కలదు. — —

చికిత్స— శరీరమునకు బలము కలుగజేయు మందులును. భోజనము- సంతోషమును కలుగజేయు వారి గోష్ఠియు- చన్నీళ్ళస్నానము, తగినట్లు కసరత్తు జేయుటగాని, దేహముచె పాటుపడుటజేయుచు. F నెం॥ ౭౮-౧౦ పుచ్చుకొనవలయును.— — — —

డెమియానా- యాస్థన్సుశిరపు, ఇనప అఱుఖు, ముషిణి అఱుఖు, F ఫాస్ఫరసు మాత్రలు యిచ్చేది. టించెరు కేస్టోరియై (Tincture castorii) ఇచ్చుటచె స్థంభన కొందరిలో కలుగును. వీర్యము త్వరగాపడిపోవునపున్ను రాత్రుళ్ళు నిద్రలో స్ఖలనమవునపుడు, నెం॥ ౧౨౮ ఇచ్చేది. —

మస్తిష్కమేహము ఎన్కెఫలైటిస్. (Encephalitis)

మెదడు, మెదడును కప్పుపొఱ లేక రెంటియందు వచ్చి కలుగునపుడు ఎన్కెఫలైటిస్ అని పేరగును. — — —

గుణములు—శిరస్సులో విస్తారనొప్పి, ఓకరింపు, వాంతి, విరోచనబద్ధము, మెడయొంపు, కణతలయొంపు, ధాతువులు కొట్టుకొనుట, పరాకుమాటలు, ముఖము గాదరించియుండుట, వెలుగు చూడలేకపోవుట, కనుపాపలు ముడుచుకొనిపోవుట, శరీరము వేడిగాను, పొడిగానుండుట, వేగముగలిగి ఘట్టిగానుండు నాడి యత్నగాను, పొడిగానుండు నాలుక, విదాహము కలిగియుండును. విస్తారముగా జబ్బుజేసినపుడు చెముడు, ముఖముయందు కళలేక పోవుట, కండ్లు తిరగబడిపోవుట, కాళ్ళుజేతులయొక్క మాంసఖండలు చుట్టుకుపోవుటగాని, పక్షవాతముగాని, కలిగియుండి కాలు చేతులు చలవలుగమ్ముట, మైకముకలుగుట, శరీరము చుట్టుకొనిపోవుట, కలిగుండును.— — — —

హేతువులు— తలమీదను యేమీలేకుండగా విశేషయెండ తగులుట చేతనున్ను విశేషకోపము చేతను ఆశ్చర్యము చేతను పైనితగులుదెబ్బల చేతను కలుగుచున్నది. ఉబ్బసర్పిగౌట్ ఈ రోగము లోకచోటనుండి మఱియొకచోటకు నడుచునపుడుకూడా కలుగుచున్నది. — —

నిరూపించుట— జ్వరముపైనికలుగు ప్రలాపసన్నిపాతము జ్వరము కొన్నిదినములు కాచినపిమ్మటను కలుగును. ఈ రోగమందంతకంటె తీవ్రముగాను త్వరగానున్ను కలుగును. తాగినవారులమత్తుయందు చరిత్ర వినుటచేత చల్లని చమటకలిగియుండుటచేతనున్ను ప్రత్యేకించనగును.

సాధ్యాసాధ్యము— మంచిగుణములు, బాగాచమటపట్టుట, త్వరగా తెలివిగలుగుట, నిద్రపట్టుట, ముక్కువెంబడి రక్తముస్రవించుట, నాడియందు మెత్తదనముకలుగుట, రసమిచ్చు వెడల త్వరగా నోరుపట్టుట, మంచిగుణములు.— — — — —

దుర్గుణములు— మైకముకమ్ముట, సలుపులుకలుగుట, ఊపిరిసొచ్చుగానుండుట, నాడి వేగముసీసుడి లేకుండుట, ముఖము గాదరించి పాలినవర్ణమొందుట, రూపము, రక్తము పులిసిను, చీము, మొదలగునవి మొదటిపొరక్రిందగాని మొదటియందుండు గదులుయందుగాని చేరి మెదడును కప్పుపొరలు దళముయొక్కయుండును. మెదటియందు చీముగాని, మెత్తదనముగాని, దృఢముగాని కలుగును . — — — — —

చికిత్స— మెదడు ప్రత్యేకముగాగాని, పొరలుకూడగలసిగాని, బాధనొందినపుడు చేయవలసిన చికిత్సయొక్క విధముగానే యున్నది. చికిత్స చేయునపుడు రక్తముయొక్క గమనముకు తగ్గించవలెను ముఖ్యముగా శిరస్సుకు ఇందుకువిస్తారముగా విరోచనములను (కేల్ మెల్,) నేపాళమునైనా, తిప్పనుపుష్టించెడి చలవనుకలుగచేసేమందులున్ను కాళ్ళు చేతులకు కాకపుట్టించేది. పచ్చితగ్గేపథ్యము పరుండుటచలవచేసి ఆర్చుకుపోయేనౌషధపునీళ్ళు తలమీద వేయవలెను. వాతముకమ్మినపుడు తల క్షవరముజేసి పొక్కునుందులు తలకు వేసి జాగ్రతగా విరోచనసాధనములు సత్తువజేయు మాంససారములు-మాంసపుకషాయము, వైను, బ్రాందీ, అమోనియా మొదలగునవి యివ్వవలెను. నివారణసమయమున విరోచనము క్రమముగానగునట్లుల జేయవలెను. ఎండతగలకుండ నుంచవలెను మోతాదైనయాహారము, పనిపాటు చెప్పవలెను. చన్నీళ్ళస్నానము జేయించుచుండవలెను. అప్పుడపుడు మెడమీద పొక్కుపలాస్త్రీ వేయవలెను. F నెం॥ ౨౨ యచ్చేది-

వాతనొప్పులలో యీ జబ్బువస్తే కీళ్ళకు ఆవపిండి వేసేది. విరోచనముకు కేలుమేలు, ఆముదమిచ్చేది నల్లమందీరోగములో నివ్వకూడదు. నలుపులు కట్టుటకు నెం॥౧౦౬-౧౧౧ యిచ్చేది. — —

కఫవాతములు జేయునపుడు బ్రాంది గాని, అమోనియా గాని, యీతరుగాని, యిచ్చేది. మింగ లేకుంటే అధోమార్గము గుండా యిచ్చేది.

శిరోవాతము.

(Hydrocephalus.) హైడ్రోకెఫలస్ అనగా తలలో నీరుకలుగుట.

ఇది రెండు విధములు- తరుణము- పురాణము-

ఈ రోగము చంటివారలందు చిన్నవారలందును గలుగుచున్నది.

గుణములు — ఎం[illegible]సెఫలైటిస్ యందుండు గుణములతో గాని, సాధారణమైన జ్వరముయొక్క గుణములతో గాని, ఈ రోగము పుట్టుచున్నది. జ్వరములందున్ను దద్దురూష్ణములందు నీరోగము పురాణరూపము గాక క్రమక్రమముగా నన్నిగుణములు కలుగును. రోగముకలిగిన తరువాత శిరస్సు వేడిమిగా నుండును శిరస్సు నందు పొడుచుచుండేనొప్పికలిగి యుండును. శిరస్సు పెద్దదిగాను, విశేషముగా మాంద్యము వెలుగు[illegible]లేకపోవుట, ధ్వనిని వినచాలకపోవుట, మునుగా నెంత[illegible]ము చ[illegible]లేకపోవుట, కండ్లయందున, ముఖమునందు చెవుళ్ళు కలిగియుండు[illegible]పడియుండును. శరీరము వేడిగాను పొడిగాను యుండును. నిద్రపోవునపుడు [illegible] పండ్లుకొరుకుటలు, బాధనుపొందుచున్న పిల్లవాన పెద్దకేకలవేసి నిద్రనుండి తెలిసికొనుచుండును నాడి వేగముగాను. ఊపిరితరుచుగాను, నీరుడి విశేషము రంగుగాను, విశేషము జబ్బుజేసినపుడు శరీరము చలుచుకొనిపోవు, పక్షవాతము, మైకము, కలిగియుండును. ఒకానొకపుడీగుణములు కొంతకాలము తగ్గును. ఇపుడు తలయందు నొప్పితగ్గును జ్వరమువిడుచును. నాడి వేగము తగ్గును. ఈ శాంతి కొద్దికాలముండినపిమ్మట నీరసస్థితిలోకి తీసుకొని వచ్చుచున్నది. నాడిని, నూపిరిని లెక్కబెట్టుట కవకాశము లేకుండునటులుండును. శరీరము చలవలు కమ్మును- విరోచనములున్ను అపానము వెంబడి యూనమున్ను కలుగుచున్నది. పక్షవాతము

గాని, మాంద్యముగాని, శరీరపు నలుసుగాని, కలిగి రోగమునంత పుట్టుచున్నది. — — — — —

నిర్ధారించుట—తలయందునొప్పి, తలంతకంతకు పెద్దదగుట, ముఖము కందుట, మమత, జ్వరము నిద్రాభంగము, నీరోగమును పోల్చుటకు ముఖ్యములు. — — — — —

సాధ్యాసాధ్యము—తరుచుగా నసాధ్యము, నాడికొంతసేపు దెబ్బలుకొట్టి కొంతసేపూరకుండి తిరుగా కొట్టుచున్న యడల హానిని తెలుపుడుజేయును. — — — — —

హేతువులు—ఆధారములు పిల్లయీడు, బలహీనత, నాజూకు దేహము- ఉద్రేకములు, పండ్లువచ్చుట పేగులయందు పురుగులు కలుగుట, దద్దురూష్ణములు మొదలగునవి — — — —

చికిత్స—ఇంఫ్లమేషన్ తగ్గించుట- ఉద్రేక కారణములు తీసివేయుట కార్యములుగానున్నవి. చెవుల వెనకను గాని కణతలకు గాని జలగలు పట్టించుట, గాజుసోలకాక వేయుట, సాల్వేషము, జాలపు, మొదలగు విరోచనసాధములు అంటుమనీ- చలవైన్నీళ్ళు, ఆవిరిగాపమున మొగిరిపోవునట్టి యోషధ నీరులు తలకు వేయవలెను- పాదములు వేడినీళ్ళలో నుంచుట, మొదలగు సాధనములు, ఉద్రేక కారణమును పోగొట్టుటనగా, పేగులయందు పురుగులుండునేని పురుగులుపోయే మందులివ్వవలెను. పళ్ళువచ్చు సమయమున సులభమైన విరోచనసాధనములు పుచ్చుకొనుట విరిచెనుండులు, ఇంగుళ్ళు కత్తితో కోయుట, మొదలగు సాధనములుజేయవలెను. రోగము సాధారణముగా పురాణములోకి జేరుటచే గాని, మృతిని కలుగు జేయుట నివారణమగుటచే గాని, యంత్యమగుచున్నది. పురాణ రోగము- ఇతర రోగము లేకుండగనే కలుగుచున్నది. అనగా పిల్లలు, యీ రోగముతోనే జన్మించుచున్నారు తరుణరోగమువల్లనున్ను మెదడును కప్పే పొరలయందు యింఫ్లమేషను పుట్టుటజేతనున్ను యీపురాణరోగము గలుగుచున్నది. శిరస్సు విస్తారముగా పెద్దగుచున్నది. — — —

చికిత్స—మంచిభోజనము, ఇనుము, వెన్న, సముద్రపుఘాలి మొ

కలగు సాధనములున్ను శరీరమున బలము జేసినకొలదీ పుట్టినట్టి నీరు హరించును. నీరు హరించుటకు పొక్కుమందులు, రసము- మూత్రమధికము జేయు మందులనగా స్క్విల్, డిజిటేలిస్, మొదలగునవి యివ్వవలెను. ఈ సాధనములన్నిటి వలన కార్యము లేనపుడు రోగి దృఢముగా నుండినేని, నీరుపోవుటకు శిరస్సుకు రంధ్రము జేయవలెను. ఇందువలన నప్పటికి శమనమేగాని, తిరుగా నీరుపుట్టును. ఈరంధ్రము తొలుపను జేయవలెను. అటుపైని కట్టుకట్టవలెను. గుడ్డలతో బిగించి కట్టుటవలన రంధ్రము జేయకుండ నివారణయగుచున్నది. ౬ మాసములు మొదలుకొని ౧౨ మాసములవైన్ను వఱకు చిన్నమిలిగంటెడు పోర్టువైను మిలిగంటెడు నీళ్ళలో వేసియిచ్చేది. పోర్టువైను గోమాంస కషాయము సమభాగములతో ప్రతిఘంటకున్ను ప్రతిరెండు ఘంటలకు నిప్పించవచ్చును. — — —

స్పిరిట్సుమోనియా, ... ౧ డ్రాయి.
స్పిరిటు ఈతరుకంపౌండు, ౪౦ మి.
నీళ్ళు, ... ౨ ఔన్సులు.

ఇవి కలిపి ౧ లేక ౨ డ్రాములు విశేష నీరసముగా పిల్లలున్నప్పుడు ప్రతిరెండు లేక, నాల్గు ఘంటలకివ్వవలెను. విరోచనసాధనము జేయునప్పుడీ మందుతో నివ్వవలెను. F నెం॥ ౧౧౨ యిచ్చేది. — —

విసురు వాతము కోరియా. (Chorea)

శరీరమును కదల్చునట్టి నరములను జబ్బుకలిగి స్వాధీనముగా కదల్చుటకు కొంచముగాగాని, విస్తారముగాగాని, అశక్యత గలిగి శరీరమున నొకవిధమైన చలనము కలిగియుండును. — — —

గుణములు— క్రమక్రమముగా వచ్చుచున్నది. కాలు వెనక్కు వెనక్కులాగుటయిదిప్రథమగుణము ముఖమునందు యీలాగు లాక్కుపోయే చిహ్నములు ప్రథమత కూడా కలుగవచ్చును. అటుపైని యనేకమాంసఖండలు కదలుచుండును. వేళ్ళయందు దృఢములేక క్రమముగా వస్తువులను పట్టుకొనుటకు నశక్యముగా నుండును. — —

శరీరమందొక ప్రక్క మాంసపుఖండలు చుట్టుకొని పోవుచుండును. ఇందు ముఖమందుండునవి విస్తారముగా బాధనొందును. ఈలాగున మాంసపుఖండలు లాగుచున్నపుడు వెక్కిరించుచున్న రూపము ముఖమున కలిగియుండును. ఆలోచన తగ్గును. అజీర్ణము కలుగును, విరోచనబద్ధం, ముఖముపలచగా పాలిపోయి యుండును. అటుపైని శరీరము శుష్కించి యుండును. భోజనము జేయుటకు నన్నము చేతితో నోటికి తెచ్చుకొనుటకు బ్రయత్నించునపుడు తలమీదకుగాని—మఱియొక ప్రక్కకుగాని చేయితో సుకొనిపోవును, కొందరియందు శిరస్సు సర్వదా యాడింపబడుచుండును. ఇట్టి యస్వాభావిక చలనము నిద్రబోవునపుడుండకపోవుట తరుచు (నిధానించుట) రోగముండు శరీరము దానంతటది సర్వదా కదులుచుండుటచేతనున్ను గొంతుకలోనుండ లేకుండుటచేతనున్ను, హిస్టీరియా యను రోగమునుంచి ప్రత్యేకించనగును. — — — —

సాధ్యాసాధ్యము— ఈ రోగము దెబ్బలవల్లనున్ను, ఇంప్లమేషన వల్లనున్ను, వెన్నుమూలుగయొక్క దానిపై పొఱలయొక్క రోగముల వల్లను కలుగునపుడు తప్ప హానికలుగజేయునది కాదు. — —

హేతువులు— ౧ శరీరము బలము చెడుట, నరములు బహూష్ణితములగుట, ౨ మొదలు ౧౫ సంవత్సరముల ప్రాయపు స్త్రీలు కారణములు. — — — — — — —

ఉద్రేకకారణము— దెబ్బలు, పేగులుగాని, గర్భాశయముగాని వెన్నులోగాని, వొరువుగాని, కంమటగాని, కలిగియుండుట విస్తారపుభీతి కోపము, మోహము మొదలగునవి. — — —

చికిత్స— ఒరుపు కలుగజేసే కారణములను కనుకొన్ను నెడల వెంటనే తీసివేయవలెను. అటుపైని శరీరబలము నభివృద్ధిపొందింపవలెను పురుగులుండెనేని యవి చచ్చుమందులున్ను, విరోచనసాధనములున్ను జేయవలెను. గర్భాశయము మొదలగు వాటియందు కందియుండుట కలి నేని గాజుముంతకాక, పొక్కుమందులు వేయవలెను. జాగ్రత్తగా విరోచన సాధనములు జేయుచుండవలెను. క్వైనను, వెండి, తుత్తునాగము ఇనుమ

పాషాణము, వీటివలన జేయుమందులిచ్చిన్ని, చల్లని నీళ్ళ స్నానము, మంచి గాలి, తగునట్టివని, సులభముగా జీర్ణమగు సత్తువను గలుగచేసే భోజనమిచ్చిన్ని, శరీరబలమును వృద్ధిపొందింపనగును. సక్కన్ కోనినైయై 1¼ మొదలు మూడు గ్రాముల వఱకిచ్చుటచే మిక్కిలి యుపయోగించుచున్నది. తరుచుగా తెల్లామదము విరోచనమునకిచ్చుచుండేది. నెం ౫౯ ఇచ్చేది,

---

(Hysteria) హిస్టీరియా అనుమూర్ఛ. (పిశాచము)

స్వరూపనిరూపణము—జీర్ణము చేయినట్టి, శ్వాసముకలుగునట్టి, వనులయందు చెరుపుతో, శరీరమునందుండు మాంసపుకండలు బిగించుచూ (ఈ బిగించడము అప్పుడప్పుడు కలుగును) తెలివిమిక్కిలి తప్పకమనస్సును స్వాధీనముగానుంచు శక్తిపోయి యుండును. — —

గుణములు—ఇవి వచ్చునప్పుడావలింతలు, నిస్సత్తువ, కడుపులోతిత్తి, గుండెదడ, కడుపులోనుంచి గొంతుకలో కొకవిధమైనయుండ, నడుచుచున్నట్లుండుట, ఇవి ఈరోగమందు ప్రధానగుణము. ఇందుచే నూపిరితిరగనట్లుండును. ఊపిరి త్వరగా నుండును. కన్నులు తల్లక్రిందులగును. ముఖమెఱ్ఱగానగును. కాళ్ళు చేతులు గట్టిగా చుట్టుకొనిపోవును. రోగి కేకలువేయుచు నవ్వును, లేనియెడల కన్నులవెంబడి నీరుకారునటుల నేడుచుచుండును. ప్రలాపముగాని, మైకము గాని, కమ్మినట్లుండి యితరులు లేపి ప్రశ్నజేయునెడల జబాబు క్రమముగానిచ్చును. ఇట్టిస్థితి త్వరగానే పోవుచుండునపుడు విస్తారముగా మూత్రమగును. ఒక్కరోజులోయనేకమారులుగాని. యనేకరోజుల కొక్కమారుగాని, కలుగుచుండును. పక్షవాతము, చెముడు, మాటధ్వని పోవుట కలుగవచ్చును. — — —

నిర్ధారించుట—రోగమందు గొంతుకయుండుండవలెనుండుటచేతనున్న బాధలోనున్నపుడేమి జరిగినది యీరోగికి జ్ఞాపకముండుటచేతనున్న సాధారణపు మూర్ఛనుండి ప్రత్యేకించనగును. ఈరోగము స్త్రీలయందున్నూ, మూర్ఛపురుషులయందును తరుచు.— — —

సాధ్యాసాధ్యములు—ఈ రోగము మృతిని గలుగుచేయుట క్వచితు పురుషులందు కలుగునపుడు పైత్యభ్రమలోకి తీసుకొనిపోవును. —

హేతువులు—ఆధారహేతువు—స్త్రీలు వొంటిగానుండుట, మనస్సునందు కోరికగలిగియుండుట, బహునాజూకుగానుండు శరీరము. —

ఉద్రేకములు—ముట్లయందు, పిల్లను కన్నపుడుండు స్వాభావికముగానుండు శ్రావములు, కట్టిపోవుటచేతనున్ను విశేషముగా దేహామలములు విడుచుటచే బలహీనత కలుగుటయు, కడుపుపొంగు, అజీర్ణము మొదలగునవి. — — — — —

చికిత్స — గుణములు కనబడునపుడు చేయునట్టి సాధనములెంతికే ఇందుకు కస్తూరి, స్పిరిట్సు అమోనియా, ముఖముమీదను చల్లని నీళ్ళు కొట్టుట, ఊపిరినడ్డే దేదైనావస్తువులు, మెడనున్న యెడల తీసివేయునది. (నిరామయకాలము) ఇది ఈరోగముయొక్క చిహ్నాలు కనపడినిమ్మళించి పునః రోగము కనబడువఱకునుండు కాలమునకు పేరు. ఈ కాలములో నీరసించకుండా విరోచన సాధనములుచేయవలెను. శాకనుపుట్టించునవి, బలమునిచ్చునవి, ఇనపసంబంధమైనట్టి క్వైనను, జింకు, మొదలగునట్టి మందులు నరములకు సత్తువనిచ్చునట్లివ్వవలెను. పెళ్ళిగాని స్త్రీలయందీరోగము విస్తారకాలముంటే పెళ్ళిచేయవలెను, మాటలు నీరసముగానుంటె బెలడోనాపలాస్త్రీ గొంతుకపైని అంటించేది. కీళ్ళునొప్పులకు బెలడోనా తైలము మర్దించేది. కాళ్ళు చేతులు స్వాధీనము తప్పితే గేల్వనిక్కుబేటిరీ వాడుక జేసేది. విశేషమువడిగా నుండునేని నెం॥ ౧౫- ౨౦- ౨౧- ౭౭- ౯౫. ఇచ్చేది. — — — —

ఎపిలేప్సి అనగా మూర్ఛ. (Epe'epsy,)

స్వరూప నిరూపణము—ఇది నరములయొక్క జాడ్యమై అధాత్తుగా దెలివిని తప్పించి శరీరావయవముల మాంసపు కండలను లాక్కొనిపోవును. అటుపైని మైకము కలుగజేయుచున్నది. ఇందు నిరామయకాలమింతని నిర్ణయము లేకుండును. — — — —

• **గుణములు** —ఒకానొకరియందు ముందుగా తలనొప్పి, కన్నులకు మిణుగురులవలె గానబడుట. చెవులయందు విస్తారపుధ్వని, శరీరము

తెల్లగా నుండుట, లేనియెడల శరీరమందెక్కడనయిననూ నొప్పికలిగి తల కుబాళికినటులుండుట, రోగి అధాత్తుగా స్మృతితప్పిపడును. నోటివెంబడి నురగవచ్చును. కన్నులు చలనము లేకుండి పైకివచ్చునట్లు ముకముండును. శరీరము చుట్టుకొనిపోయి మాంసపుకండలు లాక్కొనిపోవుచుండును. యగవూపిరి కలిగియుండూపిరి విశేషకష్టముతో తీయబడును. ఈగుణములు రెండుమూడు నిముషములలో పోయిరోగి స్వస్తతగా పరుండి క్రమముగా వూపిరి తీయచుండును. తొందర చేయని యడల కొంతసేపుగాని, చాలాసేపుగాని, నిద్రను పొందును. లేచినపుడు తానుబాధనొందుచున్నపుడు జరిగినచర్యను దెలియకుండును.— — —

నిధానించుట— బొత్తిగా తెలివి లేకుండుటచేత హిస్టిరయానుండిన్న వొడలు నలుచుకొనుటచేతను, బాధత్వరగాపోవుటచేతను, పక్షవాతము లేకుండుటచేతను, అపోప్లక్సీనుండిన్ని ఈరోగమును ప్రత్యేకింపనగును.

సాధ్యాసాధ్యములు—పురుగులచేతను పండ్లవచ్చుటచేత నీలాటిసులభసాధ్యముగా నివారణ చేయబడుహేతువులచే కలుగునపుడుసాధ్యము పారంపర్యాయముగావచ్చినపుడును మెదడుపైగాని, నరములపైగాని గ్రంథులు మొదలగు నణుచుటచే కలుగునపుడసాధ్యముగా నెంచబడును—

హేతువులు—ఆధారహేతువు- తల్లిదండ్రులయందిరోగముకలిగియుండుట విశేషముగా సంగమము చేగాని, సంగమము లేకుండ తనంతట తాను వీర్యపతనము జరిగించుకొనుట చేతనుగాని, విశేష నీరసమును పొందుట.— — — — — —

ఉద్రేకములు—అధాత్తుగా కోపము, భయము కలుగుట, పురుగులు, పండ్లువచ్చుట, విరోచనబద్ధము, రక్తము పూర్ణించి యుండుట, విశేషకాలము యెడతెగకుండా శ్రవించుచుండుటగాని, యొకపర్యాయము శ్రావములు కట్టిపోవుటగాని నీరోగమును పుట్టించును.— —

చికిత్స — రోగియెడకు తగులుకొని యేవైనాయున్నయెడల వాటినితీసివేసి తన్నుగాని, ఇతరులగాని, హానిచేయకుండా కాపాడవలెను.

నిరామయకాలమందు తిరిగీ యుద్రేకించకుండా సాధనము చేయు

వలెను. రోగోత్పత్తికి హేతువు తెలసినేని ఆహేతువును తొలగించుటకు నాలోచించవలెను. సింకోనా, క్వైనను, తుత్తినాగము, ఇనుము, మైలతుత్తము, వెండి, పాషాణము మొదలగు వాటివలన చేయునట్టి నౌషధములచే బలము నభివృద్ధిచేయవలెను. భోజనము క్రమముగా జేయుట, తగినట్లు దేహమును కష్టపెట్టుట, నిద్రనుండి యుదయమున త్వరగా లేచుట, క్రమమైన ప్రవర్తన చల్లనినీళ్ళస్నానము రోగోద్రేకమునకు ముందు తలయందు నింపుగానున్నటుల కనుకొనిన వెంటనే గళమునందుండు కరోటిడ్ రక్తనాడి నణచవలెను. జిలజిలకలిగెనేని, సిరస్సుకు నదిపుట్టినస్థలమును మధ్యను త్రాడుబిగించుటచే నుద్రేకించుట కట్టును. ఈ సాధనములు రోగము రాకుండా ముఖ్యముగా నాపలేవు. చల్లనినీళ్ళు ముఖమీద జల్లుటచేత వాంతులకిచ్చుటచేత స్వల్పములయందు రాకుండా కాపాడును. వెం॥ ౨౦. ౪౩- ౪౪ యిచ్చేది. — — — —

ఈ రోగము వెండికాష్టికు లోపలకిచ్చుటచే కుదురును. దేహము నల్లబడిపోవుటచే దీనివాడుక మానివేయవలసివచ్చెను- బ్రోమైడుఆఫ్ పొటాసియమ్- ౫ గ్రేనులు మోతాదు చొప్పున నిచ్చుటచె నీరోగము కుదురునుగాని, యొకసంవత్సరము మధ్యమధ్య మాని వేయుచూ పుచ్చుకొనుచుండవలెను. ఇది ౪౦ గ్రేనులు మోతాదు వఱకు క్రమముగా నివ్వవచ్చును, పాషాణద్రావకము, వెలీరియ నేటుజింకు, సుఖసంబంధమగు జబ్బు దేహమందుండు నెడల రసముగాని, పోటాసీ అయిడీగాని, యివ్వవలెను. స్త్రీలయందు గలుగునపుడు వారికి తెల్లకుసుమ, ఎఱ్ఱకుసుమ, గంటునొప్పి, ముట్లుకాకపోవుట, వీటిలో నేదైన కలిగియుండు నెడల నందుకు తగునట్టిసాధము జేయవలెను. విశేషరక్తపూరిత దేహులయందు కలుగు నెడల, ఉప్పు విరోచనసాధనములివ్వవలెను- భోజనము తగ్గించవలెను. ఉద్రేకమందు నల్లమందరఖువ్వవచ్చును. నిరామయకాలమునందు, కోనియమ్, స్ట్రామోనియమ్, హైయాసియామి, బెలడోనా, డిజిటేలిస్, వెలీరియన్, ఇంగువ, కస్తూరి, కేష్టరు, టర్పెంటయిలు, నక్సావామిక, స్ట్రిక్నియా, మొదలగు సాధనములు జేయనగును.— — — —

స్పిరిటు అమోనియా, ఆరోమెటిక్. ౧ డ్రామ్.
టించెరు కేస్టొరియై ... ... ౩ డ్రా॥
లావెండరుస్పిరిటు ... ... ౨ డ్రా॥
మింటువాటరు.... ... ... ౧ ఔన్సు.
ఇవి కలిపి రెండు డ్రాములు రోజుకు మూడు పర్యాయములివ్వవలెను.

క్వైనియా సల్ఫస్ ... ... ౨ గ్రే॥
గంధకపు ధృతిపీట. ... ... ౫ మి॥
టించెరు ఆరాన్షియై- ... ౧ డ్రా॥
సిరపు. ... ...
సీమతిప్పతీగె కషాయము. ... ... ౧ ఔ॥ కలిపి రోజుకు మూడు పర్యాయములు యివ్వవలెను.— — — —

క్వైనను.... ... ... ౧౨ గ్రే॥
అన్నభేది.... ... ... ౧౨ గ్రే॥
గంధకపు ధృతి నీటకలిపినది. ... ౧ డ్రా॥
ఖురాసానివాముం అరఖు. ... ... ౧॥ వకటిన్నర డ్రామ్.
క్వాషియా చేక్క కషాయము. ... ౬ ఔ॥ కలిపి ౧ ఔ॥ చొప్పున రోజుకు మూడు పర్యాయములు యివ్వవలెను. — —

అమోనియా సిస్క్వకార్బోనిస్. ... ౧ డ్రా॥
ఫెర్రైఎత మోనియాసైట్రస్- ... ౨ డ్రా॥
ఖురాసాని వాముపు అరఖు, ... ౨ డ్రా॥
క్వాసియా కషాయము.... ... ౧౨ ఔ॥ కలిపి రోజుకు మూడు పర్యాయములు యివ్వవలెను. — — —

వెలిరియనేటుజింకు. ... ... ౧ గ్రే॥
గుల్ ఖండ్.... ... మాత్ర కట్టుకు సరిపడ్డంత వేసి రోజుకు మూడు పర్యాయములు నివ్వవలెను. ఈ మందు హిస్టిరియాలోను న్యూరాలిజియాలోను కూడి నివ్వనగును. వెలిరియనేటుక్వైసనన్, స్టీలుతోగూడా నివ్వవచ్చును. — — —

జింక్సైసల్ఫేటిస్.... ... ౧ గ్రే॥
జెన్షనుఎక్స్ట్రాక్టు... ... ౪ గ్రేనులు కలిపి మాత్రలుజేసి రోజుకు మూడు పర్యాయములివ్వవలెను. ఈ పైనిచెప్పిన మందులు సమయమునుబట్టి రోగియొక్క స్థితినిబట్టి యవి జేయునట్టి గుణములనుబట్టి ప్రయోగింపవలెను. — — —

(Tetanus) టెటినస్సు అనగాజన్ని, ధనుర్వాతము.

ఇది ట్రామేటిక్కని, ఇడియోపేతిక్కని, రెండు విధములు.

౧ ట్రామేటిక్కు జన్నిగాయ, ఘాతలవల్లను కలుగుచున్నది.

౨ ఇడియోపేతిక్కు జన్నిహేతువ తెలియకుండా సంపాదిగా వచ్చును. ఈ రోగమొక్కొక్క భాగమునందు ఆవహించునపుడొక్కొక్క పేరు పెట్టబడును. దవడకుపట్టుకొని దవడలు దగ్గిరపడినపుడు, లాకుజాఅని న్నీ, ట్రిస్మసఅనన్నీ పేరు. శరీరము వెనకకు వంచబడినపుడు ధనుర్వాతమనిన్నీ, శరీరము ముందుకు వంచబడినపుడు ప్రక్కకు వంచబడినపుడున్ను వేరు వేరు పేరులుగలవు. జన్నిశరీరమునకొంత భాగమును పట్టినపుడుట్రిస్మసు బహుసాధారణముగా గలుగుచున్నది. ప్రక్కకువంచుట తరుచుగా కలుగదు. — — — — —

గుణములు—మెడయందున్ను, గెజ్జలవద్దనున్ను, బెట్టుగానుండుట, గుటక వేయుట కనవకాశము నాభికి తిన్నగా వక్షమునకు దిగువనున్న నొప్పికలిగి వెన్నులోకి పోవుచుండును. ఇందుచేత డయాఫ్రమనుమాంసము రోగముచే పీడింపబడుచున్నటుల దెలియుచున్నది. మెడయందుండు మాంసపుఖండలు లాక్కొనిపోవుచు దవడలు కలుచుకొని పోవును. అన్ని మాంసపుకండలు బెట్టుగానున్ను, లాక్కొనిపోవుచుండును. గర్భము కఱ్ఱచెక్కవలె గట్టిగానుండును. సర్వదా యీలాగు లాక్కొనిపోవుటచే విస్తారపు నొప్పి కలిగియుండును. కొంచము కదులుటచే విస్తరించుచుండును. ౧౦- ౧౫ నిముషములకు శమించుచుండునుగాని, బెట్టువదలకుండును నాడి వేగముగానున్ను కొంతసేపు చెలనములేకుండావుం

డును. దేహము కాకగాను, ముచ్చెమటలచె నింపబడినదిగానుండును. శ్వాసము త్వరగానుండి డయాఫ్రమ్ యొక్క మొక్కచె మధ్యమధ్య నూరుకొనుచుండును. తెలివికలిగియుండును. ఇతరుల రోగివద్దకు వెళ్ళుటచె చికాగింపు యెక్కువగుచుండును. రోగము ప్రబలముగానున్నపుడు రోగి నిలవలేకుండును. కండలు లాక్కొనిపోవుటెక్కువగును. ఊపిరి బహుత్వరగానుండును. కొంతస్వల్పకాలము లేకుండును. ఊపిరి తిరగక పోవుట కలుగును. అప్పటిలో నాడి కానరాకుండి మిక్కిలి శ్రమపడుటచేత మూర్ఛనుపొందిగాని, యూపిరిరాకగాని, రోగిమృతినొందును — —

నిధానించుట— వెర్రికుక్క కాటువల్ల కలుగు హైడ్రోఫోబియానుండి మతితప్పకపోవుటజేతనున్ను, నీళ్ళచప్పుడైతె భయము లేకుండుటచేతనున్ను, శరీరమందెక్క సర్వదా కలిగియుండుటజేతనున్ను, పోల్చనగును. వెన్నుమూలుగు యొక్క యింఫ్లమేషనునుండి గాఢమైన జ్వరము లేకుండుటజేతనున్ను. కాళ్ళుపడిపోకుండుటజేతనున్ను, గ్రహించనగును.

సాధ్యాసాధ్యము— ట్రామాటిక్, జన్ని అసాధ్యము, ఇడియోపాతిక్ జన్ని సాధ్యము — నిద్రపట్టుట, ఎక్కుతగ్గుట, ఇందు మంచి గుణములు.— — — — — —

హేతువులు— ఆధారహేతువు- బాల్యము, మొగవాండ్రు, కాకదేశములు, ఉద్రేకములు, చలవ, ఇవక, అలసట, గాయములు, నరములు (టెండనులు) అనగా మాంసపుఖండలకు చివరనుండు టేపువంటి బిగువైన పదార్థమును దెబ్బకలుగుట స్ట్రిక్నియా ఎక్కువిచ్చుటచె నీరోగము యొక్కను కలుగజేయుచున్నది.— చలిగాలి మెడకు తగులుటచె కలుగును.— — — — —

చికిత్స— ట్రామేటిక్ జన్నియందు శరీరమును మెత్తబెట్టునట్టిన్ని మైకముజేయు పదార్థములు, దెబ్బతగిలిన భాగముపై యెక్కించవలెను. నరముగాని, టెండనుగాని, ఎక్కుమీదుండునేని, వాటినికోసి బిగితగ్గించెది. కండలు లాక్కుపోవడము కనబడిన తరువాత సీవన జేయకూడదు. రెండు విధములైన జన్నికిన్ని యొక్కటే ఔషధచికిత్సగానున్నది.

విశేషముగా విరోచనములు చేయించుట, కేలమెలు, సీసునేపాళపుచమురు, విరోచనములుచేసే పిచ్చికారీ, నల్లమందు, గంజాయితో చేసిన మందులు తరుచుగా యిచ్చుట, యివి గొప్పమోతాదులిచ్చునది. క్లోరిఫారమ్ వాసనచూపించుటచే శరీరము లాక్కొనిపోవుటయున్ను నొప్పిన్ని శాంతించును. సత్తువను చేయుమాంసపు కషాయముల పాయువు వెంబడి ప్రయోగించవలెను. మంచుగెడ్డ వెన్నుపైకట్టుటచే కొందరికి గుణమిచ్చును. ఈ రోగమందు మైకమును కలుగచేసే మందులు మిక్కిలి యుపయోగించును. అనుభవముచే యిందుల మోతాదుకంటె అధికముగా నివ్వనగునుటంచెరు బెలడోనా బహూపయోగముగానున్నది. 1/16 గ్రేను మొదలుకుని ॥ అర గ్రేను వరకు, ఎక్స్ట్రాక్టు ఆఫ్ కెలబారుబీన్ యిచ్చుటచేలాక్కొనిపోవుట తగ్గును. రోగి యౌషధము మింగుటకు శక్తికలిగియుండెనేని ర- మొదలు ౭ డ్రాములవరకు నాలుగేసి ఘంటలకు ఒకపర్యాయము, సక్కస్సుకోనియం యిచ్చేది, మింగుటకవకాశము లేనపుడు పాయువు వెంబడి మందెక్కించవలెను. సారాయికూడా నిషా కలుగచేసేవరకివ్వవచ్చును, పొక్కుపలాస్త్రి వెన్నుకువేయుట, ఎలక్ట్రిసిటి, నోరు తెరువక పోయినపుడు వంగునట్టి గొట్టము ముక్కురంధ్రముల వెంబడి లోపలికి పోనిచ్చి అందుగుండా హారముగాని, మందుగాని లోపలకి పోవునటుల పిచ్చికారీచేసేది, ఇందుకు ప్రత్యేకము గొట్టములు నియమింపబడియున్నవి. రోగిని బహు నెమ్మదిగానుంచి అప్పుడప్పుడు వైను మొదలగునవి యివ్వనగును. నెం॥ ౧౧౧ యిచ్చేది— — — — — — —

ఇన్ఫెన్టైల్ టెటనిస్ అనగా చిన్నవారలందు గలుగజన్ని.

1ufantile Tetanus.

గుణములు— పుట్టిన తరువాతను రెండుమూడు వారములకు దవడమాంసమందు మొదజన్ని యెక్కకనబడి శరీరమంతకు వ్యాపించి త్వరగా ప్రాణమునంతపుచ్చును.— — — — —

చికిత్స— వెంటనే సులభముగా విరోచనమునకిచ్చి వేడినీళ్ళ స్నానము జేయించవలెను. పిల్లయొక్క హారము తల్లిపాలుగా నుండవలెను

బాగా గాలి నడుమటట్టి స్థలములో సంచవలెను. ఆముదమే విరోచనమునకు యిచ్చేది. నెం॥ ౧౦౭ యిచ్చేది.

హైడ్రోఫోబియా అనగా, వెఱ్ఱికుక్కకాటువలన కలుగు వెఱ్ఱి.

Hydrophobia.

గుణములు—వెఱ్ఱికుక్క కరచిన నాలుగైదు దినములు మొదలు ఆరెనిమిది వారముల తరువాత కరచినట్టి కాటు పచ్చిచేసి శరీరము నందనేక భాగములకు వ్యాపించు నొప్పికలిగి యటుమీదట మాటలు వినిపించకపోవుట, మైకము కలిగియుండుట విశేష విచారముగనుండుట, నిద్రనుంచి కలలో భీతినొంది లేచుట, ద్రవపదార్థములకు భీతికలుగుట, గొంతుక యొక్క మాంసపుకండలు బిగింపబడును. ప్రలాపము కలిగియుండును. ముఖమునం దాశ గలిగుండును. విదాహము కలిగినను, ద్రవపదార్థము పుచ్చుకొనుటకు భయపడుచుండును. వెలుగునగాని, ధ్వనినిగాని, సహించకుండును. శరీరము వేడిగాను, పొడిగాను, రోగియలసటచె మృతినొందువఱకు విశ్రాంతిలేకుండును. నిద్రలేమి, మాంసపుకండలు బిగించుకొనిపోయి లాక్కొనుట కలిగియుండును. కొందరియందు రోగి, మృతిబొందక మునుపునుంచి కుక్కమొరుగునటుల మొరుగుచుండును.

సాధ్యాసాధ్యము—హానిని కలుగజేయుట తరుచు.

హేతువులు—వెఱ్ఱికుక్క కరచినతరువాత కుక్కపంటియందుండు విషము శరీరమునకు వ్యాపించుటచె నీరోగము కలుగుచున్నది.

చికిత్స—ముఖ్యముగా రోగము రాకుండా కాపాడవలెను. ఇందుకు కత్తిలో కోయుటచేతనున్ను, కాష్టికులు, శంఖద్రావకము, వెండికాష్టికు మొదలగువాటిని కరచినచోటుకు రాయుటచెగాని, కప్పింగను-గాజుసోలవేయుట చేతనుగాని, సాధనములు లేనపుడు నోటితో పీల్చుటచెగాని, విషము దేహమునకు వ్యాపించకుండునటుల జేయునగును. రోగము కనుపించిన తరువాత పుట్టినగుణములను మాత్రము సాధనముచె శాంతంపజేయువచ్చును. గొంతుకుయందుండుబాధ మంచుగెడ్డమ్రింగించుట కిచ్చుటచె నివారణమగును. నెం॥ ౧౧౧ యిచ్చేది.

౨. నిషా జేయుమందులు చేతనున్ను, క్లోరిఫారమ్ వాసనచూచుటచేతనున్ను, నరములందుండు తీవ్రమునణచనగును.

3. అపానము వెంబడి హారమిచ్చుటజేతనున్ను, ద్రవపదార్థముగాని వస్తువులను సాధ్యమగునెడల భుజించుటకిచ్చుజేతనున్ను, నీరసమునొందకుండునటుల జేయవలెను.

డెలీరియంట్రీమెన్సు- అనగా, త్రాగుటచె మతితప్పుట.

Delerium Tremens.

గుణములు—విశ్రాంతి, నిద్రలేకుండును, చేతులున్ను, సాధారణముగా దేహమందుండు మాంసపుకండలు వణుకుచుండును. ఈవణుకును నిలుపుటకు రోగియత్నించునెడ విస్తరించును. మతిలేని మాటలు, అనేక మాటలు విన్నట్లు అనేకవస్తువులు చూచినట్లు, పగవారలు తన్నుముట్టడించినట్లు, వారినుంచి తాను తప్పించుకొనుటకు ప్రయత్నముజేయునట్లు భ్రమకలిగియుండును. విశేషప్రలాపము, అస్తమానం నడచుట, గదిలో ఏదో యొక వస్తువనుగాని, మనిష్యినిగాని, వెతుకుచున్నట్లుగానుండును. శరీరము చల్లగానున్ను, చమటచె కప్పబడియుండును. నాలుకయందు తడిగలిగి కొంచము పత్సడనము వొణుకు కలిగియుండును. నాడి సూక్ష్మముగానున్ను, త్వరగాను, నొక్కితే నణచబడునట్టిదిగానుండును. రోగమెక్కువైనకొలదీ దేహమునకు చెరుపును కలుగజేయుచున్నది.

నిధానించుట—శరీరమొణుకు, చల్లదనము, ప్రలాపము, రోగియొక్కపూర్వస్థితి భోగట్టా రోగమును తెలియజేయుచున్నది.

సాధ్యాసాధ్యము—విశేషము నిస్త్రాణము పొందునెడల నిబ్బంజేయను. నిద్రగలుగుట, మత్తుమందులచె నిద్రకలుగుట మంచి గుణములు కంపమెక్కువగుట, నిద్రలేకుండుట, విశేషవిరోచనములు, వాంతులు గలుగుట, నాలుక పొడియార్చుకొని గోధుమురంగు గలిగియుండుట, దుర్గుణములు, రోగము మెదడు నందుండు గదులయందుగాని, మెదడుపొరమీదగాని, పులినీరు జేరుటచేతనున్ను మెదడుపొరయందు విస్తారముగ రక్తము నిలుచుటచేతనున్ను కలుగుచున్నది. మెదటియందు గదులలోపల పులినీరు

జేరినపుడు సారాయి దానియందు కనుగొనబడును. — — —

హేతువులు— ఆధారహేతువు- అలవాటుగా సారాయి. నల్లమందు, గంజాయి, వగైరాలు వాడుక జేయుటచేతను నరములయందు బలము తగ్గడము విస్తారముగా చదువుట, మొదలగునవి. ఉద్రేకములు, అప్పుడపుడు విస్తారముగా త్రాగుట, అలవాటైన కాకవస్తువును మానుట, రక్తముపోవుట, విస్తారముగా విరోచనములగుటకు సాధనము జేయుట, గొప్పగాయ ఘాతలు పొందినపుడు కలుగుమూర్ఛ.— — —

చికిత్స—ఇందుమూడుపనులు జేయవలెను. అనగా దేహబలము పోకుండా కాపాడుట, నిద్రనువట్టించుట, ఇంప్లమేషనుపోగొట్టుట, వైను, బ్రాంది, గంజి, కొన్నిమాంసముల యొక్క సారము పత్యము పెట్టించుటచే బలము చెడదు. నల్లమందు, గంజాయి, క్లోరిఫారం వాసనచూచుట, మార్ఫియా మొదలగువాటిని గుణములు నిలుచుటకు తరుచుగా నివ్వనగును. ఒక్కదినములో మూడవున్సుల నల్లమందరఖు యిచ్చినను దానిగుణమును, కనపరచనట్టి దృష్టాంతములుగలవు. రసభస్మమనెడు కాలిమెలు టార్టర్ ఎమిటిక్, నల్లమందు, పొక్కుమందులు వీటిచె యింప్లమేషను. పోగొట్టవలెను. విరోచన సాధనములుగాని రక్తము తీయుసాధనములు గాని జేయకూడదు. నెం॥ ౧౧౧ యిచ్చేది.— — —

బెరిబెర్రి. ఉబ్బు. Beri Beri.

స్వరూపనిరూపణము— ఊపిరి తీయుటకు ప్రయాసము, నీరసము, తిమ్మెర, కాళ్ళుగట్టిగానుండి పడిపోవడము, శరీరమందంతట వాపు- గల రోగమునకు బెరీబెర్రి యనబడును.— — —

గుణములు—ఒకానొకపుడధాత్తుగా కూడా ఈరోగము కలుగుచున్నది. రోగము కనబడుటకు ముందురోగి రోజూచేసేపని జేయలేకుండును. నొప్పి, తిమ్మెర, మాంసపు కండలయందు బిగింపు, కాళ్ళు- జేతులుపొంగు, పీశేషము నిస్సత్తువ, ఎగయూపిరి, గుండెలయందు పట్టున్ను, భారముండును, ముఖముపొంగి పాలియుండును. ఊపిరి తిరగకపోవ

మెక్కువైనకొలది పెదవులునల్లబడును. కాళ్ళువడిపోవును వాంతి తగుంగాకలిగి ఇబ్బందిపరుచుచుండును. ఊపిరి ఇబ్బందిచే పరుండుటకు అనవశముగానుండును. నాడి దుర్బలముగాను న్ను కొంతసేపు నిలిచిపోవుచుండును. శరీరము చల్లగాగాని స్వాభావికమైన కాకగానుండి పొడిగాయుండును. మూత్రము క్వచిత్తుగాను విశేషము రంగుగానుండును. గుండెయందు భారమున్ను ఊపిరి తిరగకపోవడ మెక్కువైనకొలది వాడిక్షీణించును. కాళ్ళుచేతులు చలవనుగమ్మును ఊపిరితిరగక గాని, కాళ్ళుచేతులులాక్కనుటచే, కొట్టుకొనిగాని, రోగి ప్రాణమును విడుచును. —

నిధానించుట— ఊపిరితిరగకపోవుట, కాళ్ళుపడుట, అధిక నీరసము, ఒడలువాపు, శోభించినముఖము కలిగినపుడు బెరీబెర్రీయని పోల్చనగును. కొందరిది యొకతరహా యొడలువాపని మఱికొందరు నరముల సంబంధమగు జాడ్యమని యెంచుదురు. — — —

సాధ్యాసాధ్యము— తరుచుగా నసాధ్యము.

హేతువులు— ఆధారహేతువు— సత్తువకేయని భోజనముచేయుటచేతనున్ను అశుభ్ర వాయువచేతనున్ను యివకప్రదేశమందలి గాలి చాలాకాలము దేహముకు పట్టించుటచేతనున్ను కొన్ని స్థలములందునికి చేతనున్ను శరీరబలము చెడుటచేత నీరోగము గలుగును. సింహళద్వీపములోని కొన్నిప్రదేశములందున్ను గంజాము, శ్రీకాకుళము, రాజమహేంద్రవరపు జిల్లాలయందు సముద్రమునకు కొన్ని మైళ్ళ లోపువరకే రోగము కలుగుచున్నది. — — — — —

ఉద్రేకములు— విషవాయువు.

చికిత్స— కాకమందులు, వైను, బ్రాంది, జిన్ను, అమోనియా, సత్తువనిచ్చే ద్రవపదార్థముల నివ్వవలెను. కాకమీదను అల్పాచమాన మధికము చేయుమందులు, స్పిరిట్లు, జిన్నువంచి, టర్పెంటైలు, మొదలగునవి యివ్వవలెను. శరీరమునందు చేరిన నీరును మారించుటకు ఝూడించి విరోచనములగుటను గేంబోజి, ఎలిటేరియం, జాలపు, మొదలగునవి యివ్వవలెను. వెచ్చనినీళ్ళస్నానము కాకతైలములమర్దనా విరోచనములు చేయు పిచ్చ

కారీ చాటీకిపోకుండు మందులు, కాక చేసి కఫమును తెగ్గొట్టేమందులు మొదలగునవి యప్పుడుండు గుణములకొలది నివ్వనగును. మాలకంకిసీఅరఖ నెడి బ్లాకాయిలు తమలపాకుతో రోజుకు మూడుపర్యాయము లిచ్చుటచే కుదురుచున్నదిగాని ఈ మందిచ్చునపుడు కఠినమగు పథ్యము చేయించవలెను. నెం॥ ౬౦ యిచ్చెది — — — —

(Rheumatism) రుమేటిజం అనగా మేహవాతనొప్పులు.

తరుణమని, పురాణమని, రెండువిధములు నడుమునందుండు బెండులను వాటియందుగలుగునప్పుడు లంబేగో యని వాడుకొందురు అనగా నడుమునొప్పి, — — — — —

—* తరుణవాతనొప్పులు *—

గుణములు— చలిగాలితగిలి రొంపగలుగుటతో అటుపైని జ్వరము కలుగును. అప్పుడు విశేషనొప్పి, ఎరుపు, వాపున్ను పెద్దకీళ్ళయందుకలుగును. ఆలాగు బాధనొందుతున్న కీలుమీద నొక్కుటచేతగాని ఆకీలు కదులుచుటచేతగాని నొప్పెక్కువగును. రాత్రిభాగమందు బాధధికమగును. విశ్రాంతిలేకుండుట, దాహము, తీక్ష్ణజ్వరము, విశేషచమట, ధాతువు మెత్తగాను నిండుగానుండుట, నాలుక కొంచెము పచ్చనగు మలినముతో దట్టముగా పూయబడియుండుట, విరోచనబద్ధము, ఆకలి లేకుండుట, కొన్నిదినములైనతరువాతను ఆకీళ్ళనువదిలి వేరేకీళ్ళనుపట్టుకొనును. కొందరియందు కీళ్ళయందు శాంతించి గుండెను, మెదడును, కప్పుకొను పొరయందు ప్రవేశించును. మొదటబాధనొందిన కీళ్ళయందీలాగు కలుగగానే బాధ శాంతించును. గుండెయందీరోగము ప్రవేశించినవెంటనే ఊపిరి తిరగకపోవుట, గుండెభారము, దడ, గుండెలలోనొప్పి, నాడియందు వేగముగలిగి గుండెరోగమందుండితరగుణములు గలిగుండును. ఈరోగము నిర్మూలించుట, పురాణించుట, కీళ్ళవంగకపోవుటచే నడచుటకసాధ్యముగాజేయడము గుండెకాయను, మెదడును కప్పుపొరలందు ప్రవేశించి మృతి కలుగజేయుటము గలదు. కాక ౧౧౫ వఱకు జ్వరములోనుండును. — —

హేతువులు— ఆధార హేతువు— వయఃకాలము, బలము చెందని తిండిచె గలుగు బలహీనత— — — —

ఉద్రేకములు— చలిగాలికి బయిలగుట, అడ్డులేనిచోటను రాత్రి పరుండుట, ఒకపర్యాయము బాధకలిగినతరువాత స్వల్పహేతువులచె తిరుగా కానబడును. ఈ వ్యాధిలో రక్తమున, లేక్టికేసిడ్ అనుపులుసుండుటచె నీరోగము కలుగునని కొందరు వాడుకొందురు. మఱి కొందరు ఫైబ్రీను విస్తారమగుటచె పుట్టునని వూహించుచున్నారు. — —

నిధానించుట— సైనోవియల్ రూమిటిజమ్ అనునొప్పులందుకీలులు విస్తారముగా వాచిగాని, చెమటలుగాని, తీక్ష్ణమైనజ్వరముగానుండదు. తరుణనొప్పులందు శరీరమందితరగుణములు కలిగియుండును పురాణమందు కీలుయందేవుండును. దెబ్బలు పచ్చిజేసినపుడు నొక్కితే పుండులాగుండును. గౌటున్ను, రూమేటీజమున్ను, ఈదిగువను చెప్పబడిన గుణములచె బేధించనగును. రూమేటిజమ్ పెద్దకీళ్ళను క్రమముగాను గౌటు చిన్నకీళ్ళను అధాత్తుగా కలుగును. రూమేటిజమ్ సత్తువతిండిలేనివయస్సులయందు గలుగును గౌటు పెద్దవారలందున్ను సౌఖ్యముగా తిను వారలందు గలుగుచున్నది. గౌటులో జ్వరమున్ను చెమటలుండవు. రూమేటిజమ్ యందుండును మేటిజమ్, ఒకకీలునుండి మరొక కీలును నడుచుచుండును. గౌటుఒకకీలునందేవుండి గుండెను గాని, మెదడును గాని, వ్యాపించుటరుదు.

సాధ్యాసాధ్యము— గుండెను, కంటికి, మెదడుకు బట్టుకొనుటను గుణములు, ఈ రోగము తర్వగా హానిజేయునదిగాదు. ఈ రోగమందుండు నొప్పులు, చీముపట్టుట కీళ్ళు, సన్నిపాత జ్వరముగాని, కలిగియుండదు. — — — — —

చికిత్స— ఇందుజేయు సాధనములనేకములుగా నుండుటచె వాటి నన్నిటిని నిక్కడ తెలియజేయుట కనవకాశముగానున్నది. బైకార్బొనేటు ఆఫ్ పొటాషు ౩౦ గ్రేనుల మోతాదుచొప్పున జేమకషాయమును పానము జేసి రోజుకు మూడునాల్గు పర్యాయములు యివ్వవలెను. చన్నీళ్ళతో కలిపి యిచ్చుటకూడా వాడుకగానున్నది. ఈ సాధనమే ముఖ్యముగా

లున్నది. క్లోరేటు. బైటార్ట్రేటు, నైట్రేటు, యాసిటేట్, ఆఫ్ పొటాషు లు నొప్పుల కుపయోగింపబడుచున్నవి. నిమ్మవంటి రసము ౧ ఔన్సు మోతాదు జేసి రోజుకు మూడు పర్యాయములిచ్చేది. — —

క్వైనను యిచ్చిన తరువాత రక్తము శరీరమునుంచి తీయుటచె విరోపియనులయందు కలుగునట్టి తరుణవాతనొప్పులు కుదురును. కాల్పికము సులభవిరేచన మందులు. వేడినీళ్ళస్నానము, డోవర్సు పౌడరు మొదలగునవి యుపసాధనములుగా వాడుకోబడును. ఎట్టిచికిత్స జేసినను దాని పుదేకమును చూపనదీ రోగము మళ్ళదు. — —

పైసాధనములు—జలగలు, కావడము స్పంజియోపిలస్ అనునది చన్నీళ్ళలోగాని, వేడినీళ్ళలోగాని, నానబెట్టి కీలుకుచుట్టి అటుపైని గుడ్డ చుట్టవలెను. ఆవపిండి ముద్ద, పొక్కుపలాస్తర్లు, కాకజేయు తైలములు, ఉపచెరు అయిడీనుయను బాలికము మొదలగునవి. జ్వరముతో నొప్పులుం డినేని, F నెం॥ ౧- ౨౨- ౭౬ యిచ్చేది — — —

పురాణమగు వాతనొప్పులు. Chronic Rheumatism.

తరుణము ముదిరి పురాణమగుటయే గాక—యీదేశవాసులగు వారలందు ప్రత్యేకము కలుగుచున్నది. ఈలాగు సంభవించునపుడు రోగి లనందు నొప్పికలిగితే దానియందే తప్ప మరియొక కీలుకు వ్యాపించదు జ్వరము స్వల్పముగానుండును. నొప్పితక్కువగానుండును- కీలుమిక్కిలి వాచుటయేగాక—కీలు వంగకపోవుట, కీలుయందు పటుత్వము తప్పుట కలిగియుండును.— — — — —

చికిత్స— లోపలకి జేయు సాధనము కంటె పైకి ముఖ్యము తర్చుగా జలగలు పట్టించుట, పొక్కుమందులు వేయుట, ఆవపిండిముద్ద పట్టించుట మొదలగు పైసాధనములున్ను సుఖసంబంధమగు జబ్బు దేహమున కలిగియుండెనేని, సుగంధ్యాది కషాయముతో ప్లమ్మరు మాత్రలిచ్చుటచేతనున్ను డోవర్సుపౌడరు, పొటాసీఐడను, మొదలగునవిన్ని విస్తారకాలముండిన రోగమందు ఎలక్ట్రిసిటీ, సాధనముచేసేది. కీలునందు కాక

లేనపుడు టించెరు అయిడను, పూయుటచె వాపుతీయును. చన్నీళ్ళరో జుకు మూడు నాల్గుపర్యాయములు ధారకట్టి బాధనొందుతున్న కీలుమీద పోయుటచె మంచిగుణముచేయుచున్నది. మాంసకండలందు వాతనొప్పి కలుగునపుడు చాలాసేపు నొక్కుటచే నొప్పియెక్కువగుచున్నది. కాక గాని, పదుండునట్టి మంచపుకాకగాని, నొప్పి నభివృద్ధి జేయునపుడు తరుణ నొప్పులవలెనున్ను కాకచేత నొప్పి వుపశమించునపుడు పురాణించిన ట్టి వాతనొప్పులకు వలెను చికిత్సచేయవలెను, తరుణవాత నొప్పులన్నిం యందును కాలఖండమునందు పనిజేయునట్టి మందులనున్ను, విరోచనసాధనములున్ను, చేయవలెను. ఇందుకు రాత్రి పొడాఫిలంతో చేయు మాత్ర లిచ్చిపుదయము సెట్లడ్జిపౌడరుగాని, వుప్పుగాని, యివ్వవలెను విశేష విరోచనములు కూడవు. విస్తారపునొప్పి కలిగియుండి చెమటలతో పైకి రుడుపిర్యె, పెదదైవను అనునల్లమందరణు యివ్వవలెను. ... శరీరము ... చమటగుండా ... నొప్పులు పోతున్నప్పుడు సురాకారము ... గుణమిచ్చును. రోగిని చలిగాలిలో వెళ్ళకుండ నుంచవలెను. తరుణనొప్పులందు నిండుభోజనమివ్వకూడదు. — — —

పురాణనొప్పులు—పొటాసీఐడరు ప్రత్యేకముగాగాని, వైన్ ఆఫ్ కొల్చికంటుమోనీతో కలిపిగానిచ్చుటచేతను నివారణనగును. కీళ్ళందు నొప్పి విస్తారముగానున్నపుడు- బెలడోనాతో క్లోరిఫారంతైలముగాని, నాభితైలముగాని, మర్దనా చేయుటచె శాంతించును. రోగి ఫ్లానుగుడ్డ శరీరముపైకప్పుకొని యుండవలెను. భోజనపదార్థములందు రోగిబహుజాగ్రత్తగానుండవలెను. స్వల్పపత్యములు రోగమును తిరుగబడుచేచున్నవి నెం॥ ౧- ౨౨- ౩౧- ౩౪- ౪౦- ౪౨- ౭౪ యిచ్చేవి. — — —

ఈ రోగమందు ముంతగుండె జబ్బునొందినేని చాతిపైని గుండెయొక్క స్థానమున పొక్కుమందు, కప్పింగు వేయవలెను. లోపు కపుడు క్రేల్ మెలు నల్లమందు కలిపివ్వవలెను. — — —

గౌటు. (Gout.)

ఇది రెండు విధములు- తరుణము, పురాణము.

ఈ రెండు విధములందు కీళ్ళనుంచి లోపలనుండు గుండె, జీర్ణ కోశము, మెదడు, మొదలగు నవయవములకు వ్యాధి వ్యాపించుచున్నది,

గుణములు—తీవ్రముగాను, అధాత్తుగా నున్న నొప్పి చిన్న కీళ్ల యందు కలుగును ఇందు కాళ్ళ వేళ్లను తప్పగా పట్టును. ఈ వేళ్లయందు బొటనవ్రేలి మొదటికీలునందు రాత్రిభాగమందు ప్రథమత గలిగి త్వర లో నోర్వరానీ బాధనొందింపను. విశ్రాంతిలేకుండుట, అపుడపుడు జ్వ రముకలిగి యుండుట, కీలుపచ్చిపుండువలెనుండుగ ఱ్ఱుకొనుట కోర్వ లేకుండి, వాపు గలిగి యెఱ్ఱగా నిగనిగలాడుచుండును. ఇట్టికీలునందుండు నొప్పి వొకరోజునకుగాని, రోజుమధ్యాహ్నమునకు గాని, వొకటె దఫా నే పోవును అటుపైని చెర్మముపై పొర పొట్టువలె రాలిపోయి బాధలప్ప టికి లేకుండపోవును. సాధారణముగా రెండుమూడుపోజులుండి క్రమం గా నొప్పి తగ్గుచున్నది. నొప్పి నిమ్మళించిన పిదప కొద్దికాలమునకు గాని, ప్రతిరాత్రియందుగాని, తిరుగ కానబడుచుండును. చాలా కాలమీరోగము దేహమందు నివసించిన తరువాత కీళ్లయందు సీమసున్నమువంటి పదార్థ ము చేరును. అప్పుడు కీలు వంగకుండును, — — —

నిధానించుట—వాతనొప్పులలో తెలియజేయబడియున్నది.—

సాధ్యాసాధ్యము—వంశపారంపర్యాయము వచ్చినది కానపుడు ను, దేహబలము చెడనపుడున్ను, నొప్పివచ్చినపుడు త్వరగా నుపశాం తించునపుడున్ను, అనామయకాలము దీర్ఘముగా నుండు నపుడున్ను, మందిగుణములుగా నెంచబడును, దుర్గుణములు గుండె, మెదడు, జీర్ణ కోశము మొదలగునవి బాధనొందునపుడున్ను, వృద్ధాప్యమందున్ను, దీర్ఘ జాడ్యమగునపుడున్ను, దేహములో నితరవ్యాధులతో గూడుకొని యున్న పుడున్న సాధ్యము. — — — —

హేతువులు—ఆధారహేతువు కౌమారప్రాయము, సౌఖ్యము గా జీవించుచుండుట, వంశమందీరోగముండుట, పురుషులందుయీవ్యా

ధితరుచు. ఉద్రేకములు చలవ, అలచట, అతివ్యసనము, మందిభోజనము జేయు వారలకు భోజనమున సౌఖ్యతలేకుండుట. మూలవ్యాధి మొదలగు వాటివలన స్రవించుచున్న శ్రావములు కట్టుట, తరుచుగా బాగా భోజనముజే యు వారలందు కలిగియున్నదిగాన అజీర్ణరోగముతో కూడుంటున్నది. ఈ వ్యాధియందు దేహమందుండు రక్తములో, యూరికేసిడ్, యనునది విస్తారముగానుండును. — — —

చికిత్స—ఇందుమూడు పనులు జేయవలెను. — —

౧ బాధను త్వరగా తగ్గించుట. — — —

౨ ఇబ్బందిగానుండు గుణములను శాంతింపజేయుట.

౩ తిరుగా బాధ కలుగకుండజేయుట. — —

ఉప్పు సంబంధమగు సూక్ష్మరోచకపు మందులు, నల్లమందుతోజేయ బడిన మందులు, కాల్చికము, బైకార్బోనేటుపోటాషు, బాధనెముచున్న కీలుకు స్థానలుచుట్టుట మొదలగు సాధనములచె చికిత్సచేయనగును. ఆహా రమునందు పథ్యముగనుండవలెను స్వల్పముగా దేహముచెమట జేయుట చేతనున్ను, సముద్రపుస్నానముజేయుటచేతనున్ను, పులుపును విరు చునీళ్లు వాడుకజేయుటచేతన్ను కేసారిలాకషాయమైనా అరక్షైనాపా టాషుతోగాని, సోడాతోగాని, లేక మోనియాతోగాని, నిచ్చుట చేతను న్ను తిరుగా రోగము రాకుండనటుల జేయనగును. జీర్ణకోశమునకీవ్యా ధి వ్యాపించునపుడు బ్రాందీ, యీథరు, అమోనియా, వైను మొదలగు కాకచేయు మందులివ్వనగును. నొప్పితగ్గినకీలుకు ఆవముద్దపట్టించుటచె జీ ర్ణకోశమునకు పోయిన నెప్పితిరుగా కీలుకు జేరును. దేహములోనితరా వయవములకు యీలాగు కలుగునపుడిట్టి సాధనము జేయనగును.—

నెం॥ ౨౨, ౩౫- ౩౭- ౩౮, ౪౩- ౪౮- యిచ్చేది. —

ఎరిసిపిలస్. ఉబ్బుసపిశ. (Erysipelas)

చెర్మమందు కలిగెడొక తరహా దుష్టమైనట్లమేహనై పుట్టినచో టనుంచి చుట్టూవ్యాపించి- మెదడు, వెన్నుమూలుగు మొదలగు దేహా

ములోనితరావయవములు పైని శాంతించు వేగమే బాధించునట్టిదైయున్నది. ఇది దేహజమని, ఘాతజమని, రెండువిధములు, మొదటివిధమున సిరస్సుయొక్క చర్మమునందు సాధారణముగా కలుగుచున్నది- రెండవది దెబ్బగలిగిన స్థానమందెక్కడైన కలుగును. — — —

గుణములు—చలి, తనుకాక, ఓకరింపు, వాంతి, మలినముగలనాలుక, వేగముగానుండి నింపైన నాడిగల జ్వరలక్షణములు, కొందరియందు ప్రలాపముకొన్ని ఘంటలు కలిగుండి మిక్కిలి యెఱ్ఱనగు మచ్చచర్మనందు కలిగిదానిచుట్టూ పోకచెక్క రంగుగల పరివేష్టము కలిగుండును. ఈ పరివేష్టము త్వరగా వ్యాపించును. దానంచు శరీరముకంటు ఋకుగానుండును. విశేషవాపు, వేడిమి, కలిగుండును, ఎఱ్ఱదనము చుట్టు వ్యాపించినకొద్దీ మొదటగానబడిన మధ్యభాగమందలి రక్తిమ తగ్గిపైని పొరలాగు చెర్మము రాలిపోవును. లేనియెడల ఆచోట చిన్నచిన్నని పొక్కులుకలిగి త్వరగా బద్దలైరసిగా రెండిపోను. ఎరుపు గనబడిన తెరుగాతగాని అది వ్యాపించునపుడుగాని, జ్వరము తగ్గియుండదు. ఇంకా శరీరతత్వమునుబట్టి సన్నిపాతజ్వర లక్షణములు గలుగును. రోగమువ్యాపించుటమానినపుడు జ్వరమువదిలి శరీరము పొడిగానుండును. ఈ రోగమయిదువిధములచె నంత్యమగును.— — — —

౧ నిమ్మళించిన చర్మపు పొర వ్రూడిపోవును.— —

౨ నిమ్మళించునపుడు పొక్కులుపుట్టును. — —

౩ చీము పట్టుటగాని, కుళ్లుటగాని, కలుగును. — —

౪ మెదడుకుగాని, మెదడును కప్పు పొరలకుగాని, యుబ్బమేహను పట్టుకొనును. — — —

౫ జీర్ణకోశమును, ఊపిరి తిత్తులను, లోపలను కప్పియుండు మృదువగు పొరను పచ్చిచేయును. — — —

నిధానించుట—ఎఱ్ఱదనము గుండ్రగానుండి శరీరముకంటె నుబుకుగానుండుటచేతను అడ్డపుట్టినుంచిన్నీ ప్రథమమందుగొంప మొదలగు లక్షణములు లేమిచే వేపపువ్వునుంచిన్నీ కనుకొనవలెను.— —

సాధ్యాసాధ్యము—రోగులందు కలుగనపుడున్ను, యుబ్బమేహను విశేషతీవ్రముగాగాని, సన్నిపాత లక్షణములతోగాని, కూడనపుడు సాధ్యము.— — — — —

దుర్గుణము—నీరసమునొందిన వారియందు కలుగునపుడున్ను, సన్నిపాతజ్వరము కలుగునపుడున్ను, మెదడుకున్ను, దానిపొరకున్ను, లేక శరీరములోనుండితరవయవములను కప్పుపొరలకున్ను, యీ యుబ్బమేహను చేరునపుడున్ను, సిరస్సున పట్టినపుడు మెదడుకు చేరుట తప్పగానుండుట చేతను సిరస్సున పుట్టుటయున్ను, నోటియొక్క గొంతుకయొక్క మృదువగు లోపలి పొర ఈ వ్యాధినొందునపుడు, పేగులకున్ను, శ్వాసకోశమునకున్ను, వ్యాపించుటచె హానిచేయును గనుక వాటిదగ్గిర పుట్టునపుడున్ను యిబ్బందిచేయును.— — — — —

హేతువులు—ఆధారహేతువు, స్థూలదేహము, విశేష నాజూకగు శరీరము, తల్లిదండ్రులయందీ వ్యాధిగలుగుట, మశూచకము గాథమగు జ్వరము, ఒడలుపొంగు — — — —

ఉద్రేకములు—అంటుసంబంధము, కాకచలవలకు పైలగుట. మితిమించి త్రాగుట, శారీవములుకట్టుట, పేగులు కందుట. — — —

చికిత్స—ఉప్పుసంబంధమైన విరోచనమందులు చేతను. స్వేదమును పుట్టించు మందులుచేతను, చలవను కలుగచేయునట్టి పానపదార్థములచేతనున్ను, సులభముగా జీర్ణమగునట్టి ఉద్భిజ్యపదార్థములు పథ్యముచేతనున్ను, యుబ్బమేహను తీవ్రముగానున్నపుడు రక్తచెలనమును తగ్గించవలెను. సన్నిపాతలక్షణములు ప్రవేశించునపుడు కాకమందులు, వైను, బ్రాంది, అమోనియా, బారకు, క్వైనను, ఇనుము, మంచిపథ్యం మొదలగు సాధనములచే బలమును కాపాడవలెను. — —

౨ పాదములను వేడినీళ్ళలోనుంచుట చేతనున్ను, కాళ్ళకుగాని, పాదములకుగాని, ఎరుపుపోయినచోటనుగాని, ఆవముద్ద పట్టించుటచేతనున్ను, లోపలనుండు అవయవములకు యుబ్బమేహను కలుగకుండచేయవలెను. — — — — —

3. ఇష్టంమేషను వ్యాపించకుండా చుట్టూ కాష్టికు రాయుటచే తను కాళ్లయందుగాని చేతులందుగాని కలుగుదద్దురుకు మీదను, కిందను, అవయవముచుట్టు కాష్టికు రాయవలెను నల్లమందుకాయల కషాయముతో కాపటము చల్లనైనట్టిన్ని పారాసంబంధమగు నీళ్ళు, గోధుముపిండి, బియ్యపుపిండి, అరరూటు మొదలగు గుండలు, కేలమైన, సీమసున్నము మెగ్నీషియా మొదలగునవి పైకిస్రవించునట్టి శ్రావము కట్టుటకు సాధనములు విశేషముగా స్రవించుచున్నపుడు ౧౦ గ్రేనుల వెండికేష్టికునీళ్ళలో కలిపి పైని పూయవలెను.— — — —

పైనిటించరు డిజిటేలిస్సు పూయుచు ఉక్కు అరకు ౨౦ చుక్కలు మోతాదు చొప్పున మూడుపూటల నిచ్చుటచే కొందరియందునిరామయమును జేయును. ఇనపరఖుపైని లేపుచేయుటయు సాధనముగానున్నది. నెం॥ ౮౫ యిచ్చేది.— — — —

టా్రమాటిక్కు ఎరిసిపిలస్. (Tramatic Erysipelas.)

పోట్లు, కోట్టుకుపోవుటవల్ల కలుగునుగాయములు సిరస్సుమీద కలుగునప్పుడుతరుచుగా కలుగునుఅప్పుడు మొదటవిధమువలెనే ఇదియును నడుచుచున్నది. చికిత్సయు దానికి వలెనే చేయవలెను. — —

స్క్రొఫ్యూలా అనగా రాజరోగము లేక, గండమాల, (Scrofula)

స్వరూపనిరూపణము — మొటిమలు శరీరమందు కలిగినింపాదిగా చీముపట్టి కురుపులగు నొకవిధమైన బలహీనతగానున్నది. ఈ కురుపులు గజ్జలు మొదలగు ప్రదేశములయందు స్వాభావికముగానుండు గ్రంధులయందు కలుగుచున్నది. — — — — —

గుణములు — మెడయందుండు గ్రంధులు ప్రథమత పెద్దవైకొంతకాలమైనపిదప కురుపులైపల్చని కుళ్ళుచీము స్రవించుచుండును. ఈచీమునుముక్కలు కలిగియుండును. ఈ కురుపులు పెద్దవిగానపుడు మచ్చసహితము కానరాకుండా బహునింపాది మీదమానును. ఇంతలో ఇతర గ్రంథు

లందుకూడా యీవ్యాధి కలిగి దేహములో కూడా బాధకలుగును. నిస్త్రాణ, స్వల్పజ్వరము, ఆకలిమందము, నిస్సత్తువ, శరీరము కృశించడము త్వరగాగాని, ఆలశ్యముగాగాని, యేదైనా ఒకవిధమైన క్షయ కలిగి మృతిగలుగజేయును. దేహములో యితరజబ్బు కలుగజేయక నీవ్యాధి చాలాకాలముండును. అనేకవత్సరములు బాధనొంది అంత్యకాలమునకు మఱియొక రోగము కలిగినవారు కలరు. — — — —

నిధానించుట — గ్రంధులు పెద్దవిగానుండుటచేతనున్ను, ఈ వ్యాధియందుండు ముఖ్యమగు చిహ్నములచే కనుకొననగును. — —

హేతువులు — ఆధారహేతువు- వంశసంబంధము, అనగా తలిదండ్రులయందు సుఖరోగము, గాని గౌటుగాని కలిగియుండుట, రాజరోగతత్వము కలిగియుండుట, ఈ తత్వము తలిదండ్రులవల్లనున్ను తననడతవల్లనున్ను కలుగును రాజరోగతత్వము నందుండు లక్షణములు — శరీరము మృదువుగాను- నునుపుగానుండును. వెంట్రుకలు స్వల్పము నేత్రములు పెద్దలు, మీదిపెదవి పెద్దదిగానుండును. నొసలు పెద్దదిగానున్ను, ముందుకుండును. వక్షము సన్నముగానుండి కీళ్ళు పెద్దలుండును. రక్తచలనము మందముగానుండును. కండలు బలహీనతగానుండును. ఆహారమునందేమి, హెచ్చుతగ్గుకలిగినను, అజీర్ణము, ఆకలి మందముకలుగును. కాలఖండము పనిచేయకుండును. విరోచన బద్ధముండును, నరములు చురుకుగానుండును. బుద్ధిసూక్ష్మత, ఆలోచన యెక్కువ కలిగుండును, వయఃకాలమునకు ముందే మన్మధావస్థయందు చిత్తముండును. — — —

ఉద్రేకములు — ఆరోగ్యముగానట్టి అరుదైన భోజనము, వస్త్రము, అశుభ్రవాయువు, అశుభ్రత, శుభ్రవాయువయందు సంచారములేకుండుట, ఇవకైన స్థళమనగాని, రోగభూమినిగాని వాసము. ఉద్రేకములు — అనేకులయందు శైత్యము రోగము నుద్రేకించుచున్నది. —

చికిత్స — ఇందు చేయవలసినది. — —

౧ బలమునున్ను ఆరోగ్యమునన్నభివృద్ధిచేయవలెను. —

౨ ఉద్రేకకారణములను విడచుట.— — —

౩ పైని కలుగు వాపులనణచుట.— — —

భోజనమును క్రమపఱుటచేత నన్నియు చక్కనగును, సులభముగా జీర్ణమగు బలమిచ్చుతిండి, బీరు, పోర్టరూవైను, మొదలగునవి యివ్వనగును. శుభ్రత, సాగరస్నానము, కాకను పుట్టించే బట్టలు, సముద్రతీరవాసము తగునటుల గమనముకలిగి యుండవలెను. లఘువిరేచనకారులు, పులుపు విరుచుమందులు, రక్తగుణమును మార్చునట్టిన్ని దేహమునకు బలమిచ్చునట్టిన్ని యౌషధముల నివ్వనగును. ఇందు చేపచమురు విశేషవాతుక జేయుటకుమందులలో నొకటిగానున్నది, ముఖ్యమగుమందులు. — — — — —

క్షారకు, క్వైనను, అయొడీను, అయొడైడాఫ్‌పొటాసియమ్, యినుములో జేయబడిన మందులు, ప్లమ్మరుసుమాత్రలు సుగంధికషాయముతో శుష్కీరము మొదలగునవియైన్నవి, పూర్వకాలమందొక రాచవంశజుడీ బాధనొందినవారిని ముట్టినంతట నివారించెనని ఆంగ్లేయులలో నమ్మకం కలిగి దీనికి రాజరోగమని అర్థమిచ్చు నామమొసగిరి. నెం॥ ౪౧ ఇచ్చేది.

అమినోరియా. (Amenorrhoea)

ముట్లురాకుండుట లేక ఋతుహీనము. —

విధములు— రక్తమెక్కువగుటచే కలుగునది, పాండువచే కలుగునది. గుణములు—పాండువవలన కలుగునపుడు, ముఖముపాలిపోవర్ణము, నిస్పృహ, పనూత్రము వనిజేసినను అలియుట, గుండెదడ, నడుములోనొప్పి, ఊపిరియందు త్వరితము, బలహీనత, కొందరియందు స్వల్పజ్వరము కలిగియుండును. నేత్రములచుట్టు నల్లనిరంగు గలిగి, పాదములు పొంగి, నాడివేగము సూక్ష్మముపొంది, విరేచనబద్ధము కలిగుండును రక్తమెక్కువగుటచే కలుగు ఋతుహీనతయందు శ్వాసము పట్టుగానుదు ముఖము గావరించికొనియుండు, కర్ణములయందు ఘీంకారము,గుండెదడ, నిండైననాడి, రక్తము విస్తారముండునపుడుండు గుణములు కలిగియుండును.— — — — —

హేతువులు—సోమారితనము, మంచిభోజనము చేయకుండుట. చలవ- మస్సృపు- విషవాయువచేత కలుగు దేహబలహీనత- సీసము, రసము, పాషాణము, నిండాదిగా శరీరమునందు వ్యాపించుట, కొందరియందు సుఖజాడ్యములున్ను, ఈ వ్యాధిని పుట్టించుచున్నవి. — —

సాధ్యాసాధ్యము—త్వరగలో చికిత్స— జరుగు నెడలనున్ను విశేషముగా నీరసించ నపుడున్ను సాధ్యము.— — —

రక్తమెక్కువగుటచె గలుగురోగము యెంతమాత్రము హాని కలుగజేయదు. చాలాకాలమైన తరువాతనున్ను, బలము మిక్కిలి చెడినపుడసాధ్యము. — — — — —

చికిత్స— ౧ చెడిన రక్తమును బాగుచేయుట. — —

౨ ఋతుశ్రావము నభివృద్ధిజేయుట. — —

ఇనుముతో జేయబడిన మందులున్ను ఖనిజధృతులున్ను, సత్తువగు పత్యమున్ను, సముద్రస్నానము, స్వల్పముగా దేహాపాటు మొదలగు సాధనములచె పైనచెప్పిన కార్యములు జేయనగును. ఈ సాధనముల జేయుటచె దేహాబల మభివృద్ధిపొందినకొలది ముట్లుకానబడును. గర్భపాత్రము బాగుచేయుటకు ఖులాసాను కలుగచేయు వారిసహవాసమున్ను, సాధనముగానున్నది. కాకచేయు పైసాధనములుచె, గర్భపాత్రమునుబాగుచేయుటకు తలంచుట, హానికరముగానున్నది. నాదవాహులకు చివరనుండు అండములు, లేకుండుటచే నీలావతియగు వారలందు సాధనము-చేయుట నిష్ప్రయోజనము. ఈ వ్యాధియందు యితరరోగములు కలుగుట తరుచుగనుక అటుల గలిగియుండునపుడు వాటికననుగుణ్యమైన సాధనములు చేయనగును. ఈ రోగమందు జేయుసాధనములు, ముసాంబ్రమిశ్రమగు విరేచనమందులు యిచ్చినపిదవ.— వేడినీళ్ళు మలుగులుములుగునట్టి, తొట్టిలోబోసి ప్రతిరోజున కూర్చుండ నియోగించవలెను. దేహస్థితిని కనుక్కొని F నెం॥ ౧౨ ౧౩- ౧౦౭ యిచ్చేది. — —

డిస్మెనోరియా అనగాగంటునొప్పి, ఋతుశూల (Dysmenorrhoea)

గుణములు—నడుములోను, తొడలయందు నొప్పి కలిగియుండును. పాత్రికముపు వుండువటె నొప్పిగానుండుట, ఈ నొప్పి పోవుచుచుం

డును. ఉండుండి వచ్చుచుండును. వాంతి, విరోచనములు, తినుకు, మూత్రవిసర్జనయందు బాధయు, నాడి స్వాభావికముగా గాని, త్వరితముగాను, పూర్ణముగానుండును. శరీరము వేడిగాను చమటకలిగి నాలుకమలినముగాను తెల్లగానుండును. కొందరియందు శుభ్రముగానుండును. ఈగుణములు ఋతుస్రావముకు ముందున్ను, ఋతుస్రావముతోనున్ను, కలిగివుండి యీస్రావము తరుచుగా స్వల్పముగానుండును. కొందరియందు శరీరము నులుచుకొని పోవుచుండును. — — —

హేతువులు—విశేషముగా రక్తము కలిగియున్నట్టిన్ని, బహునాజూకుగానున్నట్టి స్త్రీలయందు మనస్సుకు భీతిగాని, విచారముగాని, సంతోషముగాని, అకస్మాత్తుగా కలుగుట, హిస్టీరియాయను రోగము, విరోచనబద్ధము,— — — — —

సాధ్యాసాధ్యము—సాధ్యము. — — —

తగిన సాధనము చేయుటచే త్వరగా నిమ్మళించినట్టి స్త్రీలయందు చాలాకాలము చికిత్స చేయవలెను.

చికిత్స— విశేష రక్తము శరీరమందున్నపుడు యోనికి జలగలు పట్టించి నడుముకు కప్పింగు వేయవలెను, గోరువెచ్చని నీళ్ళ స్నానము చేయించుటచే ఉపశమనము గలుగును. నల్లమందు ప్రత్యేకముగా గాని టార్టర్ మెటికు స్వల్ప మోతాములు మిశ్రమును చేసిగాని, తరుచుగానిచ్చేది. జీర్ణకోశమునందు, పేగులయందున్ను యేవిధమైన జబ్బు చేయకుండ జాగ్రత్తగానుండవలెను. దేహబలమును కాపాడుచుండవలెను. యోనిలో మీదిభాగము ముడుచుకొనియుండెనేని జాగ్రత్తగా (బూజీయను) కడ్డీలో పలికి రోజూ వుంచవలెను. ఇనపరకము, గంజాయరకము, గంధకపుష్పము కలిపి యిచ్చుటచే కొందరికి శాంతించుచున్నది. విరోచనబద్ధముండునపుడు విరోచన సాధనము జేయనగును. F నెం॥ ౨౬- ౭౮ యిచ్చేది. — —

మెనొరేజియా రక్తకుసుమ. (Menorrhagia)

ముట్టుయందు విశేష స్రావము కలుగుట. — —

ఇది విశేషరక్తము కలిగిన దేహమందున్ను, రక్తములో లోపము కలిగినవారి యందున్ను కలుగును. — — —

గుణములు—విశేష రక్తపూరితమైన స్త్రీలయందీరోగము పుట్టించినపుడు నడుములోనొప్పి, నిస్సత్తువ, తలనొప్పి, గాదరించి యుండు ముఖము, జ్వరము, బలమైననాడి కలిగియుండును. రక్తము లేమిగానుండువారలందు కలుగునపుడు నీరసగుణములు ముందుగా కానబడును. అనగా నడుములోనొప్పి, నిస్సత్తువ, మూర్ఛనొందుచుండుట, అలవాటైనపని చేయుటకశక్తి- ముఖము పాలిపోయి నాడి సూక్ష్మముగా నుండును.— —

హేతువులు—ఆధారహేతువు స్థూలదేహము, తరుచుగా బిడ్డలు కనుటచే గాని, కడుపుదించుకొనుటచే గాని, యోనిమీదుగానుండుకమలము వదులౌటవల్లనున్ను సత్తువగు పదార్థములు భోజనలేమిచె గలుగుబలహీనత, మనస్సునందు విచారము మొదలగునవి. — — —

ఉద్రేకములు— సురతమందు మితిలేక సంచరించుట, దుర్బలమగు శరీరము కలుగువారలందు చలవ, ఆవక మొదలగునవి రోగమునుద్రేకించును. కొన్ని రోగములందు విశేషఋతుస్రావము కలిగియుండును.

సాధ్యాసాధ్యము—రక్తపూరితము, రక్తబలము లేకుండుటచె కలుగునపుడు సాధ్యము.... ... ...

గర్భపాత్రము యొక్క యితరవ్యాధిచె కలుగునపుడున్ను మందిహారము లేని బలహీనులగు స్త్రీలయందు కలుగునపుడు కష్టసాధ్యము.

చికిత్స— గేలికేసిడ్- పటిక, ఎర్గాటు మొదలగునవి యివ్వనగును. స్రావము విస్తారముగానుండునపుడు యోని లోపలకున్ను, అపానముగుండానున్ను, చల్లని నీళ్ళు గాని, పటిక, మంచు, టానికాసిడ్డువగైరాలు కలిపిన నీరుగాని, పిచ్చికారీ జేయవలెను. స్పంజియనెడు సముద్రపుపాచిని అట్టినీళ్ళలో కలిపి యోనిబిలము నింపవలెను. రోగి వెల్లకితల ఘట్టిగానుండు తల్పమున పరుండవలెను. బట్టలు బహు తేలికగాను భోజనము చలవ జేయునదిగా వుండవలెను.... ... ...

రెండవ తరహాయందు సత్తువను గలుగ జేయు మందులు కసమందులు

తో కలిపిన్ని, కాక జేయు మందులున్ను, నిషా జేయునవి బీరు, వైను,మం చి భోజనము, మొదలగునవి ప్రథమమునుంచి యివ్వనగును. పైసాధనములు పైని చెప్పినరీతిగానే చేయనగును. F నెం॥ ౩-౭౬-౭౭ ఇచ్చేది.

లూకోరియా అనగా, తెల్లకుసుమ. (Leucorrhoea)

గుణములు—తెల్లగాగాని, పచ్చగాగాని, ఉండును. కఫమువలె వుండు శ్రావము యోని మార్గమున కలిగియుండును. ఈ శ్రావము కొన్ని ఔనుసులు మొదలుకొని రెండు పైంట్ల పరియంతముండును, అనగా గిద్దెడు మొదలు శేరు శేరున్నర వఱకుండును. ఇందువలన నీరసము, తొందర, ముఖము తిరుగుట, గుండెదడ, చెవులయందు ఝూంకారము. మూర్ఛనొందుట, విశేషవిచారము- శరీరమునందనేక చోట్లనొప్పికలిగియుండుట, అనేకవయవములు బాధనొందును. జీర్ణశక్తి తగ్గును. ఆకలి మందగించును. విరోచనబద్ధము, రక్తము సంపాదిగా చెలించును. శరీరం- నాలుక- పాలియుండును. శ్రావము పలచగాగాని. జిరుగుగానుండును.

హేతువులు—ఆధారహేతువు- నీరసముగానుండు స్త్రీలయందు తరుచు.— — — — —

ఉద్రేకములు—విరోచనబద్ధము, బలహీనులగు వారలందు అతిసంగమము తరుచుపిల్లలుకనుట.— — —

చికిత్స— ౧. దేహబలము నభివృద్ధిపొందించుట, ...

౨. ఉద్రేక కారణమును- తీసివేయుట...... ......

౩. శ్రావమును పోగొట్టుట. ... .

శరీర బలమభివృద్ధి కాగా కాగా శ్రావము తగ్గును. భోజనము క్రమపఱచి యిచ్చుటయందు విరోచనబద్ధము కాకుండా జాగ్రత్తగానుండవలెను సాధారణమైన గమనము చన్నీళ్ళస్నానము చెయించవలెను. ఇనుముతో జేయు మందులివ్వనగును. ఒణుకు కలిగియున్నపుడు నిషామందులివ్వనగును. ఆ నిషామందులుతో సత్తువను కలుగజేయు మందులు కలిపి యివ్వనగు నూ గాలి కేసిడ్లు- పటిక మొదలగు కసవవస్తువులున్ను- యోనిలోనిప్పను

పగు పొరను బాగుచేయుటకు కొపేబా, క్యూబబు, టర్పెంటైలు యివ్వనగును.— — — — — —

పైని వోకుచెక్క, కాచు, సింకోనా, మాఫలకాయలు, దానిమ్మవేరు చెక్కలకషాయమున్ను, పటిక, జింకు మొదలగునవి పిచ్చకారీ చేయనగును. లోపుకు నెం॥ ౬౨ ౬౫- ౭౦ యిచ్చేది. — —

డ్రకంక్యులస్. (Dracunculus.)

—*నారిపుండు.*—

గుణములు—తరుచుగా కాళ్ళయందు ముందు దురదకలిగి అటుపైని చిన్నపొక్కుకలిగి ఆ పొక్కుచుట్టు కురుపువలె వాచియుండి ఆపొక్కు బద్దలైయుండుండు రసము కారిన వెంటనే పురుగుపైకివచ్చును. ఈపురుగు సుమారు తొమ్మిదిపది అంగుళములు పొడవుండును. ఒకానొకప్పుడు విశేషపెద్దదిగా నుంటున్నది. పురుగు వొకవైపు మొనగానున్ను, రెండవ కొస నంకుశమువలె నుండును. కొసా మొదలు వొకదళసరిగాను సన్నముగానుండును.— — — — —

హేతువులు—కాక దేశములయందు నివాసము. — —

ఉద్రేకము—అశుభ్రనీటనుండి పురుగుయొక్క గుడ్లు శరీరమందు ప్రవేశించుట.— — — — — —

చికిత్స—నొప్పిని శాంతింపజేయు సాధనములున్ను. పోల్టీసులున్ను, వేయనగును, పురుగు కనబడు వెంటనే దానిపట్టుకుని గుడ్డకుగాని, కలమునకుగాని, స్టికింగు పలాస్త్రికిగాని, చుట్టివేసి చీముహెచ్చుకొఱకు పైని పిండి వుడకబెట్టి కట్టుచుండవలెను. ఉదయసాయంత్రములందు కొంచముకొంచము పురుగునులాగి చుట్టివేయుచుండవలయును. ఘట్టిగా లాగినేని తెగిపోవును—గనుక బహుజాగ్రత్తగానుండవలెను. పురుగు తెగిపోయిన యెడల విశేషచీము పట్టుట కుళ్ళుట నొప్పి అధికమగుట కలుగును కొందరు సాధకులు పురుగును జూచిన వెంటనే యావత్తుపురుగు నొక్కసారియములాగివేయుటకు తగినంత నేర్పు కలవారుగానున్నారు. —

చర్మరోగములు (Skin diseases)

ఈ రోగములనేక విధములుగా విభజింపబడియున్న విందుతరుచుగా కలుగునవి. దద్దురులు, పొక్కులు, బొబ్బెములు, పెచ్చులు, చీము పొక్కులు, కణుతులు, మొదలగునవి. — — — — —

౧. దద్దురు. —* ఇది నాలుగు విధములు. *—

౧. ఉబ్బుసర్పి... (Erysipelas.) ౨ అడ్డపుట్టి. (Scarlet Feavre.)
౩. వేపపుళ్ళు. .. (Measles.) .. ౪. చలితము. (Urticaria.) ఇదివఱకు మొదటిమూడు తెలియచేయబడి యున్నవి... ... ...

—(*) చలితము. (Urticaria,) (*) —

కందిరీగలు కుట్టుటచే కలుగుదద్దురువలె రూపమునకు బాధకున్న సమానమైన విశేషదురద గలిగియుండును. ఈ దద్దురు అకస్మాత్తుగా కలుగును నిముషములలోగాని, ఘంటలలోగాని, పోయి మరొకభాగమందు కానబడుచుండును కొరడాతో కొట్టినట్టువలె వొకానొకపుడు కానబడును. ఈ దద్దురు గట్టిగానుండి యేవిధమైన ద్రవము లేకుండును కొందరిలో రెండుమూడు రోజులలో మఱికొందరియందు నెలలోనున్ను నివారణగును. ఒకానొకరియందు మధ్యమధ్య నెప్పుదిగలిగి తిరుగా కానబడుచుండును. రాత్రిభాగను ద్రేకించుచుండును. స్వల్పజ్వరము కలిగియుండును. నివారణగునపుడు చర్మపు పొఱ రాలిపోవును — — —

హేతువులు — దూలగొండాకును ముట్టుటచేతగాని, గుల్లగలజంతువులు, పుచ్చకాయలు, తేనె, చిరకా, పుట్టకొక్కు, కూరగాయలు తినుటచేతనున్న, వెలేరియను, టర్పెంటయిలు, కోపెబా మొదలగు నవుషధములను, కొన్నిఫలములు నీ రోగమును వృద్ధింపజేయును. — —

చికిత్స — భోజనమునందు క్రమములేక కలుగునేని వాంతికిచ్చి అటుపైని స్వల్పవిరోచన సాధనమును చేయనగును. తరుణముగానపుడు, వేడినీళ్ళు, గంధకము మొదలగువాటితో స్నానము చేయనగును. స్వల్ప విరోచన సాధనములు రక్తమును క్రమపర్చుమందులు. విశేషయిబ్బందగు వారలకు పాషాణద్రావకము, ౫ లేక ౬ చుక్కలు రోజుకు యివ్వన

గును. శీసపు నీటిచేతగాని, సైనెడ్ పొటాసియమ్ నీరుతోగాని, వేడినీళ్ళస్నానముచేతగాని, మంటనివారణగును. సజ్జకా ౨ వంతులు నీళ్ళు ౧ వంతు కలిపి పైని అద్దితే తత్క్షణము నివారణగును నెం॥ ౩౧ వాడేది.

౧౧. పొక్కులు

౧ చిన్నమ్మవారు. (Chicken pox) ఇదివఱలో తెలియచేయబడెను
౨ విసర్పి. (Eczema.)
౩ సర్పి. (Herpes.)
౪ గజ్జి. (Itch.)

—*(విసర్పి)*—

౨ ఎక్జీమా — చిన్నతెల్లనిపొక్కులు గుంపుగుంపులుగాకలిగి ఆభాగము కలిగినచో చర్మమెరుపగును మంటకలిగివుండి మూడునాల్గు దినములలో పొక్కులు చితికి పలచని, పచ్చని, పెచ్చులు కట్టి, ౮ ౧౦ రోజులలో రాలిపోయి కొత్తపొక్కులు ఆచుట్టుప్రక్క పుట్టుచుండును. ఈభాగము రెండు మూడు మాసములు బాధించును. గజ్జియందు దురద దీనియందు మంట కలిగియుండును. — — — —

హేతువులు — ఆధారహేతువు బలహీనత. — —

ఉద్రేకములు — విశేషకాక, పొక్కుమందులు వేయుట, రసప్రయోగము, — — — — —

చికిత్స — స్వల్పముగా విరోచనసాధనములు క్షారజన్యతులు, చలవచేయు దాహములు, మంచిభోజనము, లోపలికివ్వవలెను వేడినీళ్ళస్నానము. నీళ్ళలో గంజిపిండి పొక్కులపైని వేయుట. తవుడు కట్లుగాని, ఉర్లగెడ్డ పోల్టీసుగాని, పైనికట్టుట సాధనములు దురద, మంట, విశేషముగానున్నపుడు నల్లమందు కాయల కషాయముతో కాపుటచేతనున్ను. ఓన్సు నీళ్ళకు ౨ గ్రేనుల సైనెడు పొటాషు కలిపి ఎక్కించుట చేతనున్ను నివారణగుచున్నది. జింకు, సీసమున్నము, పైని వాడుక చేయవలెను. దీర్ఘజాడ్యమందు పాషాణము లోపలకున్ను, గంధకపు స్నానములు పైకిన్ని, వాడుక చేయనగును. నెం॥ ౯౮-౯౬-౯౯ పైని రాసేది. — —

సర్పి. (Herpes.)

౩ సర్పి—పొక్కులు గుంపుగుంపులుగా పుట్టును. విసర్పిలోకం టె చిన్నగుంపులుండును. గుంపేకమైన తరువాత పొక్కులు చితికిపచ్చని చీముకారి రోగితత్వమునుపట్టి స్వల్పకాలములోగాని దీర్ఘకాలములోగా ని, కురుపైనచర్మమును పెచ్చులుగట్టి మానిపోవును. తరుచు ౧౫ రోజుల లోపోవును. — — — — —

నిధానించుట— పింపిగస్ అనువాటినుంచి విశేషముగా గుంపు లందు పొక్కులుండుట చిన్నపొక్కులగుటచే కనుకొనవలెను. —

చికిత్స— సూక్ష్మముగా విరోచనమగుమందులుతో అంటుమెత్తిక లిపివ్వవలెను. చమటనుపుట్టించుమందు లివ్వవలెను. — —

పొక్కులు పచ్చికేసినపుడు చితిపివేసి పైని మెత్తదనమును కలుగ జేసే పోల్టీసులుగాని మానుపలాస్త్రీగాని వేయుటచే మానును.

నెం॥ ౯౭ వాడేది. — — — —

గజ్జి (Itch.)

ఇది తరుచుగా కలుగుచున్నది ప్రతివారికిని దీనిగుణములు తెలి సియున్నవి.— — — — — —

హేతువులు— ఆదారహేతువు— యవ్వనము, అశుభ్రిము, ఉ ద్రేకము గజ్జిపురుగులు ముట్టుకొనుటచే సంభవించుచున్నది. గజ్జి మొన్న కు ముఖమున కానబడదు. — — —

చికిత్స— గంధకము, లోపలకు వెలపలకుకూడా వాడుకొనన గును. గజ్జిపట్టినస్థళము బహు నిర్మలముగా నుంచవలెను. కార్బోలికు చ మురు గంధకపు పలాస్త్రీ అయిడోఫారంపలాస్త్రీ రోజూ కడిగి పూయు వలెను. నెం॥ ౯౮ వాడేది. — — —

111 పెద్దపొక్కులుగలవి.

(Pemphigus) 1 పెంఫిగస్. (Rupia) 2 రుపియా.

నీటిసర్పి. Pemphigus.

౧ పెంఫిగస్- చిన్నవాళ్ళయందు కలుగుచున్నది. పొక్కులు పు ట్టుటకు పూర్వము స్వల్పముగాగాని అధికముగాగాని జ్వరముండును. పొక్కులు ప్రథమతా యెఱ్ఱగానుండి తరువాత పులినీటితో నింపబడి పె ద్ద బొబ్బలౌను. బొబ్బలౌనపుడు కారునీళ్ళు పచ్చవాకుగానుండును. అటుపిమ్మట క్రమముగా మానిపోవును. లేనియడల పొక్కులు ముడుచుకొని పోయి యెండిపోవును,— — — — —

హేతువులు—శరీరము మంచిదికానివారలయందు భోజనము క్రమము లే కుండుట, నివసించుగృహమున గాలిబాగా ప్రవహించకుండుట. (స్పర్శ)

చికిత్స—మంచి భోజనము,స్వల్ప విరోచన సాధనములు,తత్వ ను మార్చే మందులు, ఉప్పులు, లోపలకివ్వనగును. శరీరమును మెత్తబెట్టు నట్టి పోల్టీసులు, పలాస్త్రులు వేయనగును. నెం॥ ౯౯ వేసేది. — —

రుపియా. (Rupia.)

౨. రుపియా—పైని చెప్పిన రోగమువలెనె కానబడి పొక్కులు మానిపోవుటకు బదులుగా బాధనొందించు కురుపులౌను. ఇందు రుపియా ప్రోమి నెప్పని సుఖసంబంధ జాఢ్యములవలని కలుగుచున్నది. ఇందు మూడు క్రింద మాడచొప్పున ౭ లేక ౧౦ పొరలుకలిగియుండెడు పెచ్చులు కురు పుమీదను కలిగి సముద్రపు నత్తగుల్ల తీరునుండును. ఇది శ్రమసాధ్యము.

నిధానించుట- దీనియందుండు పెచ్చులచేత నిది గ్రహించనగును.——

చికిత్స—మంచి హారము, సత్తువ నిచ్చుమందులు, రక్తమును శు భ్రిముచేసే మందులు. నీలాంజనము, పాషాణము, వెండివలనజేయు మం దులు, వేడినీళ్ళ స్నానము మొదలగునవి సాధనములు. నెం॥ ౧౦౦ వాడేది

IV చీము పొక్కులు కలవి.

౧ గోస్ఫోటకము (Cow pox) ముందుటీకాతో తెలియచేయనగును.

౨ మశూచకము (Small pox) తెలియచేయబడెను.— — —

౩ గజసర్పి, (Ecthyma) — — — —

౪ పిల్లల సర్పి. (Impetigo) — — —

౫ వ్యాపక సర్పి. (Porigo) — — — —

౩. ఎక్తిమా—ప్రథమత చిన్నచిన్న మచ్చలుగాపుట్టి క్రమమున-చీముగలపొక్కులై చీము పట్టినవెంటనే మధ్య మొనదేరి బద్దలై వారము లోమానును. బలహీనులందు త్వరగా నివారణలోకి రాని కురుపులగును. సున్నపు పనివాళ్ళు తరుచుగా దీనిచే బాధనొందెదరు. సున్నము మొదలగు కాకవస్తువులు శరీరమున కంటుటచె కలుగుచున్నది.— — —

చికిత్స—మెత్తపెట్టినట్టిన్ని స్వల్పము కాకచేయు మందులు పైని వాడుకచేయువలెను. సూక్ష్మముగా విరోచనము చేయునట్టిన్ని, మందులున్ను రక్తమును శుభ్రము చేయునట్టి మందులున్ను, మంచి భోజనము గోరువెచ్చని నీళ్ళస్నానము, దేహమును శుభ్రముగానుంచుట, దేహ బలమెచ్చించుట, ముఖ్యము. F నెం॥ ౧౧ యిచ్చేది.— — —

౪. (ఇంపెటీగో.)—విస్తారముగాగాని, కొంచముగాగాని, దేహమందంతట చిన్నచీము పొక్కుల గుంపులు కలిగియుండును. ఇందొక విధము తలను పుట్టును. పొక్కులు ౪-౬-౮. రోజులలో బద్దలై కఠినమైన-పెచ్చుకట్టి దానిక్రింద కురుపు చాలావారములుగాని, మాసములుగానుండును. ఇందుకాక విశేషమురద గలిగుండును. — — —

చికిత్స—పైని చెప్పిన రోగమువలెనే ఖనిజధృతులు, శరీరమునకు బలము చేయు మందులున్ను, పాషాణమున్ను, వాడుక జేయబడును.

F నెం॥ ౧౧౪౯ వాడేది. — — — —

౫. (పొరిగో.)—సిరస్సు మీద కలుగునపుడు టీనియా కేపిటస్ యని వాడుకొనియెదరు. పచ్చనైనట్టిన్ని, యెండిపోయినట్టిన్ని, చిన్నవైనట్టి పెచ్చులు కలిగియుండును. ఈ పెచ్చుమధ్యను వెంట్రుక కుదురుకలిగుండును ఇదొక విధము తామరగా వాడుకొందురు. — — —

చికిత్స—వెంట్రుకలు ర కత్తిరించవలెను, విశేషతీవ్రమైన రోగమందు వెంట్రుకలూడతీసి వేయవలెను. అటుపైని ౩౦ గ్రేనులవెండి క్షారము ఒక ఔన్సు నీళ్లలో కలిపి పైని పూయవలెను.—గంధము, అయొడీను రెండు మిశ్రమమైన పలాస్త్రియు, పోల్టీసులు వాడుక చేయనగును. సత్తువనిచ్చునట్టిన్ని రక్తమును శుభ్రము చేయునట్టి మందులున్ను, మంచి ఆహారము నివ్వనగును. ఈ బాధ చాలాకాలము శ్రమను కలుగజేయుచుండును.—

—* (V. బొటిములు వలెనుండునవి.) *—

1 లిచెన్.... ... 2 ప్రూరైగో.

౧ లిచెన్.—ఇదిముఖ్యముగా పసిపిల్లలయందు కలుగుచున్నది. ఘట్టివైనట్టిన్ని మొనగలిగినట్టి చిన్న బొటిములు కలిగి విస్తారము దురదగానుండును. చికిత్స—నెం॥ ౯౯ వాడేది.

(ప్రూరైగో.) ఇదియును చిన్నబొటిములు కలిగుండి విశేషమురదగలిగుండును. శరీరముయొక్క మీదభాగమునన్ను. ఉత్పత్తవయవముల పైనిన్ని కలుగుచున్నది. ఇది శుభ్రమున్నుంచిన్ని మంచితిండి లేకుండుటచేతనున్ను కలుగుచున్నది........

చికిత్స—ఈ రెండు విధములకు సూక్ష్మముగా విరోచనములు చేయు మందులు, నీలాంజనముతో చేయుమందులున్ను, వేడినీళ్ళస్నానము, సత్తువనిచ్చు మందులు, మంచిభోజన పదార్థములివ్వనగును.— ... ...

—*) VI. పెచ్చులు కలవి. (*—

పైత్యపు కుష్టులు.

౧. పెచ్చులు కట్టుకుష్టులు. (Sguama) ౨. సోరియాసిస్. (Psoriasis)

౩. చొండు. (Pityriasis) ౪. చాపపొల్లువలె నుండుకుష్టు. Ichthyosis

—* (౧ పెచ్చులు కట్టుకుష్టు.) *—

చెర్మకుక్ష్మతలందిది విశేషనిబ్బంది జేయునదిన్ని. చాలాకాలముండునదిన్ని. ఎఱ్ఱనైనట్టి గుండ్రని పెచ్చులు పరిమాణ భేదముగలిగుండును. శరీరమందెక్కడనైనను, కలిగి క్రమముగా పెద్దలై కల్సుకొనిపోవును. కొంత

కాలమునకు పిమ్మట పెచ్చురాలి అంతకు [..]డు దళసరగు పెచ్చులుపుట్టును ఇందునొప్పిగాని, దురదగాని, కలిగుండదు.... ... ...

హేతువులు— గంధకపుపొగ, సముద్రపు నీటస్నానము, తారుపలాస్త్రీ, గంధకపుపలాస్త్రీ, మొదలగునవి. లోపలికి, అయిడీను, పాషాణము, కంతారిడిస్, అనుపొక్కుటీగవలన చేయబడుమందు లివ్వనగును.

భోజనమును క్రమపర్చి అశుభ్రతను పోగొట్టి కొన్ని లేపులు పూయుటచే రోగమును శాంతిపొందించనగును. నివారణకు చాలాకాలము పట్టును. చాలామందియందు శాంతికలుగుటేగాని, నివారణకలుగదు. . . .

౨. సోరియాసిస్. (Psoriasis)

ఇందు చర్మము పెచ్చులుగట్టి బీటలుదేరియుండును. శరీరమందంతట నుండదు విశేషదురద గలిగుండును. పైని చెప్పినదానినుంచి మచ్చలుగుండ్రిగా నుండకపోవుటనుంచిన్ని. మధ్యను పల్లముగా నుండకపోవుటనుంచిన్ని, కనుక్కొననగును.... ... ...

హేతువులు— వంశానుక్రమముగా వచ్చునదిన్ని, కౌమారులయందున్ను, రాజరోగతత్వము కలవారియందున్ను. ... ...

ఉద్రేకములు—విశేషముగా తాగుట, మంచిహారలేమి యిది అంటువ్యాధికాదు.... ... ... — — —

చికిత్స— రక్తశుభ్రమును చేయుమందులున్ను మంచితిండి, తారుపలాస్త్రీ, పాషాణము, రసము, అయిడీను. (డనోవన్సుసొల్యూషను.) మొదలగునవి యివ్వనగును. నెం॥ ౪౮ యివ్వవలెను. — — — —

3. చొండు, పిటిరియాసిస్. (Pityriasis)

దురదకలిగి చిన్నచిన్న తెల్లని పెచ్చులు విస్తారము కలిగుండి తరుచుగా సిరస్సున కలుగును. ఈ పెచ్చులు రాలిపోయినవెంటనే కొత్త పెచ్చులు పుట్టును- ఈ వ్యాధి మాసములకొలదుండినను సులభముగా సాధ్యము కాదు. — — — — — — — — — — — —

హేతువులు—ఆధారహేతువు- నీరసము, వయస్సు, ఆడవాళ్ళు.

ఉద్రేకములు— చర్మము మెరుపుగలుగుట,— — —

చికిత్స— శుభ్రత, రక్తమును శుభ్రిముచేయు మందులు, బలమిచ్చు మందులు, పులుపు విరియునట్టి మందులతోగాని, సీసపుమందులతోగాని, కలిపిననీళ్ళున్ను, జింకుపలాస్త్రీ మొదలగునవిన్ని మీద లేపు చేయనగును. —

పొలుసు కారే పైత్యకుష్టు. ఇక్తియాసిస్. (Ichthyosis.)

చిన్నవైనట్టి, ఘట్టిగానుండునట్టి, గోధుమరంగుకల పెచ్చులొకదాని నొకటి, కప్పకొని చాపపొలుసువలె పుట్టును. నొప్పిగాని, దురదగాని, కలిగుండదు. దేహములో యే దుర్గుణములు కలిగుండవు ఈ రోగులందు దుర్వాసనకలిగుండును, వంశానుక్రమమున కలుగును. — —

చికిత్స—పాషాణము ఐడీను, బలము కలుగుచేయునట్టి, రక్తమును సుభ్రిపరుచునట్టి మందులు లోపలకు నివ్వనగును. పైకిశుభ్రత, గంధకము, ఐడీనులయొక్క ఆవిరివాడుక చేయనగును. — —

—*) VII కణుతులు కలవి. (*—

ఇందు మూడు వ్యాధులు గలవు వీటియందు ప్రధానమగునదిన్ని, తరుచుగా కలుగనదిన్ని, కణుతులు. బూరకాలు.— — —

కణుతులగల బూరకాలు (Elephant Leg.)

ముందు దద్దురులవలె కలిగి అటుమీద కణుతులు పుట్టును. ఈకణుతులు ప్రథమము మెత్తగానుండి క్రమముగా ఘట్టిపడి కురుపులగును. వీటి పరిమాణము భేదించియుండును. ఈ కురుపులు నల్లని పెచ్చులుకలిగి వాటి క్రింద నుంచ సహ్యకరమగు చీము సర్వదా కారుచుండును. రక్తమందుండు పైబీరినుయను ఘట్టిపదార్థము కురుపుచుట్టుండవయవభాగమందు కలిగి అందుచే వాపు కలిగుండును. ఇదే యేనుగుకాలువలె నుండును. కొంతకాలమునకు పిదప జ్వరము కలిగి విశేష ఆయాసమును కలుగజేయును. అనేకమందిలో నొప్పికొంచముగానుండును. కొందరి విశేషనొప్పిసర్వ

దా మొదటినుండి కలుగును. —— —— —— ——

హేతువులు—తద్ధార హేతువు. రాజరోగతత్వము వంశమందు కలిగి యుండుట.—— —— —— —— ——

ఉద్రేకము— కొచ్చిన్ దేశము మొదలగు కొన్ని దేశములందు ప్రాబల్యముగా నున్నది. ఈ వ్యాధినివారణ చేయు ఒకశక్యముశ్వర లో సాధనము జరిగించు నెడల విశేష యిబ్బంది కలగజేయకుండ చేయనగును.—— —— —— —— —— ——

చికిత్స— పైని నల్లమందు కాయుల కషాయముతో కాపేది.

F ఐరన్, టించెరు, ఐరను. రా సేది.— లోపుకు నెం॥ రాం ఇచ్చేది.

కాక చేయు లేపులు, పాషాణము, పొటాకీగమందులు, బలము కలుగజేయు మందులును లోపలకివ్వనగును. దేశమును మార్చుటావశ్యకము.

సూతికా రోగములు.

గర్భసూతిక, ప్యూర్పిరల్ పెరిటినైటిస్.

Peurperal Peritonitis.

గర్భపాత్రము కప్పువపొరయందు పచ్చి కలిగి అక్కడనుండి పొరంతట వ్యాపించుచున్నది. —— —— —— ——

గుణములు—కడుపు నొప్పిగాని నాడియందు హెచ్చుతగ్గు గాని, ప్రథమము గలుగును. సాధారణముగా ప్రసవము కావేగమే నాడిమందముగా నుండుటకు బదులుగా విశేషత్వరగా కొందరిలో కొట్టుచున్నది. పచ్చి కలిగిన తరువాత శరీరము వేడిమి యెక్కుట, విదాహము, ముఖము గాదరించియుండుట, నాడి, ఊపిరి వేగము క్రమమున కలుగును, తనుకాక త్వరగా తక్కువగును. ఈ గుణములు కలిగిన పిదప. ఓకరింపు, వాంతి, తలనొప్పి, గర్భపాత్రము నొప్పిగానుండుట కలుగును. పొత్తికడుపునగాని, ప్రక్కనుగాని, నొప్పికలిగి గర్భమంతటా వ్యాపించును. ఈ నొప్పి స్వల్పముగాగా నధికముగాగా నుండి తెగకుండా గాని, అప్పుడప్పుడు గాని కలిగియుండును. రోగమభివృద్ధిపొందిన కొలది అనాయము కాలము తరువాత కలుగునొప్పి అధికముగా వచ్చుచుండును క్రమముగా గర్భముమీద వ్రేలుమోపుటగాని బట్టబరువుగాని, రోగి వోర్వలేకుం

డును. ఈ రోగములో శ్రావమెప్పటివలె నుండినను; కొందరియందు తక్కువగుటయు కొందరియందు బొత్తిగాలేకుండుటయు కలుగును. కొందరియందు పాలు తక్కువగుటగాని, లేకుండుటగాని, కలుగును. కొందరు తమ పిల్లలకు పాలివ్వకుందురు. నాడి, ౧౧౦ మొదలు ౧౪౦ దెబ్బలా కమినిటున కొట్టుచుండును. అంత్యకాలమందు, ౧౬౦ కలిగియుండును. నాలుక తెల్లగానుండును, కొందరియందు పొడార్చుకొనిపోవును. హాని చేయునపుడు విదాహమధికమగును. శరీరము చల్లబడును. విరోచనములు- కొందరియందు కలుగును. అంతమగునపుడు నల్లనిరంగు గలిగి దుర్వాసన కలిగియుండును. మూత్రము మురికిగాను, విశేష రంగుగాను, కొంచముగానుండును. తనుకాక, ౧౦౪ మొదలు ౧౦౬ వఱకుండును. ——

చికిత్స—నాడి ధృఢముగాను నుండెనేని, ౨౦ అవున్సుల రక్తము చేతినుంచి తీయనగును. రక్తము తీయుటకసాధ్యమగునపుడు, ౬౦ జలగలు గర్భమున పట్టించవలెను. అటుపైని కడుపుకాది తవుడుడికించి కట్టవలెను. కాపడము కట్లు ఘడియఘడియకు మార్చవలెను. రసము నల్లమందును కలిపి నోరుపట్టువఱకుగాని, రోగము తగ్గువఱకుగాని, విరోచనములు పట్టువఱకుగాని, ఇవ్వనగును ఓకరింపు, వాంతి లేకుండినేని టార్టరెమిటిక్కు యివ్వనగును. విరోచనములు కలుగునపుడు రసమును విడిచివోక్కనల్లమందే యివ్వనగును. రసతైలము పైకి రాయించుట మంచిది, విరోచన బద్ధము కలుగునపుడు తెల్లాముదము, టర్పెంటాయిలు, అపానము వెంబడి పిచ్చకారీ చేయనగును విరోచనమునకు మందులు ప్రయోగించునపుడు, హైడ్రాసియాంమిగాని, డోవర్సు పౌడరుగాని, కలిపివ్వనగును, విరోచనములగుచుండి, ఓకరింపు, వాంతియు, సోడా యాసిడ్డుతో కొంచము నల్లమందరఖు కలిపిచ్చుటచెగాని, సబ్ కార్బొనేటు పొటాషు, పెప్పరుమెంటు నీళ్ళతో నిచ్చుటచెగాని, కుమరును. గర్భమంతట పొక్కువలాస్త్రి వేసి పొక్కినతరువాత రస పలాస్త్రీ పూయుచుండుటచె మందిగుణమిచ్చుచున్నది,—— —— —— —— ——

(II) సూతికా కమలమేహము.

పూర్యర్పిర్గ హిస్టిరైటిస్, (Hysteritis.)

గర్భపాత్రము నందు కలిగెడి ఇంప్లమేషను గానున్నది.

గుణములు॥ మూడవనాడుగాని, నాల్గవనాడుగాని, కంపముకలిగి దేహతాక, విదాహము, తలనొప్పి కలుగును. నాడి, ౧౦౦ మొదలు ౧౧౦ దెబ్బలు మినిటుయందు కొట్టుచుండును. నాలుక పొడిగాను దోషముకలిగి వుండును. ముఖము ఆశగలిగి, ముడుచుకొని, బాధ తెలుపుచు కేయుచుండును. గాభరా, పొత్తికడుపులో నొప్పి తణిఖీచేయగా గర్భపాత్రము పెద్దదైనట్టున్న ఘట్టిగాను పచ్చిగానుండునటుల కనుకొనబడును. ప్రథమము గర్భము మెత్తగానుండును. క్రమమున బిగియబట్టి పొంగును, స్రావమున్ను, పాలున్ను, తక్కువగుటగా నణగిపోవుటగాని, కలుగును స్రావము కొందరియందు దుర్గంధము కొట్టును. ఘుడియఘుడియకు మూత్రమగుటచె విశేషస్రావము నొందింపజేయుచున్నది. ఇందుకేత మూత్రము నిలచిపోవుటయు కలదు. ఈ వ్యాధి నివారణలోగాని, గర్భపాత్రయందు కురుపును పుట్టించుటలోగాని, గర్భపాత్రను మెత్తబెట్టుటలోగాని, క్లించుటలోగా నంత్యమగుచున్నది. — — —

నిధానించుట— పెరిటినైటిస్‌తో కలసియుండునపుడు గ్రహించుటసాధ్యము, గర్భపాత్రము ప్రత్యేకము బాధనొందునపుడు బహుసులక్షముగా కనుకొననగును. — — — —

సాధ్యాసాధ్యము— రోగబలము విశేషముగా లేనపుడు అనేకమంది నివారణను సులభముగా నొందుదురు. గర్భపాత్రమందలి నొప్పి తగ్గుట, నాడివేగము తగ్గుట, నాలుక శుభ్రముగానుండుట, విరోచనములుగాని, విరోచనబద్ధముగాని, లేకుండుట, ఆకలికలుగుట, శ్రీవమెప్పటివలెనుండుట, పాలుతగ్గకుండుట, మంచిగుణములుగా నెంచబడును. ఈ వ్యాధొకరినుంచి మరొకరికి, వ్యాపించుచున్నది. విశేష తీవ్రమైనపుడు సన్నిపాతలక్షములు కలిగిప్రాణము నపాయము నొందించును. ఇతరదుర్గుణములు దీనిలో కలిగియుండుట దుర్గుణము. — — —

చికిత్స—జలగలను పొత్తికడుపు మీదనంటించిన తరువాత కాపడమిచ్చి తవుడు వుడికించి కట్టనగును. నల్లమందు కేలుమెలుకలిపి యిచ్చుటచె మృతికలుగనివ్వక నిమ్మళించును. విరోచనములు కలుగునపుడు కేలుమెలు వదిలి ప్రత్యేకము నల్లమందిచ్చి గర్భమున రసపలా స్త్రీ రాయనగును. తీవ్రగుణములు తగ్గగానే కడుపునకు పొక్కుపలా స్త్రీ వేసి దూది వేసి కట్టవలెను. సులభముగా విరోచన మగుటకు విరోచనబద్ధముండునపుడు-యివ్వనగును. విశేష విరోచనము రాయనేని దుర్గుణములు కలుగును. రోగము వ్యాపకరూపమునొందునపుడు బారకు, వైను, మొదలగునవివ్వనగును.

నాదవాహులందు కలిగెడి ఇంప్లమేషను... ... ...

గుణములు—తీవ్రముగానుండ పెరిటోనైటిస్ లక్షణములవలెనుండును. నొప్పికొంచముగానుండును. పొత్తికడుపు పక్కనునొప్పిపుట్టి గజ్జలకున్ను, తొడలకున్ను, వ్యాపించుచున్నది, పరీక్షించుటచే వాపున్ను ఘట్టిన్ని పచ్చిగానుండుటయును, నొప్పిగల స్థలముండును. ఈభాగమున వాయించు నెడల గర్భమువాయించుటచే కలుగుధ్వనికి విరుద్ధమైన దుబ్బుమనియెడు నొకధ్వని కలుగును. యోనిమార్గమున తణిఖీ చేయుటచే రోగముండు స్థానము గ్రహించనగును. యోనివేడిమిగాను నొప్పిగానుండి ఏభాగమున రోగముండునో ఆభాగమున నిండుగానుండును.... ...

ఈ వ్యాధి కుమపు, విదాహము, తలనొప్పి, చపలనాడి మొదలగు పెరిటినైటిస్ గుణములు, కలిగియుండుటచె వాటిని తెలియచేయ నవశ్యముకాదు. రోగము తీవ్రముగా నుండునెడల రోగివిశేషబడలిక నొందిమృతినొందును. నాదవాహులందును వాటి యండములయందును చీముకలుగుటయు కలదు... ... ...

చికిత్స—జలగను నొప్పియుండు స్థానమున పట్టించనగును. అగత్యమగునెడల రెండవ పర్యాయమును పట్టించనగును. అటుపైని కాపడములు వగైరా సాధనములుజేసి కేలుమెలు, నల్లమందు యిచ్చి వేడినీళ్ళలో నడుములు, మునుగు వఱకు స్త్రీని కూర్చుండ నియోగించనగును. చీము పట్టనయడల దానికి తగిన సాధనము జేయవలెను. ... ...

సూతికా జ్వరము.

మెలిగినంటు ప్ర్యూప్పరల్ ఫివర్.(Puerperal Fever.)

——‡) Septicemia. (‡——

ఈ రోగము వ్యాపకము నొందునపుడు తప్ప తరుచుగా కలుగదు, ప్రసవము కాకుండనపుడును. కలుగునుగాని, ప్రసవమైన రెండవనాటిరాత్రిగాని, మూడవనాటి వుదయమునగాని, రోగము గలుగుచున్నది. ఆలశ్యముగాకుండా కలుగుచున్నది. శరీరము కుదుపు. చీముడు పాకినట్లుండుట. చలి నాడి, ౧౨౦ మొదలు ౧౪౦ గా నుండి బహు నీరసముగాను, అణచితే, అణవబడునట్టిదిగా వుండును.—దేహము కాక ౧౦౪ మొదలు—౧౦౭ వఱకు హెచ్చును విరోచనములు, వాంతి యుండును. దీనియందు వరాకు కలిగినపుడు పగలు సాధారణముగా వుండును. .. ..

చాలామంది రోగులు ప్రథమము గర్భాములోనున్ను, పేగులలో నున్ను, గర్భపాత్రము యందున, నొప్పిని తెలియజేయుచుందురు. రోగము హెచ్చినకొద్ది దుర్గుణములు గలుగుచుండును. తనుకాక తగ్గను- శరీరము పాలిపోయి కళాహీనమై యుండును. నేత్రములచుట్టు నీలివర్ణముగల జీరలుండును. నాడి, చురుకుగాను సూక్ష్మముగానుండ కడపటిదశయందు మధ్యమధ్య దెబ్బలు కొట్టక వూరకుండును.—శ్వాసము త్వరగానుండును. తరుచుగా నిట్టూర్పులు గలిగియుండును. నాలుక తెల్లగాగాని పచ్చగాగాని దోషము కలిగియుండును. నాలుక వొణుకు పంటిచే గంట్లుబడియుండును. ఓకరింపును, వాంతియు నెక్కువగాని, తక్కువగానను, తరుచుగా అసహ్యమగు తేనుపులు కలుగుచుండును. గర్భాము విశేష బిగించబడియుండి సర్వదాగాని, అప్పుడపుడు గాని, నొప్పి పొడుచుచు విశేషవేడిమి గలిగి అంతటా పచ్చిపుండువలె నుండును. విశ్రాంతి లేకుండ, గాభరానుండి, మతిక్రమమునచెడి నింపాదిగాగాని, త్వరగాగాని మృతినొందును, గాభరా కలిగినపిదప వూపిరి తిరుగక ముఖము నల్లబడి మృతిబొందుటయు గలదు.— — — —

సాధ్యాసాధ్యము —నాడియందు విశేష వేగము బలహీనమున్ను, శ్వాసమున్ను, పాలుతగ్గుట, శాంతమయిన మగ్యాసన యొగవూపిరి, కడుపునొప్పు విరోచనములు, లోతుగ చో యిక యిఖ యి, మొదలగునవి మర్గుణములు, నాడి నింపాదిగానుండుట, కడుపు యందు పొంగు తక్కువుగానుండుట, శ్వాసము స్వాభావికముగా నుండుట, శరీరము, తడిగా నుండుట, పాలు కలిగుండుట, మంచి గుణములు నాడియందు వేగము తగ్గితేనే తప్పయితర గుణములను చూచి సంతోషించవలదు. — —

చికిత్స—రోగము కలిగిన వది రెండు ఘంటలలోగానే గట్టిసాధనము జరిగించవలెను. టించరుఐడను కడుపుమీదను రాయుటకలదు, కేలుమేలు, నల్లమందుతోగాని, ప్రత్యేకముగాని, స్వల్పముగాగాని, నధికముగాగాని, వాడుక చేయుట మనకు ముఖ్యసాధనముగా వున్నది. ౨ గ్రేనుల కేలుమెలు, ౩ గ్రేనుల డోవర్సుపౌడరుతో కలిపి ప్రయోగింపవలెను. రోగముయొక్క కొసదశయందు యీసాధనము కార్యము లేదు. పైనిచెప్పిన సాధనముతో కర్పూరము పెద్దమోతాదులతోగాని, కేలుమేలు విడిచిపెట్టి కేప్సికము, వైనును, టర్పెంటయిలు, కలిపిచ్చుటగాని తగియున్నది. వాంతికి యివ్వవలసినయెడల యివ్వవలెను. విరోచనముండినేని కేలుమెలు విడిచిపెట్టి రసతైలము పైని మర్దనా చేయించవలెను. బారక్కు నల్లమందుతోను, వైను, కడుపుకాపడము, వాడుకొనవలెను టర్పెంటైను, కడుపుకు పూయుట మంచిది. విరోచనబద్ధముండినేని తెల్లాము దీనిలోనివ్వనగును. బలమును భద్రపరుచు వస్తువులున్ను, వైనున్ను, లోపలికివ్వనగును. ప్రసవమగు స్త్రీయున్నచో కలుగునపుడు రోగిని మఱియొక స్థలమునకు మార్చవలెను. F నెం॥ ౨౫- ౨౬- ౮౭- ౭౫- ౯౭- యివ్వేది.

జ్వరము విస్తారముగానున్నపుడు- F నెం॥ ౨౫- ౨౬ విరోచనములు కట్టుటకు నెం॥ ౮౭ శాంతమునకు చెడ్డవాసనకు, నెం॥ ౬౫ జ్వరము తగ్గినతరువాత- నెం॥ ౭౫ యివ్వేది.— — — —

సూతికావాతము. (Phlegmasia Dolens.)

ప్రథమ సంతానమందు కలుగును కాని తరువాత ప్రసవములకు

రుచు వొక పరియాయము దీనిచె బాధనొంద నెడల తిరిగీ ప్రసవముగున పుడు స్వల్పమైనను హేతువలేనిది కలుగుచున్నది- ప్రసవమైన తరువాత నెప్పుడైనను కలుగవచ్చును. — — — —

గుణములు—పొత్తికడుపులో నొప్పికలిగి వుండును. ఈ నొప్పి ప్రసవవేదన తరువాత వుండు నొప్పులవలె వుండును. కొందరియందు వణుకు కలుగును, సుస్తీ, దుర్బలము, తలనొప్పి, విశేష దాహము కలిగి- వుండును. గర్భపాత్రమున నొప్పికలిగిన పిదప కాలు పిక్కయందు విశేషనొప్పికలిగి మడమవఱకు వ్యాపించి అటుపైని తొడయును గజ్జలునొప్పి చేసి పొత్తికడుపు దిగువను వుండుభాగున నొప్పియుండును. ఒకానొకపుడురోగప్రథమ గుణములు లేకుండనే కాలునందు నొప్పిపుట్టును. లేని యెడల వాతనొప్పివలెనడుములో పుట్టును. నొప్పి కలిగిన అర ఘంటలలో కాలువాచి నిగనిగలాడుచుండును. వేడిమికలిగి యెర్రగానుండును తరుచుగా కాలి పిక్కనుంచి పైకి వాపెక్కుచున్నది- కొందరియందు గజ్జనుంచి కిందకుదిగుచున్నది. ఇప్పుడు నెప్పితగ్గును. ఒకానొకపుడు కాలుచల్లగానుండును యోనియు, పిర్రలును వాచి నిగారింపుగానుండును ఆరంభమందంత్యమందును నొక్కితే కాలు గుంటబడును. తొడలోపలి భాగము చాలామందియందు యెరుపుగానుండును. కాలునుంచి శుభ్రరక్తమును తీసుకొనిపోవు గొప్పరక్తనాడియగును. ఫిమరల్ వేన్, యనునది గజ్జలలోనుంచి తొడదిగువ వఱకు తాడువలె ఘట్టిగా వ్రేలులో చూచినేని తెలియివచ్చును. ఈ నాడిపైని విశేష నొప్పిగానుండును కొందరియందు గజ్జలలో బిళ్ళలుదిగి చీముపట్టుట కలుగును. కుళ్ళు గలుగుటచే కాలుకోసివేయుట కూడా క్వచితుగా కలుగును. ... ...

ఎడమకాలుయందు తరుచుగా నారంభించి నిమ్మళించునపుడు కుడికాలుయందు యీగుణములు కానబడుటకలదు. ఈలాగు వాపుకలిగినతరువాత కాలు ముడుచుటకుగాని భూమిమీద మోపుటకుగా నశక్యముగానుండును. నాడి ౧౦౦ మొదలు ౧౪౦ వఱకు వుండి దుర్బలముగానుండును. నాలుక తెల్లగానుండును. విదాహమధికము ముఖముపాలిపోయివుండ

ఆకలి మందము, విరోచనబద్ధము, విరోచనములుగాని కలిగియుండును. మూత్రము చిక్కగానుండును. నిద్రలేకుండును. గాభరా విశేషముగానుండును. విశేషతీవ్రమైన రోగములందు శ్రావము కట్టిపోవుటగాని, తక్కుటగాని, కలుగును, యోనిలోపలనుండు భాగములు విశేషనొప్పి జేసియుండును. నివారణయందు, చీముపట్టుటయందు, చావునందు.రోగమంతమౌను.

చికిత్స—F నెం॥ ౭౮- ౮౫ యిచ్చేది, కాళ్ళయందు నొప్పిపైని. బెలడోనా పిగ్మెంటు. నెం॥ రాసి ఫ్లానెలుగుడ్డ చుట్టేది, లోపుకు నెం॥ ౧౨౭ యిచ్చేది. యోనిలో దుర్వాసనతో స్రావముంటే నెం॥ తో పిచ్చకారీ చేయవలెను. విరోచనబద్ధముకు, నెం॥ యిచ్చేది. నిద్రకు, F నెం॥ ౧౧౧ యిచ్చేది.

ఫీమరల్ వేయిన్, పైని జలగలు వరుసగా వ్యాధి యొక్క పరిమితి కొద్ది పట్టించి అటు పైని పోల్టీసు వేయవలెను, గుణము కానియెడల రెండుమూడు పర్యాయములు తిరుగా పట్టించవలెను. విరోచనములు లేనియెడల పుప్పలసంబధమైన విరోచన సాధనములు జేయవలెను. వీటితో స్వల్పమోతాదులు నీలాంజన సంబంధమగు టార్టరెమిటిక్కి ఇవ్వనగును. కాళ్ళకు పొక్కుమందలు వేయనగును. టర్పెంటైనుతో కాపడము చాలామందికి గుణమును కలుగచేసెను. గర్భపాత్రము యొక్క యింపుల్లామేషనుండు యెడల. కేలుమెలు, నల్లమందివ్వనగును. నిద్రలేకుండునపుడు డోవర్సుపౌడరు గుణమిచ్చును. బారకు, క్వైనను, గంధకపుదృతితో నిచ్చుటచే కార్యకారిగానున్నది. మంచి పత్యము, మాంస కషాయము. వైను, పారాయును, యివ్వవలెను. ... ...

పాలజ్వరము. (Weed.)

ఇది ప్రసవమైన తరువాత త్వరిత కాలములోగాని ఆలశ్యముగాగాని కలుగుజ్వరముగానున్నది. ... ...

హేతువులు —చలవ, అజీర్ణము, విరోచనబద్ధము, మొదలగునవి,

గుణములు—గాభరాతోను, గుండెదడ, వణుకు, తలనొప్పి, వెన్నులోను, కాళ్ళు చేతులయందున్ను నొప్పి, స్తనములు పచ్చి, విదాహము వేగగతిగల నాడితోనున్ను వచ్చుచున్నది. రోగి ఆవలించుచు వొడలు విరుచుచు నీరసముగానుండును. తరువాత వెన్నునందు చలికలిగి దేహమందంతట వ్యాపించును, పొత్తికడుపు పుండువలెనుండును. శ్రావమున్ను, పాలున్ను, వాటిగుణమున భేదించియుండును. ఈ గుణములతరువాత ముఖము గాఢరించియుండుట, కణతలుకొట్టుకొనుట, కళ్ళపైనినొప్పి, వేగగతిగానుండునాడి, స్తనములయందు నొప్పి, కడుపుపుండువలె నొప్పిగానుండుట కలుగును. అటుపైని విశేషచమటపట్టి జ్వరము విడుచును. జ్వరము తీవ్రముగా గాయుట, మనస్సుచెదుట, పరాకుకొందరియందు గలుగును-జ్వరము విడిచినవెంటనే తిరుగా కానబడును. రోజులోగాని, రెండురోజులలోగాన్ని నివారణగుచున్నది. క్రమముగా సాధనము చేయునేని తిరుగా కలుగదు. ఆలక్ష్యపెట్టినేని, అహికజ్వరరూపము నొందును. — —

నిధానించుట—ఆరంభమందుండెడు వుద్రేక లక్షణములను పట్టి-ప్యూర్పెరిల్ ఫీవరుగా నూహించబడును. గాని కొన్నిఘంటలకు వుద్రేకము తగ్గుట చేతనున్ను, గర్భమున పచ్చి లేకుండుట చేతనున్ను, కనుకొననగును.— — — — —

చికిత్స—చలిరూపమందు వేడినీళ్ళచె నింపబడిన బుడ్లు శరీరముదగ్గిరనుంచుట, బూర్నీసులు కప్పుట, కాకజేయు మందులు నివ్వనగును. —

F నెం॥ ౮౮ యిచ్చేది — — — — —

కాకరూపమున చమటపుట్టించు మందులివ్వనగును. చెమటపట్టినపుడు చలిగాలి శరీరమునకు తగలకుండ కాపాడవలెను. కర్పూరము, డాక్టరు కేంపుబెల్ వారు చెప్పినరీతిగా బహుప్రయోజనకారిగానున్నది. రోగోద్రేకము తగ్గినతరువాత బలము కలుగజేయు భోజన మిడవలెను. జ్వరము విడిచిన తరువాత చలిగాలివగైరాలు తగలకుండా దేహము కాపాడుకొనవలయును. F నెం॥ ౮౮, యిచ్చేది. —

—*) సుఖజాడ్యములు. (*—

సంయోగము వలన కలిగెడు రెండు విధములైన విషములుండును. శగరోగము విషము మృదువగు చర్మమునందుపడి స్రవించుట వుత్పాదించును ఈ స్రావమందుటచె రోగముపుట్టుచున్నది. రెండవతరహా విషమెక్కడ తగిలినను వొరుపుపుట్టించి క్రమమున కురుపగును. ఈ కురుపునుంచి విషము గజ్జలకువ్యాపించి బిళ్ళలను పుట్టించుచున్నది. రక్తములో-కలసిన పిదప కంఠమందు చర్మమందు దుమ్మునందు కురుపును కలుగజేయును. —

శగరోగము. (Gonorrhea.)

మూత్రనాళమున దీనివిషము చేరిన మూడు నాల్గు రోజులలో కలుగుచున్నది. — — — — —

గుణములు— నాళములో మూత్రపు చుక్కొక్కటుండినేని గురగురలాడుట మొదట గలుగును. ఇందుచేత రోగియాభాగమును జూచునపుడు నాళపుదివర యెఱ్ఱగానుండి కొంచము చీములాటి, శ్రావమును. కనుకొనును. నాళమందు కాక, మూత్రవిసర్జనమున నొప్పికలిగియుండును

ఈ నొప్పి అంతకంతకు యెక్కువగును. ఒరుపుచె నాళము వాచి మార్గము సన్నమగుటచె మూత్రధార సన్నమగును, మూత్రము రెండు మూడు ధారలగాబడును. ప్రథమము శ్రావము తెల్లగానుండి అంతకంతకు పచ్చబడును. రోగము బహుతీవ్రగతి యందుండునపుడు ఆకుపచ్చరంగుగాను రక్తమిశ్రమముగాను వుండును. ఈ రంగులచె రోగముయొక్క తీవ్రమును కనుగొననగును. దీనికి లోపలకు పైకి కూడా సాధనము చేయనగును. ఇందు పోకవెనకకు చర్మము రాకుండుట కలుగును. అంగము మీదనుండు నాళ్ళు ఒకపుడు పెద్దవై చీముపట్టును. గజ్జలయందు బిళ్ళను పుట్టించుచున్నది. ఈ రోగముచె బిళ్ళలు కలుగునపుడు రెండుమూడుండును. కురుపువలన కలుగునపుడు భాగమున కొక్కటే గలుగును. దీనిచె మూత్రనాళము బిగియబడుట, కండలలోపలను పెరుగుట, మొదలగునవి కలిగి మూత్రబద్ధము కలుగును. రాత్రిభాగమున లేపనము విశేషముగానుండు నింములింగము వంకరగలుగును. లేపనమున నొప్పికలిగియుండు

ను. శగవలన గుదద్వారమందు రోగము పుట్టించుచున్నది. పోకయందు వాపుకలిగి పోకపైనుండు చర్మము ముందుకు రాకుండుటగాని, వెనక్కు జరగకుండుటగాని, కలిగియుండును. — — —

హేతువులు—పురుషులయందు విస్తారముగా స్త్రీసంగమమువల్లను- బూజీలు వాడుకవల్లను. వాతరోగము, మేహరాళ్ళు, స్త్రీలయందెట్టి శ్రావములున్నను రుతుమతిగానున్నపుడు సంగమము చేయుటచేతనీజాడ్యము ఆస్త్రీలయందు లేకున్నపుడు పురుషులందు గలుగుచున్నది.

చికిత్స— సుఖసంకటము తగులునను మాసము కలుగునపుడు పిచ్చకారినిండా కసనీళ్ళుతీసి పిచ్చకారీచేసి చిన్నవగుళ్ళు గనుక—కలిగియుండె నేని కాష్టికు రాసి పైని పొడిగుడ్డ అంటించవలెను. సంకటము తగిలిన వెంటనే కాష్టికు రెండుగ్రేనులు యెనిమిది అవున్సులు నీటిలో కలిపి నాలుగు ఘంటలకొక పర్యాయము పిచ్చకారీచేసి శ్రావము పలచబడి రక్తమిశ్రమమై కానబడు వేగమే మాని వేయవలెను. నీరక్తనుపడుట అవుషధపుగుణము- తరువాతను సల్ఫేటుజింకు రెండుమూడు దినములు పిచ్చకారీచేసి మఱియొకమందు ఫిరాయించవలెను. రోజుకు మూడు పర్యాయములు, కోపేబాగాని- చలవమిరియాలుగాని, పుచ్చుకొనవలెను. చప్పిడిపత్యము చేసి సారాయి వగైరా కాకచేయు పధార్థములను భుజించకూడదు. రాత్రిభోజనము మానవలెను. నీటిలోగుడ్డముంచి అంగమునకు చుట్టుచుండవలెను పిచ్చకారీచేయు నట్టవుషధము మూత్రనాళమునందు రెండుమూడు నిముషములు నిలుచునటుల మూతిని బిగించి పట్టియుండవలెను. వ్యాధి ముదురునపుడు రోగి సంచారముగాని, గుఱ్ఱపు సవారిగాని,మానవలెను అండత్రియములనూ సంచికట్టి పైకెత్తికట్టి తడిఆరకుండ నీళ్ళుపోయుచుండవలెను, సోడావాటరు, గంజి, జిగురునీళ్ళు, అవిశగింజలకషాయము, జిగురుగల ద్రవపదార్థములున్నూ పుచ్చుకోనయోగించవలెనూ. — — — — —

తుమ్మజిగురు పొడుము... ౨ డ్రా॥— సోడాకార్భోనేట్, ౧ డ్రా॥
నల్లమందరఖు... ౧౦ మి॥— నీళ్ళు. ౭॥ పరున్నర అవున్సులు.

కలిపి ౧॥ అవున్సు రోజుకు నాలుగు పర్యాయములు నాళములో వుంటకలిగి యున్నపుడివ్వనగును. — — —

హైకరుపొటాసీ ౨ డ్రాములు, టించరుహాయ్యోసామి ౨ డ్రాములు నీరు ౮ ఔన్సులుకలిపి రోజుకు 3 పర్యాయము లొకటికౌన్సుచొప్పునవెను. గోరువెచ్చనినీటను మలుపులువరకు కూర్చుండనుయోగించవలెను.—

జ్వరముతగ్గినతోడనే (Liqr Santalis Flave cububa et Buchu) లైకరు సెంటేలిస్ఫ్లేవీక్యుబబీ ఎట్బుకూ అను మందుగాని, చెందనీకేప్సూల్సుగాని F నె॥ ౧౬- ౨౧ ౨౮ ౭౦ యిచ్చేది. — —

కోపేబాగాని చలవమిరియాలుగాని పుచ్చుకొననగును. కోపేబా కేప్సూల్సు అన్నిటికంటె మంచివి మూత్రావయవరోగలక్షణములు కలిగియుండు నెడల జలగలు వృషణములకున్ను అపానమునకున్ను నడుమభాగముపై పట్టించవలెను. లింగముచెంకర చాలాకాలముండెనేని రసపలాస్త్రిన్ని బెలడోనా రాత్రిలేపు చేయుచుండవలెను. గజ్జలయందు కలుగు పెళ్ళు రోగి సంచారముమాని యుండుటచేగాని జలగలుపట్టించుటచేగాని పోవు

స్త్రీలయందుశగ. Gonorrhœa, Females.

పురుషులయందువలెనంత బాధలుకలుగవు. మూత్రనాళమునకిరుపక్కలయందీరోగము పుట్టుచున్నది. మూత్రనాళమును దిమ్ముపట్టించుచుండును. మూత్రవిసర్జనమునందు నొప్పి కలిగియుండును. మూత్రనాళము పొట్టిగానుండుటచే పుచ్చుబుడ్డిపూర్తిగా వుబికియుండును. యోనిముఖమున్ను, మూత్రద్వారమున్ను, కొంచెము స్థానములను చిన్నబిళ్లలున్ను, ఎఱ్ఱగానుండును. చిన్నపిల్లలయందిట్టి శ్రావము కలుగునపుడు కొందరు శగసంకటము తగెలెనని తలంచుదురు—గానది వేరే జాడ్యముగానున్నది. చినపిల్లలయందు కలుగుశ్రావము, కేలుమెలు, నున్నలుసంచును కలుగుటకే వేయుటచేతనున్ను, లోపలకు కేలుమెలు, దూబర్బు, జాలపుతో ... టచే కుదురును. — — — —

చికిత్స— (Aletris cardial) ఎలట్రిసు కార్డియలు ...

హము కాన్ని కారిగానున్నది. రోగమారంభమందు F నెం॥ యిచ్చేది. ద్రవపదార్థములను పుచ్చుకొనవలెను. అప్పుడప్పుడు సూక్ష్మపరోచన సాధనములు చేయవలెను. — — — —

లైకరుప్లంబైస బాసిటేటిసీనీటను కలిపి అందుస్పంజిముంచియోనిలోనుంచుకొనవలెను. ఇంప్లమేషను పోగొట్టునీళ్ళు పిచ్చకారీ చేయునగును. కొపేబా పిచ్చకారీ చేయుట రెండుజాతులందు నుపయోగించును. దీర్ఘకాలమాయనేని టించరుఐరనుపయోగించును. స్రావముకట్టకుండనుండునపుడు స్త్రీలయొక్క మర్మస్థానమును తనిఖీచేసి గర్భపాత్రము-మెడనుచూచి దానియందు దోషముండునెడల కాష్టికు రాయవలెను. F నెం॥ ౬౪ యిచ్చేది. — — — —

సూక్ష్మముగా కొన్ని వ్యాధుల చికిత్స తెలియజేయునట్టి భాగము-

పొక్కు, రొచ్చు, కొరుకు. (Chancre.)

ఈ కురుపులు పురుషులందు తరుచుగా కలుగుచున్నవి. విషముప్రవేసించిన మూడుదినములు మొదలు ౧౧ రోజులలోగా కురుపు కానబడును. ఈ కురుపు నాలుగు విధములు. — — —

౧. పొక్కు- (Hard Chancre)

౨. రొచ్చు. (Soft Chanere.)

3. కొరుకు. (Spreading)

౪. కుళ్ళు కొరుకు- (Sloughing Sore)

౧. పొక్కు పోకయందు, చర్మమందు పుట్టుచున్నది. చిన్నబొటినులాగునగాని, కొట్టుకుపోయిన రీతినిగాని ప్రథమతగానుపించి కురుపగును. కురుపుచుట్టున్న అడుగున్న గట్టిగానుండును. కురుపు మధ్యపల్లముండును.

౨. రొచ్చుకురుపు—మరదపొక్కువలె గాని—చీముపొక్కువలెగాని—ప్రథమత గలిగి పగిలి చీము కారును. పోకదిగువనుండు కుట్టుమీద కలుగునపుడు స్రోలవేయుచున్నది. ఇదిక్రమంగా గుండ్రముగా పెద్దదగును.

౩, కొరుకు—ఈ కురుపు త్వరగా విస్తరించుచు నొప్పిఅధికము

గానుండును- కురుపు పచ్చగానుండి యెఱ్ఱటి చుక్కలు కలిగియుండును. గుండ్రముగానుండదు. పలచనిచీము విస్తారము స్రవించును. ఒకానొకచో లోపలకు విస్తారముగా తినివేయుట కలదుగాని, ప్రక్కలకు తినుటతరుచు.

౪. కుళ్ళుకలుగు కొరుకు—ఏకురుపైనను విశేషకాక చేయుటచె నిట్టస్థితికి దిగుకొనివచ్చును. ఈ జాతియందు కుళ్ళుకలిగియుండును. ఇందంగములు చికిత్సలోపమున పడిపోవుటకలదు. మూత్రనాళములో నీకురుపులు కలుగునపుడు శగరోగముగా భ్రాంతినొందింప జేయునుగాని శాస్త్రజ్ఞానియగునతడు గ్రహించును. స్త్రీలయందు కురుపులు మూత్రద్వారమునకు దిగువను కలుగునపుడు తప్ప బాధ పురుషులలో కలుగునట్లుండదు. ఈ కురుపులలో మొదటి విధము నైదురోజులలో నౌషధముచే కాల్చనపుడు దేహములోనికి వ్యాపించి మఱికొన్ని గుణములున్న వ్యాధులనున్ను, కలుగచేయును. కొన్నిపర్యాయములు కురుపు సంకటముచె బాధనొందినవారు టీకాపడ్డవారు మశూచకమును పొందనట్లుల తిరిగి కురుపుచె బాధనొందరు. — — — — — —

చికిత్స—వెంటనే కురుపును, కాష్టిసుతో మాడ్చి విరోచనములకు మందిచ్చి వేడినీళ్ళలో గుడ్డముంచి కురుపుపైని చుట్టవలెను. వారమురోజులైనను కాష్టికు రాయవలెనుగాని—నితరగుణములను పుట్టకుండ నపుడాపలేము. ఈలాగు చేయుట నవకాశమగునపుడు బ్లాకువాషులోగాని—టేనిన్ లోషనులోగాని—లింటుముంచి కురుపుమీద వేయవలెను. సారాతాగకూడదు. విస్తారము తిండి కూడదు, (Iodoform) ఐడోఫారం జల్లుటచె కుళ్ళు పోవును, కురుపు మాయును, రసపాలాస్త్రిలు, నీళ్లున్న, పైకి-వాడేది. చలిఘాలిలో తిరగకూడదు. కుళ్లు కురుపుకు నల్లమందు కషాయము కాపడమిచ్చిన తరువాత, బాల్సమ్ పెరూ గాని—శంఖద్రావకము నీళ్లగాని—పైని వాడుక చేయుటచె కుళ్లుపోవును, దీనియందు మంచితిండియున్నునైను, సత్తువనిచ్చు పదార్థములివ్వనగును. సుంగధి, పొటాసీఐడీను, బారసు, కాడ్లివరాయిలు, నివ్వనగును, పోకకుట్టు తినివేసినపుడు కత్తిరతో బాగా కత్తిరించవలెను. — — —

దోషమున్నపుడు కురుపులకు కాష్టికు, మైలతుత్తము, సిట్రనాయింటుమెంటును పలాస్త్రీనాడుక చేయనగును, మూత్రద్వారములో కురుపుండునేని కసకుమందులతో పిచ్చుకారి జేయవలెను. ... ...

బిళ్ల. (Bubo.)

చికిత్స—కనబడిన వేగమే విరోచనసాధనములుజేసి కాపడమిచ్చి జలగలను పట్టించి సంచారమును మాన్పించిన యెడల హరించును —

రొమ్ముకురుపులకు వేయుమందులు నొప్పితీసి వేయునట్టి గుణము కలిగియుండవలెను. రసము లోపలకు పుచ్చుకొనుచుండెనేని మానవలెను. చీముపట్టినట్లుండినను, అయొడీను, ... రాయించి చలవజేయునీళ్ళు పైని వేయించి విరోచనములకు మందిచ్చి బిగించి కట్టుకట్టుటచే నొకపుడు హరించిపోవు నిట్టిసాధనములకు లొంగక మొనదేరునపుడు చీముకారిపోవుటకు గంటుపెట్టి సాధారణమైన కురుపుకు, చికిత్స జేయునటుల జేయునగును. మానుట ఆలశ్యమగునపుడు లోపలకు సత్తువనిచ్చుమందులు సుగంధి మొదలగునవి యివ్వనగును. నొప్పి, మంట కలిగియున్నపుడు చలవజేయుమందులు నీళ్ళను గుడ్డముంచి పైనివేయుటచే శాంతిచ్చును. చీము విస్తారముగానుండెనేని మఱియొక గంటుపెట్టనగును. బిళ్లకురుపుచుట్టు నుండు చర్మమణగియుండి, నీలివర్ణముగానుండి పలచగానుండెనేని, పొటాసీప్యూజా, కురుపునకు రాయుటచే త్వరగా మానును. — — —

బిళ్ళకు రంధ్రముచేసిన తరువాతను గుల్లదేరినేని పైచర్మము కత్తిరించివేసిగాని, పొటాసీప్యూజారాసిగాని, కురుపు బాగా కనుపించునటుల జేసి వెండికాష్టికు నీళ్ళలోగుడ్డముంచి పైనివేయుటచె మానును. కురుపు మధ్య నొకానొకపుడు పలుకని వాడుక జేసేబిళ్ల కలిగియుండునపుడు.

రొట్టెగుజురు. ... ... ౧ అవున్సు.
సవ్వీరము. ... ... ౨ డ్రాములు. — —
గంగసింధూరము. ... ౧ డ్రాము. — — —

కొంచము నీళ్లుకలిపి ముద్దజేసి పలుకులో గంటుబెట్టుము నిది నేల

కుళ్ళిపడిపోవును. నాడి కురుపైయుండెనేని చీల్చివేయుటగాని, పిచ్చికారీగాని చేయనగును.

చిట్లపిరంగివ్యాధి రెండవ దర్జా. Secondary Syphilis.

కురుపుతగిలినపిదప ఐదు రోజులుతరువాతనైనను ఆరువారములతరువాతనైన నీమధ్యకాలములోనైనను కానబడుచున్నది. ఈ వ్యాధులనేకవిధములవుటచే వాటిని తెలియచేయుటలేదు.— — — —

చికిత్స— జ్వరము, గుండెలయందు, గొంతుకయందు, నొప్పికలుగునపుడు విరోచనసాధనములు అంటుమోసీతో నివ్వవలెను. వేడినీళ్ళ స్నానము చేయించవలెను. జ్వరలక్షణములు తగ్గినతరువాతను రోగిబలములోనుండిదివరలో రసముపుచ్చుకొని యుండనెడల త్వరగానిమ్మళించవలెనని మోతాదు లధికముగా మందులు తినకూడదందుచే శరీరమునశించి దుర్గుణములు కలుగచేయును. హిందువులు రసమిచ్చునేర్పు నెఱుగక దుర్గుణములనుపుట్టించి రోగగుణములుగా భావించుచుందురు గొంతుకుయందు కురుపులు పుట్టునపుడు రసమివ్వకూడదు లోపలకప్పుడు సుగంధియు పైకి గొంతుకుమీద పొక్కుమందులు వేయుట, జలగలుపట్టించుట, కాష్టికునీళ్ళతో గొంతుకులోతుడుచుట మొదలగుసాధనములు చేయనగును.
F నెం॥ ౧౦-౧౧-౧౮-౩౩-౩౯-౪౨-౫౧ యిచ్చేది— — —

పశిపిల్లలయందు సుఖవ్యాధి. Heridetary Syphilis.

మనుజుని దేహములో సుఖవ్యాధి విషము చేరి యుండినపుడు భార్యకు కలుగచేయును. భార్యగర్భిణియగునపుడు కడుపులో నుండుశిశువా వ్యాధినొందును. ఇందుచేస్త్రీలయందు తరుచుగా గర్భముపోవుచున్నది. శిశువు జననమైనతరువాత నాలుగైదుమాసములలో మృతుడగుచున్నాడు కొందరియందు శిశువు బహుకృశించి శరీరమందెల్లను మచ్చలుతోను నోటియందపానమందు ఒరుపుతోనుపుట్టును. పుట్టుచున్నపుడు కూడా శిశువు వ్యాధినొందుననని తెలియవలెను. ఇట్టిరోగములుగల తలిదండ్రులిదివరలో చిట్లఫిరంగి క్రింద చెప్పినసాధనములుచే నివారణనొందవలెను. పలుమారుగ

గర్భశ్రావము కలుగుస్త్రీకి తీక్షణము చేయని రససంబంధముగు మందులివ్వవలెను. (A letris cardial.) ఎలటిరిసు కార్డియలు అనుమందు గర్భశ్రావము కాకుండా నిలుపును. పిల్లలకు రసపలాస్త్రీ రొడయందు సంకలందు మడమలందు మర్దనా చేయించవలెను. లోపలకు (Hy drag.C.creta.) హైయిడ్రార్జిరం కమ్ క్రీటా ౧-౨ గ్రేన్సు లేక ఒక గ్రేను రాత్రభాగము గుణములుతగ్గువర కివ్వవలెను.

పాండువ. (Anemia)

ఈ రోగములో రక్తమందుండు యెరుపురంగుతగ్గును- కొందరిలో రక్తముతగ్గును- దేహమందు నిరోగస్థితియందుండు రక్తములోకొంత ద్రవ పదార్థము కొంతద్రవహీనపదార్థము మిశ్రమమైయ్యుండు యీ ద్రవహీన పదార్థము చిన్న అణువులువలెనుండును- యిందు యెఱ్ఱనివి మెండుగానుండును ఐతే పాండువలో నీయెఱ్ఱనినూకలు తెల్లగానగును.——

హేతువులు—— జౌబస్థళములలో నివాసము- యెండతగలకుండ నుండినిని సోమారిగా యింటనుండుట- భోజనపదార్థములలో జంతువాహారము లేకుండుట శరీరమునకు బలహీనతకలుగచేయు వ్యాపారములు- అతి సంగమము- హస్తముచే వీర్యపతనము చేసుకొనుట- చాలాకాలము రక్తవిరోచనములు- రక్తశ్రావములు- విరోచనములు, జ్వరములు, కురుపుల వెంబడి చీముకారుట, కాలఖండము, ప్లీహములయందు వ్యాధి ప్రసూతి, గర్భిణీ, నాగాలేకుండా సర్వదా పనిచేయుచుండుట, జలగలు విస్తారము పట్టించుట, విరోచనసాధనములు, రసౌషధములు, సత్తువలేనితిండి, లంఖణములు విస్తారముగా నుపయోగించినను ఈ వ్యాధి కలుగుచున్నది. స్త్రీలలో పసుపువాళ్ళయందీరోగము కలుగునపుడు (Chlorosis) నీలిరంగు వ్యాపించి వాడెదరు- దీనికారణము తరుచుగా వారిరహస్యావయవములచే గలుగుచున్నది.——

గుణములు—— నీరసము, తరుచుగా శ్వాసము, నిట్టూర్పులు, కోపి రిబాగా అందకపోవుట మాంసమునందమాయ, గుండెదడ, యేమాత్రము పనిచేసినా అలియక కంఠమునకు యిరుప్రకలనుండు నాళ్ళుకొట్టుకొను

ట, సుద్దతిరుమణి, సీమసున్నము, బూడిదె మొదలగువస్తువలుతినుట అజీర్ణము, శరీరము,కళ్ళు,నోరు, పాలియుండుట, యీ పాలినవర్ణము రోగము బలముగానున్నపుడు మైనపురంగుకలిగియుండును. కనిబొల్లయందు, మీగాళ్ళయందు, చేతిమండలయందువాపు, కడుపులో రక్తనాళ్ళు ఘట్టిగా కొట్టుకొనుట- అల్పాచమానము నిర్మలముగాను పలచగానుండును. దేహకాక స్వాభావికముకంటె తగ్గియుండును గోళ్ళుకూడా పాలినరంగుకలిగియుండును విరోచనములుగాని విరోచనబద్ధముగాని యుండును రోగము ముదిరినకొలది నాలుకయందు నల్లనిమచ్చలు, వాంతి, నేత్రములయందు కొంచెముపచ్చదనము, వల్లునలుపు, మాంద్యము, మూర్ఛ, అటుపైని మృతిసంభవించును. దీనియందు యితరరోగములు కలిగినపుడు ఆయారోగముల గుణములు కలిగియుండును——

సాధ్యాసాధ్యవివేకము—— ఇతరరోగములతో కలసియున్నపుడున్ను వాంతి, మైకము, దేహమునులుచుకొనుట, మూర్ఛ, ఇవికలిగినవారిలో నివర్తియగుట క్వచితు చికిత్స హేతువనుతీసివేయవలయును. రక్తవృద్ధిచేయునట్టి కొంచము కాక చేయునట్టిమందులున్న భోజనమివ్వవలయును యిందుకు సింకోనా, అమోనియా, లోహసంబంధమైనమందులు యిచ్చేది- విరోచనబద్ధములకు విరోచనసాధనముచే నివర్తింపచేయవలయును లోహజాతిమందులు విరోచనబద్ధము చేసితే వాటితోకూడ సాల్టుగాని, మసాంబ్రమనుతో చేయుమందులుగాని, కలిపివ్వవలయును. విస్తారముపాటుపడువారు పనిచేయకుండా వుండవలెను. మనస్సుచే పనిచేయువారికి ఫాస్ఫరసు (Phosphurus) స్ట్రిక్నియా (Strychnine) జెర్చిన మందులివ్వవలెను. F నెం॥ ౧౧౮ యిచ్చేది.——

(ఈ రోగమునకు వాడుకచేసేమందులు.)

టించెరుఫెర్రి. T Ferri.

ఫెర్రిఅమోనియాసిట్రేటు. (Ferri eta mmonia citrat.)

ఫెర్రిక్వయినీసిట్రేటు. (Ferri et Quinea citratis.)

యీస్టన్సుసిరపు. (Eastons Syrup)

పెల్లోజుసిరపుహైపోఫాస్ఫేటు. (Fellows Syrup of Hyhophosph)

పెర్రంరిడక్టం. (Frroum Reductum. (లోహపొడి) మొదల గునవి చాలాకలవు అజీర్ణముకలిగియున్నపుడు పెప్సీను లోహముతో జేర్చి యిచ్చేది- అజీర్ణమునకు పాపాయీను (Paupain.) మంచిది- కొంచెము పచనమైనమాంసము మాంసకషాయము, పాలు, కోడిగుడ్లు, యివ్వవలయును- వెంటనే యివిఅన్నీ పెట్టవద్దు F నెం॥ ౭౯- ౫౦- ౭౩- ౮౦- ౮౨- ౮౫ యిచ్చేది.

పరాకుమాటలు. (Delerium.)

ఇవి చాలా రోగములలో కలుగును ఇవి విస్తారముగాను, వెఱ్ఱివానిమాటలువలె కొన్నిజబ్బులలోనుండును. కొన్నివ్యాధులలో మాటలు స్పష్టముగా తెలియకుండా నోటిలో సణుగుకొనినట్లుండును. తిట్టుట, వెకిరించుట, నవ్వుట, యేడ్చుట, కేకలువేయుట, పాడుట, ఒకటిఅడిగితే నొకటిచెప్పుట, ప్రలాపముకలిగియుండుట, చూడనివస్తువ తనకు కానవచ్చుచున్నదనిచెప్పుట, యీ మొదలుగాగలవి యిందుచిహ్నములు, ఆహికజ్వరము, పాళీజ్వరము, సన్నిపాతజ్వరములలోనున్న, వాతెరుగ్రతలయందును. శిరోరోగములయందును, క్రిమి రోగములయందుతరుచుగానీగుణము కలుగును. నీగుణము నివారించుట లేనిచో గాఢమైన మైకములోకి తీసుకొనిపోవును. — — — —

చికిత్స— శిరస్సుమీద వెంట్రుకలుగొరిగించి మంచుగెడ్డ రబ్బరు సంచితోకట్టుటవల్లగాని, త్వరగాఆర్చుకుపోయే లోషనులు (Lotions) తలమీద గుడ్డతడిపి వేయుటచెగాని నివారించును పొకుళపొలా(స్త్రీ) మెడమీద వేయవలయును. లోపుకు బోవర్సుపొడరు ౫ గ్రే॥ యిచ్చుట చెగాని F నెం ౧౧౧ యిచ్చుటచెగాని నివారించును.

శిరోరోగములలో నేపాళము, కేలుమెలుకలిపి విరోచనబద్ధముగానున్నపుడుయిచ్చేది- జ్వరతీవ్రముచె యీగుణముకలిగినపుడు జ్వరముతగ్గించె సాధనముచేయుచూ యీసాధనముచెయవలయు రోగములు నెం॥ ౭౯ యిచ్చేది—

కళ్ళకలక. (Congunctivitis.)

కంటియొక్క తెల్లగుడ్డుపై పొరయందు రక్తమెక్కువచేరి యెరుపెక్కును. ... ...

గుణములు— కంటిలో యిసుకపడినట్లుండును- నొప్పిగాను, వెఱ్ఱిగానుఉండును. కంటివెంటనీరుకారును, పుసికట్టును, వెలుగుచూచితే పోటుగానుండును, కలక విస్తారముగానున్నపుడు కొంచెము జ్వరముకలుగును. నొప్పి, సలుపుగుడ్డునందుండును- విశేషతీవ్రమైనకలకలో తెల్లగుడ్డుపై పొరవుబ్బి కంటియందు దుర్మాంసముచేరినట్లు పొంగియుండును యిది అంటువ్యాధిగానున్నది. హేతువులు— వేడి, విశేషచలిగాలి, కళ్ళలోన లకలు మొదలగువస్తువులుపడుట కొన్నితరహాలకలక సెగ[illegible] సంపర్కముచేకలుగును. యిందుబాధ [illegible] యందు [illegible]ముండును. సెగరోగస్త్రీలు శిశువులను కనునపుడు యీరోగము కళ్ళకుఅంటి, పుట్టినవెంటనే కళ్ళకుజబ్బుచేసి వెంటనే తగినచికిత్సచేయకపోవుటచే అంధులగుచున్నారు. మరియొకజాతికలకయందు చిన్నపూకలవలె నల్లగుడ్డు తెల్లగుడ్డుసంధినిగాని, తెల్లగుడ్డుపైగాని, కానబడును.— —

సాధ్యాసాధ్యవివేకము— పట్టికలకసాధ్యము తతిమ్మా రెంపును శ్రమసాధ్యములు— — — — —

చికిత్స— కళ్ళు శుభ్రముగాకడిగి అదియందు పట్టికటిగుడ్డలో పైనిఅద్ది F నెం౹౮ లోపుకయిచ్చేది రెప్పలయందు వాపుతగ్గినతరువాత నెం ౬౮ కట్లో వేసేది- సలుపు, పోటు, విస్తారముగానుండేటప్పుడు వేసేచుక్కలు కంటిలోవేసేది. విరోచనబద్ధమునకు F నెం॥ ౨౨ యిచ్చేది సెగసంకటమువల్ల కలిగేవాటికి కళ్ళు, తరుచుగాపిచ్చికారీతో కడిగి F నెం॥ ౭౦ వేసేది- పుట్టినపిల్లలకు కళ్ళు శుభ్రముగ తుడిచి నెం॥ ౮౦ కంటిలోవేసేది. రాత్రినిద్రపట్టకుంటే నెం॥ ౧౧౧ యిచ్చేది.

కుష్టుపెద్దరోగము. (Leqrosy.)

శరీరములో నొకవిధమగు పురుగు ప్రవేశించుటచే కలుగుచున్నది

(ఇది రెండువిధములు.)

౧ తిమ్మెరలోనుండునది. — — —

౨ కంతులలోనుండునది. — — —

ఈ రోగము స్పర్శవల్ల వచ్చినదైయున్నది. శరీరములో విస్తనములు ప్రవేశించినతరువాత మూడు మొదలు పదిసంవత్సరములవఱకు పైకి స్పష్టపడదు. — — — —

గుణములు — గాగిరంగుగలమచ్చలు దేహమునందు కానబడి దళసెక్కును- మొగముమీద చెవులమీద క్రమముగా దేహమంతటా కణుతులుపుట్టును- యీకణుతులయందు తిమ్మెరయుండును- క్రమముగా కణుతులు కురుపులగును- యివిమానుటకు చాలాకాలముపట్టును- చెవితమ్మెలు పెద్దలుగా వ్రేలాడుచుండును- ముక్కుశరములపై తమ్మెలు పెద్దలుగానుండును- చేతివేళ్ళు, కాలివేళ్ళు, కుళ్ళిపడిపోవును- ముఖముమీది వెంట్రుకలు రాలిపోవును- కనిబొమలవెంట్రుకలు రాలిపోవును- ముఖము చమురురాసినట్లు మెఱుగుతలుబడియుండును- ముక్కు వెంబడి చీము కారును-గొంతుకవలువరాయును- ప్రథమమందు చెతులయందు కాళ్ళయందు కొందరికి మంటలు చీములుపాకిరినట్లుండును- నీరసించిగాని, దగ్గులవల్లగాని, అతిమూత్రమువల్లగాని, మఱి యితరవ్యాధులవల్లగాని, మృతినొందును — —

చికిత్స — సాధనములచేత బాగుపడుటఅరుదు- రోగిశుభ్రముగానుండుట శరీరము మెత్తబెట్టే లేపులు బలమునిచ్చేభోజనము కురుపులు వ్రణములు, యితరకురుపులవలె బాగుచేయవలెను కంటె యెక్కువచేయుటకు ప్రయత్నించుటకు ప్రస్తుతపుజ్ఞానముచాలదు- యీ రోగములో నీదిగువను దహరింపబడినమందులు బహుకార్యకారిగా నొకొక్కగ్రంథకర్త నొకొక్కమందును శ్లాఘించిరి. — — — —

స్ట్రిక్నియా.	Strychnia
ఫాస్ఫరసు.	Phosphorus.
పాషాణము.	Arsenic.
రసము.	Mercury.
పొటాసుఅయిడు.	Potass ium iodid.

చాల్మొగ్రాతైలము.	Chaulmogra oil.
రిసోర్సిను	Resorcin.
యిక్తియోలిన్. — — —	Icthyolin.
కఱ్ఱనూనె. — — —	Gurjun oil.
వేపనూనె, ముషిణిసత్తు. — —	Neem oil anp strychnia.
జిల్లేడు. — — — — —	Mudar.
బొక్కుడాకు. — — — —	Hydrocotyle asiatica.



నెం ౧రు యోగములు-మాత్రలు	No 1
క్వయనుమాత్రలు-	Quinine Pills
క్వయనను. ... ... ౨౦ గ్రేనులు	Quinine 20 gs
నిమ్మపంటిరసం.	Lime Juice sq
కలిపి ౪ మాత్రలుచేసేది ౧ మోతా	Into 4 Pills, Dose 1 pill
దు జ్వరములోన్నూ, తలనొప్పులలో	Given in fevers, head aches-
ను, పార్శ్వనొప్పులలోను-	
నెం॥ ౨ (కవాటరాట్)	No 2
మయిలతుత్థము. — — ౧ గ్రే	Copper Sulphate, 1 gs
నల్లమందు. — — — ౨ గ్రే	Opium 2 gs
కలిపి ౪ మాత్రలుచేసి ౧ మోతాదు	Into 4 pills, Dose 1 pill,
రక్తవిరేచనములలోను చాలాకా	In Ch Dysentery and Diarrhea,
లముండినవి విరేచనములలోను	
గ్రహణులలోను. — — —	
నెం॥ 3 (లోహకవాటం)	No 3
అన్నభేది. — — — ౨ గ్రే	Ferri Sulph 2 gs
నల్లమందు. — — — ౨ గ్రే	Opium 2 gs
కలిపి ౪ మాత్రలుచేసేది. ౧ మో	Into 4 pills,Dose 1 pill,
తాదు రక్తకసుము విరోచనములలో	In Amenorrhia and In looseness
దుర్గంధములోను.	with fetid smell,
నెం౪)యకృత్తవిసవిమోచనీరేచకం	No 4
కలోసింతుపిల్లు — — ౫ గ్రే	Pill colocynth comp, 5 gs
కేలుమెలు. — — — ౫ గ్రే	Calom.l- 5 gs
౨ మాత్రలుచేసేది- పరుండునపుడు	In to 2 pills,
రాత్రిపుచ్చుకునేది- విరోచనబద్ధము	Dose 2 pills, at bed time.
అజీర్ణములోను యిచ్చేది.— —	In Constipation and in Acute Dyspepsia,
నెం॥ ౫ (శైత్యాంతకం)	No 5
పిల్ సిల్లా. — — ౧౨ గ్రే	Pillscilla, 12 gs
యిపికాకు. — — ౨ గ్రే	Ipicac 2 ss
యక్స్ట్రాక్టుఅయాసామి.— ౨ గ్రే	Extract Hyoscyami, 2 gs

౧ మోతాదు. — — — —	Into 4 Pills
దగ్గులలో, కపము తెగుటకు దీర్ఘకా	Dose 1
లముండిన శైత్యములలో— —	In chronich colds and coughs.
నెం॥ ౬ (అజీర్ణకుఠారం.)	No 6
పెప్సీను. — — — 3 గ్రే	Pepsine, 3 gs
బిస్మత్తు. — — —. ౫ గ్రే	Bismith, 5 gs
౨ మాత్రలుచేసేది — — —	Into 2 pills
మోతాదుకు ౨చొ॥ భోజనం చే	Dos 2, with meals used in
సేటప్పుడు అజీర్ణశూలలో. —	Dyspepsia with besteffects,
నెం॥ ౭ (ఆమాజీర్ణరేచకం)	No 7
పిల్లురీయైకో — — ౨౦ గ్రే	Pill Rhii co 20 gs
౪ మాత్రలు— — — —	Into 4 pills
౧ మోతాదు— — — —	Dose 1
విరోచనబద్ధము, అజీర్ణములోను.	In habitual Constipation and in Dyspepsia
నెం॥ ౮ (స్వేదకరీమార్తాండరసం.)	No 8
డోవర్సుపౌడరు. — — ౧౨ గ్రే	Dover's powder 12 gs
టించరుఆకోనైటు. — ౮ మి	T, Aconite 8 gs
౪ మాత్రలుచేసేది. — — —	Into 4 pills
మోతాదు ౧చొ॥ శైత్యములలోను	Dose 1 pill
జ్వరములలోను, వాతనొప్పులలోను	In colds. Fevers.and Rheumatism and Febrile Delerium.
నెం॥ ౯రు.	No 9
రసమాత్ర — — — 3 గ్రే	Pill Hydrarg 3 gs
సిల్లా— — — — ౧నర గ్రే	Pill Scilla 1½ gs
డిజిటేలిసు. — — ౧నర గ్రే	Pul Degetalis ½ gs
౧ మాత్రచేసి రోజుకు మూడుమా	Into 1 pill. T D
ర్లు యిచ్చేది. ఒళ్లువాపులలోను.	In dropsy,
(నెం॥ ౧౦రు)	No 10
కేలుమెలు — — — ౨ గ్రే	Calomel 2 gs
నల్లమందు — — — ౨ గ్రే	Opium 2 gs
౪ లుమాత్రచేసేది. ౧ మోతాదు	Into 4 pills, Dose 1 pill,

సుఖరు గ్మతలోను (దిట్టపిరంగి)

నెం ౧౧ (సుఖామయఖడ్గము)

గ్రీను అయొడైడు మరుక్యూరీ ౧౨ గ్రే
యక్ట్రాక్టులిక్యూరిసు. ... ౬౦ గ్రే
నల్లమందు. ... ... ౨ గ్రే
౨౪ మాత్రలు చేసి-
మోతాదు ౧ చొ॥ రోజుకు ౩ మార్లు పైత్యపుకుష్టుల యందు ఫిరంగి మొదలగు సుఖసంకటములలో... ..

నెం ౧౨ (అజీర్ణవిధ్వంసిని.)

పెప్సీను. ... ... ౩౨ గ్రే
యక్ట్రాక్టుఆలోజుబా. ... ౮ గ్రే
౮ మాత్రలు చేసి భోజనమపుడు ౧ చొ॥ పుచ్చుకొనేది. ఆమాజీర్ణము విరోచనబద్ధముతో కలిగినపుడు, ముట్టుకావడమునకున్నూ. ... ...

నెం ౧౩ (ఋతుహీనవిధ్వంసిని.)

రవకట్టిందినఅన్నభేది. ... ౨ గ్రే
పిల్లుఅలోజుమిర్రు. ... ౩ గ్రే
౧ మాత్ర చేసి భోజనమైనతరువాత యిచ్చేది. — — — — —
ముట్టుకావడమునకు హిస్టీరియాలో విరోచనబద్ధము, నీరసమున్నపుడు యిచ్చేది. — — — —

నెం॥ ౧౪ (మహోదర రేచకం)

యెలిటీరియం. — — ౧ గ్రే
డిజిటాలిస్ పొడుము. — ౨ గ్రే
యక్ట్రాక్టుజెన్షన్. — — ౧౨ గ్రే
౪ మాత్రలు చేసి రాత్రి ౧ మాత్ర యిచ్చేది. ఒప్పువాపులలో విస్తారము విరోచనములు కావలసినపుడు. —

Given in Syphilis secondary

No 11

Hydrarg Iodid verid 12 gs
Ext Lupuli 60 gs
Ext opii 2 gs
Into 24 pills. 1 thrice a day
In pustu lar and tubercular diseases of skin and in secondary syphilitic ulcerations

No 12

Pepsine 32 gs
Ext Aloes Barb 8 gs
into 8 pills Dose 1 pill In indigestion wlth constipation aud in supressed menses

No 13

Granulated Sulphate if Iron 2 gs
Pill Aloes et myrrh 3 gs
Into 1 pill, afer meals In amenorrhoea Hysteria wlth constipation and debility

No 14

Eleterium 1 gs
Digetalis Foleopul. ... 2 gs
Pul Dietalis 2 gs
Ext Gentian 12 gs
into 4 pills 1 at bed time ns dropsical effections aud where It is desirable to producen copio watery stools

నెం ౧౫ రు

పోడాఫిలంరిజిన్. — ౧నర గ్రే
రూబర్బ. — — ... ౫ గ్రే
యక్ట్రాక్టుఅయ్యాసామి. ౩ గ్రే
౨ మాత్రలు చేసి ప్రతిరోజు పరుండునపుడు యిచ్చేది. హృద్రోగము పైత్యరోగములు, కామర్లలో యిచ్చేది.

నెం॥ ౧౬ (శరతాటలచంద్రిక)

సెలలు. — — — — ౫ గ్రే
౧ మాత్ర చేసి రోజుకు ౩ మార్లుచొ॥ స్త్రీలలో శగరుగ్మతలయందు సిస్టైటిసు అనురోగమందు చిన్నపిల్లలపులుసువిరోచనములు కట్టుటకు మంచి మందు. — — — — —

నెం॥ ౧౭ (మూత్రకరీసారము.)

డయూరటీనుబిళ్ళలు. — ౫ గ్రే
మోతాదు ౩ చొ॥ ఒళ్ళుఉబ్బు, జలోదరము మొదలగువాటిలో విస్తారముగా నీరుడిపోవుటకు. — —

నెం॥ ౧౮ రు

అయొడోఫారం. — — ౨ గ్రే
యక్ట్రాక్టుజన్షనుతో ౪ మాత్రలు చేసేది. మోతాదు ౧
బల్లలలోను, ఉబ్బసదగ్గులలోను శుఖరుగ్మతలలోను. — — —

నెం॥ ౧౯ (యేనిసిలియ్యాకవాటం)

బ్లూపిల్లు. — — — ౨ గ్రే
యిపికాకు. — — — ౧ గ్రే
యక్ట్రాక్టుఓపియమ్. — ¼ గ్రే
౧ మాత్ర చేసి మోతాదు ౧ చొ॥ రో

No 15

Pododhyli Resin ½ gs
Pul Rhei 5 gs
Extract Hyoscyami 3 gs
Into 2 Pills At bed time every day In Dropsies from Cordial renal or hepatic diseases and In Jaunbice

No 16

Salol 5 to 15 gs
Into 1 Pill thrice a day In Gonorrhia Cystitis and acid Diarrhia in children

No 17

Diuretin (Kloll) tabloids each 5 gs
Dose 3 tabloids In general dropy ascitis A sure diuretic

No 18

Iodoform 2 gs
Ext Gentian gs
Into 4 Pills Dose 1 Pill In Asthma, Enlarged spleen and liver anb in syphilis

No 19

Blue Pill 2 gs
Ipicac 1 gs
Ext opii ¼ gs
Into 1 Pill Dose 1, thrice a day In Dysentery.

జుకు మూడుపర్యాయములు నులిక
డుపులలోను. — — — —

నెం॥ ౨౦ (సర్వమూర్ఛాకృపాణం)
వెలీరియనేటుజింకు. — ౧౦ గ్రే
పాస్ఫేటుజింకు. — — ౧౦ గ్రే
యక్ట్రాక్టు,రూబర్బు. — ౨౪ గ్రే
౧౨ మాత్రలుచేసేది.
మోతాదు ౧ చొ॥
మూర్ఛలలోను, హిస్టీరియాలోను
నరములనొప్పులలోను. — —

NO20 gs
Zinci Valereanatis. 10 gs
Zinci Phosphatis. 10 gs
Extract Rhci. 24 gs
Into 12 pills
Dose 1 TD
In Ep elepsy, Neuralgea and Hysteria

నెం॥ ౨౧
వెలీరియనేటుజింకు. — ౧౨ గ్రే
క్వైనను. — — — ౬ గ్రే
రూబర్బుపిల్లు. — — ౨౦ గ్రే
యక్ట్రాక్టుఆంతిమెడిస్. ౨౦ గ్రే
౧౨ మాత్రలుచేసేది ౧ మోతాదు
హిస్టీరియాలోను, నరములనొప్పుల
లోను. — — — — —

No 21
Zinci Velreanatis 12 gs
Quenia Sulphatis. 6 gs
Pill Rhie comp. 20 gs
Ext Onthemedis. 20 gs
Into 12 pills Dose. 1
In Hysterrhoea and nueralgea.

చూర్ణములు.

నెం॥ ౨౨(లఘు రేచక చూర్ణము)
చిటరుసాల్టు. — — ౨ డ్రా
కార్బొనేటుమెగ్నీషియా ౨౦ గ్రే
౧ పొట్లము శొంఠినీళ్ళతోగాని, పె
ప్పరు మెంటునీళ్ళతోగాని, ఉదయం
యిచ్చేది- ఒకటిరెండు విరోచనము
లు ఆమపైత్యమును అణచివేయును.

No 22.
Mag Sulph.... ... ... 2 gr.
Mag Carb. ... ... 20 gs
Pepermintwater. ... ...1 ou
Mix,
1. Dose.
Agentle purgative In fevers.
Dyspepsia and beliousness.

నెం॥ ౨౩
డోవర్సుపౌడరు. — — ౧౫ గ్రే
బిస్మతు. — — ౧౫ గ్రే
3 పొట్లములుకట్టేది.

No 23.
Dover's powder. ... 15 gs.
Bismith. ... ... 15 gs.
Into 3 powders. ... ...

౧ మోతాదు-
నులికడుపులలోను అజీర్ణశూలలలో
ను క్షయలలో విరోచనములుకట్టుట
కువాడేది. — — — — —

Dose. I. ... ...
In Dysentery, Dys-pepsia and ente ritis. ... ...

నెం॥ ౨౪
సోడాబైకార్బు. — — ౨ గ్రే
గ్రేపౌడరు. — — — ౨ గ్రే
కార్బొనేటుమెగ్నీషియా. ౫ గ్రే
౧ పొట్లముకట్టే — — — —
రోజువిడచి రోజు రాత్రియిచ్చేది.
చిన్నపిల్లలకు విరోచనముచేసి పులు
పుపోవును. — — — —

No 24.
Soda Bicarb.... ... 2 gs
Hydrarg cum creta. ... 2 gs
Mag Carb. ... ...5 gs
Into I powder. ... ...
To be given every other night, aperient in children. ... ...

నెం॥ ౨౫ (జ్వరములకు.
ఫినాసిటీను. — — ౧౨ గ్రే
౧ మోతాదు. — — — —
జ్వరములలో తనుకాకవిస్తారముగా
యున్నప్పుడు న్యూమోనియా
లోను, నొప్పులలోను బహుమంచిది

No 25
Phenocetine.... ... 12 gs
Into I powder. ... ...
Used to reduce. ... ...
temperature inhigh fevers. Pneumonia and for various pains.

నెం॥ ౨౬
ఆంటిపైరీను. — — ౧౦ గ్రే
నెం ౨౫ రు లాగున వాడేది.—
గటునొప్పి శాంతించును. — —

No 26
Antepyrine. ... ... 10 gs
to be used as No 25 and also in painful menustruation.

నెం॥ ౨౭ (శూలదవానలచూర్ణం)
సోడాబైకార్బునేట్. — ౧ డ్రా
రూబర్బు. — — — ౧ డ్రా
కలంబా. — — — ౧ డ్రా
౬ పొట్లములు. — — — —
మోతాదు ౧ పొట్లము. — —
ఆమాజీర్ణశూలలయందు. — —

No 27
Soda Bicarb.... ... ... I Dr
Pul Rhei. ... ... I Dr
Pul Calumba. ... ... I Dr
Into 6 powders. ... ...
Dose I ... ...
In acid Dyspepsia. ... ...

నెం॥ ౨౮ (వాంతికి)
యిపికాకు. — — — ౨౦ గ్రే

No 28
Ipicac ... ... 20 gs

వేడినీళ్ళు. — — — ౧ అ
కలిపి వాంతికియిచ్చేది. — —
అజీర్ణములోను, కఫముచాత నిండా
మెండు గానున్నప్పుడున్నూ. ...

నెం॥ ౨౯ రు

సల్ఫేటుజింకు. ... ... ౨౦ గ్రే
వేడినీళ్ళు. ... ... ౧ అ
కలిపి. ... ...
విషము కక్కించుటకు వాంతికి యి
చ్చేది. ... ...

నెం॥ 3౦ రు

క్రీముటార్టరు. ... ... ౨ డ్రా
సల్ఫరుసబ్లిమేటు. ... ౨ డ్రా
౪ పొట్లములు. ... ...
౧ మోతాదు. ... ...
మూలవ్యాధులకు. — ... ...

నెం॥ 3౧ (సంతాపహారి)

సోడాబైకార్బొ. ... ౨౦ గ్రే
౧ పొట్లము.
టార్టారికేసిడ్డు... ౧౫ గ్రే
౧ పొట్లము.
రెండును, రెండుగిన్నెలలో ౧ అ॥
నీటిలోకలిపి ఒకటితో నొకటి చేర్చి
తే పొంగును, ఆవెంటనే పుచ్చుకోవ
లయును జ్వరములలోను ఆను పై
త్యశాంతికి, వాంతికట్టుటకు, శూలల
లోను ఉపయోగమగును.

నెం॥ 3౨ (అతిసారనిరోధిని)

గేలికాసిడ్. ౧౫ గ్రే
డోవర్సుపొడుము. ౧౫ గ్రే
3 పొట్లములు చేసేది. ...

Warm water. ... I Ounce
Mix. ... ...
I Dose. Emetic. ... ...

No 29

Zinc Sulph. ... ... 20 gs
Warm water. ... 1 Ounce
Mix.... ... ...
To be given in cases of certain poiso nsto empty the stomach. ...

No 3o

Cream of tart. ... ... 2 Dr
Sulph Sublimat. ...... 2 Dr
Into 4 powders. ...
Dose 1 ... ...
In piles. ... ...

No 31

Soda Bicarb. ... ... 2o gs
Into I powder. ...
Acid Tart. ... I5 gs
Into I powder. ...
To be taken in effervescing in Fevers, Biliousness, in Vomitting and in Dys pepsia. ...

No 32

Acid Gallic. ... ... I5 gs
Dovers powdor. ... I5 gs
Into 3 powders. ...

మోతాదు ౧ పొట్లము.
నలికడుపులు, రక్తశ్రావములు చీ
ము విరోచనములు, కుసుమలలోను

నెం॥ 33 రు

బ్రోమైడ్డుమర్క్యూరీ. అర గ్రే
యక్ట్రాక్టుసార్సలిక్విడ్. ౨ డ్రా
సుగంధికషాయము ౧౦ డ్రా
కలిపిరోజుకు 3 మారులుయిచ్చేది
శుఖరుగ్మతవల్లకలిగెడి కుష్టులలోను
మొండిగానుండే దిట్టఫిరంగి వ్యా
ధులలోను.

నెం॥ 3౪ (మేహాంతకం)

పొటాసుఅయిడైడ్. ౨౦ గ్రే
టించరర్ సర్పెంటెరియా. 3 డ్రా
గోయాకంమిక్చర్. ౮ అ
కలిపి ౬ వభాగము రోజుకు 3 ప
ర్యాయములు యిచ్చేది-
వాత నొప్పులలోను శగసంకటము
లలో వాతనొప్పులు, నడుమునొప్పు
లలోను గుణమిచ్చును.

నెం॥ 3౫ (అంగుష్టవాతాంతకం)

పొటాస్ అయిడైడ్. ౬ గ్రే
వైన్నంకాలిచిసై. ౪౫ చు
టించరుఆకోనేట్. ౯ చు
యిన్ఫ్యూజన్ రీబి. ౧ అ
కలిపి రోజుకు 3 మారులు యివ్వవ
లెను. పురాతనమైనటువంటిన్నీ క్రొ
త్తగావచ్చినటువంటి వాత నొప్పుల
లోను గవుటునొప్పులలోను యిచ్చేది

నెం॥ 3౬ (ఉబ్బసలకుదివ్యౌషధం)

పొటాసుఅయిడైడ్. ౫ గ్రే

Dose. I ... ...
In Dysentery, mucions diarrhea and hemorrhaes. ... ...

No 33

Hydrarg Bromid. ... ½ gs
Extract Sarsa Liquid. ... 2 dr
Decoct Sarsa Comp. ... I0 dr
Mix. ... ...
In Syphilitic Lepra and Obstinâte Seeondary Syphelitic ereeptions.

No 34

Pot Iodid. ... ... 20 gs
Tinct Serpent. ... 3 dr
Mist Guaic. ... ...8 ources
mix. ⅛ part to be taken 3 times a day
Valuable in Chronic and Gonorrheal Rheumatism in Lumbago, some forms of Neuralgea. ...

No 35

Pot Iodidi. ... 6 gs
Vin Colchici. ... 45 ms
T. Aconite. ... 9 ms
Inf Rhei. ... I ounca
Mix to be taken thrice a day In acute and chronic gout.

No 36

Pot Iodid. ... 5 gs

స్పిరిట్ అమోనియా. } ౪౦ చు
ఆరోమేటికస్.
టించరుబెలడోనా. ౫ చు
టించరుసింకోనాకంపోండు. ౧ డ్రా
పెప్పర్ మెంటునీళ్ళు. ౧ నర అ
యివికలిపి రోజుకు ౩ పర్యాయములు
యివ్వేది.
యిది కొన్ని ఉబ్బసలలోయివ్వేది.

నెం॥ ౩౭ రు

పొటాసుఅయిడైడు. ౧౫ గ్రే
వైన్యంకాలిచిసై. ౯౦ చు
టించరుఅయాసామి. ౬ డ్రా
బిటర్ సాల్టు. ౨౨౦ గ్రే
చామంతిపువ్వులకషాయం. ౮ అ
కలిపి ౬వ వంతు చొప్పు॥ మూడు
పర్యాయములు యివ్వేది.
పురాతనవాతనొప్పులలోను, రసము
సీసమువల్ల కలిగె బాధల లోను యి
వ్వేది.

నెం॥ ౩౮ (సర్వవాతకంపిని)

పొటాసుఅయిడైడు. ౨౦ గ్రే
సోడాశాలిసినై. ౩౦ గ్రే
శింకోనాకషాయము. ౬ అ
శాలిశిసైవైయున. ౧ డ్రా
యివికలిపి రోజుకు ౩ పర్యాయము
లుయివ్వవలెను. యిదికొంచెంఉష్ణం
వున్నటువంటన్ని ఉష్ణం లేనటువంటి
న్ని వాతనొప్పులలోయివ్వేది.

నెం॥ ౩౯

పొటాసుఅయిడన్. ౩౦
లైకర్ హైడ్రార్జరి పెర్ క్లోరేడు ౬ డ్రా

Sp ammonia aromat. 40 ms
T cinchona comp. ... 1 dr
T Belladona. ... ...5 ms
Aqua menth pip. ... ... 1½ ounce
To be taken 3times a day.
In some cases of Asthma.

No 37

Pot Iodid. ... 15 gs
Vini colchici. 90
Tinct Hyoscyami. ... 6 dr
Mag Sulphatjs. ... ... 220 gs
Inf Anthemidis. ... 8 ounce
Mix 1/6 thrice aday. ...
In some cases of gout and Pleurisy
In lead and mercurial poisoning.

No 38

Pot Iodid. ... 20 gs
Sodii Salyce. ... 30 gs
Vini colchici. ... I dr
Decoct cinch. ... 60 ounces
Mix. - - I ounce to be taken thrice a day, in Subacute and chronic Rheumatism and in gout.

No 39

pot Iodid. ... 30 gs
Liqr Hyd. Perchl. 6 drams

టించరుసింకోనాకంపండు. ౨ డ్రా
శింకోనాకషాయం. ౩ అ
యివికలిపి ౬వ వంతు రోజుకు ౩ ప
ర్యాయములు యివ్వేది. ఇది జీర్ణించి
న సుకరు స్థలలోను విట్లపిరంగిలో
ను యివ్వేది.

నెం॥ ౪౦

పొటాస్అయిడన్. — ౧౨ గ్రే
ఫెర్రైయట్క్వయినీ సయిటస్. ౩౦
టించర్ యాకోనేటు. — ౨౫ చు
నేలవేము కషాయము. — ౬ అ
యివికలిపి ౬వవంతు రోజుకుమూడు
పర్యాయములుయివ్వేది. యిదిసీర
శుమన్నా వాతనొప్పులున్నాను
కృష్టతు యివ్వేది. — — —

నెం॥ ౪౧

టించర్ ఫెర్రై. — — ౧౦ చు
టించర్ అయిడన్. — ౧౦ చు
కర్పూరపునీళ్ళు. — — ౧ అ
యీలాగు రోజుకు ౩ పర్యాయము
లు యివ్వేది. — — — —
ఇది మెడవద్దగ్రంధులు అవునప్పుడు
ను పైత్యకుష్టులలోను యివ్వేది.

నెం॥ ౪౨

సిరపు పెర్రైఅయిడయిడు. — ౧ అ
యెక్ష్ట్రాక్టుసారశలిక్విడ్. — ౧ అ
ఒక చిన్నమిల్లిగరండెడు, ఒక అవున
సుసీళ్ళలో వేసి రోజుకుమూడుపర్యా
యములు వుచ్చుకునేది- సుఖరుక్షత
లలోనన్నా వాత నొప్పు ల లో ను
యివ్వేది. — — —

T, cinch co. ... 2 drams
Decect cinch - - - - - add 3 ounces
1/6 part, three times a day. In constitutional and.
Secondary Syqhilis.

No 40

Pot Iodid. ... 12 gs
Ferri et quiniacit. 30 gs
T. Aconite. ... 25 ms
Inf chirata. ... 6ounces
1/6 part 3 times a day.
In chronic Rheumatism with Debility. ... ...

No 41

T. Ferri Perchl, ...10 drops
T. Iodi. ... ... 10 drop
Aqua camphor. ... I ounce
To be taken three times a day In affections of cervical glands, cutanius disorders. ...

No 42

Syrup, Ferri Iodidi I ounce
Extract Sarsa Liquid. I ounce
Atea spoonful with water three times a day. ... ...
In chronic Rheumatism. ... ...
Old standing, venereal affections.

నెం ౪౩.

పొటాస్ బ్రోమైడ్. ౨౦ గ్రే॥
అమోనియా బ్రోమైడ్. ౧౨ గ్రే॥
కర్పూరపునీళ్ళు. ... ౪ ఔ॥
ఒక అవున్సు పడుకునే టప్పుడు పుచ్చుకొనేది. — — —
ఇవి మూర్ఛలలోను హిస్టిరియాలోను తలతిరగడములోను ఇచ్చేది. నిద్దర లేనప్పుడు తలనొప్పులలోను కూడా ఇవ్వవచ్చును. — —

నెం ౪౪.

పొటాష బ్రోమైడ్. — ౬౦ గ్రే
పొటాష అయొడైడ్. — ౧౨ గ్రే
పొటాష బైకార్బ. — ౪౦ గ్రే
టించెరు ఆకోనైటు. — ౬ చు
ఇన్ఫ్యూజన్ ఆరేంషియా. ౮ ఔ
వక ౬ వంతు రోజుకు రెండు పర్యాయములు ఇచ్చేది. — —
మూర్ఛలో ఖాలి వేళ రోజుకు రెండు పర్యాయములు ఇచ్చేది. —

నెం ౪౫.

కాడులివరాయిలు. — ౬ డ్రా॥
లైకరుపొటాష. — — ౪౦ చు
లైకరు అమోనియా. — ౨ చు
కాసియా చమురు. — — ౧ చు
సిరపు. — — — ౨ డ్రా
కలిపేది.
మోతాదు ౨ మిల్లిగరిటెలు. చిన్నపిల్లలలో క్షయ కలిగినపుడు యిచ్చేది.

నెం ౪౬.

టించెరు జల్సిమై. — ౧౦ చు॥

No 43

Pot Bromid. ... ... 20 gs
Ammonia Bromid. ... 12 gs
Camphor water. ... 4 ounce
Mix . I ounce to be taken at bed time. ... ...

No 44

Pot Bromidi. ... ... 60 gs
Pot Iodidi. ... 12 gs
Pot Bicarb. ... 40 gs
Tinct Aconite. ... 6 ms
Inf Aurantii comp. ... 8 ounce
1/6 part twice a day on empty stomach. A good remedy for epilepsy. ... ...

No 45

Ol Morrhua. ... ... 6 drams
Liq Potassae. ... 40 drops
Liqr ammonia. ... ... 2 ms
Ol cassia. ... ... 1 drop
Syrup. ... ... 2 drams
Dose 2 teaspoons.
In consumption of children.

No 46

Tinct Gelsemium. ... 10

లాక్టికేసిడ్డు. — — ౧౦ చు॥
నీళ్ళు. — — ౧ ఔం॥
రోజుకు ౨ మారులు ఇచ్చేది. —
క్షయలో దగ్గు కట్టుటకు యిచ్చేది.

నెం ౪౭.

చాకుమిక్చరు. — — ౫ ½ ఔ॥
టించరు కాటిక్యు. — ౨ డ్రా॥
టించరు ఓపియమ్. — ½ డ్రా॥
క్లోరోఫారము. — — ½ డ్రా॥
వైనం ఇపికాకు — ½ డ్రా॥
మోతాదు. ౧ అవున్సు. — —
విరోచనములు కట్టుటకు. — —

నెం ౪౮.

లైకరు అమోనియా ౧½ డ్రా॥
స్పైటికేరు. — — ౨౦ చు॥
పొటాష నైట్రసు. — ౭ గ్రే॥
టించరు హయోసియామి. — ౧౦ చు
నీళ్ళు. — — — ౧ ఔం
మోతాదు. ౧ అవున్సు, జ్వరములలోను, మేహములలోను, శైత్యములలోను, వాడేది. — —

నెం ౪౯.

లైకరు ఆర్సెనికేలిస్. — ౩ చు
టించెరులూప్యులై. — ౩౦ చు
క్వాసియా కషాయము — ౧ ఔం
౧ మోతాదు —
భోజనమైన తరువాత రోజుకు ౩ పర్యాయములు ఇచ్చేది. — —

నెం ౫౦.

క్వైనను. — — ౨౦ గ్రే॥

Lactic acid. 10
Water. ... ... 10 ounce
Twice a day. ... ...
For congh in Phthisis.

No 47

Mist creta. 5½ ounce
T catichu. ... ... 2 drams
T Opium. ... ... ½ droms
Chloroform. ... ½ drams
Vini Ipicac. ... ... ½ Do
Dose. ... ... 1 ounce
In Diarrh ea. ...

No 48

Liqr ammonia acet. 1½ drams
Spt aether nitrosi. ... ... 20 ms
Pot nitras. ... ... 7 grains
T H yoscyami. 10ms
Water. 1. ounce
Dose. ... ... 1. ounce
In Fevers, Inflamatory affections and in cold. ... ...

No 49

Liqr arsinic. 3 drops
Tinct Lupuli. 30 drops
Infusi Quasia. ... ... 1 ounce
Dose 1 after meals, three times a day. ... ...
In skin diseases, Ague.

No 50

Quinia Sulph. ... 20 gs

లైకరుఆర్సెనిక్ హైడ్రక్లోరిక్. ౯౦చు
ఆసిడ్డు సల్ఫ్యూరిక్ ఆరోమేటిక్ ౨ డ్ర
జింజరు సిరపు — ౧ అం॥
మోతాదు ౧ మిల్లీగంటెడు. ౧ అ
న్నీళ్లలో కలిపి భోజనమైనతరువాత
రోజుకు ౩ మార్లు యిచ్చేది. నరము
ల నొప్పిలోను, కొరియా అనువా
తములోను, ఉబ్బసలోను, చలిజ్వర
ములలోను, యిచ్చేది. —

నెం ౫౧.

రెడ్ అయిడైడు మెర్కురీ. ౩ గ్రే
పొటాసి అయిడన్. — — ౨ డ్రా
రెక్టిఫైడుస్పిరిటు. — — ౧ డ్రా
జింజరుషరబతు. — — ౪ డ్రా
బట్టిసీరు. — — ౧౨ డ్రా
కలిపి. — — —
౩౦ చుకలు మోతాదు.
౧ వైన్‌గ్లాసు నీటిలో కలిపిరోజుకు
౩ మారులు యిచ్చేది.
చర్మమునందు గ్రంధులు కలిగియు
న్నప్పుడున్ను, సుఖవ్యాధ్యములవల్లకు
రుపులుకలిగి, మొండిగానున్నప్పుడు
వాడేది. — —

నెం ౫౨.

కార్బొనేటుమెగ్నీషియా. ౮౦ గ్రే
యక్స్ట్రాక్టు ఓపియంలిక్విడు, ౩౦చు
స్పిరిట్ యీతరు. — ౩ డ్రా
పెప్పరుమెంటునీరు. — ౬ అం
కలిపి ¼ వంతు అప్పుడప్పుడు యిచ్చే
ది. కడుపుపొంగు విస్తారములోను,

Liqr Arsinici Hyd. ... 90 ms
Acid Sulph aromat. 2 drams
Syrup Zingeberis. ad 1 ounce
Dose 1 teaspoonful in 2 tablespoonfuls of water directly after meals. In sever Neuralgea, chorea chronic Rheumatism Asthma high fever and intermittent fever.

No 51

Hydrarg Iodid Rub. 3 gs
Potasii Iodidum. 2 drams
Rectified Spirit. 1 dram
Syrup Zingeberis. 4 drams
Acqua Distillata. 12 drams
Mix.
Dose 30 drops in a wine glass of water, three times a day.
In some forms of tubercular diseases of skin and in secondary venereal ulcerations proving intractable after the employment of other remidies.

No 52

Magnesia Carbonatis. 80 gs
Extract Opi Liquid. 30 ms
Spiritus aetheris. 3 dr
Apua menth pip. 6 ounces
Mix ¼ occasionally.
In oppression i

నెం ౫౩.

లితియాసైట్రాసు. ... ౬౦ గ్రే
టించరుకార్డిమామైకో.. ౨ డ్రా
బట్టిసీరు. ... ...౧౦ డ్రా
మోతాదు, ౧స్పూను. ౧ గ్లాసు,
సోడావాటరుతో ప్రతిరోజున పరగ
డుపున పుచ్చుకొనేది గౌటుతత్వము
లోను, గౌటు రాకుండా ఆపుటకు
న్న వాడేది. — —

నెం ౫౪.

సిట్రేటు లితియమ్ ... ౧౦ గ్రే॥
కార్బొనేటుమెగ్నీషియా.౧౦ గ్రే॥
౧ పొట్లము కట్టి రోజుకు రెండుమా
రులిచ్చేది... — — —
పురాణ గౌటులో మంచి మందు.

నెం ౫౫.

సోడాబైకార్బొనేస్- —౧౦ గ్రే
స్పిరిటు అమ్మోనియా. —౧౫ మి॥
కలంబా కషాయము- కలిపి. ౧ అ॥
రోజుకు మూడుమారులు అజీర్ణము
లోను, గుండె మంటలోను, జఠర
ము మందముగా యున్నప్పుడున్ను.

నెం ౫౬.

హైడ్రోక్లోరికాసిడ్డు డిల్. ౭ చు॥
టించరు ఆరాన్షియై. ... ౩౦ చు॥
టించరు న్యూసిస్‌వామిసీ. ౫ చు॥
కలంబా కషాయము ... ౧ అం॥
కలిపి రోజుకు ౩ మారులు భోజనమై
నతరువాత యిచ్చేది. అజీర్ణముల
లోను, పులి తేనుపులలోను, జఠర

No 53

Lithea citrates. 60 grames
Tinct cardamoni composit. 2 dr
Aqua Distillata. 10 drams
Dose 1 teaspoonful in a tumblerful of soda water every morning before breakfast. In Gouty diathesis. To ward off attack.

No 54

